


తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త




epaper.vaartha.com WWW.VAARTHA.COM

విశాఖపట్నం : fb.com/vaartha Digital

Published from Visakhapatnam, Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

13-3-2026 శుక్రవారం సంపుటి: 32 సంచిక: 41 పేజీలు: 16 వెల: 6.50






సత్యమేవ జయతే




# రైతన్నకు ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నాం

## 'అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్'

అన్నదాతకు ఏటా
**రూ.20,000**
ఆర్థిక సాయం

2025-26 సంవత్సరానికి
రైతుల ఖాతాల్లో
**రూ.8,985.41 కోట్లు** జమ

రాష్ట్రంలోని
**46,85,838**
మంది రైతులకు లబ్ధి

₹ రాష్ట్ర వాటా **రూ.6,560.18 కోట్లు**, కేంద్ర వాటా **రూ.2,425.23 కోట్లు**

గౌ|| భారత ప్రధాని
**శ్రీ నరేంద్ర మోదీ గారి సహకారంతో...**

గౌ|| ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి
**శ్రీ నారా చంద్రబాబునాయుడు గారిచే**

**అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ పథకంలో భాగంగా
నేడు మూడవ విడత కింద రూ.6,000 జమ**

తేదీ & సమయం : 13 మార్చి 2026, సాయంత్రం 4 గంటలకు

బాబు సూపర్ 6

అన్నదాత సుఖీభవ



జారీచేసిన వారు: సంచాలకులు, సమాచార, పౌర సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

అన్నదాత సుఖీభవ పథకం - రైతన్నకు వరం

13-03pg2exHMNWJQE.qxd:13-03pg2exHMNWJQE.qxd 1/1/02 7:06 AM Page 1





గురువారం కోల్‌కతాలో కొత్త గవర్నర్ ఆర్ ఎన్ రవికి శుభాకాంక్షలు తెలుపుతున్న బెంగాల్ సిఎం మమత బెనర్జీ

# దేశంలోనే కీలకం

>> దినోత్సవాన్ని పార్టీ కేంద్ర కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైయస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయానికి పెద్ద ఎత్తున తరలి వచ్చిన అభిమానులు, కార్యకర్తలు, నాయకులు,మహానేత వైయస్సార్ విగ్రహానికి పూలు సమర్పించి వైయస్ జగన్‌నివాళులర్పించారు. ఆ తర్వాత పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం వందలాదిగా తరలి వచ్చిన పార్టీ అభిమానులు, కార్యకర్తలు, నాయకులను ఉద్దే శించి ప్రసంగిస్తూ వైయస్ జగన్ మన పార్టీ ఆవిర్భవించి ఈరోజుకు 15 ఏళ్లు పూర్తి. 2011, మార్చి 12న పుట్టిన మన పార్టీ, ఈరోజుకి 15 ఏళ్లు పూర్తి చేసుకుంది. 15 సంవత్సరాల క్రితం ఈ పార్టీ ఎలాంటి పరిస్థితుల్లో పుట్టింది అనేది మనం ఒకసారి జ్ఞప్తి చేసుకుంటే.. ఆరోజు నల్లకాలువలో ఇచ్చిన ఒక మాట, మన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ స్థాపన, ఎదుగుదలకు కారణమైంది. ఆ ఒక్క మాట నా కుటుంబ పరిస్థితులు మార్చింది.

రాష్ట్రంలో దశ, దిశ మార్చింది. ఆ ఒక్కమాట వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అంకురార్పణకు శ్రీకారం చుట్టిందన్నారు.. విలువలతో కూడిన రాజకీయాలు మర్చిపోయి ఉన్న పరిస్థితుల మధ్య.. విలువలు, విశ్వసనీయత అన్న పదాలకు అర్థం చెబుతూ, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పుట్టుక, ఆ తర్వాత ఎదుగుదల కొనసాగింది. ఈరోజు నేను ఒకటే చెబుతున్నాను. నేను నమ్ముకున్న నా ప్రజలు, నేను నమ్ముకున్న నా దేవుడు.. ఇద్దరూ తోడుగా ఉండి నన్ను నడిపించారు. ఈరోజు నేను చెబుతున్నాను. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు కూడా విలువలు, విశ్వసనీయతకు ఎప్పటికీ కట్టుబడి ఉంటుందని, నాతో పాటు నడిచే ప్రతి కుటుంబ సభ్యుడు కూడా కాలర్ ఎగరేసుకుని.. అదిగో అతడే మా నాయకుడు, అదిగో అదే మా పార్టీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అని గర్వంగా చెప్పుకునేలా ఈ పార్టీ అడుగులు వేస్తుందని చెప్పి, మరొక్కసారి మీ అందరికి కూడా వినమ్రంగా, వినయపూర్వకంగా, మీ అందరి ప్రేమాభిమానాలకు మరొక్కసారి హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను. ఇంకా వైయస్సార్‌ను ప్రేమించే ప్రతి గుండె, ఏ రాష్ట్రంలో ఉన్నా, ఆ ప్రతి గుండెకు ఈరోజు శుభాకాంక్షలు తెలియజేస్తున్నానంటూ వైయస్ జగన్ ప్రసంగాన్ని ముగించారు.పలువురు మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్టీ ప్రజా ప్రతిని ధులు, సీనియర్ నేతలు, నాయకులు, కార్యకర్తలతో పాటు, పెద్ద ఎత్తున పార్టీ అభిమానులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# సిలిండర్ల కోసం బారులు

>> బుకింగ్‌తో సర్వర్లు డౌన్ అవుతున్నాయని ఆయిల్ కంపెనీల నిర్వాహకులు చెబుతున్నారు. ఇండేన్ గ్యాస్ ఐవీఆర్ఎస్ వాట్సాప్ లు బుకింగ్ పని చేయడం లేదు. అప్పుడప్పుడు భారత్, హెచ్‌పి గ్యాస్ ఐవీఆర్ఎస్ వాట్సాప్ బుకింగ్‌లు పని చేయట్లేదు.గ్యాస్ డీలర్ల వద్దకు వినియోగదారులు పరుగులు తీస్తున్నారు. ఏపీలో కోటి 55 లక్షల గ్యాస్ కనెక్షన్లు ఉన్నాయి. బ్యాక్ లాగ్ తగ్గించుకునేందుకు ఆయిల్ కంపెనీలు ఇలా చేస్తున్నాయని వినియోగదారులు తెలిపారు. వినియోగదారుల మొబైల్‌కు ఓటీపీ వస్తేనే డెలివరీ ఇవ్వాలని గ్యాస్ డిస్ట్రిబ్యూటర్‌లపై ఆయా కంపెనీలు ఆంక్షలు విధించాయి. గ్యాస్ దుర్వినియోగం గాకుండా వినియోగదారుల మొబైల్ నుంచి ఓటీపీ తీసుకుంటున్నామని ఆయిల్ కంపెనీల అధికారులు చెబుతున్నారు.రోజు వారి బుకింగ్‌ల కంటే తాజాగా ఒక్కరోజే మూడు రెట్లు అధికంగా బుకింగ్‌లు జరిగాయని ప్రభుత్వ అధికారులు తెలిపారు. గృహ అవసరాలకు ఎలాంటి గ్యాస్ కొరత లేదని ఏపీ ప్రభుత్వం చెబుతోంది. ప్యానిక్ బుకింగ్‌తోనే ఈ సమస్య వస్తోందని ప్రభుత్వం పేర్కొంది. ఈ క్రమంలోనే కమర్షియల్ సిలెండర్‌ల సరఫరాను సగానికి పైగా ఆయిల్ కంపెనీలు తగ్గించాయి. హాస్టల్స్, ఆస్పత్రుల వంటి అత్యవసర సర్వీసులకే ఇవ్వాలని ఆయిల్ కంపెనీలు ఆదేశాలు జారీ చేశాయి. కేంద్రప్రభుత్వం నుంచి వచ్చిన ఆదేశాలను తాము అమలు చేస్తున్నామని కంపెనీల అధికారులు చెబుతున్నారు.వాణిజ్య అవసరాలకు గ్యాస్ లభ్యం కావడం లేదన వినియోగదారులు చెబుతున్నారు.కమర్షియల్ గ్యాస్ సిలిండర్ల నిల్వలు తగ్గిపోతున్నాయి. మూడు రోజులుగా ఆయిల్ కంపెనీల నుం చి సరఫరా నిలిచిపోవడంతో ఒక్కో డీలర్ దగ్గర సగటున 4050 మధ్యలోనే కమర్షియల్ సిలిండర్లు ఉన్నాయి. ఇవి 2 రోజుల వరకే వస్తాయి. ఈ క్రమంలో అధికారులు నిబంధనలను గట్టిగా అమలు చేస్తున్నారు. విజయవాడలో స్టార్ హోటల్స్ నిర్వాహకులు పైపుగ్యాస్ వినియోగించడం వల్ల ప్రస్తుతానికి ఇబ్బంది లేదు. బడ్జెట్ హోటళ్లు, రెస్టారెంట్ల నిర్వాహకులు కట్టెలను వినియోగించే అంశాన్ని పరిశీలిస్తున్నారు. స్ట్రీట్ ఫుడ్ నిర్వాహకులకు ఆ అవకాశం లేదు. 3 రోజులుగా కమర్షియల్ గ్యాస్ సరఫరాను నిలిపివేసిన కంపెనీలు, తాజాగా విద్యాసంస్థలు, ఆస్పత్రులకు మాత్రమే సరఫరా చేస్తామని స్పష్టం చేశాయి. అత్యవసర కేటగిరీలో ఇంకా ఏమైనా ఉంటే.. కంపెనీల దృష్టికి తీసుకురావచ్చని చెప్పినట్టు ఉమ్మడి కృష్ణాజిల్లా ఆయిల్ కోఆర్డినేటర్ రాజశేఖర్ తెలిపారు.

## నేడు 'అన్నదాత' నిధులు విడుదల

>> అస్సాంలోని గువాహటిలో జరిగే కార్యక్రమంలో ప్రధాని మోదీ, కృష్ణా జిల్లా గన్నవరం నియోజకవర్గంలో జరిగే కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొని, నిధులు విడుదల చేయనున్నారు.3వ విడత కింద రాష్ట్రంలో 46.80 లక్షల మంది రైతులకు ఒక్కొక్కరికి రూ.6000 చొప్పున మొత్తం రూ.2,808 కోట్లు అందనున్నాయి. ఇందులో పీఎం కిసాన్ కింద కేంద్రం రూ.2000, అన్నదాత సుఖీభవ కింద రాష్ట్ర ప్రభుత్వం రూ.4000 చొప్పున జమ చేస్తాయి. పీఎం కిసాన్‌అన్నదాత సుఖీభవ కింద ఒక్కో రైతుకు ఏడాదికి రాష్ట్రం నుంచి రూ.14,000, కేంద్రం రూ.6000 ఇవ్వనున్నారు. పీఎం కిసాన్ అన్నదాత సుఖీభవ 3వ విడత కింద రూ.20,000 చొప్పున ఇస్తామని కూటమి ప్రభుత్వం హామీ ఇచ్చింది. అందుకు అనుగుణంగా 2 విడతల్లో రైతుల ఖాతాల్లో ఒక్కో రైతుకు రూ.14,000 చొప్పున మొత్తం రూ.6,309.44 కోట్లు జమ చేసింది. మిగిలిన రూ.6000 ఈనెల 13న జమ చేస్తారు.

## బుకింగ్ గడువు 45 రోజులకు పెంపు

>> రెండు సిలిండర్ల బుకింగ్ గ్యాప్ 25 రోజులుండగా, ఇప్పుడు దీనిని 45 రోజులకు పెంచుతున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ఈ నిర్ణయం గ్రామీణ ప్రాంతాలకు మాత్రమే వర్తిస్తుందని వెల్లడించింది. పట్టణాల్లో, నగరాల్లో 25 రోజుల నిబంధన కొనసాగనుందని ఈ మేరకు కేంద్ర పెట్రోలియం, సహజ వాయువు మంత్రిత్వ శాఖ ప్రకటన విడుదల చేసింది.

# త్వరలో 6 లేన్ల జాతీయ రహదారి

>> అండర్ పాస్ వంతెన నిర్మాణం గురించి నితిన్ గడ్కారి తో ప్రత్యేకంగా చర్చించారు. శ్రీకాకుళం నగరానికి సంబంధించి జాతీయ రహదారి గతంలో నవభారత్ కూడలి నుండి ప్రారంభమై నగరం మధ్యలో నుండి వెళ్లేదని కాని నగరానికి వెలుపల అన్ని వసతులతో జాతీయ రహదారి విస్తరణ జరిగిన తరువాత ప్రధాన కూడలిగా ఉన్న నవభారత్ జంక్షన్‌లో ఎలాంటి అండర్ పాస్ కానీ, ఫ్లై ఓవర్ కాని నిర్మాణం జరగకపోవడం వల్ల స్థానిక ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అప్రమత్తంగా ఉన్నా ప్రమాదాలు సైతం జరుగుతూ ఉన్నాయని ఈ నేపథ్యంలో జాతీయ రహదారిలో నవభారత్ కూడలి ఉన్న కి.మీ.నెం.609+600 వద్ద ఫ్లైఓవర్ లేదా వాహన అండర్‌పాస్‌ను త్వరితగతిన ఏర్పాటు చెయ్యాలని నితిన్ గడ్కారిని కోరారు. అలాగే రాష్ట్ర రహదారులుగా ఉన్న కళింగపట్నం శ్రీకాకుళం-పార్వతీపురం 145 కిలోమీటర్లు, గార-అలికాం-బత్తిలి 118 కిలోమీటర్ల లైన్లను జాతీయ రహదారులుగా మార్చాలని రామ్మోహన్ నాయుడు కోరారు. పాతపట్నం నీలమణి దుర్గ ఆలయం వద్ద నిర్మితమవుతున్న ఫ్లై ఓవర్ వద్ద సాధారణంగా ఉండే ఫ్లై ఓవర్ ఆకృతిగా కాకుండా ఆలయం అందరికి కనబడే విధంగా ఫిల్లర్ తరహా ఫ్లై ఓవర్ నిర్మాణం జరిగే విధంగా డిజైన్‌లో మార్పుకు అంగీకరించినందుకు ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మంత్రులు ఇరువురు జిల్లా పరిస్థితులు, అవసరాలపై సుదీర్ఘంగా చర్చించారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రాంతాల్లో రహదారుల ప్రాధాన్యత ఎంతో ఉంటుందని నమ్మే ఎన్డియే సర్కారు తప్పక ఈ ప్రాజెక్ట్ లను త్వరితగతిన పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. తన శాఖ సిబ్బందికి సంబంధిత ప్రాజెక్టులపై క్షేత్ర స్థాయి పరిస్థితులతో కూడిన నివేదికను సిద్ధం చెయ్యాలని నితిన్ గడ్కారి ఆదేశించారు. నితిన్ గడ్కారి హామీతో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు హర్షం వ్యక్తం చేశారు. ఈ ప్రాజెక్టులు పూర్తయితే మరింత వేగంగా వృద్ధివైపు బలమైన అడుగులు వేయ్యొచ్చని స్పష్టం చేశారు.

## వారం - వర్జ్యం

13-03-2026, శుక్రవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
ఫాల్గుణమాసం, ఉత్తరాయణం
శిశిర ఋతువు, కృష్ణపక్షం, పూర్వాభాద్ర కార్తె
నవమి ఉ.6.29
పూర్వాషాఢ రా.3.01
వర్జ్యం : ఉ.11.37-మ.1.20
దు.ఉ.8.42-9.30,2) మ.3.06-3.54
శుభసమయం : సా.6.30-7.30
రాహుకాలం - ఉ.10.30-12.00

## వార్తాఫలం

**మేషం:** మీకు న్యాయం చేయవలసిన వాళ్ళు సంపూర్ణంగా న్యాయం చేయరు. వృత్తిలో కొన్ని మార్పులు వస్తాయి.

**వృషభం:** కోర్టు సంబంధిత భూ వివాదాలు, స్థిరాస్తులకు సంబంధించిన వివాదాలు ఒక పరిష్కార దశకు చేరుకుంటాయి.

**మిథునం:** కళా, సాంస్కృతిక ఉద్యోగ రంగాలలోని వారికి పోటీ ఎదురవుతుంది. చిన్న చిన్న ఆరోగ్య సమస్యలు ఎదురైనా అధిగమిస్తారు.

**కర్కాటకం:** స్త్రీలతో విభేదాలు, స్పర్థలు, శృతిమించకుండా ముందే జాగ్రత్తలు తీసుకోండి. పనులు నిదానంగా పూర్తిచేస్తారు.

**సింహం:** సామరస్యమైన చర్చలు సాగించి అపోహలను దూరం చేసుకుంటారు. ఖర్చులు అధికంగా ఉంటాయి.

**కన్య :** వ్యాపార సంబంధమైన కాగితాలు, డాక్యుమెంట్స్ మొదలగునవి చేతి కందుతాయి. పాత ఋణాలు తీరుస్తారు.

**తుల :** వృత్తి, ఉద్యోగాలపరంగా మీ కృషికి తగినటువంటి మంచి ఫలితాలను అందుకోగలుగుతారు.ధనలాభం.

**వృశ్చికం:** మాటలను కటువుగా ఉపయోగించే వైఖరి, ఆలోచించకుండా వెంటనే సమాధానం చెప్పడంవలన చేదు అనుభవాలు తప్పవు.

**ధనుస్సు:** వాణిజ్య ప్రకటనలకు, ఇంటర్వ్యూలకు, ప్రచురణలకు అనుకూల సమయము. స్పెక్యులేషన్‌కు దూరంగా ఉండండి.

**మకరం:** పెట్టుబడులకు అనుకూలంగా ఉంటుంది. కోర్టుకేసుల నుండి బయట పడతారు. స్థలాలు కొనుగోలు.

**కుంభం:** లావాదేవీలు, మధ్యవర్తిత్వము, వివాదములు మొదలగువాటి యందు జాగ్రతలను పాటించండి.

**మీనం:** కార్యాలయములో నూతన బాధ్యతలు స్వీకరించవలసి వస్తుంది. సంఘసేవా కార్యక్రమాలలో పాల్గొంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# అమరావతిలో క్రియేటివ్ సిటీ

>> సదుపాయాలు కల్పిస్తే మంచి పర్యాటక ప్రాంతంగా మారుతుందని సూచించారు. కంభం చెరువు ఆసియాలోనే అతిపెద్ద మానవ నిర్మిత నీటి వనరని అన్నారు. ఏఐ, ఫిలిం, కంటెంట్ క్రియేషన్ పరిశ్రమ లకు పెద్ద పీట వేస్తామని తెలిపారు. రాష్ట్రంలో క్రియేటివ్ ఎకానమీ పెరిగేందుకు వీలుగా ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు.ఏపీలో ఆతిథ్య రంగానికి పెద్ద ఎత్తున అవకాశాలు ఉన్నాయి. ఏపీలో పురాతన కట్టడాలు చాలా ఉన్నాయి, వాటికి ఎంతో చరిత్ర ఉంటుంది.. వాటిని ఎంకరేజ్ చేయాలన్నారు.వివిధ ప్రాంతాల్లో హోమ్ స్టేలు పెద్ద ఎత్తున రావాలి అన్నారు.కన్వెన్షన్ సెంటర్లు, మైస్ సెంటర్లు నిర్మాణం చేయాలి.యుద్ధ ప్రభావాల నేపథ్యంలో విదేశాల కంటే స్థానికంగా ఉండే పర్యాటకానికి పెద్దఎత్తున ఆకర్షణ పెరుగుతుంది.దేవాలయాలు పవిత్రమైన ఆధ్యాత్మిక క్షేత్రాలతో పాటు... మానసిక ఉల్లాసాన్ని కలిగించే ప్రాంతాలు వాటిని అభివృద్ధి చేయాలి.పాపికొండలు, గండికోట భారత్ కే గ్రాండ్ కాన్యన్, సూర్యలంక మరో గోవాగా తయారవుతుంది.జిల్లాల వారీగా ఆయా ప్రాంతాల్లో ఉన్న పర్యాటక కేంద్రాలను అభివృద్ధి చేయాలన్నారు,టూరిజం ఎక్స్ పీరియన్స్ సెంటర్లను ఏర్పాటు చేయటంతో పాటు మాన్యుమెంట్లను కూడా అభివృద్ధి చేయాలి. తిమ్మమ్మ మర్రిమాను వద్ద మౌలిక సదుపాయాలు కల్పిస్తే మంచి పర్యాటక ప్రాంతంగా మారుతుందన్నారు.కంభం చెరువు ఆసియాలోనే అతిపెద్ద మానవ నిర్మిత నీటి వనరుగా గుర్తించాలన్నారు.ఆ దిశలో అభివృద్ధి చేసి,పర్యాటకులకు ఆకర్షించాలన్నారు.పర్యాటకంలో పెద్దఎత్తున పెట్టుబడులు వచ్చే అవకాశం ఉందన్నారు.అందుకే పర్యాటకానికి పారిశ్రామిక హోదాను కల్పించామన్నారు.అమరావతిలో క్రియేటివ్ సిటీ ఏర్పాటు చేస్తున్నామంటే, ఆ దిశలో సృజనాత్మకత అవసరమన్నారు.అమరావతిలో కంటెంట్ క్రియేషన్ చేసే వారిని ప్రోత్సహిస్తామన్నారు.ఏఐ, ఫిలిం, కంటెంట్ క్రియేషన్ పరిశ్రమలకు పెద్ద పీట వేస్తాం అన్నారు.

**రాష్ట్రంలో సంపద సృష్టిపై దృష్టి పెట్టండి**

రాష్ట్రంలో క్రియేటివ్ ఎకానమీ పెరిగేందుకు వీలుగా ప్రత్యేక చర్యలు చేపడుతున్నాం. రాష్ట్రాన్ని పారిశ్రామిక హబ్‌గా మార్చేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నాం. సంపద సృష్టించేందుకు ఉన్న అన్ని అవకాశాలను ఉపయోగించుకోవాలి. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో ఎలా ఉన్నామో జిల్లాల వారీగా వివరాలు ఉండాలి. గత వైఎస్సార్సీపీ హయాంలో పెట్టుబడులకు ఎవరూ ముందుకు రాలేదు. ఉన్న కంపెనీలు కూడా పారిపోయిన పరిస్థితి అందరం చూశాం. వనరులు ఉన్నా సరైన రీతిలో ఉపయోగించుకోవాలి. లేదంటే వ్యర్థమే అన్నారు.రాష్ట్రానికి వచ్చిన పెట్టుబడులను వేగంగా గ్రౌండ్ అయ్యేలా చర్యలు చేపట్టాలి అన్నారు.పెట్టుబడులను ఆకర్షించేలా జిల్లా కలెక్టర్లు ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలి అన్నారు.పెట్టుబడులు వస్తే... స్థానికంగా యువతకు ఉపాధి, ప్రజల తలసరి ఆదాయం పెరుగుతాయి అన్నారు.విశాఖ, అమరావతి, తిరుపతి ఎకనామిక్ రీజియన్ డెవలప్మెంట్ ప్రాంతాలుగా అభివృద్ధి చేస్తున్నాం.విశాఖ రీజియన్ కు పరిశ్రమల శాఖ కార్యదర్శి యువరాజ్, అమరావతికి పురపాలక శాఖ ముఖ్యకార్యదర్శి సురేశ్ , తిరుపతి రీజియన్ కు ముఖేష్ కుమార్ మీనా బాధ్యత వహిస్తారు.రీజియన్ల వారీగా పరిశ్రమలు, పెట్టుబడులు, ఆయా ప్రాంతాల ఆర్థికాభివృద్ధి బాధ్యతను ఈ అధికారులు తీసుకుంటారు.పెట్టుబడులపై ఎప్పటికప్పుడు కలెక్టర్లు సమీక్షించి ప్రాజెక్టులు గ్రౌండ్ అయ్యేందుకు తక్షణం చర్యలు చేపట్టాలి అన్నారు.అనుమతులు వేగంగా ఇవ్వటంతో పాటు భూ కేటాయింపులు కూడా యుద్ధ ప్రాతిపదికన జరిగేలా చూడాలి అన్నారు.పరిశ్రమలకు నీటిని ఇస్తేనే వేగంగా ఉత్పాదన ప్రారంభిస్తారున్నారు.ఓర్వకల్లులో పారిశ్రామిక క్లస్టర్ రూపకల్పన చేశాం. ఇప్పుడు ఎయిర్ పోర్టు లాంటి మౌలిక సదుపాయాలు కూడా వచ్చాయి.ఇప్పుడు భవిష్యత్తులో ఓ మేజర్ పారిశ్రామిక హబ్ గా మారుతుంది.

కడప జిల్లాలో కొప్పర్తి కూడా ఆ పారిశ్రామిక క్లస్టర్ గా తయారు కావాలి.జిల్లాల్లో పెట్టుబడులు మీటింగులు పెట్టాలి. పెట్టుబడులు రాబట్టేందుకు కలెక్టర్లు చొరవ తీసుకోవాలిస్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్సులో జిల్లాల వారీగా ర్యాంకులిస్తాం అన్నారు2019- 24లో రాష్ట్రానికి పెట్టుబడులు పెట్టడానికి ఎవ్వరూ ముందుకు రాలేదు.

అమర్ రాజా కంపెనీ తిరుపతిలో కార్పోరేట్ ఆఫీస్ పెట్టింది.వారినీ గత పాలకులు పారిపోయేలా చేశారు.2014- 19లో పరిశ్రమలకు ఇచ్చిన భూములను గత ప్రభుత్వం వేరే అవసరాలకు వాడేసిందన్నారు.ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పుడు ఏపీని బెంగళూరుకు పోటీగా తీర్చిదిద్దాం.మోస్ట్ లివబుల్ సిటీగా హైదరాబాద్ ను తీర్చిదిద్దామన్నారు.ఎకో సిస్టం కల్పించామన్నారు.ఇప్పుడు ఆ ఫలితాలు హైదరాబాద్ అనుభవిస్తోందన్నారు.ఇప్పుడు రాష్ట్రం మొత్తం అదే తరహా ఎకో సిస్టం ఏర్పాటు చేస్తున్నామన్నారు.ఏదైనా జిల్లాల్లో పరిశ్రమలు రాకుంటే ఆ జిల్లాల్లో టూరిజం ప్రమోట్ చేయాలి అన్నారు లేదా ఐటీని ప్రమోట్ చేయాలి.ఎంఎస్ఎంఈలు ప్రమోట్ చేయాలి అన్నారుఅగ్రికల్చర్ ప్రమోట్ చేయాలి.ఇలా ఏదోక రంగంలో ఆయా జిల్లాలకున్న ప్రత్యేకతలను దృష్టిలో పెట్టుకుని.. అనుకూలతలను దృష్టిలో పెట్టుకుని ఆయా రంగాల్లో అభివృద్ధి చేయాలి.

**జిల్లా కలెక్టర్లు పోటీ పడాలి**

స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో జిల్లా కలెక్టర్లు పోటీ పడాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో జిల్లాల వారీగా ర్యాంకులిస్తామని తెలిపారు. పెట్టుబడులు రాబట్టడం వాటిని గ్రౌండ్ అయ్యేలా చూడడంలో కలెక్టర్లు ప్రోయాక్టీవ్‌గా ఉండాలన్నారు. పెట్టుబడుల ప్రతిపాదనలపై జిల్లా కలెక్టర్లకు ముఖ్యమంత్రి చంద్రబాబు దిశా నిర్దేశం చేశారు. నాలెడ్జి ఎకనామీ పెరిగేలా సేవల రంగాన్ని గణనీయంగా ప్రోత్సహించాలి అన్నారు.జిల్లాల్లో వచ్చిన పెట్టుబడులు, ఉద్యోగాలు, తలసరి ఆదాయం ఎంతమేర పెంచాం అన్నదానిపై జిల్లా కలెక్టర్లు దృష్టి పెట్టాలి అన్నారు.తదుపరి సమావేశం నుంచి ఏ జిల్లా కలెక్టర్ ఎంతమేర పరిశ్రమల్ని ప్రోత్సహించారన్న దానిపై సమీక్షిస్తామన్నారు.పులికాట్ సరస్సులో పర్యాటక ప్రాజెక్టును ప్రతిష్టాత్మక కంపెనీలకు అప్పగించి అభివృద్ధి చేయాలి అన్నారు.సూర్యలంక, గండికోట ప్రాజెక్టుల వద్ద పర్యాటక ఎకోసిస్టంను కూడా పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయాలి. స్థానికుల్ని ఈ ప్రాజెక్టుల్లో భాగస్వామ్యం చేయటం ద్వారా వేగంగా అభివృద్ధి జరుగుతుంది.జాతీయ రహదారులపై వే సైడ్ అమెనిటీస్, ఈవీ ఛార్జింగ్ స్టేషన్లు, నైట్ హాల్ట్ కోసం గదులు నిర్మాణం చేపడితే పెట్టుబడులు వస్తాయి. ఏపీ ఐఐసీ ద్వారా చేసే ల్యాండ్ అలాట్మెంట్ లో 5 ఎకరాల వరకూ కేటాయింపులు చేసేలా జిల్లా కలెక్టర్లకు ఆథరైజేషన్ ఇచ్చేలా చర్యలు తీసుకోవాలి.విజయవాడలోని డిస్నీల్యాండ్, భవానీ ఐ ల్యాండ్ లను పర్యాటకంగా అభివృద్ధి చేద్దాం అన్నారు.

అటవీ శాఖపై సీఎం చంద్రబాబు మాట్లాడుతూ నాలుగోసారి సీఎంగా చేస్తున్నాను.. కానీ గతంలో ఎన్నడూ లేని విధంగా ఈసారి అటవీ శాఖ విషయంలో చాలా ఫిర్యాదులు వస్తున్నాయి అన్నారు.దీనిపై ఇప్పటికే డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తో మాట్లాడానని తెలిపారు మళ్లీ మరోసారి మాట్లడతాను అన్నారు.పోలీసు డిపార్ట్మెంట్ పీపుల్ ఫ్రెండ్లీగా మారిపోయింది.కానీ ఫారెస్టు డిపార్టుమెంట్ పీపుల్ ఫ్రెండ్లీగా లేరన్నారు.గ్రీన్ కవర్ పెంచండి, బయోడైవర్సిటీకి వెళ్లాలి. ప్రజలు ఆహ్లాదంగా పర్యటించేందుకు ఉపయుక్తంగా పరిస్థితులు మారాలి అన్నారు.ఫారెస్టు అధికారులు జిల్లా కలెక్టర్ కిందే పనిచేయాలని గుర్తుంచుకోవాలి.అటవీ అధికారులు పట్టించుకోవడం లేదని ఫిర్యాదులు వస్తున్నాయి. నిబంధనలకు అనుగుణంగానే పర్యావరణహిత ప్రాజెక్టులకు సహకరించాలి.సర్వే చేస్తున్న సమయంలో ప్రైవేటు, అటవీ, ఎండోమెంట్ తదితర క్లాసిఫికేషన్ల ప్రకారం రిజర్వు ల్యాండ్ ను గుర్తించాలి.కొందరు అటవీ శాఖ అధికారుల ఇంప్రాక్టికల్ థింకింగ్ వల్ల ఇబ్బందులు వస్తున్నాయి.రిజన ప్రాంతాల్లో కూడా మౌలిక సదుపాయాలు కల్పించకపోతే ఎలా..? అన్నారు.శ్రీశైలంలో వస్తున్న భక్తులను అటవీ శాఖ అధికారులు అడ్డుకున్నారన్నారు.ఆ తర్వాత రోజు తొక్కిసలాట అయ్యే పరిస్థితి వచ్చింది.బద్వేలులోనూ అటవీ శాఖ ఇదే తరహాలో అటవీశాఖ వ్యవహరించింది.హిందుపూర్ దగ్గర ఓ ఎలక్ట్రానిక్స్ సిటీని ఏర్పాటు చేయాలని ఆలోచన చేస్తున్నా అన్నారు రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ద్వారా వినూత్న ఆలోచనలు చేయాలి అన్నారు.స్టార్టప్ కంపెనీలు, యువతలో ఉన్న ఇన్నోవేషన్లను ప్రోత్సహించేందుకు ఆర్‌టీజీ అధికారులు పని చేయాలి అన్నారు.ఆర్‌ఐటిహెచ్‌ను మరింత యాక్టీవ్ చేయాల్సిన అవసరం ఉంది.నూత్నంగా ఆలోచిస్తారు కాబట్టే..ఆర్‌ఐటిహెచ్‌ను యువ అధికారులను నియమించాం.యువ అధికారులకు సీనియర్లు సహకరించాలి. అన్నారు.వారికి హ్యాండ్ హోల్డింగ్ అందించాలి.నాలెడ్జి ఎకనామీ పెరిగేలా సేవల రంగాన్ని గణనీయంగా ప్రోత్సహించాలన్నారు.




గ్యాస్ కొరతపై పార్లమెంటు మెట్ల వద్ద గురువారం ఆందోళన చేస్తున్న రాహుల్ గాంధీ ఇతర ఎంపీలు

# రక్షణ ఉత్పత్తులలో టాప్ ఎపి

>> మత్స్యకార రంగాలను అభివృద్ధి చేస్తున్నట్లు వివరించారు. జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డ్రీమ్ ప్రాజెక్ట్ అని, దీని ద్వారా మత్స్యకారుల జీవన స్థితిగతులు మారనున్నట్లు చెప్పారు. జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ ఏర్పాటుతో 25 వేల మత్స్యకార కుటుంబాలకు ఉపాధి లభిస్తుందని, 1250 మేకనైజ్డ్ బోట్లు నిలుపుకునేలా, 41 వేల టన్నుల చేపల నిల్వ సామర్థంతో ఈ ఫిషింగ్ హార్బర్ ను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. మత్స్యకారులకు ఈ ప్రజా ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందని, ఇందులో ఎటువంటి సందేహం లేదని మంత్రి నారా లోకేష్ మత్స్యకారుల అభివృద్ధి కి దోహదపడుతుందన్నారు, ఆధునిక సాంకేతిక5 రంగాలు మరింత బలోపేతం అవుతాయని తెలిపారు. రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటుతో అభివృద్ధి కొత్తపుంతలు తొక్కుతుందన్నారు. విజనరీ లీడర్ చంద్రబాబు, యువనేత నారా లోకేష్ కృషితో రాష్ట్రంలో యువతకు ఉద్యోగ అవకాశాలు లభిస్తున్నాయని చెప్పారు.

# అంతా అస్తవ్యస్తం

>> దేశవ్యాప్తంగా లక్షలాది మంది తమ జీవనోపాధిని కోల్పోయి వీధిన పడుతున్నారు. ఢిల్లీ, నోయిడా వంటి నగరాల్లో గ్యాస్ సిలిండర్ల సరఫరా పూర్తిగా అస్తవ్యస్తమైంది. దీనితో ఇపుడు 50శాతానికిపైగా హోటళ్లు మూసివేయక తప్పడంలేదు. ఒక్క హోటల్ రంగంలోనే వేల సంఖ్యలో రెస్టారెంట్లు తాత్కాలికంగా మూతపడ్డాయి. ఇందులో పనిచేసే వెయిటర్లు, క్లీనర్లు, వంట మనుషులు మళ్లీ తమ సొంతూళ్లకు పయనమవుతున్నారు. కరోనా సమయంలో ఎలాగైతే పనిలేక ఇంటికి వెళ్ళామో ఇప్పుడు గ్యాస్ లేక మళ్లీ అదే పరిస్థితి వస్తోందని నోయిడాలోని ఒక రెస్టారెంట్ కార్మికుడు ఆవేదన వ్యక్తం చేశాడు. కొరతను ఆసరాగా చేసుకుని అక్రమ వ్యాపారులు కోట్లు గడిస్తున్నారు. సాధారణంగా దొరకాల్సిన వాణిజ్య సిలిండర్లు ఇప్పుడు కేవలం బ్లాక్ మార్కెట్లోనే దర్శనమిస్తున్నాయి. ధర రూ. 5,000 దాటినప్పటికీ గ్యాస్ దొరుకుతుందన్న గ్యారెంటీ లేదు. మరోవైపు, డొమెస్టిక్ గ్యాస్‌ను అక్రమంగా హోటళ్లకు మళ్లిస్తుండటంతో సామాన్యులకు కూడా వంట గ్యాస్ అందడం లేదు. ఉపాధి కోల్పోయిన లక్షలాది కుటుంబాలను ఆదుకోవడానికి ప్రభుత్వం తక్షణమే రంగంలోకి దిగాలని కార్మిక సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. ఇంధన సరఫరాను పునరుద్ధరించకపోతే, ఈ సంక్షోభం మరిన్ని ప్రాణాలను, ఆర్థిక వ్యవస్థను దెబ్బతీసే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. గ్యాస్ కొరతను సాకుగా చూపి ఏజెన్సీలు కృత్రిమ కొరతను సృష్టిస్తున్నాయి. అధికారికంగా బుక్ చేసుకున్న వారికి స్టాక్ లేదు అని చెబుతూనే, రూ.3,500 నుంచి రూ.4,000 వరకు ముట్టజెప్పే వారికి గుట్టుచప్పుడు కాకుండా సిలిండర్లు సరఫరా చేస్తున్నాయి. ముఖ్యంగా గ్రేటర్ హైదరాబాద్‌లో డిమాండ్ ఎక్కువగా ఉండటంతో, పొరుగు రాష్ట్రం మహారాష్ట్రలోని సోలాపూర్ నుంచి కూడా సిలిండర్లను అక్రమంగా తరలించి మాదాపూర్ వంటి ప్రాంతాల్లో అధిక ధరలకు విక్రయిస్తున్నట్టు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ప్రముఖ హోటళ్లపై ప్రభావం వాణిజ్య సిలిండర్ల ధరలు ఆకాశాన్ని తాకడంతో చిన్న హోటళ్లు మూతపడుతుండగా, ఐకానిక్ హోటల్స్ కూడా చేతులెత్తేస్తున్నాయి.హైదరాబాద్‌లో అత్యంత ప్రజాదరణ పొందిన బావర్చి హోటల్ ఒకరోజు మూతపడటం నగరంలో గ్యాస్ సంక్షోభానికి నిదర్శనంగా నిలిచింది.

ఐటీసీ వంటి దిగ్గజ హోటల్ గ్రూపులు సైతం తమ ఆహార సేవలలో అంతరాయం కలగవచ్చని కస్టమర్లకు ముందే సమాచారం ఇస్తున్నాయి. ప్రముఖ దేవాలయాల్లో ప్రసాదాల తయారీ, అన్నదాన కార్యక్రమాలు ప్రశ్నార్థకంగా మారాయి. రోజుకు 5 వేల కిలోల గ్యాస్ అవసరమయ్యే ఆలయంలో కేవలం 4 రోజుల నిల్వలు మాత్రమే ఉన్నాయి. ఉజ్జయినీ మహంకాళి, గణేశ్ ఆలయాల్లో 23 రోజులకు మించి గ్యాస్ లేదు. ఈ విపత్కర పరిస్థితులపై దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు చమురు సంస్థలతో అత్యవసర సమీక్ష నిర్వహించి, సరఫరాలో ఆలయాలకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు.

# ఆర్థిక ఆరోగ్యంలో ఎపి-17

>> రాష్ట్రాలను ఒక గ్రూప్‌గా చేసిన విడుదల చేసిన ర్యాంకుల్లో తొలి మూడు స్థానాలను ఒడిశా, గోవా, ఝార్ఖండ్‌లు ఆక్రమించాయి. చివరి మూడు స్థానాల్లో పంజాబ్, ఆంధ్రప్రదేశ్, పశ్చిమబెంగాల్‌లు నిలిచాయి. ఆంధ్రప్రదేశ్ 23.1 స్కోర్‌తో 17వ స్థానానికి పరిమితమైంది. ఇందులో రాష్ట్రానికి ఖర్చుల నాణ్యతలో 43.1, ఆదాయ సమీకరణలో 21.7, డెట్ ఇండెక్స్‌లో 36.6 మార్కులు వచ్చాయి. ఆర్థిక క్రమశిక్షణలో 9.9, అప్పుల సుస్థిరతలో 4.2 మార్కులు మాత్రమే దక్కాయి. రాష్ట్రం ఆదాయం-వ్యయం మధ్య నిరంతరం అసమతౌల్యత కొనసాగుతున్నట్లు నీతి ఆయోగ్ తెలిపింది.

# దాడులు ముమ్మరం

>> ఒకనివాసభవనంపై ఇరాన్‌డ్రోన్ దాడిచేసింది. సౌదీలోని షైబా చమురుక్షేత్రంపైనా ఇరాన్ దాడులుచేసింది. ఇరాక్ సముద్రజలాల్లో అమెరికా ఆయిల్‌ట్యాంకర్‌పై ఇరాన్ స్యూసైడ్‌బోట్ దాడిచేయడంతో ఒక భారతీయుడు చనిపోయాడు. అలాగే మొత్తం రెండునౌకలపై ఇరాన్‌దాడులుచేసినట్లు తేలింది.

**ఇరాన్ అణుకేంద్రం ధ్వంసంచేసాం..ఇజ్రాయెల్ ఐడిఎఫ్**

ఇరాన్‌లో ఉన్న ఒక న్యూక్లియర్ కేంద్రాన్ని తమ దాడుల్లో ధ్వంసంచేసినట్లు ఇజ్రాయెల్ రక్షణదళాలు వెల్లడించాయి. టెహ్రాన్‌కు ఆగ్నేయంగా 30 కిలోమీటర్ల దూరంలో ఉన్న తలేఘాన్ కాంపౌండ్‌పై ఇజ్రాయెల్ వైమానికదళాలు దాడిచేసినట్లు ఐడిఎఫ్ వెల్లడించింది. ఎఎండిప్రాజెక్టుకోసం ఇక్కడే పరీక్షలుచేసిందని, అందుకే ఈ కేంద్రాన్ని ధ్వంసంచేసామని ప్రకటించింది. ఇదిలా ఉంటే తాను తలుచుకుంటే గంటలోనే ఇరాన్ విద్యుత్ వ్యవస్థను నాశనంచేసేస్తామని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ హెచ్చరికలు జారీచేయడం ఉద్రిక్తతలను మరింతగా రెచ్చగొడుతున్నట్లు కనిపిస్తోంది. అలాగే హెజ్బొల్లా దాడులు కూడా ఉధృతం అయ్యాయి. ఒక్కరాత్రే సుమారు 200 రాకెట్లతో ఇజ్రాయెల్‌వైపు దాడులకు దిగింది. ఇజ్రాయెల్ ఇంటెలిజెన్స్‌కుసైతం చిక్కకుండా దాడులుచేసింది. యుద్ధంకోసం ఇప్పటివరకూ 17 బిలియన్ డాలర్లు ఖర్చుచేసినట్లు అమెరికా రక్షణ వ్యవస్థకేంద్రం పెంటగాన్ ప్రకటించింది. తొలి ఆరురోజులకే 11.3 బిలియన్ డాలర్లు వ్యయం అయింది.

**యుద్ధంముగించేందుకు షరతులు...పెజెష్కియాన్**

తమదేశంపై ఇజ్రాయెల్, అమెరికాలు యుద్ధం ముగించాలంటే షరతులు పాటించాల్సిందేనని ఇరాన్ అధ్యక్షుడు పెజెష్కియాన్ పేర్కొన్నారు. ఇరాన్ సహజ హక్కులను గుర్తించాలని, ఇరాన్ హక్కుల్ని గుర్తించడం, నష్టపరిహారం చెల్లించడం, భవిష్యత్తులో ఎలాంటిదాడులు ఉండవన్న గ్యారంటీలు ఇవ్వాలని పెజెష్కియాన్ అన్నారు.

**ప్రతీకారం తీర్చుకుంటాం...మొజ్తబా ఖమైనీ**

మినాబ్ స్కూలుపై జరిపిన అమానుష దాడికి ప్రతీకారం తీర్చుకుంటామని ఇరాన్ కొత్తసుప్రీం లీడర్ మొజ్తబా ఖమైని హెచ్చరించారు. తన తండ్రి హత్యతోపాటు చిన్నారుల హత్యకు అమెరికా, ఇజ్రాయెల్‌లు శిక్ష అనుభవించక తప్పదని, అమరుల శాంతికి ప్రతీకారం తప్పదని ఇరాన్ సుప్రీం లీడర్ తన మొట్టమొదటి సోషల్‌మీడియా పోస్టులో హెచ్చరించారు.

13-03Pg3exHMNWJQE.qxd:13-03Pg3exHMNWJQE.qxd 1/1/02 7:05 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం
: fb.com/vaartha Digital
Published from Visakhapatnam, Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
13-3-2026 శుక్రవారం సంపుటి: 32 సంచిక: 41 పేజీలు: 16 వెల: 6.50

గ్యాస్ సంక్షోభం మధ్య పుకార్లు వ్యాప్తి: ప్రధాని
బెంగాల్ గవర్నర్‌గా ఆర్ ఎన్ రవి బాధ్యతలు 5

# అంతా అస్తవ్యస్తం



## గ్యాస్ కొరతతో మూతపడుతున్న హోటళ్లు
ఆలయాల్లో ప్రసాదాలకు అడ్డంకులు
రంజాన్ మాసంలో హలీం తయారీకి ఇక్కట్లు
సిలిండర్ బ్లాక్‌లో రూ.4 నుంచి రూ.5వేలు
తక్షణ చర్యలకు ఉపక్రమించిన కేంద్ర, రాష్ట్రాలు

### బుకింగ్ గడువు 45 రోజులకు పెంపు
**న్యూఢిల్లీ, మార్చి 12:** వంటగ్యాస్ బుకింగ్ పిరియడ్‌పై కేంద్రం కీలక ప్రకటన చేసింది. మరోసారి బుకింగ్ కాలాన్ని పెంచింది. >>2

**న్యూఢిల్లీ, మార్చి 12:** అంతర్జాతీయంగా నెలకొన్న యుద్ధ మేఘాలు సామాన్యుడి బతుకును ఛిన్నాభిన్నం చేస్తున్నాయి. దేశవ్యాప్తంగా తలెత్తిన గ్యాస్ కొరత కరోనా కాలం నాటి భయానక లాక్‌డౌన్ రోజులను గుర్తుచేస్తోంది. ఇంధనం లేక వాహనాలు షెడ్లకే పరిమితం కాగా, గ్యాస్ దొరక్క హోటళ్లు, క్యాంటీన్లు మూత పడుతున్నాయి. >>2


గురువారం సౌదీ నుంచి ముంబయికి చేరుకున్న క్రూడాయిల్ నౌక

# అమరావతిలో క్రియేటివ్ సిటీ

రాష్ట్రంలో ఆతిథ్యరంగం అభివృద్ధికి కార్యాచరణ
విశాఖ, అమరావతి, తిరుపతి ప్రత్యేక అభివృద్ధి
స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో జిల్లాలకు ర్యాంకులు
కంభం చెరువు అభివృద్ధికి కృషి
జిల్లా కలెక్టర్ల సదస్సులో సీఎం చంద్రబాబు


గురువారం జిల్లా కలెక్టర్ల సదస్సులో ప్రసంగిస్తున్న సిఎం చంద్రబాబు

**విజయవాడ, మార్చి12, ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతిలో క్రియేటివ్ సిటీని ఏర్పాటు చేయనున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. ఏపీలో ఆతిథ్య రంగానికి మంచి అవకాశాలు ఉన్నందున ఆ దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులను సూచించారు. దానికోసం 50 వేల హోటల్ గదులు సిద్ధం కావాలన్నారు. ఏమీ లేని ప్రాంతాల్లోనే కొన్ని దేశాల్లో టూరిజం అభివృద్ధి చేస్తున్నారన్నారు. అందుకు అనుగుణంగా కార్యచరణ ప్రణాళిక అవసరమన్నారు. ఏపీలో అనేక చరిత్రాత్మక ప్రాంతాలు ఎన్నో పుణ్యక్షేత్రాలు ఉన్నందున, వాటిని అభివృద్ధి చేసే అంశంపై దృష్టి పెట్టాలని దిశానిర్దేశం చేశారు. గురువారం రెండో రోజు జిల్లా కలెక్టర్ల సదస్సులో రాష్ట్రంలో పెట్టుబడి ప్రతిపాదనలపై సీఎం చంద్రబాబు సమీక్షించారు. పెట్టుబడుల ప్రతిపాదనలపై జిల్లా కలెక్టర్లకు దిశానిర్దేశం చేశారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విషయంలో జిల్లా కలెక్టర్ల మధ్యపోటీ పెట్టాలని సీఎం సూచించారు. పెట్టుబడులు రాబట్టడం. వాటిని గ్రౌండ్ అయ్యేలా చూడడంలో కలెక్టర్లు ప్రోయాక్టీవ్ గా ఉండాలని సీఎం ఆదేశించారు.. జిల్లాల్లో ఉన్న అవకాశాలు., అనుకూలతల ఆధారంగా పెట్టుబడులు సహా వివిధ రంగాలను ప్రొత్సహించేలా కలెక్టర్లు ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. యుద్ధ ప్రభావాలదృష్ట్యా, విదేశాల కంటే స్థానికంగా ఉండే పర్యాటకానికి పెద్దఎత్తునఆకర్షణ పెరుగుతుందని సీఎం తెలిపారు. పాపికొండలు, గండికోట, భారత్ గ్రాండ్ కెన్యాన్, సూర్యలంక మరో గోవాగా తయారవుతుందన్నారు. తిమ్మమ్మ మర్రిమాను వద్ద మోలిక >>2

వడగాడ్పులతో ఒక్కరు కూడా మరణించరాదు: సిఎం 5



### నేడు 'అన్నదాత' నిధులు విడుదల
**విజయవాడ,మార్చి13,ప్రభాతవార్త ప్రతినిధి:** రైతులు ఎంతగానో ఎదురు చూస్తున్న పీఎం కిసాన్ సమ్మాన్ నిధులు మరో 2 రోజుల్లో బ్యాంకు ఖాతాల్లో నేరుగా జమ కానున్నాయి. పీఎం కిసాన్ 22వ విడత నిధులు మార్చి 13న విడుదల కానుండగా అదే రోజున ఏపీ రైతాంగానికి రాష్ట్ర ప్రభుత్వం అన్నదాత సుఖీభవ నిధులు విడుదల చేయాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. పీఎం కిసాన్ అన్నదాత సుఖీభవ 3వ విడత నిధులు ఈనెల 13న రైతుల ఖాతాలో జమ కానున్నాయి. >>2

# సిలిండర్ల కోసం బారులు

ఆందోళనతో ముందస్తు బుకింగ్‌లు
డీలర్ల వద్దకు వినియోగదారుల పరుగులు



**విజయవాడ, మార్చి 12, ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గ్యాస్ సంక్షోభం ఎక్కువవుతుంది. గ్యాస్‌కు ఎలాంటి కొరతలేదని, తగినన్ని నిల్వలున్నాయని ఇప్పటికే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటించాయి. గ్యాస్‌కు కొరత ఏర్పడవచ్చునన్న అంచనాతో రాష్ట్ర ప్రభుత్వం ముందస్తుగా చర్యలు తీసుకుంది. గృహ వినియోగ గ్యాస్‌కు కొరతరాకుండా అన్ని ఏర్పాట్లు చేసింది. అయినప్పటికి గ్యాస్ కొరత ఏర్పడితే ఎలా అనే దిశలో వినియోగదారులు ఆయా మాధ్యమాల్లో బుకింగ్‌లు చేస్తున్నారు. గృహ వినియోగదారులు భారీగా ముందస్తు బుకింగ్‌లకు ప్రయత్నిస్తున్నారు. దీంతో రాష్ట్రంలో ఇప్పుడు పానిక్ బుకింగ్స్ పెద్ద తలనొప్పిగామారాయి. ఈ ప్రభావం ఐవీఆర్ఎస్ (ఇంటెరాక్టివ్ వాయిస్ రెస్పాన్స్ సిస్టమ్) బుకింగ్స్ మీద పడి, సర్వర్ స్తంభించిపోతోంది. ఈ ప్యానిక్ >>2

### 125 రోజులకు పనిదినాల పెంపు
**సచివాలయం,మార్చి 12, ప్రభాత వార్త:** గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి కల్పనపై ప్రత్యేక దృష్టి సారించామని తెలిపారు. ముఖ్యంగా ఉపాధిహామీ స్థానంలో కేంద్ర ప్రభుత్వం కొత్తగా తీసుకురాబోతున్న వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ అజీవిక మిషన్-గ్రామీణ్ పథకం విధి విధానాలను ఆయన కలెక్టర్లకు వివరించారు. ప్రస్తుతం ఆర్థిక సంవత్సరం లో ఇప్పటివరకు 17.74కోట్ల పనిదినాలు కల్పించామని, దాదాపు 43.15లక్షల కుటుంబాలకు ఉపాధి చూపామని ఆయన తన ప్రజెంటేషన్‌లో వెల్లడించారు. అలాగే రాబోయే ఏడాదికి గాను రాష్ట్రానికి మెటీరియల్ కాంపోనెంట్ కింద రూ.3,400 కోట్లు రాబోతున్నాయని చెప్పారు. కొత్తగా రాబోతున్న "వీబీ-గ్రామ్ జీ" పథకంలో కూలీలకు ఎన్నో అదనపు ప్రయోజనాలు ఉన్నాయని శశిభూషణ్ కుమార్ తెలిపారు. ఇప్పటి వరకు ఏటా 100 రోజులు మాత్రమే ఉన్న పనిదినాలను ఈ కొత్త చట్టం కింది ప్రతి కుటుంబానికి 125 రోజులకు పెంచుతున్నట్లు ఆయన ప్రకటించారు.


గురువారం న్యూఢిల్లీలో కేంద్ర రవాణా మంత్రి నితిన్‌గడ్కరీకి వినతి పత్రం అందజేస్తున్న కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు

# త్వరలో 6 లేన్ల జాతీయ రహదారి

కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీతో కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు భేటీ

**శ్రీకాకుళం, మార్చి 12 ప్రభాతవార్త:** కేంద్ర రోడ్డు రవాణా మరియు రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కారిని అయన కార్యాలయంలో గురువారం నాడు కేంద్ర పౌర విమానయాన శాఖా మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు భేటి అయ్యారు. పార్లమెంట్ రెండవ విడత బడ్జెట్ సమావేశాల తీరుపై ఇరువురు మంత్రులు కాసేపు చర్చించుకున్నారు. అనంతరం శ్రీకాకుళం జిల్లాకు సంబంధించిన పలు పెండింగ్ ప్రాజెక్టులను నితిన్ గడ్కారి దృష్టిలో రామ్మోహన్ నాయుడు ఉంచారు. ఇందులో ప్రధానంగా జాతీయ రహదారి 16లోని నరసన్నపేట నుండి ఇచ్ఛాపురం వరకు సుమారు వంద కిలోమీటర్ల రహదారిని ఆరు వరుసలు చెయ్యాల్సిందిగా కోరారు. జిల్లాలో మూలపేట పోర్టు శరవేగంగా నిర్మాణం అవుతుండటంతో జాతీయ రహదారిని ఆనుకుని ఉన్న పట్టణాలు సైతం అభివృద్ధి చెందుతున్న తరుణంలో, భవిష్యత్ అవసరాలకు, ట్రాఫిక్ నియంత్రణకు ఆరు వరుసల జాతీయ రహధాని అత్యంత అవశ్యం అని పరిస్థితులను రామ్మోహన్ నాయుడు వివరించారు. నరసన్నపేట నుండి ఇచ్ఛాపురం వరకు ఉన్న ఫ్లై ఓవర్లు అన్ని ఇప్పటికే ఆరు వరుసలుగా ఉండటంతో కేవలం రహదారులను విస్తరణ చేస్తే సరిపోతుందని తెలిపారు. అదేవిధంగా శ్రీకాకుళం నగరంలోని నవభారత్ కూడలి వద్ద ఫ్లై ఓవర్ లేదా >>2

# రక్షణ ఉత్పత్తులలో టాప్ ఎపి



జువ్వల దిన్నెలో సాగర్ డిఫెన్స్ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసిన మంత్రి లోకేష్
మత్స్యకారులకు ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ

**బిట్రగుంట (నెల్లూరు), మార్చి 12, ప్రభాతవార్త :** రాష్ట్రాన్ని రక్షణ తయారీ, సముద్ర సాంకేతిక రంగాల్లో దేశంలోనే ప్రముఖ కేంద్రంగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తెలిపారు. గురువారం నెల్లూరు జిల్లా బోగోలు మండలం జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ సమీపంలో ఏర్పాటు చేయనున్న సాగర్ డిఫెన్స్ ఇంజనీరింగ్ సంస్థకు మంత్రి శంకుస్థాపన చేశారు. జరిగిన సభలో మంత్రి లోకేష్ మాట్లాడుతూ.. తమపై నమ్మకంతో ప్రపంచంలోనే గొప్ప పరిశ్రమను తమ రాష్ట్రంలో ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చిన కంపెనీ ప్రతినిధులను ప్రత్యేకంగా అభినందించారు. తన యువగళం పాదయాత్ర సమయంలో ప్రాంత మత్స్యకారులకు, వారి పిల్లలకు భవిష్యత్తుకు అండగా ఉంటామని హామీ ఇచ్చాను అని, ఆ హామీని నిలబెట్టుకుంటూ వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తున్నట్లు చెప్పారు. దేశ రక్షణ రంగానికి అవసరమైన అత్యాధునిక సాంకేతిక పరికరాల తయారీలో ఈ సంస్థ కీలక పాత్ర పోషించనుందని మంత్రి పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా ఆటోనమస్ మారిటైమ్ సిస్టమ్స్, అన్‌మ్యాన్డ్ సర్ఫేస్ వెసల్స్, ఆధునిక సముద్ర సాంకేతిక పరిజ్ఞానాల అభివృద్ధి జరగనుందని తెలిపారు. ఈ కంపెనీతో తనకు ఒక బలమైన అనుబంధం ఉందని చెప్పారు. రాష్ట్రానికి వచ్చిన ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టు, భారత స్వదేశీ రక్షణ తయారీ సామర్థ్యాన్ని ప్రపంచస్థాయికి తీసుకెళ్లడమే కాకుండా, సముద్ర సాంకేతికతలో వినూత్న ఆవిష్కరణలకు నాంది పలకనుంది. తీర ప్రాంత భద్రత, పర్యవేక్షణను మరింత బలోపేతం చేస్తూ, మత్స్యకార రంగం, పారిశ్రామిక నైపుణ్యాల అభివృద్ధికి ఈ కేంద్రం ఒక గొప్ప ఊతంగా నిలవనుందని లోకేష్ అన్నారు. ఈ ప్రాజెక్టు వల్ల ప్రత్యక్షంగా, పరోక్షంగా సుమారు వెయ్యి మందికి పైగా యువతకు ఉపాధి అవకాశాలు కల్పించబడనున్నాయని మంత్రి వెల్లడించారు. రాష్ట్ర యువతకు అధునాతన సాంకేతిక రంగాల్లో ఉద్యోగ అవకాశాలు అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. భారతదేశం సువిశాలమైన సముద్ర తీర ప్రాంతాన్ని కలిగి ఉందని, అందులో ఆంధ్రప్రదేశ్ రెండో స్థానంలో ఉందని మంత్రి చెప్పారు. సముద్ర తీర ప్రాంతాలను ఆధునిక పరిశ్రమల కేంద్రాలుగా అభివృద్ధి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం సంకల్పంతో పనిచేస్తోందన్నారు. లక్షలాది కుటుంబాలు రాష్ట్రంలో సముద్ర తీరంపై ఆధారపడి జీవిస్తున్నాయని, అందుకనే ముఖ్యమంత్రి ఈ రంగాన్ని అభివృద్ధి చేయాలని ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నట్లు చెప్పారు. ఆక్వా రంగం, >>2

# వైఎస్సార్సీ దేశంలోనే కీలకం

పార్టీ ఆవిర్భావ దినోత్సవంలో మాజీ సిఎం జగన్


వైఎస్సార్సీపీ వ్యవస్థాపక దినోత్సవంలో ప్రసంగిస్తున్న జగన్

**విజయవాడ,మార్చి12,ప్రభాతవార్తప్రతినిధి:** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ దేశంలోనే కీలకంగా. ఒక మార్క్‌గా నిల్చిందని ఆ పార్టీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. రాష్ట్రంలోనే కాదు, దేశ రాజకీయాల్లోనే ప్రబలంగా మన పార్టీ కనిపిస్తోందన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 16వ ఆవిర్భావ >>2



### ఆర్థిక ఆరోగ్యంలో ఎపి-17
**విజయవాడ మార్చి 12 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆర్థిక ఆరోగ్యపరంగా ఆంధ్రప్రదేశ్ 17వ స్థానంలో ఉన్నట్లు నీతి ఆయోగ్ బుధవారం విడుదల చేసిన ఫిస్కల్ హెల్త్ ఇండెక్స్ 2023-24 నివేదికలో పేర్కొంది మొత్తం 18 పెద్ద >>2

4



### బెజవాడలో మరో అమృత్ శాటిలైట్ రైల్వే స్టేషన్

ఇరాన్ విద్యుత్ వ్యవస్థను నాశనం చేస్తాం: ట్రంప్
షరతులు పాటిస్తేనే యుద్ధానికి ముగింపు: పెజెష్కియాన్
తండ్రి హత్యకు ప్రతీకారం తప్పదు: మొజ్తబా ఖమేనీ



# ప్రతీకార దాడులు ముమ్మరం

మండుతున్న దుబాయ్, కువైట్‌లోని పలు ప్రాంతాలు

**టెహ్రాన్ / జెరూసలెం, మార్చి 12:** మధ్యప్రాచ్యదేశాల్లో యుద్ధ ఉద్రిక్తతలు మరింత తీవ్రం అయ్యాయి. ఇజ్రాయెల్, అమెరికాల సంయుక్త దాడులు గురువారం కూడా ఉధృతంగా కొనసాగాయి. ఇరాన్‌లోని మొత్తం 130 లక్షాయలపైనే ఈ దాడులు విస్తృతంగా కొనసాగాయి. ఇప్పటివరకూ దాడుల్లో 1100 మందికిపైగా చిన్నారులు చనిపోయారని మధ్యప్రాచ్య ఏజెన్సీలు చెపుతున్నాయి. ఒక్క ఇరాన్ స్కూలులోనే 200 మందికిపైగా చనిపోతే 91 మంది లెబనాన్‌లోను, నలుగురు ఇజ్రాయెల్, ఒకరు కువైట్‌లో చనిపోయినట్లు తేలింది. యునిసెఫ్ తన నివేదికలో ఇదే తీరు కొనసాగితే మరింత సంక్షోభం ఎదురవుతుందని వేలాదిమంది చనిపోయే ప్రమాదం ఉందని హెచ్చరించింది. గల్ఫ్‌దేశాలలోని అమెరికా బేస్‌లపై దాడులతోపాటు శత్రుదేశాల్లోని మిలిటరీ స్థావరాలను కూడా ఇరాన్ టార్గెట్‌చేస్తోంది. గల్ఫ్‌దేశాలపై ఇరాన్‌చేస్తున్న దాడులు ఆదేశాల ఆర్థికవ్యవస్థ, భద్రతను ఆందోళనకు గురిచేస్తున్నాయి. దుబాయ్ డౌన్‌టౌన్‌లోని అల్‌బదా నివాసప్రాంతంలోడ్రోన్ పేలుడు జరిగింది. దుబాయ్‌క్రీక్ హార్బర్‌ప్రాంతంలో ఒకభవనాన్ని డ్రోన్ ఢీకొట్టింది. దుబాయ్‌తీరంలోవెళుతున్న కంటైనర్‌షిప్‌పై క్షిపణి దాడిజరిగింది. బహ్రెయిన్‌లోని మహర్రాక్ ద్వీపంపై ఇరాన్‌దాడి చేసింది. కువైట్‌లో కూడా >>2

13-3Pg7exHMNWJQE.qxd:13-3Pg7exHMNWJQE.qxd 1/1/02 6:10 AM Page 1



# రూ. వెయ్యి కోట్లతో రోడ్ల మరమ్మతులు చేపట్టాం

## కలెక్టర్ల కాన్ఫరెన్సులో సిఎం చంద్రబాబు

విజయవాడ, మార్చి 12 ప్రభాతవార్త ప్రతినిధి: "పల్లె పండుగ కింద గ్రామీణ ప్రాంతాల్లో రూ.4 వేల కోట్ల వ్యయం చేశాం. సంక్షేమ పథకాలు లాస్ట్ మైల్ డెలివరికి చేరడమనేది లక్ష్యంగా కలెక్టర్లు పనిచేయాలి. సంక్షేమం, అభివృద్ధి సమతూకంగా జిల్లా కలెక్టర్లు పనిచేయాలి. ప్రతీ ఒక్కరికీ ఇంటిస్థలం లేదా ఇంటిని మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఉగాదికి 2.50 లక్షల మందికి సామూహిక గృహప్రవేశాల కార్యక్రమాన్ని నిర్వహిస్తాం అన్నారు. ప్రతీ ఇంటికీ జేజేఎం కింద తాగునీటి కుళాయి ఇస్తాం. ప్రతి ఇంటికి ఇంటర్నెట్ అందేలా చర్యలు తీసుకుంటాం. సాలిడ్, లిక్విడ్ మేనేజ్మెంట్ ద్వారా గ్రామాలు పరిశుభ్రంగా ఉంచాలి. నెట్‌జీరో కాన్సెప్టుగా ఘన వ్యర్థాలను వేస్ట్ టూ ఎనర్జీ ప్లాంట్లకు తరలించాలి అన్నారు. తడి వ్యర్థాలను కాంపోస్టు తయారు చేసేందుకు మళ్లించాలి. 500 పాఠశాలల్లో నెట్‌జీరో కాన్సెప్టులో కిచెన్ గార్డెన్, బయోడైవర్సిటీలో భాగస్వాములను చేయాలి. వీబీజీ రామ్ జీ కింద రూ.9773 కోట్లు ఏపీకి కేటాయించారు. ఇప్పుడు ఈ పథకం డిమాండ్ డ్రివెన్ కాదు దీనికి అనుగుణంగా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి. పెట్టుడులు గురించి ఎలా ఆలోచిస్తున్నామో పేదలకు అందించే సంక్షేమం గురించి వారికి కల్పించే సాధికారత గురించీ కలెక్టర్లు ఆలోచించాలి" అని సిఎం అన్నారు.







# ప్రజాప్రతినిధుల ద్వారా లబ్ధిదారులకు సంక్షేమ లేఖలు

● పెట్టుబడుల గురించి ఆలోచించినట్టే పేదల గురించి ఆలోచించాలి ● వేధింపులు లేకుండా పన్నుల వసూళ్లు పెరగాలి ● ఎపిలో పనులు చేస్తూ వేరే రాష్ట్రాల్లో పన్నులు కడతామంటే ఎలా? ● విద్యార్థులకు గుర్తుండిపోయేలా యూనివర్శిటీల్లో స్నాతకోత్సవాలు ● 6వ జిల్లా కలెక్టర్ల కాన్ఫరెన్సులో ముఖ్యమంత్రి చంద్రబాబు

విజయవాడ, మార్చి 12 ప్రభాతవార్త ప్రతినిధి: రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున సంక్షేమ పథకాలు అందిస్తోందని... ఆ పథకాలకు సంబంధించిన ఓనర్షిప్ తీసుకోవాల్సిన బాధ్యత ప్రజా ప్రతినిధుల మీద ఉంటుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఈ మేరకు వివిధ పథకాల లబ్దిదారులకు ప్రజా ప్రతినిధుల ద్వారా సంక్షేమ లేఖలు అందించాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. 6వ జిల్లా కలెక్టర్ల సమావేశం రెండో రోజున సూపర్ సిక్స్, సంక్షేమం, ఆదాయార్జన శాఖలు, విద్య, నైపుణ్యాభివృద్ధి వంటి అంశాలపై సీఎం సమీక్షి ంచారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ "సంక్షేమ పథకాల అమలుకు సంబంధించి ప్రతి లబ్దిదారునికి ప్రభుత్వం తరపున లేఖను అందించేలా చర్యలు తీసుకోవాలి. ప్రతీ లబ్దిదారుకూ ప్రతీ నెలా ఏం లబ్ది కలిగిందో తెలిసేలా చేయాలి. ఏ కుటుంబానికి ఏం లబ్ది కలిగిందో తెలిస్తే అంతా పారదర్శకంగా ఉంటుంది. ప్రభుత్వం అందించే పెన్షన్, ఉచిత సిలెండర్, తల్లికి వందనం, ఫీజు రీయింబర్సుమెంట్ లాంటివి లబ్దిదారులకు తెలియాలి. పథకం అమలుచేసే ముందు లబ్దిదారుని ఖాతాలో డబ్బులు జమ చేసే ముందు ప్రతి లబ్దిదారు కుటుంబానికి సంక్షేమ లేఖలు అందేలా చూడాలి. దీపం 2.0 పథకానికి డిజిటల్ ఓచర్ జారీ చేసే అంశాన్ని పరిశీలించాలి. డీబీటీ పథకాల్లో ప్రోగ్రామబుల్ వోచర్లను లబ్దిదారులకు ఇస్తే వారు వినియోగించుకుంటారు. మార్చి 9 నాటికి 50.45 కోట్ల ప్రయాణాలను మహిళలు చేశారు. రూ.1775 కోట్లను ప్రభుత్వం ఆర్టీసీకి రీయింబర్సు చేసింది. డ్వాక్రా, మెప్మా సంఘాల సేవల్ని వినియోగించుకుని పీ4 సహా జీరో పావర్టీ కార్యక్రమాన్ని సమర్థవంతంగా చేపట్టాలి. కుటుంబ సాధికారిత సాధించేలా చర్యలు తీసుకోవాలి. సంపద సృష్టితో పాటు ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు అందేలా చూడాలి. సంక్షేమ పథకాల అమలుకు సంబంధించి క్యాలెండర్ విడుదల చేస్తాం. అన్నదాత సుఖీభవ ద్వారా రేపు మూడో విడత నిధులు విడుదల చేస్తున్నాం. అన్నా క్యాంటీన్ల ద్వారా 7.50 కోట్ల భోజనాలు ఇప్పటి వరకూ పేదలకు అందించ గలిగాం. అంగన్ వాడీ, ఆశాలకు గ్రాట్యూటీ అమలు చేస్తున్నాం. రూ. వెయ్యి కోట్లతో రోడ్ల మరమ్మత్తులు చేపట్టాం. పల్లె పండుగ కింద గ్రామీణ ప్రాంతాల్లో రూ.4 వేల కోట్ల వ్యయం చేశాం. సంక్షేమ పథకాలు లాస్ట్ మైల్ డెలివరికి చేరడమనేది లక్ష్యంగా కలెక్టర్లు పనిచేయాలి. సంక్షేమం, అభివృద్ధి సమతూకంగా జిల్లా కలెక్టర్లు పని చేయాలి. ప్రతీ ఒక్కరికి ఇంటి స్థలం లేదా ఇంటిని మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలి. ఉగాదికి 2.50 లక్షల మందికి సామూహిక గృహప్రవేశాల కార్యక్రమాన్ని నిర్వహిస్తాం. ప్రతీ ఇంటికీ జేజేఎం కింద తాగునీటి కుళాయి ఇస్తాం... ప్రతి ఇంటికి ఇంటర్నెట్ అందేలా చర్యలు తీసుకుంటాం. సాలిడ్, లిక్విడ్ మేనేజ్మెంట్ ద్వారా గ్రామాలు పరిశుభ్రంగా ఉంచాలి. నెట్ జీరో కాన్సెప్టుగా ఘన వ్యర్థాలను వేస్ట్ టూ ఎనర్జీ ప్లాంట్లకు తరలించాలి. తడి వ్యర్థాలను కాంపోస్టు తయారు చేసేందుకు మళ్లించాలి. 500 పాఠశాలల్లో నెట్ జీరో కాన్సెప్టులో కిచెన్ గార్డెన్, బయోడైవర్సిటీలో భాగస్వాములను చేయాలి. వీబీజీ రామ్ జీ కింద రూ.9773 కోట్లు ఏపీకి కేటాయించారు. ఇప్పుడు ఈ పథకం డిమాండ్ డ్రివెన్ కాదు... దీనికి అనుగుణంగా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి. పెట్టుడులు గురించి ఎలా ఆలోచిస్తున్నామో... పేదలకు అందించే సంక్షేమం గురించి... వారికి కల్పించే సాధికారత గురించీ కలెక్టర్లు ఆలోచించాలి" అని సీఎం చంద్రబాబు సూచించారు.

**ప్రతి రంగంలో వృద్ధి సాధించి జీఎస్డీపీ లక్ష్యాన్ని చేరుకోవాలి:** "పన్ను ఎగవేతలు లేకుండా పటిష్టమైన కార్యాచరణ చేపట్టాలి. ఇండస్ట్రీ, సర్వీస్ సెక్టార్ అభివృద్ధి జరిగితే... ప్రభుత్వానికి పెద్ద ఎత్తున వస్తుంది. ప్రతీ రంగంలోనూ వృద్ధి సాధించటం ద్వారా జీఎస్డీపీ లక్ష్యాన్ని చేరుకోవాలి. కొందరు కాంట్రాక్టర్లు తమ కార్యాలయాలు వేరే రాష్ట్రాల్లో పెట్టుకున్నారు. పనులు మాత్రం మన రాష్ట్రంలో చేస్తున్నారు. టెండర్లు, వర్క్ ఆర్డర్లలోని కాంట్రాక్టర్ల నుంచి ఆదాయం రావటం లేదు. ఇది సరి కాదు. జాతీయ రహదారులు, రైల్వేలు, ఇతర ప్రాజెక్టుల పనుల్లో కాంట్రాక్టర్లు చెల్లించే పన్నులు మన రాష్ట్రంలో చెల్లించేలా చూడాలి. పన్ను వసూళ్ల విషయంలో అనవసరపు వేధింపులు వద్దు. పన్ను ఎగవేతలు ఉండకూడదు. పన్నుల పరిధిలో ఉన్నవారు తప్పించుకోవడానికి వీల్లేదు... పన్నులు చెల్లించేలా చూడాలి. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ వినియోగించి పన్ను ఎగవేతకు పాల్పడకుండా చర్యలు తీసుకోవాలి. పాఠ్యాంశాల్లో కాలానుగుణంగా మార్పులు రావాలి. ప్రస్తుత అవసరాలు, అభివృద్ధికి అనుగుణంగా పాఠ్యాంశాలు ఉండాలి. విదినిళిగి సహా వివిధ కేంద్ర ప్రభుత్వ సంస్థలను, విశ్వవిద్యాలయాలను సంప్రదించి అధ్యయనం చేయాలి. వయోజన విద్యకు సంబంధించి అక్షరాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించటంలో కలెక్టర్లు పూర్తి శ్రద్ధ పెట్టాలి. జాతీయ స్థాయి విద్యా సంస్థలు అనుసరిస్తున్న పాఠ్యాంశాలు... మన విశ్వవిద్యాలయాల్లో బోధిస్తున్న పాఠ్యాంశాలను సమీక్షించాలి. జాతీయ, అంతర్జాతీయ విద్యాబోధన ప్రమాణాల్లో ఎక్కడున్నామనేది అధ్యయనం చేయాలి. తమిళనాడు, కర్ణాటక, ఏపీ రాష్ట్రాలు ఉన్నత విద్యలో అగ్రస్థానంలో ఉన్నాయి. గత పాలనలో టీచర్లను కూడా రిక్రూట్ చేయలేకపోయారు. స్కిల్ డెవలప్మెంట్‌ను రీస్ట్రక్చర్ చేసి... ఉద్యోగావకాశాలు లభించేలా చర్యలు చేపట్టాలి. స్నాతకోత్సవాలను ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలి. విదేశాల్లో దీనిని అపురూపమైన ఘట్టంగా నిర్వహిస్తారు. విద్యార్థులకు చిరస్థాయిగా గుర్తుండి పోయేలా విశ్వవిద్యాలయాల్లో కాన్వోకేషన్ ప్రక్రియ జరగాలి. ప్రాథమిక, మాధ్యమిక, ఉన్నత విద్యా సంస్థల రేటింగ్ ఎలా ఉందో పరిశీలించాలి." అని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఈ సమావేశంలో మంత్రులు, వివిధ శాఖల ఉన్నతాధికారులు, జిల్లాల కలెక్టర్లు పాల్గొన్నారు.



# అరకు కౌని పేరుతో సాంప్రదాయ గిరిజన వంటకాలతో మిల్లెట్ మీల్

## గిరిజన మిల్లెట్ ఫుడ్ మెనూను ఆవిష్కరించిన సిఎం చంద్రబాబు

విజయవాడ, మార్చి 12 ప్రభాతవార్త ప్రతినిధి: అరకు కౌని పేరుతో రూపొందించిన తొలి గిరిజన ఆర్గానిక్ మిల్లెట్ ఫుడ్ మెనూను ముఖ్యమంత్రి చంద్రబాబు ఆవిష్కరించారు. రాష్ట్ర సచివాలయంలో గురువారం 6వ జిల్లా కలెక్టర్ల సదస్సు రెండో రోజున ఏర్పాటు చేసిన ఈ ఆర్గానిక్ మిల్లెట్ ఆహార ఉత్పత్తుల స్టాల్‌ను సీఎం చంద్రబాబు సందర్శించారు. గిరిజనులు పండించిన కొర్రలు, రాగులు, సామలు, కాకిజొన్నలు, గంట్లు, మొక్కజొన్న, కొండ కందులు, రాజ్మాతో చేసిన కొర్ర పాయసం, రాగి చపాతీ, సామల పులిహోర, కాంట్ల అంబలి, కార్న్ వడ, తూర్ దాల్ కర్రీ వంటి ఆహార ఉత్పత్తులను అక్కడ ప్రదర్శించారు. ఈ ఆహార ఉత్పత్తులను ముఖ్యమంత్రి చంద్రబాబు పరిశీలించి రుచి చూశారు. గిరిజనుల ఆహార సంప్రదాయాలను గౌరవిస్తూ ఆరోగ్యకరమైన మిల్లెట్ ఆహారాన్ని మరింత ప్రోత్సహించాలని సీఎం సూచించారు. టూరిజం, ఇండియన్ కలినరీ ఇన్‌స్టిట్యూట్ కలిసి రాష్ట్రంలోని స్టార్ హోటళ్లు, ఆతిథ్య సంస్థలకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహించనున్నాయని సీఎంకు అధికారులు తెలిపారు. ప్రముఖ హోటళ్లు, రెస్టారెంట్లలో అరకు కౌని వంటకాలను వారి మెనూలో చేర్చడం ద్వారా గిరిజన మిల్లెట్ మీల్స్‌ను ప్రోత్సాహించాలన్నారు. మిల్లెట్ థాళీని పరిశీలించిన ముఖ్యమంత్రి చంద్రబాబు... జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్, మంత్రి గుమ్మిడి సంధ్యారాణిని అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు అచ్చెన్నాయుడు, అధికారులు పాల్గొన్నారు.

# ఉద్యోగులకు ప్రభుత్వం వరాలు

## - 2 నెలల పితృత్వ సెలవులు, ఐవిఎఫ్ రాయితీ

విజయవాడ, మార్చి 12 ప్రభాతవార్త ప్రతినిధి: ఏపీ ప్రభుత్వం ఉద్యోగుల సంక్షేమం, జనాభా నియంత్రణ విధానాలపై పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. రాష్ట్రంలో తగ్గుతున్న జనాభా వృద్ధి రేటును పెంచే లక్ష్యంతో మూడో సంతానం పొందిన పురుష ఉద్యోగులకు ప్రయోగాత్మకంగా రెండు నెలల పాటు పితృత్వ సెలవులు మంజూరు చేయనున్నట్లు ప్రకటించింది. అమరావతిలో జరిగిన కలెక్టర్ల సదస్సులో వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమశాఖ కార్యదర్శి సౌరభ్ గౌర్ ఈ వివరాలు వెల్లడించారు. పిల్లల సంరక్షణలో తల్లిదండ్రుల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడమే దీని ముఖ్య ఉద్దేశమని ఆయన తెలిపారు.

**మహిళా ఉద్యోగులకు అండగా ప్రభుత్వం:** మహిళా ఉద్యోగుల సౌకర్యార్థం కూడా ప్రభుత్వం పలు చర్యలు చేపట్టింది. 50 మందికి పైగా మహిళా సిబ్బంది ఉన్న కార్యాలయాల్లో తప్పనిసరిగా చైల్డ్ కేర్ సెంటర్లు ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. రాష్ట్రవ్యాప్తంగా మహిళల కోసం పింక్ టాయిలెట్లు, షీ క్యాబ్స్ సేవలను మరింత విస్తృతం చేయనున్నారు. దీనికి తోడు రూ.172 కోట్ల వ్యయంతో 23 వర్కింగ్ ఉమెన్స్ హాస్టళ్లకు ప్రభుత్వం మంజూరు ఇచ్చింది. ఒక్క విశాఖలోనే మూడు హాస్టళ్లను నిర్మిస్తున్నారు. భవిష్యత్తులో ప్రతి లక్ష పట్టణ జనాభాకు కనీసం ఒక వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్ ఉండేలా చూడాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.

**రెండో బిడ్డకు రూ.25 వేల ప్రోత్సాహం:** సంతానలేమితో బాధపడుతున్న దంపతులకు ప్రభుత్వం అండగా నిలవనుంది. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఐవీఎఫ్ వంటి సంతాన సాఫల్య చికిత్సలకు రాయితీ కల్పించనున్నారు. రెండో సంతానం నుంచి రూ.25 వేల ఆర్థిక ప్రోత్సాహకాన్ని కూడా అందించాలని నిర్ణయించారు.

మరోవైపు రాష్ట్రంలో అధికంగా ఉన్న సిజేరియన్ ప్రసవాలను తగ్గించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ప్రస్తుతం 67.5 శాతంగా ఉన్న సీసెక్షన్ల రేటును 40 శాతం కంటే తక్కువకు తీసుకురావాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నారు. ఉద్యోగుల ఆరోగ్యంపై కూడా ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ పెట్టింది. పదవీ విరమణకు రెండేళ్లు ముందున్న సుమారు 50 వేల మంది ఉద్యోగులకు వెల్‌నెస్ లీవ్ పేరుతో సరికొత్త ప్రయోజనాన్ని ప్రకటించింది. దీని కింద ఉద్యోగులకు 15 రోజుల పాటు ప్రత్యేక సెలవుతో పాటు ఆరోగ్య పరీక్షల కోసం రూ.50 వేల వరకు ఆర్థిక సహాయం అందించనున్నారు. వీటితో పాటు ప్రతి కుటుంబానికి సమగ్ర ఆరోగ్య బీమా అందించే సంజీవని, ప్రతి నాలుగో శనివారం ఆరోగ్య ఆంధ్ర ప్రజా వేదిక వంటి కార్యక్రమాల ద్వారా ప్రజల ఆరోగ్యాన్ని మెరుగుపరిచేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని అధికారులు వివరించారు.



# కేంద్రం నుంచి మిగులు నిధులు తీసుకురండి

## కలెక్టర్లకు మంత్రి పయ్యావుల సూచన

విజయవాడ మార్చి 12 ప్రభాతవార్త ప్రతినిధి: ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ముగియనున్న తరుణంలో కేంద్ర ప్రభుత్వ పథకాల నిధుల్ని పూర్తిగా ఖర్చు చేయడంపై, కేంద్రం వద్ద ఉన్న మిగులు నిధుల్ని తెచ్చుకోవడంపై కలెక్టర్లు, కార్యదర్శులు దృష్టి పెట్టాలని ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ సూచించారు. వివిధ శాఖల కార్యదర్శులు ఢిల్లీలో మకాం వేసి కేంద్రం ఖర్చు చేయని నిధుల్ని గుర్తించి, తీసుకురావాలని కలెక్టర్ల సదస్సులో కోరారు. కేంద్రం నుంచి ప్రతి రూపాయీ తెచ్చుకోవాలి. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ రూ.2వేల కోట్ల బిల్లులు మంజూరు చేశారు. ఆ నిధులు చెల్లించేందుకు సిద్దంగా ఉన్నాం కానీ, ఇంకా బిల్లులు రాలేదు అని తెలిపారు. బడ్జెట్ సామాన్యులకూ అర్థమయ్యేలా క్షేత్రస్థాయిలో అవగాహన సదస్సులు నిర్వహించాలని సీఎం ఆదేశించారని తేదీలను త్వరలో ప్రకటిస్తారని తెలిపారు. ఆలోగా ఆయా శాఖలకు 2026-27 బడ్జెట్‌గా పొందుపరిచిన నిధులను కార్యదర్శులను జిల్లాలవారీగా కేటాయించి, నివేదిక తయారు చేయాలన్నారు. పది సూత్రాలను బెంచ్ మార్క్‌గా తీసుకొని, జిల్లా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలని మంత్రి పయ్యావుల తెలిపారు.



ఏర్పాట్లు పరిశీలిస్తున్న ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావ్

# సిఎం పర్యటనకు ఏర్పాట్లు పూర్తి

గన్నవరం(కృష్ణా), మార్చి 12 ప్రభాతవార్త: ముఖ్యమంత్రి చంద్రబాబు కృష్ణా జిల్లా గన్నవరం మండలంలో నేడు (శుక్రవారం) పర్యటించనున్నారు. ఈమేరకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేసారు. సాయంత్రం వెలగపూడి సచివాలయం నుండి హెలికాప్టర్‌లో బయలుదేరి 4.15 గంటలకు గన్నవరం మండలం కొండపావులూరు ఎన్‌డిఆర్ఎఫ్ ప్రాంగణానికి చేరుకుంటారు. అక్కడి నుండి సూరంపల్లి లోని మామిడితోటల్లో రైతులతో జరిగే ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొంటారు. 5గంటలకు అక్కడి నుండి బయలుదేరి మాదలవారిగూడెంలోని ప్రజావేదికకు చేరుకుంటారు. ఇక్కడ పియం కిస్సాన్-అన్నదాత సుఖీభవ నిధులు విడుదల చేసి బహిరంగసభలో రైతులనుద్దేశించి ప్రసంగిస్తారు. ఈ కార్యక్రమం పూర్తయిన అనంతరం 7గంటలకు చంద్రబాబు ఇక్కడి నుండి బయలుదేరి గన్నవరం విమానాశ్రయానికి చేరుకుని విమానంలో హైదరాబాద్ వెళతారు. ముఖ్యమంత్రి రాక సందర్భంగా అధికారులు అన్ని ఏర్పాట్లు చేసారు.

# బెజవాడలో మరో అమృత్ శాటిలైట్ రైల్వేస్టేషన్

● రాయనపాడులో రూ.20 కోట్లతో అధునాతన సౌకర్యాలతో నిర్మాణం ● త్వరలో ప్రధాని మోడీ చేతుల మీదుగా ప్రారంభం

విజయవాడ, మార్చి 12 ప్రభాతవార్త ప్రతినిధి: విజయవాడ నగర పరిధిలో మరో ప్రత్యామ్నాయ రైల్వేస్టేషన్ అందుబాటులోకి రాబోతుంది. ప్రధాన రైల్వే జంక్షన్‌కు సమీపంగా ఉన్న ప్రత్యేక ఆకర్షణగా రాయనపాడులో అమృత్ శాటిలైట్ రైల్వేస్టేషన్ సుమారు రూ.20 కోట్ల వ్యయంతో అధునాతన సౌకర్యాలతో నిర్మించారు. నిత్యం అత్యంత రద్దీగా ఉండే విజయవాడ ప్రధాన స్టేషన్‌పై వత్తిడి తగ్గించేందుకు ప్రత్యామ్నాయంగా ఈ శాటిలైట్ రైల్వే సేష్టన్‌ను ఏర్పాటు చేస్తున్నారు. దేశ ప్రధాని నరేంద్రమోడీ స్వయంగా ఈ ప్రాజెక్టును ప్రారంభిస్తారు. ప్రస్తుతం బెజవాడ స్టేషన్ మీదుగా ప్రయాణించే వారి సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది. అక్కడ 10 ప్లాట్‌ఫాంలు ఉండగా వాటిని పెంచే అవకాశాల్లేవు. విజయవాడ రైల్వేస్టేషన్‌లో రద్దీ తగ్గించి ప్రయాణికులను వేగంగా గమ్యస్థానాలకు చేర్చేలా రైల్వేశాఖ ప్రణాళికలు రూపొందించింది. పెరిగిన రాకపోకలకు అనుగుణంగా 3 శాటిలైట్ స్టేషన్లను అభివృద్ధి చేసింది. ఇప్పటికే విజయవాడ రైల్వే జంక్షన్ పరిధిలో గుణదల, రామవరప్పాడులో శాటిలైట్ స్టేషన్లు అభివృద్ధి చేయగా అదే తరహాలో రాయనపాడు స్టేషన్‌ను నిర్మించింది. ప్రయాణికుల అంచనాలకు అనుగుణంగా అధునాతన హంగులతో తీర్చిదిద్దింది. ప్రయాణికుల కోసం టికెట్ బుకింగ్ కేంద్రాలు, సువిశాలమైన ప్లాట్ ఫాంలు, వేచి ఉండే ప్రాంతాలు, ఏసీ వెయింటింగ్ హాళ్లు, ఎల్ఇడి లైటింగ్‌లు, అధునాతన ప్యాసింజర్ సమాచార వ్యవస్థ, ఎస్కలేటర్లు, పార్కింగ్ ఇలా అన్ని హంగులనూ ఏర్పాటు చేశారు. హైదరాబాద్ నుంచి విశాఖ రూట్‌లో నడిచే పలు రైళ్లను విజయవాడ స్టేషన్‌కు వెళ్లకుండా ఈ స్టేషన్ మీదుగా మళ్లిస్తారు. తద్వారా బెజవాడ స్టేషన్‌లో రద్దీ తగ్గిస్తూనే ట్రాఫిక్ కష్టాల బారిన పడకుండా చర్యలు తీసుకుంటున్నారు. స్టేషన్ ప్లాట్ ఫాం పైభాగం, భవనాలపై పెద్దఎత్తున సోలార్ ప్యానళ్లు ఏర్పాటు చేసి ఈ స్టేషన్‌కు అవసరమయ్యే 40 కిలోవాట్ల విద్యుత్‌ను అక్కడే తయారు చేస్తూ వినియోగిస్తున్నారు. స్టేషన్ మొత్తంగా సోలార్ వెలుగులను నింపి విద్యుత్ వినియోగం తగ్గించారు. సంప్రదాయ కళలతో వేసిన డిజైన్లు రాత్రి వేళల్లో మరింత ఆకర్షించేలా రంగురంగులతో విద్యుత్ లైటింగ్ ఏర్పాటు చేశారు. మరికొన్ని రోజుల్లోనే ప్రధాని మోదీ చేతుల మీదుగా ఈ స్టేషన్ ప్రారంభం కానుంది.

# వరదల నియంత్రణకు కేంద్ర ప్రాయోజిత పథకం

## ఎంపీ పుట్టా మహేష్ ప్రశ్నకు బదులిచ్చిన కేంద్ర మంత్రి

విజయవాడ, మార్చి 12 ప్రభాతవార్తప్రతినిధి: వరద నియంత్రణ, సముద్ర కోత నిరోధక పనుల కోసం రాష్ట్రాలకు 2021 -26 కాలానికి గాను సహాయం అందించడానికి కేంద్ర ప్రాయోజిత "వరద నిర్వహణ, సరిహద్దు ప్రాంతాల కార్యక్రమాన్ని'అమలు చేస్తోందని కేంద్ర జల్ శక్తి శాఖ సహాయ మంత్రి రాజ్ భూషణ్ చౌదరి తెలిపారు. వరద నష్టాన్ని తగ్గించడం కోసం ఏలూరు సహా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తోన్న వివిధ పథకాలు, కార్యక్రమాల వివరాలు కోరుతూ ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అడిగిన ప్రశ్నకు గురువారం లోక్‌సభలో కేంద్ర మంత్రి సమాధానం ఇచ్చారు. ఎఫ్ఎంబిఎపి కింద చేర్చడానికి ఇప్పటివరకూ ఆంధ్రప్రదేశ్ నుండి ఎటువంటి ప్రాజెక్టు ప్రతిపాదన అందలేదన్నారు. సంబంధిత రాష్ట్ర ప్రభుత్వాలు అవసరమైన సర్వేలు నిర్వహించడంతో సహా వరద నిర్వహణ, కోత నిరోధక పథకాలను వారి ప్రాధాన్యత ప్రకారం రూపొందించి అమలు చేస్తాయన్నారు. కీలకమైన ప్రాంతాలలో వరదల నిర్వహణకు సాంకేతిక మార్గదర్శకత్వం మరియు ప్రోత్సాహక ఆర్థిక సహాయం అందించడం ద్వారా కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు తోడ్పడుతుందని కేంద్ర మంత్రి రాజ్ భూషణ్ చౌదరి తెలిపారు.

ఏలూరు జిల్లాలోని తమ్మిలేరు, ఎర్రకాలవ, కొవ్వాడ కాల్వల వరద రక్షణ పనులపై ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ప్రత్యేకంగా అడిగిన ప్రశ్నకు సమాధానం ఇచ్చిన కేంద్ర మంత్రి, రూ.470.71 లక్షల రాష్ట్ర విపత్తు ఉపశమన నిధులు ఉపయోగించి ఇప్పటికే ఈ కాలువలపై వరద నిర్వహణ పనులు చేపట్టినట్లు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తెలియచేసినట్లు స్పష్టం చేశారు. వరద నిర్వహణకు నిర్మాణేతర చర్యలలో భాగంగా, కేంద్ర జల సంఘం ఆంధ్రప్రదేశ్‌లో 36 జల పరిశీలన కేంద్రాలను నిర్వహిస్తోందని, వాటిలో రెండు ఏలూరు జిల్లాలో ఉన్నాయన్నారు. అదేవిధంగా కేంద్ర జల సంఘం ఆంధ్రప్రదేశ్‌లో 21 వరద అంచనా కేంద్రాలను కూడా నిర్వహిస్తోందని, వాటిలో ఒకటి ఏలూరు జిల్లాలో ఉందని తెలిపారు. వరద పీడిత గ్రామాల్లో వరద నిర్వహణ, భద్రతా పద్ధతుల గురించి ప్రజలకు అవగాహన కల్పించడానికి రెవెన్యూ, అటవీ శాఖలు, జలవనరుల శాఖతో కలిసి వివిధ కార్యక్రమాలను చేపట్టినట్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం తెలియజేసిందని కేంద్ర మంత్రి వివరించారు.

# చట్టంలో డిజిటల్ అరెస్టులు లేనేలేవు

విజయవాడ, మార్చి 12, ప్రభాతవార్త: చట్టాల్లో డిజిటల్ అరెస్ట్ అనే ప్రక్రియ లేనేలేదని సైబర్ క్రైమ్ ఎస్ఐ లోవరాజు తేల్చిచెప్పారు. విజయవాడ గుణదల లోని నర్సింగ్ కళాశాల్లో గురువారం సైబర్‌క్రైమ్‌పై అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ సైబర్ నేరాలను అరికట్టాలంటే ప్రజల్లో అవగాహన కల్పించాల్సి ఉందన్నారు. సెల్‌ఫోన్‌లకు గుర్తుతెలియని నెంబర్‌ల నుండి వచ్చే లింక్‌లను క్లిక్ చేయకూడదన్నారు. సైబర్ వలలో చిక్కకుండా ఉండేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. జిల్లా ఉపాధి కల్పనాధికారి మధుభూషణ్, ప్రాంతీయ అధికారి రామ్‌మోహన్ రెడ్డి, స్టెప్ క్రిషి మేనేజర్ డి.సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# వర్సిటీలన్నిటికీ ఒకే చట్టం: కోనా శశిధర్

విజయవాడ, మార్చి 12 ప్రభాతవార్త: రాష్ట్రంలోని ఒక్కో యూనివర్శిటీకి ప్రత్యేక యూనివర్శిటీ చట్టాలు ఉన్నాయని, అలా కాకుండా అన్ని యూనివర్శిటీలకు ఏకీకృత చట్టం తీసుకువచ్చేలా ప్రయత్నాలు చేస్తున్నామని విద్యాశాఖ కార్యదర్శి కోనా శశిధర్ కలెక్టర్‌ల సదస్సులో తెలిపారు. కలెక్టర్ల సదస్సులో విద్యాశాఖ ప్రగతిని వివరిస్తూ ఈవిషయాన్ని వెల్లడించారు. యూనివర్శిటీలు అన్నిటికీ ఒకే చట్టం తీసుకువచ్చే ప్రయత్నాలకు కలెక్టర్లు సలహాలు సూచనలు ఇవ్వాలని కోరారు. రాష్ట్రంలో విద్యావ్యవస్థను మెరుగుపరచేందుకు మంత్రి నారా లోకేష్ చేస్తున్న ప్రయత్నాలు సత్ఫలితాలు ఇస్తున్నాయన్నారు. పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరిగిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 11వేల అంగన్‌వాడీలను ప్రభుత్వ పాఠశాలలతో అనుసంధానం చేసామన్నారు.

# బాలుడి హత్య కేసులో ముగ్గురికి యావజ్జీవ శిక్ష

## జరిమానా విధింపు... అనంతపురం జిల్లా కోర్టు తీర్పు



అనంతపురం, మార్చి 12 ప్రభాతవార్త బ్యూరో: అనంతపురం జిల్లాలో ఒక బాలుడు హత్య కేసులో ముగ్గురికి యావజ్జీవ కారాగార శిక్షను, ముగ్గురికి జరిమానా విధిస్తూ గురువారం జిల్లా కోర్టు సంచలన తీర్పు ఇచ్చింది. శెట్టూరు మండలం తిప్పనపల్లి గ్రామానికికి చెందిన సన్న ఈరన్న, చిత్తప్పలు స్వయాన అన్నదమ్ములు. వీరికి భూ తగాదాలు ఉన్నాయి. ఈక్రమంలో 06.04.2022న సన్న ఈరన్న కుమారుడు విష్ణువర్ధన్ (11) తన చిన్నాన్న గొల్ల చిత్తప్ప తోటలోకి నీళ్లు తాగడానికి వెళ్లాడు. అక్కడ మామిడిపండు, వేరుశనగ కాయలు తీసుకున్న విషయంపై చిత్తప్ప బాలుడిని ఎందుకు తోటలోకి వచ్చావని ప్రశ్నించాడు. దీనికి బాలుడు "ఈ తోటలో నాకు కూడా హక్కు ఉంది" అని చెప్పడంతో కోపోద్రిక్తుడైన చిత్తప్ప, బాలుడి తాత గొల్ల ఈరన్న, మామ మురుకుందప్ప ముగ్గురు కలిసి బాలుడిపై దాడి చేసి అక్కడే ఉన్న తాడుతో మెడకు బిగించి హత్య చేశారు. అనంతరం మృతదేహాన్ని టార్పాలిన్ పట్టలో చుట్టి గడ్డివాములో దాచిపెట్టి అక్కడి నుండి వెళ్లిపోయారు. ఈ ఘటనపై బాలుడి తండ్రి సన్న ఈరన్న శెట్టూరు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, అప్పటి ఎస్ఐ యువరాజు కేసు నమోదు చేశారు.

ఈ కేసును కళ్యాణదుర్గం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కె. శ్రీనివాసులు దర్యాప్తు చేసి కోర్టులో చార్జ్‌షీట్ దాఖలు చేశారు. ప్రాసిక్యూషన్ తరఫున పబ్లిక్ ప్రాసిక్యూటర్ రాచమల్లు హరినాథ్ రెడ్డి, పబ్లిక్ ప్రాసిక్యూటర్ వనమాల సుబ్బలక్ష్మి కేసును వాదించారు. విచారణ అనంతరం జిల్లా జడ్జి భీమారావు గురువారం తుది తీర్పు వెల్లడించారు. ఈ కేసులో ముగ్గురికి జీవిత ఖైదు విధించడంతో పాటు మొదటి ముద్దాయికి రూ.25 వేలు, రెండవ ముద్దాయికి రూ.50 వేలు, మూడవ ముద్దాయికి రూ.10 వేలు జరిమానా విధించారు. జరిమానా చెల్లించని పక్షంలో అదనంగా మూడు నెలల శిక్ష అనుభవించాలని కోర్టు ఆదేశించింది. ఈ కేసులో సాక్షులను కోర్టులో సకాలంలో హాజరు పరచడంలో కీలక పాత్ర పోషించిన కోర్టు మానిటరింగ్ సిస్టం జిల్లా లైజన్ ఆఫీసర్ ఏఎస్ఐ వై.మారెన్న, జిల్లా కోర్టు ఏఎస్ఐ ఎస్.మల్లి రెడ్డి, కళ్యాణదుర్గం రూరల్ పోలీస్ స్టేషన్ కానిస్టేబుళ్లు కృష్ణమోహన్, రామమోహన్, కుళ్లాయి స్వామిలను జిల్లా ఎస్పీ జగదీష్, కళ్యాణదుర్గం డిఎస్పీ అభినందించారు.

# సూక్ష్మ ఆహార ప్రాసెసింగ్ పరిశ్రమలకు రూ.5 వేల కోట్ల ప్రోత్సాహకాలు

## ఎంపి కేశినేని చిన్ని ప్రశ్నకు కేంద్ర మంత్రి సమాధానం



విజయవాడ, మార్చి 12, ప్రభాతవార్త: దేశ వ్యాప్తంగా సూక్ష్మ ఆహార ప్రోసెసింగ్ పరిశ్రమలకు ప్రోత్సాహకంగా రూ.5009.61 కోట్లు సబ్సిడికి కేంద్రం ఆమోదించిందని కేంద్ర ఆహార పరిశ్రమల శాఖ సహాయమంత్రి రావనీత్‌సింగ్ బిట్టు లోక్‌సభలో విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని చిన్ని అడిగిన ప్రశ్నకు సమాధానంగా తెలిపారు. సూక్ష్మఆహార ప్రోసెసింగ్ పరిశ్రమలను ప్రోత్సహించేందుకు కేంద్రప్రభుత్వం ప్రధానమంత్రి ఫార్మలైజేషన్ ఆఫ్ మైక్రో ఫుడ్ ప్రోసెసింగ్ ఎంటర్ ప్రయిజేస్ పథకం ద్వారా లక్షలాది మంది సూక్ష్మ వ్యాపారులకు మద్దతు లభిస్తుందన్నారు. ఈపథకం ప్రారంభం నుండి 2025 డిసెంబర్ 31 వరకు దేశవ్యాప్తంగా 4,52,596 దరఖాస్తులు రాగా వాటిలో 1,72,707 పరిశ్రమలకు రుణాలు మంజూరు అయ్యాయని తెలిపారు. 54,894 దరఖాస్తులు బ్యాంకుల వద్ద పెండింగ్‌లో ఉన్నాయని, ఆంధ్రప్రదేశ్ నుండి 16,281 దరఖాస్తులు రాగా వాటిలో 8,651 సూక్ష్మ ఆహార ప్రోసెసింగ్ యూనిట్లకు రుణాలు మంజూరయినట్లు వివరించారు. రుణాలకు సంబంధించి రాయితీ రూపంలో ఆంధ్రప్రదేశ్‌కు రూ.137.81కోట్లు మంజూరయినట్లు మంత్రి పేర్కొన్నారు.

13-03Pg5exHMNWJQELC.qxd:13-03Pg5exHMNWJQELC.qxd 1/1/02 5:52 AM Page 1



## అమరావతిలో అగ్ని ప్రమాదంపై విచారణకు ఆదేశించిన సిఎం చంద్రబాబు

**విజయవాడ,మార్చి 12,ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతిలో భూగర్భంలో ఏర్పాటుకు నిర్దేశించిన పైపు లైనుల అగ్నిప్రమాదంపై సమగ్ర విచారణకు ఏపీ సీఎం చంద్రబాబు గురువారం కీలక ఆదేశాలు జారీ చేసారు. ఈ ప్రమాదంపై పలు అనుమానాలు వ్యక్త మవుతున్న క్రమంలో అధికారులు కచ్చితంగా విచారణ జరపాలని సీఎం తన ఆదేశాల్లో స్పష్టం చేసారు. సచివాలయానికి అతి సమీపంలో జరిగినది అగ్ని ప్రమాదమా.! ఆ దిశలో జరిగిన కుట్రా అనే విషయంలో కూడా విచారణ జరపాలని సీఎం ఆదేశాల్లో పేర్కొన్నారు. సచివాలయం దగ్గరలోని మందడం వద్ద నిన్న జరిగిన అగ్నిప్రమాదంపై సీఎం చంద్రబాబు సమీక్షించారు.సీఎస్, డీజీపీ, ఇంటలిజెన్స్ చీఫ్ సహా సంబంధిత అధికారులతో సీఎం ఈ అంశంపై లోతుగా విశ్లేషించారు.ప్రమాదం జరిగిన తీరు, నష్టం, ప్రాథమిక సమాచారంపై అధికారులు సీఎంకు వివరించారు.ఇటువంటి ఘటనలను సీరియస్‌గానే తీసుకోవాలని సీఎం వ్యాఖ్యానించారు.అమరావతి రాజధాని నిర్మాణం పనులు వేగవంతంగా జరుగుతున్న క్రమంలో ఇటువంటి ఘటనలు ఆందోళన కలిగిస్తాయన్నారు. ఈ ప్రమాదం యాదృశ్చికమా! కుట్రతో ఎవ్వరైనా చేసారనే అంశంపై విచారణ అవసరమన్నారు.

## పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అనుచరుడి అరెస్ట్ అడ్వకేట్ కిడ్నాప్ కేసు

**విజయవాడ,మార్చి 12,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ హైకోర్టు అడ్వకేట్‌ను కిడ్నాప్ చేసి హింసించిన కేసులో మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అనుచరుడిని పోలీసులు అరెస్టు చేశారు. 2023 నవంబర్ 7వ తేదీన హైకోర్టు అడ్వకేట్‌ని నిర్బంధించి హింసించినట్లు పిన్నెల్లి రామ కృష్ణారెడ్డి అనుచరులు కర్నాటి వీరభద్రరావు, కర్నాటి సతీశ్‌లపై ఆరోపణలు ఉన్నాయి. వారికి డీఎస్పీ పల్లంరాజు, ఎస్ఐ రబ్బానీ సహ కరించారు. తనపై దొంగ కేసు పెట్టి, కిడ్నాప్ చేసి చావు భయం చూపించి ఆస్తులు రాయించు కున్నట్లు హైకోర్టు అడ్వకేట్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ కేసులో ఈరోజు ఏ1గా ఉన్న కర్నాటి వీరభద్రరావుని విజయవాడ పటమట పోలీసులు అరెస్టు చేశారు. ఇప్పటికే డీఎస్పీ పల్లంరాజు, ఎస్ఐ రబ్బానీ సస్పెన్షన్‌లో ఉన్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అనుచరులు కర్నాటి వీరభద్రరావు, కర్నాటి సతీశ్‌లను కూడా అరెస్టు చేసేందుకు పోలీసులు రంగం సిద్ధం చేశారు. వీరభద్రరావును అరెస్ట్ చేశారు. సతీశ్ కోసం పోలీసులు గాలిస్తున్నారు.

## సునీల్ నాయక్‌కు హైకోర్టులో స్వల్ప ఊరట

**విజయవాడ,మార్చి 12,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ శాసనసభ ప్రస్తుత డిప్యూటీ స్పీకరు రఘు రామకృష్ణరాజు ఎంపీగా ఉన్న సమయంలో ఆయనను కస్టోడీయల్ టార్చర్ కేసులో నిందితునిగా ఉన్న బీహార్ ఐపిఎస్ అధికారి సునీల్‌నాయక్‌కు హైకోర్టు స్వల్ప ఊరట కలిగించింది.దర్యాప్తు అధికారులు సునీల్‌నాయక్‌ను గత వారం రోజులుగా విచారిస్తున్నారు. హైకోర్టు ఆదేశాలను అనుసరించి సునీల్ నాయక్ విచారణకు హాజరు అవుతున్నారు.అయితే గురువారం విచారణ హాజరుకు మినహాయింపు కావాలని సునీల్ నాయక్ కోరారు.తల్లికి అనారోగ్యం కారణంగా పట్నా ఆస్పత్రిలో ఉన్నట్లు హైకోర్టుకు తన న్యాయవాది ద్వారా సునీల్ నాయక్ తెలిపారు.దాంతో ఇవాళ్టి విచారణకు మినహాయింపును హైకోర్టు ఇచ్చింది. ఈనెల 23న విచారణకు హాజరు కావాలని హైకోర్టు ఆదేశించింది. నేటి విచారణకు హైకోర్టు ఆదేశాలతో సునీల్‌నాయక్ దర్యాప్తు అధికారుల ఎదుటకు హాజరుకాలేదు. సునీల్‌నాయక్ బెయిల్ పిటిషన్ విచారణను హైకోర్టు వాయిదా వేసింది.

## కామాఖ్య నుండి కొత్త అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ రైలు

**సచివాలయం,మార్చి 12,ప్రభాతవార్త :** అస్సాం రాష్ట్రంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కామాఖ్య నుంచి చర్లపల్లి మధ్య స్లీపర్,జనరల్ సెకండ్‌క్లాస్ కోచ్‌లతో కూడిన కొత్త అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ రైలు మార్చి 13నుంచి కామాఖ్య నుండి ప్రారంభించబడుతుంది. ఈ కొత్త రైలు తెలంగాణా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలను ఈశాన్య రాష్ట్రాలకు సింహద్వారంగా నిలుస్తున్న అస్సాం రాష్ట్రంలో అనుసంధానిస్తుంది. ఇది ముఖ్యంగా భారతదేశంలోని ఈశాన్య ప్రాంతాల వైపు ప్రయాణించే దూర ప్రయాణీకులకు సురక్షిత మైన, సౌకర్యవంతమైన, తక్కువ ప్రయాణ ఖర్చుతో కూడిన ప్రయాణాన్ని అందించడానికి దోహదపడుతుంది.ఈ రైలు ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాల్లోని మార్గమధ్యంలో ఉన్న శ్రీకాకుళం రోడ్డు, విజయనగరం జంక్షన్, పెం దుర్తి, దువ్వాడ, సామర్లకోట జంక్షన్, రాజమండ్రి, తణుకు, భీమవరం టౌన్,గుడివాడ, విజయవాడ, గుంటూరు, నల్గొండ స్టేషన్లలో ఇరువైపు ప్రయాణ దిశల్లో ఆగుతుంది.

# వైద్య పరికరాల రంగంలో స్వదేశీ విప్లవం

### రాష్ట్ర బిజెపి చీఫ్ పివిఎన్ మాధవ్



హార్ట్ వాల్యూ థెరపీ అధ్యయన సమావేశంలో ఎపి బిజెపి చీఫ్ పివిఎన్ మాధవ్

**విజయవాడ,మార్చి 12,ప్రభాతవార్తప్రతినిధి:** భారతీయ మెడ్‌టెక్ రంగం అంతర్జాతీయ స్థాయిలో తన ముద్ర వేస్తోందని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ అన్నారు. గురువారం మైసూర్‌లోని ఎస్ 3వి టెక్నాలజీ ప్రైవేటు లిమిటెడ్‌లో హార్ట్‌వాల్యూథెరపీ అధ్యయన సమావేశంలో ముఖ్య అతిథిగా మాధవ్ హాజరై ప్రసంగించారు మాధవ్ మాట్లాడుతూ ముఖ్యంగా మైసూర్ కేంద్రంగా పనిచేస్తున్నఎస్3వీ వాస్కులర్ టెక్నాలజీస్. గుండె, మెదడు సంబంధిత అత్యవసర చికిత్సల కోసం స్వదేశీ సాంకేతికతతో కూడిన పరికరాలను రూపొందిస్తూందన్నారు. వైద్య రంగంలో విప్ల వాత్మక మార్పులకు శ్రీకారం చుట్టిందన్నారు. పక్షవాతం చికిత్సలో స్వదేశీ మెకానికల్ థ్రాం బెక్టవీ కిట్‌ను ఎస్3వీ సంస్థ అభివృద్ధి చేస్తోందన్నారు. మెదడులోని రక్త నాళాల్లో రక్తం గడ్డకట్టడం వల్ల వచ్చే ఇస్కీమిక్ స్ట్రోక్‌చికిత్స కోసం దేశంలోనే మొట్టమొదటిగా ఈ కిట్ నిలుస్తుం దన్నారు.ఇందుకోసం కేంద్ర ప్రభుత్వానికి చెందిన టెక్నాలజీ డెవలప్‌మెంట్ బోర్డ్ ఆర్థిక సహ కారాన్ని అందించిందన్నారు. ఇప్పటివరకు విదే శాల నుంచి అత్యంత ఖరీదుకు దిగుమతి చేసు కుంటున్న ఈ పరికరాలు ఇకపై సామాన్యులకు తక్కువ ధరకే అందుబాటులోకి రానున్నాయి అంతర్జాతీయ స్థాయిలో భారతీయ వాల్వ్ మైవాల్ భారతీయ సంస్థ మెరిల్ లైఫ్ సైన్సెస్ రూపొం దించిన మైవాల్ హార్ట్ వాల్వ్ అంతర్జాతీయ మార్కెట్లో అగ్రగామిగా నిలుస్తోంది ఇటీవలే లండన్‌లో జరిగిన ఒక అంతర్జాతీయ సదస్సులో వెల్లడించిన ఫలితాల ప్రకారం, అమెరికా దిగ్గజ కంపెనీలైన ఎడ్వర్డ్స్ లైఫ్ సైన్సెస్, మెడ్‌ట్రానిక్ వాల్వ్‌లతో సమానమైన ఫలితాలను మైవాల్ కనబరిచిందన్నారు.తద్వారా సామాన్యులకు అందుబాటులోకి ఆధునిక వైద్యం వచ్చిందన్నారు. గుండె రక్తనాళాల అడ్డంకులను తొలగించే పి.టి.సి.ఏ బెలూన్ కాథెటర్లనుకూడా ఎస్3వీ సంస్థ భారత్ లోనే తయారు చేస్తోందిఈ పరికరాలను ఆయుష్మాన్ భారత్ వంటి పథకాల ద్వారా తక్కువ ధరకే అందించడం లక్ష్యంగా సంస్థ పనిచేస్తోందని వివరించారు.

## వడగాలుల వల్ల ఒక్క మరణం కూడా జరగకూడదు : సిఎం చంద్రబాబు

**విజయవాడ,మార్చి12,ప్రభాతవార్తప్రతినిధి:** ఎండలో పని చేసే ఉపాధి హామీ కూలీలకు సంబంధించి జాగ్రత్తలు తీసుకోవాలని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచించారు. వడగాలుల వల్ల ఒక్క మరణం కూడా జరగడానికి వీల్లేదని తెలిపారు. జిల్లా కలెక్టరుల రెండవ రోజు సమావేశంలో ఆయన మాట్లాడుతూ పశువులకు నీటి తొట్టెలను పెద్ద ఎత్తున నిర్మించాం, ఆ తొట్టెల్లో నీళ్ల నింపేలా చర్యలు తీసుకోవాలన్నారు. కేంద్రరాష్ట్ర ప్రభుత్వాల నిధుల నుంచి పశు బీమా పథకాన్ని కూడా సమర్ధంగా అమలు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. అలాగే పెట్టుబడులు పెట్టే వారెవరో గుర్తించి వారిని కలెక్టర్లు, మంత్రులు సంప్రదించే పరిస్థితి రావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు హితవు పలికారు. అదే విధంగా హైదరాబాద్‌ను ప్రమోట్ చేయడం వల్లే ఐఎస్‌బి వచ్చిందని గుర్తు చేశారు. జిల్లాల్లో వచ్చిన పెట్టుబడులు, ఉద్యోగాలు, తలసరి ఆదాయం ఎంతమేర పెంచాం అన్నదానిపై జిల్లా కలెక్టర్లు దృష్టి పెట్టాలని సూచించారు. తదుపరి సమావేశం నుంచి ఏ జిల్లా కలెక్టర్ ఎంతమేర పరిశ్రమల్ని ప్రోత్సహించారన్న దానిపై సమీక్షిస్తామని సీఎం వెల్లడించారు. పెట్టుబడులు పెట్టే వారెవరో గుర్తించి వారిని కలెక్టర్లు, మంత్రులు సంప్రదించే పరిస్థితి రావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు హితవు పలికారు. అదే విధంగా హైదరాబాద్‌ను ప్రమోట్ చేయడం వల్లే ఐఎస్‌బి వచ్చిందని గుర్తు చేశారు.

జిల్లాల్లో వచ్చిన పెట్టుబడులు, ఉద్యోగాలు, తలసరి ఆదాయం ఎంతమేర పెంచాం అన్నదానిపై జిల్లా కలెక్టర్లు దృష్టి పెట్టాలని సూచించారు. తదుపరి సమావేశం నుంచి ఏ జిల్లా కలెక్టర్ ఎంతమేర పరిశ్రమల్ని ప్రోత్సహించారన్న దానిపై సమీక్షిస్తామని సీఎం వెల్లడించారు.

## విద్యుత్ ఉత్పత్తిలో జెన్కో జీవితకాల రికార్డు

### మంత్రి గొట్టిపాటి రవి కుమార్

**విజయవాడ.మార్చి12,ప్రభాతవార్తప్రతినిధి:** విద్యుత్ ఉత్పత్తిలో ఏపీ జెన్కో జీవితకాల రికార్డు సృష్టించిందని ఆంధ్రప్రదేశ్ విద్యుత్, ఇంధన శాఖల మంత్రి గొట్టిపాటి రవి కుమార్ వ్యాఖ్యానించారు. 6101 మెగావాట్లతో జీవితకాల రికార్డు స్థాయిలో ఏపీ జెన్కో ఉత్పత్తి సాధించిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా రికార్డు స్థాయి విద్యుత్ ఉత్పత్తిపై మంత్రి హర్షం వ్యక్తం చేశారు. ఏపీ సచివాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. సీఎం చంద్రబాబు సలహాలు, సూచనలతోనే ఈ రికార్డు సాధ్యమైందని ఉద్ఘాటించారు.ఇంజినీర్లు, అధికారుల అంకితభావం, నైపుణ్యం, కృషితోనే ఈ రికార్డు నమోదైందని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. వేసవి విద్యుత్ డిమాండ్ అందుకునేందుకు అధిక స్థాయిలో విద్యుత్ ఉత్పత్తిని కొనసాగించడం కీలకమని చెప్పుకొచ్చారు. గృహ, పారిశ్రామిక, వ్యాపార సంస్థలకు నిరంతరాయ విద్యుత్ సరఫరాయే తమ ప్రభుత్వ లక్ష్యమని వెల్లడించారు. భవిష్యత్తు విద్యుత్ డిమాండ్‌ను అందుకునేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని పేర్కొన్నారు. ప్రైవేటు వ్యక్తుల నుంచి విద్యుత్ కొనుగోలు చేసేందుకు వైసీపీ హయాంలో ఏపీ జెన్కోని నిర్వీర్యం చేశారని ధ్వజమెత్తారు. జగన్ హయాంలో అడ్డగోలుగా తొమ్మిది సార్లు విద్యుత్ చార్జీలు పెంచి ప్రజలపై రూ.32 వేల కోట్లు భారం వేశారని ఆగ్రహించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యుత్ చరిత్రలోనే ఎప్పుడూ లేని విధంగా ట్రూ డౌన్ చేసిందని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ పేర్కొన్నారు.

## ప్రభుత్వ ఇఫ్తార్ విందులు సరే.. మరి రంజాన్ తోఫా సంగతేంటి : పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

**విజయవాడ,మార్చి12,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం మైనార్టీలను దారుణంగా మోసగిస్తుందని పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఆరోపించారు.మైనార్టీల సంక్షేమాన్ని కేవలం మాటలకు పరిమితం చేసిందన్నారు. ఈ మేరకు ఏపీ పీసీసీ కార్యాలయం నుంచి ఒక ప్రకటన విడుదల చేసింది.సీఎం చంద్రబాబు అధికారం ఇచ్చిన వెంటనే చంద్రన్న తోఫా అన్నారు కదా ? పేద ముస్లింలకు భరోసా అని చెప్పారు కదా ? ఆ వాగ్దానాలు ఎక్కడంటూ ప్రశ్నించారు. రెండేళ్లుగా తోఫాపై తొండి ఏంటి ? 12 లక్షల కుటుంబాలకు తోఫా ఇవ్వడానికి నిధులు లేవా? 3 లక్షల కోట్ల బడ్జెట్ లో రంజన్ తోఫాకు రూ. 65 కోట్లు బరువా ? అన్నారు. తోఫా ఇవ్వనందుకు జగన్ గారికి ముస్లింలు బుద్ది చెప్పారు. మరి మీకెలా చెప్పాలి బుద్ధి ? కూటమి ప్రభుత్వం చెప్పే మైనారిటీ సంక్షేమం అంత బూటకమన్నారు.చంద్రబాబు ప్రధాని మోదీ గారికి వణుకుతున్నారు.

బీజేపీకి గులాం గిరి చేస్తున్నారు. ఆర్ఎస్ఎస్ భావజాలానికి అలవాటు పడ్డారు. మైనారిటీ సంక్షేమానికి నిధులిస్తే తమ సంక్షేమం కట్ అవుతుందని భయపడుతున్నారు. అందుకే రంజన్ తోఫాపై మాట మార్చారు. చంద్రబాబు గారికి మైనారిటీల అభివృద్ధిపై చిత్తశుద్ధి ఉంటే.. వెంటనే పేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫాను పంపిణీ చేయాలని డిమాండ్ చేసారు.

## కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో 66,171మందికి ఉపాధి అవకాశాలు

### - పెట్టుబడుల ప్రతిపాదనలపై రాష్ట్ర మౌలిక వసతులు పెట్టుబడుల శాఖ స్పెషల్ సిఎస్ ఎం.టి.కృష్ణబాబు

**సచివాలయం,మార్చి 12,ప్రభాతవార్త :** పార్టనర్‌షిప్ సమ్మిట్-2025 ఒప్పందాల ద్వారా ఏపి ఏరోస్పేస్ అండ్ డిఫెన్స్ కారిడార్ లిమిటెడ్ ఏపిఏడిసిఎల్ పరిధిలో మొత్తం 13కంపెనీలు రూ.32,782కోట్ల పెట్టుబడులకు ముందుకు రావడం జరిగిందని స్పెషల్ సీఎస్ ఎం.టి. కృష్ణబాబు తెలిపారు.రెండోరోజు సచివాలయంలో జరిగిన కలెక్టర్ కాన్ఫరెన్స్‌లో 66,171మందికి ఉపాధి అవకాశాలు కలగనున్నాయి. విజయ నగరం జిల్లాలో భోగాపురం విమానా శ్రయానికి ఆనుకునిఉన్న 500ఎకరాల భూమిని ఏవియేషన్ హబ్ కోసం జీవేయిల్ కు అప్పగించారు.కర్నూలు బ్రౌన్ ఫీల్డ్ విమానాశ్రయం కోసం సర్ల ఏవియేషన్ డిపిఆర్ పరిశీలన పూర్తికాగా ప్రతిపాదనను ఎస్ఐపిసి/ఎస్ఐపిబి కు పంపేందుకు సిద్ధం చేశారు.మిగిలిన ప్రాజెక్టుల్లో డిపిఆర్‌ల పరిశీలన కొనసాగుతూ భూమి కేటాయింపు ప్రక్రియ కొనసాగుతోంది.-పార్టనర్‌షిప్ సమ్మిట్-2025ప్రాజెక్టుల్లో మొత్తం 5,695ఎకరాల భూమి అవసరమై రూ.1,61,326 కోట్ల పెట్టుబడులు మరియు 1,38,175ఉపాది అవకాశాలు అంచనా వేయబడ్డాయి.ఇతర ప్రతిపాదనల ద్వారా 860ఎకరాల భూమి రూ.11,580కోట్ల పెట్టుబడులు, 5,800ఉపాది అవకాశాలు ఏర్పడనున్నాయి. ఎస్ఐపిబి ఆమోదం పొందిన ముఖ్యప్రాజెక్టులో సాగర్ డిఫెన్స్ సంస్థకు 30ఎకరాల భూమి అప్పగించబడగా, ఆటోనమస్ షిప్‌యార్డు నిర్మాణానికి మార్చి 12న భూమి పూజ జరగనుంది.అలాగే ఆర్‌సిఆర్‌టి ప్రాజెక్టుకు భూమి బదిలీ ప్రక్రియ కొనసాగుతుంది. సాగర్ డిఫెన్స్ ఇంజనీరింగ్ ప్రై లిమిటెడ్ ఏర్పాటుకు సంబంధించి సాగర్ డిఫెన్స్ ఇంజనీరింగ్ సంస్థ ఆటోనమస్ మారిటైమ్ షిప్‌యార్డు ఏర్పాటు చేయడానికి ముందుకు వచ్చింది.ఈ ప్రాజెక్టు ఫేజ్ 1లో రూ.45కోట్ల పెట్టుబడితో అమలు చేయబడనుంది.మొదటి దశలో సుమారు 300మందికి ఉపాధి అవకాశాలు కలుగనున్నాయి. ఈ ప్రాజెక్టు ఫేజ్-1లో 29.58 ఎకరాల భూమి,మొత్తం ప్రాజెక్టుకు 150ఎకరాల భూమి అవసరమవుతుంది.ఈ ప్రాజెక్టుకు క్యాబినెట్ ఆమోదం లభించింది.

భూమి కేటాయిం పులో భాగంగా నెల్లూరు జిల్లా జువ్వలదిన్నె వద్ద 29.58ఎకరాల భూమి పెట్టుబడిదారునికి కేటాయించారు. పెట్టుబడిదారుతో కుదుర్చుకునే లీజ్ ఒప్పందంలోని నిబంధనలు కూడా ఖరార య్యాయి. ఈ ఫేజ్-1 పనులు నవంబర్ 2026 నాటికి పూర్తి చేయాలనే లక్ష్యంగా పెట్టుకున్నారు.

## కావూరికి కన్నీటి వీడ్కోలు

### హైదరాబాద్ మహా ప్రస్థానంలో అంత్యక్రియలు

### భౌతిక కాయం వద్ద ఘనంగా నివాళులర్పించిన మంత్రి పొన్నం, కెటిఆర్, బాలకృష్ణ, మురళీమోహన్, పలువురు మాజీ మంత్రులు, వివిధ పార్టీల నాయకులు



కావూరి పార్థీవదేహానికి నివాళులు అర్పిస్తున్న పొన్నం ప్రభాకర్

**జూబ్లీహిల్స్, మార్చి 12, ప్రభాతవార్త:** మాజీ కేంద్ర మంత్రి కావూరి సాంబశివరావు(82)కు కన్నీటి వీడ్కోలు పలికారు. ఆయన పార్థీవదేహాన్ని బంజారాహిల్స్‌లోని నివాసంలో అభిమానుల సందర్శనార్థం బుధవారం సాయంత్రం నుంచి ఉంచారు. కాగా ఆయన పార్థీవ దేహానికి బీఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ నివాళులు అర్పించారు. ఆయనతోపాటు మాజీ మంత్రులు పువ్వాడ అజయ్, శ్రీనివాస్‌గౌడ్, మాగంటి సునీతగోపీనాథ్ తదితరులున్నారు. ఈ సందర్భంగా కేటీఆర్, కావూరి కుటుంబ సభ్యులకు తన ప్రగాడ సానుభూతిని తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీ తరుపున, వ్యక్తిగతంగా కావూరికి, ఆయన కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని ప్రకటిఇంచారు. కావూరి ఒక విలక్షణమైన వ్యక్తని అభివర్ణించారు. 2009లో రాష్ట్ర సాధన ఉద్యమ సమయంలోనూ ఆయన సిరిసిల్లకు జౌళిశాఖ మంత్రిగా వచ్చారన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్‌తోపాటు ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ కావూరి భౌతిక కాయానికి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అనంతరం దానం మాట్లాడుతూ.. ఉమ్మడి రాష్ట్రంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలకు కావూరి శ్రీకారం చుట్టారని, తెలంగాణాలో ఆర్ఈసీలో చదివడమే కాకుండా వరంగల్‌లో తొలిగా తన నిర్మాణ పనిని ప్రారంభించారని గుర్తుచేశారు. అందరితో సత్సంబంధాలు పెట్టుకొన్న అందరికి కావల్సిన వ్యక్తి అని కొనియాడారు.

ఉమ్మడి రాష్ట్రంలో ఆయన లేని లోటు తీర్చలేనిదన్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్‌రావు బీజేపీ పార్టీ తరుపున నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కావూరి పేద ప్రజల పెన్నిదిగా ఉంటూ, 1994లో స్కిల్ డెవలప్‌మెంట్ ప్రారంభించారంటూ గుర్తుచేశారు. వీరితోపాటు సినీనటుడు నందమూరి బాలకృష్ణ, నామ నాగేశ్వర్‌రావుతోపాటు పలు రాజకీయ పార్టీలకు చెందిన నేతలు, సినీపరిశ్రమకు చెందిన వారు కావూరి భౌతికకాయానికి నివాళులు అర్పించారు. ఎమ్మెల్యేలు కన్నా లక్ష్మీనారాయణ, యరపతినేని శ్రీనివాసరావు, గిడుగు రుద్రరాజు, మాజీ ఎంపీలు హనుమంతరావు, జేడీ శీలం, టి. సుబ్బిరామిరెడ్డి, నామ నాగేశ్వర్‌రావు, మేకపాటి రాజమోహన్‌రెడ్డి, కేంద్ర హోంశాఖ మాజీ కార్యదర్శి పద్మనాభయ్య, సినీ పరిశ్రమకు చెందిన మురళీమోహన్, మాజీ మంత్రి కామినేని శ్రీనివాస్ పలువురు నివాళులు అర్పించిన వారిలో ఉన్నారు. గురువారం మధ్యాహ్నం తరువాత జూబ్లీహిల్స్‌లోని మహాప్రస్థానంలో కావూరికి అశ్రునయనాల మధ్య వీడ్కోలు పలికారు.

# తిరుమల సమాచారం



## 15న అన్నమయ్య వర్ధంతి మహోత్సవం

**తిరుమల,మార్చి 12ప్రభాతవార్తప్రతినిధి:** పద కవితా పితామహుడు తాళ్ళపాక అన్నమా చార్యల 523వ వర్ధంతి మహోత్సవం 15న ఆదివారం తిరుమలలో నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఆరోజు మధ్యాహ్నం శ్రీవారి ఆలయం నుండి శ్రీదేవి, భూదేవి సమేత మలయప్పస్వామి ఊరేగింపుగా బయల్దేరి సాయంత్రం నారాయణగిరి ఉద్యానవనాలకు చేరుకుంటారు. అక్కడ అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులు సప్తగిరి సంకీర్తనా గోష్ఠిగానం నిర్వహించనున్నారు. ఆ తరువాత స్వామివారు ఉభయ దేవేరులతో కలిసి ఊంజల్‌సేవలో పాల్గొని ఆలయానికి వేంచేపు చేస్తారు.- తాళ్లపాక అన్నమాచార్యుల 523వ వర్ధంతి ఉత్సవాలు రేపటి నుండి 21వ తేదీ వరకు టిటిడి నిర్వహించనుంది. ఈ ఉత్సవాలు అన్నమయ్య జన్మస్థలం తాళ్లపాకలోని ధ్యానమందిరం, 108 అడుగుల అన్నమయ్య విగ్రహం వద్ద, తిరుమల నారాయణగిరి ఉద్యానవనం, తిరుపతిలోని అన్నమాచార్య కళామందిరం,మహతి కళాక్షేత్రంలో జరుగనున్నాయి. రేపు ఉదయం 6 గంటలకు తిరుపతి అలిపిరి పాదాల మండపం వద్ద మెట్లోత్సవం వైభవంగా నిర్వహించబడుతుంది. 15న సంకీర్తన గోష్ఠిగానం, సాహితీ సదస్సులు, భక్తి సంగీత కార్యక్రమాలు జరుగనున్నాయి.

## టైమ్‌స్లాట్, ఎస్ఇడి దర్శన భక్తులు సమయానికి క్యూలైన్‌కు చేరుకోండి

### - ఇబ్బందులు లేకుండా స్వామి దర్శనం



**తిరుమల,మార్చి 12ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనార్థం తిరుమలకు వస్తున్న భక్తుల సంఖ్య రోజురోజుకూ అనూహ్యంగా రెట్టింపవుతోంది. పెరుగుతున్న భక్తుల సంఖ్యకు తగ్గట్లు ఆఫ్‌లైన్‌లో టైమ్‌స్లాట్ ఎస్ఎస్‌డి దర్శన టోకెన్లు, ఆన్‌లైన్‌లో ముందుగానే ఎస్ఇడి 300 రూపాయలు దర్శన టిక్కెట్లు జారీచేస్తున్న విషయం విదితమే. ఈ దర్శనాల టిక్కెట్లు,టోకెన్ కలిగిన భక్తులు నిర్ధేశిత సమయం కంటే ముందే తిరుమల వైకుంఠమ్ క్యూలైన్ల వద్దకు చేరుకుని అసౌకర్యం కలిగిస్తున్నారని టిటిడి తెలిపింది. దీన్ని దృష్టిలో ఉంచుకుని వేసవిసెలవులు ఆరంభానికి ముందే కొన్ని చర్యలకు ఉపక్రమించింది. తిరుమల శ్రీవారి దర్శనానికి అమలవుతున్న పలు విధానాల్లో ఆఫ్‌లైన్‌లో టైమ్‌స్లాటెడ్ టోకెన్లు పొందిన, ఆన్‌లైన్‌లో ఎస్ఇడి టిక్కెట్లు కలిగిన భక్తులు నిర్ధేశిత సమయానికే క్యూలైన్ వద్దకు చేరుకోవాలని టిటిడి తెలిపింది. రోజువారీగా ఆయా సమయాల్లోనే భక్తులు వస్తే సులభంగా క్యూలైన్లలోనికి ప్రవేశించి స్వామివారిని దర్శించుకోవచ్చని తెలిపింది. స్లాటెడ్ సర్వ దర్శనం టోకెన్లు, ప్రత్యేక దర్శనం టికెట్లు (300 రూపాయలు)కలిగిన భక్తులు వారికి కేటాయించిన స్లాట్ ప్రకారం నిర్దేశిత సమయంలోనే అనుమతించడం జరుగుతుందని టిటిడి స్పష్టం చేసింది. ఈ నిబంధనను టిటిడి ఇప్పుడు పటిష్టంగా అమలు చేస్తోంది. భక్తులు తమకు కేటాయించిన సమయానికంటే ముందుగా వచ్చి ఇబ్బంది పడవద్దని, సమయం పాటించే భక్తులను ఇబ్బంది పెట్టవద్దని విజ్ఞప్తి చేస్తున్నారు. భక్తులందరికీ సౌకర్యవంతమైన దర్శనం కల్పించేందుకు టిటిడి అధికారులు తీసుకున్న ఈ నిర్ణయాన్ని దృష్టిలో ఉంచుకుని తమకు కేటాయించిన సమయానికే క్యూలైన్ల వద్దకు చేరుకోవాలని భక్తులకు కోరారు.

## రూ.44లక్షలు విరాళమిస్తే దాతపేరున అన్నప్రసాదాలు వడ్డింపు

### -21న సిఎం మనవడు నారాదేవాన్ష్‌పేరున అన్నదానం

**తిరుమల,మార్చి 12ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థమ్ తిరుమలకు వస్తున్న లక్షలాదిమంది భక్తులకు రుచిగా, శుచిగా అన్నప్రసాదాలు వడ్డించేందుకు దాతలకు అవకాశం కల్పించారు. ఈ పథకం క్రింద దాత ఒకరోజుకు 44లక్షలు రూపాయలు విరాళాలిస్తే దాత స్వయంగా వచ్చి వడ్డించే అవకాశమేగాక దాత పేరు ప్రదర్శన చేస్తారు. తిరుమలకొండపై భక్తులు ఆకలి అనేది తెలియకుండా అక్షయపాత్రలా వచ్చిన ప్రతి ఒక్క భక్తుడికి రుచిగా అన్నప్రసాదాలు మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాదం భవనంలోనేగాక మరికొన్ని ప్రాంతాల్లో అన్నప్రసాదాలు అందిస్తున్నారు. ఇందుకుగాను ఒకరోజు విరాళ పథకం ప్రారంభించి, ఉదయం అల్పాహారం కోసం 10లక్షలు రూపాయలు, మధ్యాహ్నం భోజనం కోసం 17లక్షలు, రాత్రి భోజనం కోసం 17లక్షలు రూపాయలు అందించి దాతలు స్వయంగా భక్తులకు అన్నప్రసాదాలు వడ్డించవచ్చు. అన్నప్రసాద భవనంలో ఉదయం 8.30గంటల నుండి 10.30గంటల వరకు చట్నీతో కలిపి ఉప్మా, పొంగళి, సేమ్యా ఉప్మా అందిస్తారు. ఉదయం 11గంటల నుండి సాయంత్రం 4గంటల వరకు ,తిరిగి సాయంత్రం 5గంటల నుండి రాత్రి 11.30గంటల వరకు చక్కెరపొంగలి, చట్నీ, అన్నం, కూర, సాంబారు, రసం ,మసాలవడ మజ్జిగతో భక్తులకు వడ్డిస్తున్నారు. ఎస్వీఅన్నప్రసాదం ట్రస్ట్‌కు విరాళాలు కూడా 2,200 కోట్ల రూపాయలకు చేరిన విషయం విదితమే. ఈ ఆదాయంపై వచ్చే వడ్డీతోనే ఇప్పుడు ఎంతో నాణ్యతతో,రుచిగా అన్నప్రసాదాలు భక్తులకు వడిస్తున్నారు. రోజుకు లక్షమందివరకు భక్తులు అన్నప్రసాదాలను భక్తితో స్వీకరిస్తున్నారు. ఈనెల 21వతేదీ సిఎం చంద్రబాబునాయుడు మనవడు నారాదేవాన్ష్ పుట్టినరోజు సందర్భంగా విరాళాలిచ్చి రోజంతా అతని పేరున భక్తులకు అన్నప్రసాదాలు పంపిణీ చేయనున్నారు.

## భక్తులకు మరింత సౌకర్యవంతమైన సేవలు

### - అలిపిరి లగేజి కౌంటర్ తనిఖీల్లో టిటిడి ఇఒ ముద్దాడ



**తిరుమల,మార్చి 12ప్రభాతవార్తప్రతినిధి:** లగేజీ డిపాజిట్,తిరిగి ఇచ్చే కేంద్రాల్లో సిబ్బంది భక్తులకు మరింత సౌకర్యవంతమైన సేవలు అందించాలని టిటిడి ఇఒ ముద్దాడ రవిచంద్ర అధికారులను ఆదేశించారు. ఇందుకు ప్రణాళికాబద్ధంగా అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. దేశం నలుమూలల నుండి తిరుమలకు వచ్చే భక్తులు కాలి నడకన చేరుకునే ముందు తమ విలువైన లగేజీలను డిపాజిట్ చేస్తే ,సురక్షితంగా, పారదర్శకంగా తిరుమలకు చేర్చి అందించడంలో పలు కీలక సూచనలు చేశారు.భక్తులు కాలినడకన తిరుమలకు వెళ్ళే సమయంలో తమ లగేజిని కౌంటర్‌లో డిపాజిట్ చేయగా, వాటిని భద్రంగా తిరుమలకు తరలించే విధానంపై అధికారులు ఇఒకు వివరించారు. లగేజి డిపాజిట్ చేసిన వెంటనే ఆటోమేటిక్‌గా రూపొందే క్యూఆర్ కోడ్‌తో కూడిన రసీదు భక్తులకు అందజేసే విధానాన్ని ఇఒ ముద్దాడ పరిశీలించారు. అలిపిరి వద్ద ఉన్న లగేజి డిపాజిట్ కౌంటర్ పనితీరును గురువారం ఉదయం టిటిడి సివిఎస్ఒ కెవి మురళీకృష్ణ, అలిపిరి ఎవిఎస్ఒ రమేశ్‌కృష్ణతో కలసి టిటిడి ఇఒ ముద్దాడ రవిచంద్ర ఆకస్మికంగా తనిఖీ చేశారు. లగేజీలను తీసుకుని డిపాజిట్ చేసే విధానంలో పలు మార్పులు,సూచనలను ఇఒ అధికారులకు తెలిపారు.

## షబే ఖదర్‌కు 17న ఐచ్ఛిక శెలవు

**విజయవాడ.మార్చి 12,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో ముస్లింలకు రంజాన్ మాసంలో వచ్చే షబే ఖదర్ సందర్భంగా ఉద్యోగులకు ఐచ్చిక(అప్షనల్) సెలవులో మార్పు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రంజాన్ మాసంలో ముస్లిం ఉద్యోగులు దీన్ని వినియోగించుకుంటుంటారు. షబే ఖదర్ రాత్రి జాగారం చేసిన ఉద్యోగులకు ఆ తర్వాత రోజు ఈ ఐచ్ఛిక సెలవు ఇస్తుంటారు. ఇందులో మార్పు చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.ప్రభుత్వ క్యాలెండర్ ప్రకారం ఈ ఏడాది ముస్లిం ఉద్యోగులకు షబే ఖదర్ ఐచ్ఛిక సెలవును మార్చి 15న ప్రకటించారు. అయితే నెలవంక ఆధారంగా జరిగే రంజాన్ మాసంలో భాగంగా ఈ నెల 17న సెలవు ఇవ్వాలని వక్ఫ్ బోర్డు ప్రభుత్వానికి సూచించింది.

## శివయ్య ప్రసాదాల తయారీకి 'గ్యాస్ గుదిబండ'

### ● మూతపడిన ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లు, హోటళ్లు




శ్రీకాళహస్తి, మార్చి 12 ప్రభాతవార్త: శ్రీకాళహస్తీశ్వరుని ప్రసాదాల తయారికి గ్యాస్ కొరత 'గుదిబండగా' మారంది. వారం రోజులుగా పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తిలో కమర్షియల్ గ్యాస్ కష్టాలు మొదలయ్యాయి. గురువారానికి శ్రీకాళహస్తీశ్వరాలయంలో భక్తులకు అందించే లడ్డు, వడ, జిలేజీల తయారికి గ్యాస్ కొరత శాపంగా మారింది. అయితే నిత్యాన్న ప్రసాదం, స్వామి అమ్మవార్ల నైవేద్యం అతి కష్టం మీద తయారు చేస్తున్నారు. కమర్షియల్ గ్యాస్ కొరతతో పుణ్యక్షేత్రంలోని పెద్ద హోటళ్ళతో పాటు ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు మూతపడ్డాయి. దాంతో వ్యాపారాలు కుదేలయ్యాయి.

**గ్యాస్ వాడకం ఇలా..:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో రోజుకు ప్రసాదాల తయారికి 22 సిలిండర్లను వాడుతున్నారు. ఇతరత్రా ప్రసాదాలతో పాటు నిత్యాన్నదాన పథకానికి మరో పది సిలిండర్లను వాడుతున్నారు. వారం రోజులుగా గ్యాస్ ఏజెన్సిలు కమర్షియల్ సిలిండర్లను సరఫరా చేయటం లేదు. దాంతో వారం పాటు పోటు అధికారి హరియాదవ్ పొదుపుగా వాడారు. గురువారం నాటికి ఖాళీ అయ్యింది. దాంతో ఏం చేయాలో దిక్కుతోచని స్థితి ఏర్పడింది.

**గ్యాస్ కంపెనీ ప్రతినిధులతో ఇఓ చర్చలు:** భక్తుల మనోభావాలు దెబ్బతినకుండా ఉండటానికి ఆలయ కార్యనిర్వహణాధికారి బికె వెంకటేశు గ్యాస్ కెంపనీల ప్రతినిధులతో చర్చించారు. అయితే ప్రయోజనం లేదు. దాంతో ప్రత్యామ్నాయంగా కట్టెపొయ్యలను ఏర్పాటు చేయాలని సిబ్బందికి ఆదేశించారు. రాబోయే మూడు రోజులు భక్తులు విశేషంగా వస్తారు. అంతేకాక ఈ నెల 19 ఉగాది ఉంది. కాబట్టి భక్తుల తాకిడి అధికంగా ఉంటుంది. ఎలా చేయాలి? అనే సందిగ్ధంలో సతమత మౌతున్నారు. ఇక పట్టణంలోని ఆలయం చుట్టు ఉన్న ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు, పెద్ద హోటళ్ళు మూత పడ్డాయి. గ్యాస్ కెంపెనీలు అందించిన సమాచారం మేరకు శ్రీకాళహస్తిలో 4 గ్యాస్ కంపెనీలున్నాయి. వీటి ద్వారా వంట సిలిండర్లు 40వేలు, కమర్షియల్ కనెక్షన్లు సుమారు 200కు పైగా ఉన్నాయి. అయితే ఇళ్ళ వాడకానికి ఎలాంటి ఇబ్బంది లేదని ప్రభుత్వ నిబంధనల మేరకు అందిస్తున్నామని కానీ కమర్షియల్ సిలిండర్లు రావటం లేదన్నారు. దాంతోకొరత ఏర్పడిందని వివరించారు.

## పంచగవ్య ఉత్పత్తుల ప్రయోజనాలెన్నో..!

### ● ఉత్పత్తులు మరింత పెంపుదల ● టిటిడి జెఇఒ డాక్టర్ శరత్



తిరుమల, మార్చి 12 ప్రభాతవార్త ప్రతినిధి: పంచగవ్య ఉత్పత్తుల వల్ల కలిగే ప్రయోజనాలపై భక్తులకు అవగాహన కల్పించేందుకు టిటిడి చర్యలు తీసుకుంటున్నట్లు తిరుపతి జెఇఒ డాక్టర్ ఎ.శరత్ తెలిపారు. భక్తులకు ఎక్కువ డిమాండ్ ఉన్న ఈ ఉత్పత్తులను గుర్తించి వాటి ఉత్పత్తిని మరింత పెంచేందుకు కార్యాచరణ రూపొందిస్తున్నామన్నారు. తిరుపతి అలిపిరి సమీపంలోని నమామి గోవింద పంచగవ్య ఉత్పత్తుల తయారీ కేంద్రాన్ని ఆయన గురువారం అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిటిడి పంచగవ్య ఉత్పత్తులను మరింతగా పెంచి, భక్తులకు సకాలంలో అందించేలా చూస్తామన్నారు. టిటిడి ఆధ్వర్యంలో దేశీయ ఆవుల పంచతం, పేడ, పాలు, నెయ్యి, పెరుగుతో సుమారు 15 రకాల పంచగవ్య ఉత్పత్తులను తయారు చేస్తున్నామని చెప్పారు. సహజమైన విధానంలో, భక్తులకు ఉపయోగకరంగా ఉండేలా మరింత నాణ్యమైన ఉత్పత్తులు తయారు చేయడానికి చర్యలు చేపట్టామన్నారు. పంచగవ్య ఉత్పత్తుల తయారీతో పాటు, అవసరమైన మేరకు సరఫరా చేయడం, ఉత్పత్తి విస్తరణపై కూడా ప్రత్యేక దృష్టి పెట్టామని అన్నారు. టిటిడి సమాచార కేంద్రాల ద్వారా ఈ ఉత్పత్తుల అమ్మకాలను మరింత పద్ధతిగా నిర్వహించేందుకు కార్యాచరణ చేపడుతున్నామని జెఇఒ శరత్ తెలిపారు. నాసల్ డ్రాప్స్, హెర్బల్ ఫ్లోర్ క్లీనర్, నందిని గౌ ఆర్క్, లాగ్స్, చూర్ణం, ధూప్ స్టిక్స్, ధూప్ కోన్స్, విభూది, హెర్బల్ టూత్ పౌడర్, హెర్బల్ ఫేస్ ప్యాక్, హెర్బల్ సోప్, హెర్బల్ షాంపూ వంటి ఉత్పత్తులు తయారు చేస్తున్నామని తెలిపారు. తమిళనాడు కోయంబత్తూరుకు చెందిన ఆశీర్వాద్ ఆయుర్వేద సంస్థ సాంకేతిక సహకారంతో ఈ పంచగవ్య ఉత్పత్తులను టిటిడి తయారు చేస్తోందని వివరించారు. ఈ ఉత్పత్తులపై విస్తృత ప్రచారం కూడా చేపడుతున్నామని తెలిపారు. అనంతరం పంచగవ్య ఉత్పత్తుల తయారీ యూనిట్‌ను డాక్టర్ శరత్ పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్వీ గోశాల డైరెక్టర్ డాక్టర్ ఎ.వి.ఎన్. శివకుమార్, ఆయుర్వేద కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రేణుదీక్షి త్, సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవి, అధికారులు పాల్గొన్నారు.




## భూమనవి ఆధారాలు లేని ఆరోపణలు

### - జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కిరణ్ రాయల్

తిరుపతి, మార్చి 12 ప్రభాతవార్త ప్రతినిధి: ధార్మికసంస్థ టిటిడిలో పారదర్శకత, నిజాయితీ పనితీరు సాగిస్తున్న టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడుపై మాజీ ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి ఆధారాలు లేని ఆరోపణలు చేస్తున్నారని తిరుపతి నియోజకవర్గ జనసేనపార్టీ ఇన్‌ఛార్జి కిరణ్ రాయల్ మండిపడ్డారు. తిరుమలలో అన్ని విభాగాల్లో భూమన మనుషులు ఉన్నారని, అన్ని అసత్య ప్రచారాలు చేస్తున్నారని మండిపడ్డారు. నిత్యం హిందువుల మనోభావాలు దెబ్బతీసే విధంగా ఆయన మాట్లాడుతున్నాడని విమర్శించారు. దేవుని పేరుతో వ్యాపారాలు చేసి, ఇప్పుడు పదవి పోవడంతో దిక్కుతోచని స్థితిలో ఉన్న భూమన మొదట టిటిడిపై విమర్శలు చేయడం మానుకోవాలని హితవు చేశారు. గతంలో ఆయన హయాంలో సేవా టిక్కెట్లను ఇష్టానుసారం విక్రయించి కోట్లు సంపాదించిన వ్యక్తులు భూమన కుటుంబ సభ్యులని ఘాటుగా ఆరోపించారు. బి.ఆర్.నాయుడును విమర్శించే అర్హత ఆయనకు లేదని అన్నారు. ఆయనలాగా తిరుమల, తిరుపతిలో టికెట్ల కౌంటర్లు పెట్టుకొని అమ్ముకోమంటారా అని ప్రశ్నించారు. రోజుకో ప్రెస్ మీట్ పెట్టి అబద్ధాలు చెప్పినంత సులభంగా ప్రజలు ఆయన మాటలు నమ్మరని కిరణ్ ఎద్దేవా చేశారు. భక్తుల మనోభావాలు దెబ్బతీస్తే చూస్తూ ఊరుకునేది లేదని కిరణ్ ఘాటుగా వ్యాఖ్యానించారు.




### వినియోగదారుల హక్కులు, బాధ్యతలతో

## సురక్షిత వినియోగం

తిరుపతి, మార్చి 12 ప్రభాతవార్త ప్రతినిధి: వినియోగదారుల హక్కులు, బాధ్యతలతోపాటు సురక్షి త వినియోగంపై అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ (బిఐఎస్) స్టాండర్డ్స్ ప్రమోషన్ అధికారి డి. కృష్ణవీర్ వర్మ తెలిపారు. భారతీయ ప్రమాణాల గుర్తులు, నాణ్యతా ప్రమాణాల ప్రాముఖ్యత గురించి తెలియజేస్తూ ప్రతి వాలంటీర్ సమాజంలో వినియోగదారుల హక్కుల అంబాసిడర్‌గా వ్యవహరించాలని సూచించారు. తిరుపతి పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ బ్యూరో ఆధ్వర్యంలో వినియోగదారుల హక్కులపై అవగాహన కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ఆచార్య ఐ.వి. లలిత కుమారి అధ్యక్షత వహించారు. బిఐఎస్ స్టాండర్డ్స్ ప్రమోషన్ అధికారి డి. కృష్ణవీర్ వర్మ మాట్లాడుతూ వినియోగదారుల ప్రాథమిక హక్కులైన సురక్షి త హక్కు, సమాచారం పొందే హక్కు, న్యాయపరమైన పరిష్కారం పొందే హక్కు గురించి వివరించారు. ఆహారంలో కల్తీ పదార్థాలు, వాటి వల్ల కలిగే ఆరోగ్య సమస్యలు, ఆహార భద్రతపై ఫుడ్ ఇన్స్పెక్టర్ మధులేటి అవగాహన కల్పించారు. మార్కెట్లో ఆహార పదార్థాలు కొనుగోలు చేసే సమయంలో నాణ్యతా ప్రమాణాలు, తయారీ తేదీ, గడువు తేదీ వంటి వివరాలను తప్పనిసరిగా పరిశీలించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా వినియోగదారుల మండలి అధ్యక్షుడు పి.రాజారెడ్డి, మహిళ వర్సిటీ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు డాక్టర్ ఆర్. భారతి, డాక్టర్ బి. విశాలి సమన్వయంతో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కనుపూరులో వైభవంగా ముత్యాలమ్మ జాతర



చిల్లకూరు (నెల్లూరు), మార్చి 12, ప్రభాతవార్త: తూర్పు కనుపూరు గ్రామంలో జరుగుతున్న ముత్యాలమ్మ జాతరలో భాగంగా 3వ రోజు గురువారం ఆలయంలో భక్తుల తాకిడి ఎక్కువైంది క్యూ లైన్లు పూర్తిగా భక్తులుతో నిండిపోయింది. ఆలయాన్ని వివిధ రకాల పుష్పాలతో ఆలయాన్ని సుందరీకరంగా తీర్చిదిద్దారు. దండాలమ్మ దయగల తల్లి కరుణించు అంటూ భక్తులు ఆలయ ప్రాంగణంలో మారుమోగింది. పోలేరమ్మ ఆలయం కూడా వివిధ రకాల పుష్పాలతో పాటు విద్యుత్ దీపాలంకరణతో సుందరీకారంగా చేసారు. భక్తుల వినోదం కోసం వీధిలో జాయింట్ వీల్, రంగులరాట్నం డోరా మరెన్నో విన్యాసాలు భక్తులను ఆకట్టుకున్నాయి. పోలేరమ్మ తల్లికి భక్తులు కానుకులుగా దున్నపోతులు సమర్పించారు. పిల్లలు లేని మహిళలు రావి చెట్టుకు ముడుపులు కట్టి మొక్కలు చెల్లించుకున్నారు. అదే విధంగా అమ్మ తల్లి పోసిన భక్తులు యాప చీరలు కట్టుకొని వేయికళ్ల కుండలు నెత్తిన పెట్టుకొని ఆలయం చుట్టూ ప్రదక్షిణ మొక్కులు చెల్లించుకున్నారు. బంగారు చీర అలంకారంలో ముత్యాలమ్మ వారు భక్తులకు దర్శనం ఇచ్చారు. కనుపూరు చుట్టుపక్కల గ్రామాల నుండి కాకుండా రాష్ట్ర నలుమూలల నుండి భక్తులు తాకిడి ఎక్కువైంది. వీధులన్నీ జనసంద్రంగా మారింది. గూడూరు ఇన్చార్జి డిఎస్పి గిరిధర్ దగ్గరుండి భక్తులకు భారీ పోలీస్ బందోబస్తు నిర్వహించారు. గూడూరు ఆర్టీసీ డిఎం చెంచులక్ష్మి ఆధ్వర్యంలో భక్తులకు అన్ని ప్రాంతాల నుండి బస్సు సౌకర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌జెసి చంద్రశేఖర్ ఆజాద్, అసిస్టెంట్ కమిషనర్ జనార్ధన్ రెడ్డి, ఈవో నవీన్ కుమార్, ఆలయ చైర్మన్ దశరథరామిరెడ్డి, కమిటీ సభ్యులు దువ్వూరు సునీత, ఒబ్బాయి ఉమామహేశ్వరి అన్నం మునిశేఖర్ మేకల కమల సారంగ రమేష్, పోకల లక్ష్మి, తూపిలి పద్మమ్మ అలిమిలి సుబ్రహ్మణ్యం, వినుకొండ సుబ్రహ్మణ్యం, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.



విజయవాడలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎంఎస్ఎంఇ ఇండస్ట్రీస్ గౌరవాధ్యక్షుడు బాయన వెంకట్రావు

## నేటి నుండి విజయవాడలో ఎంఎస్ఎంఈ ఎక్స్‌పో

విజయవాడ, మార్చి 12 ప్రభాతవార్త: విజయవాడలో ఈ నెల 13,14,15 తేదీల్లో జరగనున్న ఎపి ఎంఎస్ఎంఇ ఎక్స్‌పో 2026ను పారిశ్రామికవేత్తలు, విద్యార్థులు సందర్శించి సద్వినియోగం చేసుకోవాలని ఆంధ్రప్రదేశ్ ఎంఎస్ఎంఇ ఇండస్ట్రీస్ గౌరవాధ్యక్షుడు బాయన వెంకట్రావు కోరారు. గురు వారం విజయవాడ ఆటోనగర్‌లోని ఎంఎస్ఎంఇ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో బాయన వెంకట్రావు మాట్లాడుతూ, విజయ వాడలోని ఎస్.ఎస్. కన్వెన్షన్ సెంటర్‌లో ఎక్స్‌పోను విజయవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్‌రావు, మాజీ ఎంపీ పల్లె నారాయణ ప్రసాద్, ఇతర ప్రముఖులు హాజరు కానున్నారని చెప్పారు. చిన్న తరహా పరిశ్రమల అభివృద్ధి కోసం వివిధ రకాల ఉత్పత్తుల ప్రదర్శన ఉంటుందని, పరిశ్రమల్లో అవసరమైన నూతన ఆవిష్కరణలు, టెక్నాలజీ అప్‌గ్రేడేషన్, దానికి సంబంధించిన మెషినరీ ప్రదర్శనకు ఉంచుతారని తెలిపారు. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ నుండి కూడా ప్రతినిధులు పాల్గొంటున్నారని పేర్కొన్నారు. విద్యార్థులు లేదా ఎవరైనా కొత్తగా ఏదైనా కనిపెడితే వాటిని ఎక్స్‌పోలో ప్రదర్శించే అవకాశం కల్పిస్తున్నామన్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని పారిశ్రామికవేత్తలు, విద్యార్థులు ఆసక్తి గలవారు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు. ప్రధాన కార్యదర్శి ఎం.ఎస్. రామచంద్రరావు మాట్లాడుతూ, గడచిన 70 సంవత్సరాలుగా పరిశ్రమల ప్రోత్సాహన్నిస్తూ పరిశ్రమల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి పరిశ్రమల అభివృద్ధికి తోడ్పాటును అందిస్తున్నామని తెలిపారు. జెఆర్‌డి టాటా, ఐలా ఛైర్మన్ టి.వినోద్ మాట్లాడుతూ, ఎక్స్‌పోలో ఆటో మొబైల్, రైతులకు సంబంధించిన అన్ని రకాల పరికరాలు లభిస్తాయన్నారు. ఈ సందర్భంగా ఎగ్జిబిషన్‌కు సంబంధిచిన బ్రోచర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎగ్జిబిషన్ కమిటీ ఛైర్మెన్ ఎ.జి.సాంబశివరావు, కమిటీ సభ్యులు, మధుమూర్తి, ఎ.నరసింహారావు, టి.వి. నాగేశ్వరరావు, గద్దె సాంబశివరావు, అమర్‌నాథ్ తదితరులు పాల్గొన్నారు.

## విదేశీ విద్య పేరిట కన్సల్టెన్సీ మోసం

### ● సింగరాయకొండ పాఠశాలలో విద్యార్థి మృతి ● యాజమాన్యంపై అనుమానం వ్యక్తం చేస్తున్న తండ్రి ● పేదల ఇళ్ల స్థలాలపై భూ బకాసురుల ఆగడాలు ● ఆదుకోవాలంటూ గ్రీవెన్స్‌లో బాధితులు ఫిర్యాదు



విజయవాడ, మార్చి 12 ప్రభాతవార్త ప్రతినిధి: విదేశీ విద్య పేరిట కన్సల్టెన్సీ మోసం ఘటనతో సహా పలు అంశాలపై టిడిపి గ్రీవెన్స్ సెల్‌లో ఫిర్యాదులు అందాయి. ఎన్టీఆర్ జిల్లా విజయవాడకు చెందిన నరేంద్రకుమార్ గురువారం టిడిపి కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన ప్రజావినతుల స్వీకరణ కార్యక్రమంలో నేతలకు అర్జీ ఇచ్చి అభ్యర్థిస్తూ కంచికచర్లకు చెందిన కొంటేటి శ్రీనివాసరావు అనే విద్యార్థికి సహాయం చేసే ఉద్దేశంతో అతడిని అబ్రాడ్ సొల్యూషన్స్ అనే కన్సల్టెన్సీకి పరిచయం చేశాను. శ్రీనివాసరావు కోరిక మేరకు అతని పైచదువుల నిమిత్తం విడతల వారీగా రూ.13,70,000 లను తన ఖాతా ద్వారా కన్సల్టెన్సీ యజమాని ఆలపర్తి చంద్రశేఖర్‌కు బదిలీ చేశాను. యుకెలోని డీ మోంట్‌ఫోర్ట్ యూనివర్సిటీకి ఫీజు చెల్లించినట్లు కన్సల్టెన్సీ వారు తొలుత కొన్ని రశీదులు చూపినప్పటికీ తీరా విచారించగా యూనివర్సిటీకి పూర్తి సొమ్ము అందలేదని తేలింది. టెక్నికల్ కారణాల పేరుతో కన్సల్టెన్సీ యజమాని చంద్రశేఖర్ ఆ సొమ్మును వెనక్కి మళ్లించినట్లు ఆధారాలు లభించాయి. దీనిపై నిలదీయగా ఆ డబ్బు దుబాయ్ ఏజెంట్ వద్ద ఆగిపోయిందని సాకులు చెబుతూ కాలయాపన చేస్తున్నారు. అసలు నిందితుడైన కన్సల్టెన్సీ ఓనర్ నుండి డబ్బు వసూలు చేయాల్సింది పోయి విద్యార్థి శ్రీనివాసరావు, అతని తాత గద్దె వెంకటేశ్వరరావు తనపై భౌతిక దాడులకు దిగుతున్నారు. "డబ్బులు నువ్వే కట్టాలి, లేకపోతే నీ అంతు చూస్తాం" అంటూ బెదిరిస్తూ తీవ్ర భయాందోళనకు గురిచేస్తున్నారు. ఈ విషయంపై విజయవాడ పోలీస్ కమిషనర్, సెంట్రల్ డివిజన్ ఎసిపిని ఆశ్రయించగా విచారణలో కన్సల్టెన్సీ ఓనర్ తన తప్పును ఒప్పుకున్నప్పటికీ నిందితులపై ఎటువంటి చర్యలు తీసుకోలేదని వారిపై చర్యలు తీసుకుని తమ సమస్యను పరిష్కరించాలని నేతలు మాజీ మంత్రి దేవినేని ఉమా మహేశ్వరరావు, ఎపి స్టేట్ బిల్డింగ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ అడ్వైజరీ కమిటీ చైర్మన్ గొట్టిముక్కల రఘురామరాజులకు అర్జీ అభ్యర్థించాడు. మార్కాపురం జిల్లా కనిగిరికి చెందిన సయ్యద్ అలీ గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ 11 ఏళ్ల సయ్యద్ తౌఫిక్ తన కుమారుడు అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. సింగరాయకొండలో ప్రముఖ పాఠశాలలో తమ కుమారుడు 6వ తరగతి చదువుతున్నాడు. ఫిబ్రవరి 14, 2026 సాయంత్రం 5:08 గంటల వరకు తమతో క్షేమంగా మాట్లాడిన తమ కుమారుడు సరిగ్గా గంట వ్యవధిలోనే మరణించినట్లు సమాచారం అందించారు. బాబు మరణానికి ముందు ఒక భవనం నుండి మరో భవనానికి తరలిస్తున్న దృశ్యాలు సిసిటివిలో ఉన్నాయని, అయితే కీలకమైన ప్రదేశాల్లోని సిసిటివి ఫుటేజీని యాజమాన్యం మాయం చేసిందని అభియోగించారు. స్కూల్ యాజమాన్యానికి సంబంధించిన వ్యక్తిగత విషయాలను బాబు చూశాడన్న నెపంతో ప్రిన్సిపాల్ రమణారెడ్డి, అతని కుమారులు చైతన్య, బుజ్జి, వార్డెన్ కలిసి గొంతు నులిమి హత్య చేశారు. బాబు మెడపై గాట్లు, గొంతు భాగంలో రంధ్రం వంటి గాయాలు ఉన్నాయి. దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేసినా ఎలాంటి న్యాయం జరగలేదు. కావునా వారిపై చర్యలు తీసుకోని తమ సమస్యను పరిష్కరించాలని కోరాడు.

పల్నాడు జిల్లా పిడుగురాళ్ళ మండలం గుత్తికొండకి చెందిన వెంకటేశ్వర్లు గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తమ గ్రామంలోని సర్వే నెం. 696/2 (3.09 ఎకరాలు), 696/52 (3.76 ఎకరాలు) పరిధిలో సుమారు 266 మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు ప్రభుత్వం ఒక్కొక్కరికి 1 1/2 సెంట్ చొప్పున లేఅవుట్ వేసి ప్లాట్లను కేటాయించింది. తమకు డి.కె. పట్టాలను కూడా మంజూరు చేయడం జరిగింది. 2020వ సంవత్సరం నుండి కొందరు వ్యక్తులు ఈ లేఅవుట్‌ను కాదని, ప్రభుత్వం ఇచ్చిన ప్లాట్లను తొలగించి తమను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారు. లబ్ధిదారులను ప్లాట్లలోకి రానివ్వకుండా అడ్డుకోవడంతో నివాసాలు కోల్పోయాం. నివాసం ఉండటానికి వేరే ఆధారం లేక, చిన్న పిల్లలు, వృద్ధులు, మహిళలతో కూడిన సుమారు 299 కుటుంబాలు ప్రస్తుతం రోడ్లపై, తాత్కాలిక షెడ్లలో జీవిస్తున్నారు. కావునా వారిపై చర్యలు తీసుకోని తమ సమస్యను పరిష్కరించాలని కోరాడు. వైఎస్ఆర్ జిల్లా పెండ్లిమర్రికి చెందిన జయవర్ధన్ గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ ఇందిర ప్రవర్తన వివాదాస్పదంగా మారిందని వివరించారు.




## మాటల నైపుణ్యాలతో ఉద్యోగావకాశాలు

### - పద్మావతి వర్సిటిలో అమెరికా కాన్సులేట్ ప్రతినిధులు

తిరుపతి, మార్చి 12 ప్రభాతవార్త ప్రతినిధి: మాటల నైపుణ్యాలు, సంజుల ద్వారా నైపుణ్యాలతో ఉద్యోగావకాశాలకు అవసరమైన నైపుణ్యాలు ,అకాడమిక్ రైటింగ్ విధానంపై అవగాహన కల్పిస్తున్నారు. ఆంగ్ల భాషపై ఫెలో ప్రాజెక్ట్‌లో భాగంగా అమెరికా ప్రభుత్వం తరఫున ఏంజెలా సుసన్ బకులా గత సంవత్సరం ఆగస్టులో పద్మావతి మహిళా విశ్వవిద్యాలయానికి పంపించారు. ఆమె విద్యార్థులకు గత ఎనిమిది నెలలుగా అధ్యాపకులతో చురుకుగా మమేకమై అనేక తరగతులు, సదస్సులను విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం విజయవంతంగా సాగుతున్న నేపథ్యంలో అమెరికా ఎంబసీ ప్రతినిధులు శ్వేతా ఖన్నా, డాక్టర్ నౌషీన్ అలీ (యు.ఎస్. కాన్సులేట్ జనరల్, హైదరాబాద్) విశ్వవిద్యాలయ సిబ్బందికి ప్రత్యేక అభినందనలు, కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పద్మావతి మహిళ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య ఉమ వెన్నం, రిజిస్ట్రార్ ఆచార్య ఆర్. ఉషా, అంతర్జాతీయ సంబంధాల డీన్ ఆచార్య పి. విజయలక్షి మ్మ, పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ ఆచార్య పి. హరి పద్మరాణి, ఏంజెలా సుసన్ బకులా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పద్మావతి విశ్వవిద్యాలయ అధికారులు, అమెరికా ఎంబసీ న్యూఢిల్లీ, యు.ఎస్. కాన్సు లేట్ జనరల్ హైదరాబాద్ సభ్యులకు ఈ ప్రాజెక్టును పద్మావతి మహిళా విశ్వ విద్యాలయానికి అందించినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.




బడ్జెట్ కేటాయింపు రాష్ట్ర స్థాయి సదస్సు పోస్టర్

## రేపు గుంటూరులో బహుజనుల రాష్ట్ర సదస్సు

విజయవాడ, మార్చి 12, ప్రభాతవార్త: దేశంలో ప్రతి సంవత్సరం బడ్జెట్‌లు ప్రవేశపెడుతున్నప్పటికీ, వాటి ఫలితాలు బహుజనుల జీవితాల్లో ఎంతవరకు ప్రతిఫలిస్తున్నాయనే అంశంపై విస్తృత చర్చ అవసరం ఉందని పలువురు సామాజిక కార్యకర్తలు అభిప్రాయపడుతున్నారు. రాజ్యాంగం కల్పించిన ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు నిజంగా షెడ్యూల్డ్ కులాలు షెడ్యూల్డ్ తెగలు బిసిలు, మైనారిటీల అభివృద్ధికి వినియోగించబడుతున్నాయా? లేక ఇతర అవసరాలకు మళ్లించబడుతున్నాయా అనే ప్రశ్నలు సమాజంలో ఉత్కంఠను రేకెత్తిస్తున్నాయి. ఈ నేపథ్యంలో సామాజిక న్యాయం ఆర్థిక కేటాయింపులు బహుజనుల భవిష్యత్తు" అనే అంశంపై రాష్ట్ర స్థాయి సదస్సు మార్చి 14న గుంటూరు జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహిస్తున్నట్లు ఎపిఎంయుఎస్ రాష్ట్ర కమిటీ తెలిపింది. ఈ సదస్సుకు ముఖ్య వక్తలుగా డాక్టర్ పి.వి. రమేష్, డాక్టర్ ఉప్పులేటి దేవి ప్రసాద్, జి. విజయ్ కుమార్, డాక్టర్ జె.జె. పూర్ణచంద్రరావు తదితరులు పాల్గొంటారని తెలిపింది. సదస్సులో ముఖ్యంగా ఎస్సీ సబ్ ప్లాన్ నిధుల వినియోగం, బడ్జెట్ కేటాయింపుల్లో సామాజిక న్యాయం, బహుజన సమాజ అభివృద్ధికి అవసరమైన విధానాలు, మాల సమాజంపై జరుగుతున్న అన్యాయాలు, భవిష్యత్ కార్యాచరణ వంటి అంశాలపై చర్చ జరుగనుంది. ఈ సదస్సుకు బహుజన మేధావులు, విద్యార్థులు, ఉద్యోగులు, యువత, సామాజిక చైతన్యవంతులు పెద్ద సంఖ్యలో పాల్గొని చర్చను విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు. "మన బడ్జెట్–మన హక్కు – మన భవిష్యత్" అనే నినాదంతో నిర్వహిస్తున్నట్లు ఎపిఎంయుఎస్ రాష్ట్ర కార్యవర్గం బేతాళ సుదర్శనం, నూతలపాటి జగదీష్, అంబడి అనిల్ కుమార్, సర్వేశ్వరరావు, పులిదండి కుటుంబరావు, వై.శ్యామ్ కుమార్, ప్రశాంత్ పేర్కొన్నారు.

## చిత్తూరులో మ్యాంగో బోర్డు ఏర్పాటు చేయండి

### - తిరుపతిలో డిఆర్‌డిఓ ఇండస్ట్రీ అకడమియా సెంటర్ పెట్టండి - లోక్ సభలో కేంద్ర ప్రభుత్వానికి ఎంపి ప్రసాదరావు

విజయవాడ, మార్చి 12 ప్రభాతవార్త ప్రతినిధి: మామిడి రైతులు తమ ఉత్పత్తులకు న్యాయమైన, ప్రతిఫలదాయకమైన ధరలను పొందేలా చూడటానికి, ఉత్పత్తి, మార్కెటింగ్‌లను మెరుగ్గా నిర్వహించడానికి, ధరలను స్థిరీకరించడానికి చిత్తూరు పార్లమెంటు పరిధిలో "మ్యాంగో బోర్డును" ఏర్పాటు చేసి,గత రెండేళ్లుగా రెమ్యూనరేటివ్ ధరలు, ఎగుమతి అనిశ్చితుల కారణంగా నష్టాలను ఎదుర్కొంటున్న మామిడి రైతులను ఆదుకోవాలని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు భారత ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. పార్లమెంటు సమావేశాలకు హాజరైన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు లోక్ సభలో తన చిత్తూరు పార్లమెంటు నియోజకవర్గం నెలకున్న సమస్యలను సభ ముందుంచారు. అదే సమయంలో వాటికి పరిష్కార మార్గాలను చూపాలని కేంద్ర ప్రభుత్వాన్ని అభ్యర్థించారు. స్వదేశీ రక్షణ ఉత్పత్తిని పెంచడానికి, ఉపాధిని సృష్టించడానికి ఆంధ్రప్రదేశ్‌లో రక్షణ పారిశ్రామిక కారిడార్ను ఏర్పాటు చేయాలని, అలాగే కాంపోనెంట్స్, ఏరోస్పేస్,రక్షణ ఎలక్ట్రానిక్స్ పై దృష్టి సారించాలని ఎంపి భారత ప్రభుత్వాన్ని అభ్యర్థించారు. పరిశోధనా సంస్థలు, పరిశ్రమల మధ్య ఆవిష్కరణల సహకారాన్ని ప్రోత్సహించేందుకు తిరుపతిలో డిఆర్‌డిఓ ఇండస్ట్రీఅకడమియా సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వానికి విన్నవించారు. టెక్స్‌టైల్ మినిస్ట్రీ ఆధ్వర్యంలో చిత్తూరులో ఏర్పాటు చేయనున్న మెగా టెక్స్‌టైల్స్ పార్కు ఏర్పాటుకు ఆమోదం తెలపాలని కోరారు.

## ఆర్‌టిసి ఉద్యోగులకు డిజిటల్ ఐడి కార్డులు



సచివాలయం, మార్చి 12 ప్రభాతవార్త: సంస్థ ఉద్యోగుల కోసం నూతనంగా రూపొందించిన డిజిటల్ ఐడెంటిటీ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని విసి మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. బాల సుబ్రహ్మణ్యం ఆర్టీసీ హౌస్‌లో ప్రారంభించారు. గన్నవరం డిపోకుచెందిన 11మంది సిబ్బందికి ఆయన స్వయంగా డిజిటల్ ఐడెంటిటీ కార్డులు అందజేశారు. తొలుత కృష్ణా జిల్లా ప్రజా రవాణాధికారి కె.వేంకటేశ్వర్లు ఎండికి పూలకుండీ అందజేశారు. డిజిటల్ కార్డులు అందు కున్న వారిలో ముగ్గురు కండక్టర్లు, ముగ్గురు డ్రైవర్లు, గ్యారేజీ సిబ్బంది ఉన్నారు. కార్యక్రమంలో సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కె.ఎస్.బ్రహ్మానందరెడ్డి, విజయవాడ జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ విజయరత్నం, ఎన్టీఆర్ జిల్లా డిప్యూటీ పబ్లిక్ ట్రాన్స్‌పోర్టు ఆఫీసర్ ఎం.వై.దానం, గన్నవరం డిపో మేనేజర్ శివాజీ, సిపిఎం వి.శ్రీధర్, డిప్యూటీ సీపిఎం పాణి చక్రతేజ, ఐటి విభాగం చీఫ్ మేనేజర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

## అంతర్‌రాష్ట్ర దొంగలు అరెస్టు

### - 151 గ్రాముల బంగారు, 2.6 కేజీల వెండి ఆభరణాలు స్వాధీనం: ఎఎస్పీ వెల్లడి

చిత్తూరు, మార్చి 12 ప్రభాతవార్త: చిత్తూరు టుటౌన్ పోలీసులు ఇళ్ళల్లో దొంగతనాలకు పాల్పడే ఇద్దరు అంతర్‌రాష్ట్ర దొంగలను అరెస్టు చేసి వారి నుండి రూ.34 లక్షలు విలువ చేసే 151 గ్రాముల బంగారు నగలు, 2.6 కేజీల వెండిని స్వాధీనం చేసుకున్నట్లు ఎఎస్పీ ఎస్ఆర్ రాజశేఖర్‌రాజు వెల్లడించారు. టుటౌన్ పోలీస్ స్టేషన్‌లో ఎఎస్పీ ఎస్ఆర్ రాజశేఖర్‌రాజు గురువారం విలేకరులతో మాట్లాడుతూ తమిళనాడు రాష్ట్రం సేలం జిల్లాకు చెందిన లల్లూ ప్రసాద్(34), జనార్ధన్(31)లు అంతర్‌రాష్ట్ర దొంగలుగా ముద్రపడ్డారన్నారు. లల్లూ ప్రసాద్‌పై తమిళనాడు రాష్ట్రం సేలం, ఈరోడ్, నామక్కల్ జిల్లాల్లో రెండు హత్య కేసులు, 2 హత్యాయత్నం కేసులు, 11 దోపిడి కేసులు, 16 ఇంటి దొంగతనాల కేసులు నమోదైవున్నాయన్నారు. అలాగే జనార్ధన్‌పై సేలం, నామక్కల్, ఈరోడ్ తదితర ప్రాంతాల్లో ద్విచక్ర వాహనాల దొంగతనాలు, గంజాయి అక్రమ రవాణా తదితర కేసులు 7 నమోదై వున్నాయన్నారు. ఈ ఏడాది ఫిబ్రవరి 2న చిత్తూరు దుర్గానగర్ కాలనీలోని వరదరాజులు ఇంటి తలుపును పగులగొట్టి ఇంట్లో వున్న బంగారు, వెండి నగలు దోచుకెళ్ళారన్నారు. స్వగ్రామం నుండి తిరిగి ఇంటికి వచ్చిన వరదరాజులు ఇంట్లో దొంగతనం జరిగిందని గుర్తించి 6వ తేదీ టుటౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు ఎస్ఐ రమేష్‌బాబు కేసు నమోదు చేశారు. ఇన్స్‌పెక్టర్ నెట్టికంఠయ్య, ఎస్ఐ రమేష్‌బాబు, ఎఎస్ఐ దేవరాజులు, సిబ్బందితో పలు బృందాలుగా ఏర్పడి ఈ కేసు దర్యాప్తు ప్రారంభించారు. నిందితుల కార్యకలాపాలపై విస్తృతంగా విచారణ చేపట్టారు. ఈ మేరకు పోలీసులకు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు మార్చి 11వ తేదీ సాయంత్రం 7 గంటల ప్రాంతంలో చిత్తూరు–గుడిపాల మార్గంలోని కలెక్టర్ కార్యాలయం సమీపంలోని పనిచేయని ఇండియన్ పెట్రోల్ బంక్ వద్ద ఇద్దరు నిందితులు వున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. ఈ మేరకు ఇన్స్‌పెక్టర్ నెట్టికంఠయ్య సిబ్బందితో కలిసి లల్లూప్రసాద్, జనార్ధన్‌లను పట్టుకుని వారి నుండి 151 గ్రాముల బంగారు నగలు, 2.6 కేజీల వెండి, రెండు కార్లను స్వాధీనం చేసుకున్నారు.

విశాఖపట్నం అనకాపల్లి అల్లూరి సీతారామరాజు
26
వార్త





వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పాత గాజువాక జంక్షన్ లో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసిన అనంతరం పార్టీ జెండా ఎగుర వేసి కేక్ కట్ చేసిన మాజీ శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి, గాజువాక నియోజకవర్గం సమన్వయకర్త తిప్పల శ్రీనివాస దేవన్ రెడ్డి. ఈ కార్యక్రమంలో పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు. ప్రభాతవార్త -విశాఖపట్నం

# నర్సీపట్నంలో 108 అడుగుల బృహత్తర శివపార్వతుల విగ్రహానికి ఘనంగా భూమిపూజ








విశాఖపట్నం - ప్రభాతవార్త

నర్సీపట్నంలో "సృష్టి క్షేత్రం" పేరిట పెద్ద చెరువు మధ్యలో నిర్మించనున్న 108 అడుగుల భారీ శివపార్వతుల విగ్రహానికి ఘనంగా భూమిపూజ జరిగింది. ఈ కార్యక్రమంలో శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు సతీ మణి పద్మావతి, ఆయన కుమారుడు టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్, చింతకాయల రాజేష్ పాల్గొన్నారు. కేరళకు చెందిన ప్రముఖ శిల్పి దేవా దత్ ఈ అద్భుతమైన విగ్రహాన్ని తీర్చిదిద్దుతుండగా, అక్కడికి చేరుకునేందుకు ప్రత్యేక వంతెనను కూడా నిర్మిస్తున్నారు. చిన్నప్పటి నుంచి శివునిపై ఉన్న అపారమైన భక్తితో తన కుమారుడు విజయ్ ఈ బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని స్పీకర్ అయ్యన్నపాత్రుడు తెలిపారు. ఈ విగ్రహ నిర్మాణాన్ని పూర్తి చేసి భక్తులకు అంకితం చేయడమే తన ఆఖరి కోరిక అని, ఇందుకు ఎవరి వద్ద విరాళాలు తీసుకోనని స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే లంబసింగి వచ్చే పర్యాటకులు నర్సీపట్నం కూడా వస్తారని, తద్వారా పర్యాటక రంగం అభివృద్ధి చెంది స్థానికులకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని ఆకాంక్షించారు. ఈ పవిత్రమైన నిర్మాణంలో ఎవరూ రాజకీయాలు చేయవద్దని కోరిన ఆయన, అందరి సహకారంతో ఏడాదిలోపే పనులను పూర్తి చేస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమం తదితరులు పాల్గొన్నారు.

# సీఎం చేతుల మీదుగా 'అరకు కౌని' ప్రారంభం

ఆంధ్రప్రదేశ్ మొట్టమొదటి గిరిజన చిరుధాన్యాల మెనూ



# జీవీఎంసీ 'స్థాయి' ఆఖరి సమావేశం నేడు

193 అంశాలతో భారీ అజెండా -అజెండాలో అనేక అంశాలు వివాదాస్పదమే... -మరికొన్ని అంశాలతో టేబుల్ అజెండా కూడా..



8లో

# మెగాస్టార్ చిరంజీవికి గంటా అభినందన



విశాఖపట్నం, మార్చి 12, ప్రభాతవార్త

తెలంగాణ ప్రభుత్వం ఎన్టీఆర్ జాతీయ పురస్కారాన్ని ప్రకటించిన నేపథ్యంలో మెగాస్టార్ చిరంజీవిని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అభినందించారు. శుక్రవారం హైదరాబాద్ లో చిరంజీవిని ఆయన నివాసంలో కలిశారు. శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. 'మన శంకర వరప్రసాద్ గారు' సినిమాతో తెలుగు పరిశ్రమకు తన స్టామినా ఆవిష్కరించిన చిరంజీవి త్వరలో విడుదల కానున్న 'విశ్వంభర'తో కొత్త రికార్డులు అందుకుంటారని పేర్కొన్నారు. భవిష్యత్ లో చిరంజీవి మరెన్నో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు.

# విశాఖపట్నం పోర్ట్ అథారిటీలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



విశాఖపట్నం, ప్రభాతవార్త

విశాఖపట్నం పోర్ట్ అథారిటీ (వీపీఏ) ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని మార్చి 12, 2026న సాగర్‌మాల కన్వెన్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్.ఎస్. శోభిక, ఐఏఎస్, వైస్ చైర్‌పర్సన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్, ఆంధ్రప్రదేశ్ గిరిజన సహకార సంస్థ లిమిటెడ్ హాజరయ్యారు. అతిథులుగా కె. రోష్నీ అపరంజి, ఐఏఎస్, డిప్యూటీ చైర్‌పర్సన్, విశాఖపట్నం పోర్ట్ అథారిటీ, టి.అరుణ్ ప్రసాద్, ఐఈఎస్, చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్, వీపీఏ అండ్ డీసీఐ పాల్గొన్నారు. ప్రత్యేక ఆహ్వానితులుగా 8వ పేజీలో

# మహిళలకు సైబర్ భద్రతపై అవగాహన సదస్సు



విశాఖపట్నం, మార్చి 12 ప్రభాతవార్త

మహిళలకు సైబర్ భద్రతపై అవగాహన సదస్సును విసిఎస్‌సి ఉదయ్ దోరా సెయింట్ జోసెఫ్ స్కూల్ ఆఫ్ నర్సింగ్‌లో లక్ష్మీ ముక్క వల్లితో పాటు కిషోర్ దాసరి మార్గదర్శకత్వంలో లైంగిక వేధింపుల నివారణ నిర్వహించింది. ఈ సెషన్‌ను సీమా సిక్రీ పాల్గొని ఆమె పిఓఎస్‌హెచ్ చట్టం గురించి తెలిపారు, అంతర్గత ఫిర్యాదు కమిటీకి లైంగిక వేధింపులను నివేదించారు. తాజా సైబర్ నేరాలు , రిపోర్టింగ్ విధానాల గురించి తెలియజేశారు. ఈ సెషన్‌ను వాలంటీర్ కరణ్ మద్దతుతో నవీన్ జగ్గుమంత్రి సమన్వయం చేశారు. లక్ష్మీ , కిషోర్ మహిళలకు కొన్ని ముఖ్యమైన వ్యక్తిగత భద్రత సైబర్ భద్రత గురించి తెలియజేశారు. ఈ సెషన్‌ను సులభతరం చేసినందుకు జి. లీలావతికి, ప్రిన్సిపాల్ , డాక్టర్ సునీతా రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

# నర్సీపట్నం ఖ్యాతిని దశదిశలా చాటేలా "సృష్టి క్షేత్రం": చింతకాయల విజయ్

విశాఖపట్నం - ప్రభాతవార్త



నర్సీపట్నంలో "సృష్టి క్షేత్రం" పేరిట ఏర్పాటు చేస్తున్న 108 అడుగుల శివపార్వతుల విగ్రహ నిర్మాణం ఎంతో చారిత్రాత్మకమైనదని, ఈ ప్రాజెక్టు పూర్తయితే నర్సీపట్నం ఖ్యాతి దేశ నలుమూలలా వ్యాపిస్తుందని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ ఉద్ఘాటించారు. స్థానికంగా జరిగిన భూమిపూజ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, నీటిలో పద్మం ఆకారంలో నిర్మించే వంతెనపై శివ పార్వతులు కొలువై ఉండేలా ఈ అద్భుత ఘట్టానికి రూపకల్పన చేశామన్నారు. ఈ బృహత్తర ప్రాజెక్టును కేరళకు చెందిన ప్రముఖ శిల్పి దేవా దత్, వంతెన నిర్మాణాన్ని ఇంజనీర్ గౌతమ్ ఆధ్వర్యంలో చేపడుతున్నట్లు తెలిపారు. శిల్పి దేవా దత్ తన 23 ఏళ్ల వయసులోనే త్రివేండ్రం సమీపంలోని అజ్మల్ అనే ప్రాంతంలో సముద్రం నేపథ్యంలో 58 అడుగుల శివ విగ్రహాన్ని అద్భుతంగా తీర్చిదిద్దారని, ఆ ప్రాంతానికి ప్రతిరోజూ 45 వేల మందికి పైగా భక్తులు వస్తుంటారని విజయ్ గుర్తుచేశారు. ఆ శిల్పికి శివుని పట్ల ఉన్న అపార భక్తితోనే ఇటువంటి అద్భుతాలు సృష్టించగలుగుతున్నారని ఆయన కొనియాడారు. దేవా దత్‌ను బలిఘట్టం బ్రహ్మలింగేశ్వర స్వామి ఆలయానికి తీసుకువెళ్లినప్పుడు, అక్కడి చోళరాజుల కాలం నాటి పురాతన శివలింగాన్ని చూసి ఆయన ఎంతో ఆశ్చర్యపోయారని విజయ్ వివరించారు. ఈ చెరువు చుట్టూ ఉన్న కొండలు, నీరు, గాలి, భూమిని చూసిన శిల్పి, ఇక్కడ అగ్ని పుట్టాలని, అప్పుడే ఇది నిజమైన "సృష్టి క్షేత్రం" అవుతుందని 8వ పేజీలో

# విశాఖపట్నంలో రూ.100 కోట్లతో భారీ అమ్యూజ్‌మెంట్ పార్క్, రిసార్ట్ ప్రాజెక్ట్

పర్యాటక మంత్రి కందుల దుర్గేష్ నేతృత్వంలో ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ, మెసర్స్ మోడర్న్ మస్సీ ప్రైవేట్ లిమిటెడ్ మధ్య ముంబయిలో అవగాహన ఒప్పందం

8లో

# విధేయతకు పట్టం...గాజువాక 'జెయింట్ కిల్లర్'కు కీలక బాధ్యత!

వైకాపా పీఏసీ మెంబర్‌గా మాజీ ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి నియామకం - జగన్ నమ్మకస్తుడికి సముచిత స్థానం -పవన్ కళ్యాణ్ పై విజయం...ప్రజల హృదయాలలో సుస్థిర స్థానం - నియోజకవర్గంలో వెల్లువెత్తిన సంబరాలు



గాజువాక,మార్చి 12,ప్రభాతవార్త :

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో క్రమశిక్షణ కలిగిన నాయకత్వాని కి, అచంచలమైన పార్టీ విధేయతకు మరోసారి గుర్తింపు లభించింది. గాజువాక మాజీ ఎమ్మెల్యే, రాజకీయ ఉద్ధండుడు, గాజువాక ముద్దు బిడ్డ, రియల్ హీరో తిప్పల నాగిరెడ్డిని పార్టీ అత్యున్నత విభాగమైన పి.ఎ.సి (పొలిటికల్ అఫైర్స్ కమిటీ) మెంబర్‌గా అధిష్టానం నియమించింది. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పటి నుండి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి వెన్నంటి నడిచిన నాగిరెడ్డికి ఈ పదవి దక్కడం పట్ల రాజకీయ వర్గాల్లో ఆసక్తికర చర్చ సాగుతోంది.

### విశాఖలో వైసీపీకి తొలి ప్రాణం....

విశాఖపట్నం జిల్లాలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భవించిన తొలినాళ్లలోనే పార్టీ జెండా పట్టుకున్న అతికొద్ది మంది నేతల్లో తిప్పల నాగిరెడ్డి ప్రథములు. నాటి నుండి నేటి వరకు 16సం లుగా పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి, జగన్మోహన్ రెడ్డి ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తూ 8వ పేజీలో

# సరుకు రవాణాలో చరిత్ర సృష్టించిన విశాఖపట్నం పోర్ట్



విశాఖపట్నం - ప్రభాతవార్త

డా.ఎం.అంగముత్తు, ఐఏఎస్, చైర్మన్ సమర్ధవంతమైన నాయకత్వంలో విశాఖపట్నం పోర్ట్ అథారిటీ (వీపీఏ) ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో కేవలం 345 రోజుల్లోనే 85.07 మిలియన్ మెట్రిక్ టన్నుల (వీమీ) సరుకు రవాణా చేసి చారిత్రాత్మక మైలురాయిని సాధించింది. విశాఖపట్నం పోర్ట్ యొక్క 92 ఏళ్ల చరిత్రలో ఇదే అత్యధిక సరుకు నిర్వహణ కావడం విశేషం. పోర్ట్‌కు నిర్దేశించిన 90 వీమీ సరుకు నిర్వహణ లక్ష్యాన్ని సాధించాలని డా. ఎం. అంగముత్తు, ఐఏఎస్, చైర్మన్, వీపీఏ బృందాన్ని నిరంతరం ప్రోత్సహిస్తూ, సమర్థవంతంగా మార్గనిర్దేశనం చేస్తున్నారు. బలమైన నాయకత్వం, స్పష్టమైన వ్యూహాత్మక దృష్టితో ఈ సవాలుతో కూడిన లక్ష్యాన్ని కూడా 8వ పేజీలో

# గీతం దంత కళాశాలలో "బాసల్ ఇంప్లాంటాలజీ"పై వర్క్‌షాప్



8లో

# సభా వేదిక స్థల పరిశీలన

(అడ్డు రోడ్డు, ప్రభాతవార్త)



కొద్దిరోజుల్లో రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు ఆధ్వర్యంలో భారత ప్రధాని నరేంద్ర మోడీ చేతుల మీదుగా ఆర్సీలాల్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ శంకుస్థాపన జరిగే సందర్భంగా ఏర్పాటు చేసే బహిరంగ సభ స్థలపరిశీలన కార్యక్రమాన్ని రాష్ట్ర హోంమంత్రి ఆదేశాల మేరకు మంత్రి వ్యక్తిగత సలహాదారులు కోరాడవేణు గోపాల్ ,టిడిపి నియోజకవర్గ కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్, మండల టిడిపి అధ్యక్షులు గింజల లక్ష్మణరావు, సుధా డెవలపర్స్ డైరెక్టర్ ఇందుకూరి సుధారాజు లు పరిశీలించారు.

# గీతంలో మహిళా దినోత్సవం



విశాఖపట్నం - ప్రభాతవార్త

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం మహిళా సాధికారిక విభాగం ఆధ్వర్యంలో గురువారం పలు కార్యక్రమాలను నిర్వహించారు. గీతం ప్రోవైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వై.గౌతమ్‌రావు అంతర్జాతీయ మహిళ దినోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ఈ సంవత్సరం అంతర్జాతీయ మహిళా దినోత్సవం ముఖ్యఉద్దేశ్యం "గివ్ టు గెయిన" 8వ పేజీలో

# విశాఖ ఉక్కుకు 'గ్యాస్' గండం!




8లో

# రానున్నది వైసీపీ ప్రభుత్వమే

వైసిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో జిల్లా అధ్యక్షులు కేకే రాజు

విశాఖపట్నం, మార్చి 12 ప్రభాతవార్త



కూటమి ప్రభుత్వంతో రాష్ట్ర ప్రజలు విసిగిపోయారని రానున్నది వైసీపీ ప్రభుత్వమే అని వైసిపి జిల్లా అధ్యక్షులు కేకే రాజు చెప్పారు. నగరంలోని మద్దిలపాలెం, కృష్ణా కళాశాల రోడ్డులోని పార్టీ కార్యాలయంలో ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా పార్టీ అధ్యక్షులు కేకే రాజు ఆవిర్భావ దినోత్సవ కేకును కట్ చేసి పార్టీ నేతలకు శ్రేణులకు అందజేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు. ప్రజలకు హామీలు ఇస్తే అమలు చేసేది ఒక్క వైసీపీ అని స్పష్టం చేశారు. అందుచేతనే రాష్ట్ర ప్రజలు తిరిగి ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి రావాలని ఆకాంక్షిస్తున్నారన్నారు. పార్టీ అభివృద్ధికి, 2029 ఎన్నికల్లో వైసిపి గెలుపుకి పార్టీ శ్రేణులు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో మాజీ ఎమ్మెల్యేలు, రాష్ట్ర కార్యదర్శులు, నియోజకవర్గాల సమన్వయకర్తలు, కార్పొరేటర్లు, తదితరులు పాల్గొన్నారు.

## నర్సీపట్నం ఖ్యాతిని దశదిశలా చాటేలా "సృష్టి క్షేత్రం": చింతకాయల విజయ్

7వ పేజీ తరువాయి ..

భావించి 108 అడుగుల శివపార్వతుల విగ్రహ నిర్మాణానికి ఇక్కడే స్థలాన్ని ఖరారు చేశారని పేర్కొన్నారు. వందల ఏళ్ల పాటు చెక్కుచెదరకుండా నిలిచిపోయేలా ఈ విగ్రహాన్ని తీర్చిదిద్దుతున్నామని, ఇది తన తండ్రి చింతకాయల అయ్యన్నపాత్రుడి కల అని ఆయన స్పష్టం చేశారు. విగ్రహ ప్రారంభోత్సవ కార్యక్రమానికి దేశంలోని ప్రముఖ నాయకులను ఆహ్వానించి, ఈ ఘట్టాన్ని కన్నుల పండువగా నిర్వహిస్తామని వెల్లడించారు. ఈ పుణ్యకార్యం కులాలు, మతాలు, రాజకీయాలకు అతీతంగా జరుగుతోందని, ప్రతి ఒక్కరూ తమ కుటుంబ సభ్యులతో కలసి ఈ సృష్టి క్షేత్ర నిర్మాణంలో భాగస్వాములు కావాలని విజయ్ పిలుపునిచ్చారు. భక్తులు ఎవరైనా ఇతర పుణ్యక్షేత్రాలను సందర్శించినప్పుడు, అక్కడి నుంచి గుప్పెడు మట్టిని తీసుకువచ్చి ఇక్కడ వేయడం ద్వారా ఈ ప్రాంతాన్ని మరింత పవిత్రంగా మార్చాలని ఆయన కోరారు. దేవుడి సన్నిధిలో ఎలాంటి అపవిత్ర కార్యాలకు తావులేకుండా రోడ్డు మార్గం నుంచి విగ్రహం వరకు అత్యంత పవిత్రతను కాపాడాలని స్పష్టం చేశారు. భవిష్యత్తులో ఇక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సీసీ కెమెరాలు కూడా ఏర్పాటు చేసి పర్యవేక్షిస్తామని విజయ్ హెచ్చరించారు.

## గీతం దంత కళాశాలో "బాసల్ ఇంప్లాంటాలజీ"పై వర్క్‌షాప్

విశాఖపట్నం – ప్రభాతవార్త

గీతం దంత కళాశాల మరియు ఆసుపత్రి లోని ఓరల్ అండ్ మాక్సిలోఫేషియల్ సర్జరీ, పెరియోడాంటిక్స్ మరియు ప్రోస్టోడాంటిక్స్ విభాగాలు సంయుక్తంగా మార్చి 10 నుంచి 12వ తేదీ వరకు "బాసల్ ఇంప్లాం టాలజీ" పై మూడు రోజులుగా నిర్వహిస్తున్న వర్క్‌షాప్ విజయవంతంగా గురువారం తేది: 12-03-2026న ముగిసింది. బాసల్ ఇంప్లాంటాలజీ అనేది దంత వైద్య శాస్త్రంలో ఒక వినూత్న పద్ధతి. దవడ ఎముక బాగా తక్కువగా ఉన్నవారికి ఇది ఒక వరప్రసాదం వంటిది. సాధారణ ఇంప్లాంట్స్ వేయడానికి దవడ ఎముక బలంగా, మందంగా ఉండాలి, కాని బాసల్ ఇంప్లాంట్స్ దవడలోని అత్యంత లోతైన మరియు గట్టిగా ఉండే "బాసల్ బోన"లో అమర్చబడతాయి. దీనివల్ల ఎముక తక్కువగా ఉన్నా ఈ చికిత్స సాధ్యమవుతుంది. దవడ ఎముక బాగా అరిగిపోయిన వారికి, వయస్సు పైబడిన వారికి, ఇది సురక్షితంగా పనిచేస్తుంది. చికిత్స త్వరగా పూర్తిఅవుతుంది కాబట్టి రోగికి శ్రమ మరియు ఖర్చు కూడా తగ్గుతాయి. ఈ వర్క్‌షాప్ ముగింపు కార్యక్రమానికి డెంటల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (డిసిఐ) మాజీ అధ్యక్షుడు, ప్రస్తుత రాష్ట్ర డెంటల్ కౌన్సిల్ అధ్యక్షుడు డాక్టర్ సతీష్ కుమార్ రెడ్డి ముఖ్యఅతిధిగా హాజరై ప్రారంభిం చారు. వైద్యులకు, వైద్య విద్యార్థులకు కీనికల్ నైపుణ్యాలను మెరుగుపరచడానికి ఈ తరహా వర్క్‌షాప్‌లు అవసరమని పేర్కొన్నారు. వర్క్‌షాప్‌లో గీతం దంత వైద్యులు,పిజీ విద్యార్థులు మరియు అధ్యాపకులు కలిపి సుమారు 70 మంది ప్రతినిధులు ఉత్సాహంగా పాల్గొన్నారు. బాసల్ ఇంప్లాంటాలజీలో మెళకువలు మరియు ప్రయోగాత్మక శిక్షణ పొందడం ఈ వర్క్‌షాప్ ప్రధాన ఉద్దేశ్యం అని గీతం దంత కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నరసింహారావు తెలిపారు. కార్యక్రమంలో జిమ్‌సర్ ప్రోవైస్ ఛాన్స్‌లర్ డాక్టర్ బి.గీతాంజలి, సింప్లాడెంట్ సంస్థకు చెందిన ప్రముఖ ఇంప్లాంటాలజిస్టులు డాక్టర్ వివేక్ గౌర్, డాక్టర్ లీలా కృష్ణ రిసోర్స్ పర్సన్స్‌గా వ్యవహరించారు. గీతం దంత వైద్యులు డాక్టర్ ఎమ్.సతీష్, డాక్టర్ కె.రాజా వెంకటేష్ మూర్తి, డాక్టర్ కరుణాకర్ షెట్టి తదితరులు పాల్గొన్నారు.

## గీతంలో మహిళా దినోత్సవం



7వ పేజీ తరువాయి ..

మహిళల సమానత్వం, అవకాశాలు మరియు మహిళలు తమ ప్రతిభను నిరూపించుకునేలా అన్ని రంగాల్లో ప్రోత్సాహం ఇవ్వాలని పిలుపునిచ్చారు. సమానత్వంతో కూడిన సమాజ నిర్మాణం కోసం మహిళల కు గౌరవం, భద్రత, అవకాశాలు కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. మహిళా సాధికారకతపై వివిధ రంగాలకు చెందిన నిపుణులతో చర్చాకార్యక్రమాలను ఏర్పాటు చేయడంతో పాటు మహిళల చేతి వృత్తుల ప్రదర్శనను నిర్వహించారు. విద్యార్థినులు పలు సాంస్క?కతిక ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన పోటీలలో విజేతలకు జిమ్‌సర్ ప్రోవైస్ ఛాన్స్‌లర్ డాక్టర్ బి.గీతాంజలి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో గీతం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డి.గుణశేఖరన్, ఆరోహన్ ట్రైబల్ సొసైటీ స్థాపకరాలు సురేఖ పట్నాయక్, గాయత్రి నారీకోణ బ్రెస్ట్ ఫీడింగ్ సపోర్ట్ ప్లాట్‌ఫామ్ స్థాపకురాలు గాయత్రి కనుమూరి, గీతం మహిళా సాధికారిక విభాగం చైర్ పర్సన్ డాక్టర్ తులసి మాధురి, కన్వీనర్ డాక్టర్ సుధారాజగోపాల్, గీతంలోని వివిధ విభాగాలకు చెందిన మహిళలు, విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## సరుకు రవాణాలో చరిత్ర సృష్టించిన విశాఖపట్నం పోర్ట్

7వ పేజీ తరువాయి ..

పోర్ట్ విజయవంతంగా సాధిస్తుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ విశేష విజయంతో పోర్ట్ సమర్థవంతమైన కార్యకలాపాలు, మెరుగైన సామర్థ్యం, భాగస్వామ్య సంస్థలతో సమన్వయం మరియు సరుకు నిర్వహణలో నిరంతర వృద్ధి స్పష్టంగా ప్రతిఫలిస్తోంది. ఈ మైలురాయిని సాధించేందుకు కృషి చేసిన పోర్ట్ బృంద సభ్యులందరినీ అభినందించారు. అలాగే అన్ని భాగస్వామ్య సంస్థల సమన్వయంతో కూడిన సహకారాన్ని ప్రశంసిస్తూ, 2026--27 ఆర్థిక సంవత్సరంలో 100 వీమీ సరుకు నిర్వహణ లక్ష్యాన్ని కూడా విజయవంతంగా సాధించగలమని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.

## మహిళల సమస్యల పరిష్కారానికి జడ్పీలో నేడు జన్ సున్వాయి

**మహిళా కమిషన్ చైర్‌పర్సన్ రాయపాటి శైలజ ఆధ్వర్యంలో ఫిర్యాదుల విచారణ**

**విశాఖపట్టణం, అనకాపల్లి, విజయనగరం జిల్లాల మహిళలకు అవకాశం**

విశాఖపట్నం, మార్చి 12 ప్రభాతవార్త

మహిళలకు సంబంధించిన ఫిర్యాదులను నేరుగా స్వీకరించి పరిష్కరించేందుకు ఆంధ్రప్రదేశ్ మహిళా కమిషన్ ఆధ్వర్యంలో "మహిళా జన్ సున్వాయి" (పబ్లిక్ హియరింగ్) కార్యక్రమం విశాఖపట్నంలోని జిల్లా పరిషత్ మీటింగ్ హాలులో శుక్రవారం నిర్వహించనున్నట్లు ఐసీడీఎస్ పీడీ కె.వి. రామలక్ష్మి తెలిపారు. ఆంధ్రప్రదేశ్ మహిళా కమిషన్, జాతీయ మహిళా కమిషన్ సమన్వయంతో రాష్ట్రవ్యాప్తంగా మహిళలకు సంబంధించిన ఫిర్యాదులను పరిష్కరించే ఉద్దేశంతో మార్చి 9 నుంచి 13 వరకు మహిళా జన్ సున్వాయి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. దానిలో భాగంగా విశాఖపట్నం, అనకాపల్లి, విజయనగరం జిల్లాలకు చెందిన మహిళల కోసం ఈ జన్ సున్వాయి కార్యక్రమాన్ని జడ్పీ కార్యాలయ సమావేశ మందిరంలో ఉదయం 10.00 నుంచి సాయంత్రం 4.00 గంటల వరకు నిర్వహించనున్నట్లు వివరించారు. ఏపీ మహిళా కమిషన్ చైర్‌పర్సన్ రాయపాటి శైలజ, కమిషన్ సభ్యులు హాజరై మహిళల నుంచి వచ్చిన పెండింగ్ ఫిర్యాదులు, అలాగే వాక్-ఇన్ ఫిర్యాదులను స్వీకరించి విచారణ చేపడతారన్నారు. మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రకటన ద్వారా ఆమె కోరారు.

## విశాఖపట్నం పోర్ట్ అథారిటీలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

7వ పేజీ తరువాయి ..

దివ్య హరేరీంద్ర ప్రసాద్, అడ్వకేట్, లక్ష్మీ ప్రసాద్, హాజరయ్యారు. వీపీఏ చీఫ్ మెడికల్ ఆఫీసర్, మహిళా విభాగం కన్వీనర్ డా.ఉషాదేవి, అలాగే విభాగాధిపతులు, మహిళా అధికారులు, మహిళా ఉద్యోగులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రసంగించిన డా.ఎం. అంగముత్తు, ఐఏఎస్, చైర్‌పర్సన్ పోర్ట్ మహిళా విభాగం చేపడుతున్న కార్యక్రమాలను ప్రశంసించారు. పోర్ట్ అభివృద్ధిలో మహిళా ఉద్యోగులు కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొంటూ, తమ కృషితో సంస్థకు మరిన్ని విజయాలు తీసుకురావాలని ప్రోత్సహించారు. అలాగే కె.రోష్ని అపరంజి, ఐఏఎస్, డిప్యూటీ చైర్‌పర్సన్ మాట్లాడుతూ మహిళలకు ఆర్థిక స్వావలంబన ఎంతో అవసరమని పేర్కొన్నారు. మహిళలు సంపాదించడమే కాకుండా తమ ఆదాయాన్ని పొదుపు చేసి, సరైన విధంగా పెట్టుబడి పెట్టే అలవాటు కూడా పెంపొందించుకోవాలని సూచించారు. కుటుంబ బాధ్యతలు పూర్తిగా మహిళలపైనే ఉండటం వారి వృత్తి పురోగతిపై ప్రభావం చూపవచ్చని, అందువల్ల కుటుంబంలో బాధ్యతలను అందరూ పంచుకోవడం అవసరమని ఆమె పేర్కొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న అతిథులు మహిళలు అన్ని రంగాల్లో చేస్తున్న సేవలను కొనియాడుతూ, ఉద్యోగ ప్రదేశంలో మరియు ఇంటి వద్ద. సమర్థవంతంగా బాధ్యతలు నిర్వర్తిస్తూ ముందుకు సాగుతున్న మహిళలను అభినందించారు. ఈ వేడుకల సందర్భంగా విశాఖపట్నం పోర్ట్ మహిళా విభాగం ఆధ్వర్యంలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. త్వరలో పదవీ విరమణ పొందనున్న సీనియర్ మహిళా ఉద్యోగులను డిప్యూటీ చైర్‌పర్సన్ మరియు ఇతర అతిథులు సన్మానించారు. మహిళా విభాగం నిర్వహించిన వివిధ పోటీల విజేతలకు బహుమతులు కూడా ప్రదానం చేశారు. ఈ కార్యక్రమం ద్వారా మహిళా ఉద్యోగుల కృషిని గుర్తించి, వారిని ప్రోత్సహించాలన్న వీపీఏ సంకల్పం మరొక్కసారి స్పష్టమైంది. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించినందుకు పోర్ట్ కార్యదర్శి ఎం. శంకర్ బాబు, వారి బృందాన్ని డిప్యూటీ చైర్‌పర్సన్ ప్రత్యేకంగా అభినందించారు.

## మొబైల్ స్టాండ్లతో ప్రాణసంకటం!

గాజువాక,మార్చి 12,ప్రభాతవార్త :



ద్విచక్ర వాహనాలకు అమర్చుకునే మొబైల్ స్టాండ్లు ప్రాణాంతకంగా మారుతున్నాయని మల్కాపురం ట్రాఫిక్ ఎస్ఐ శ్రీనివాస్ హెచ్చరించారు. గురువారం మల్కాపురం పోలిస్టేషన్ పరిధిలో తనిఖీలు చేపట్టిన ఆయన.. బైక్‌లకు ఉన్న స్టాండ్లను తొలగింపజేశారు. వీటివల్ల వాహనదారుల దృష్టి మళ్లి ప్రమాదాలు జరుగుతున్నట్లు పలు నివేదికలు వెల్లడించాయని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ నిబంధనలు పాటించి పోలీసులకు సహకరించాలని ఆయన కోరారు.

## జీవీఎంసీ 'స్థాయి' ఆఖరి సమావేశం నేడు

విశాఖపట్నం, మార్చి 12, ప్రభాతవార్త:

దీపం ఉన్నప్పుడే ఇల్లు చక్క బెట్టుకోవాలన్న సామెతలా ఉంది 'గ్రేటర్' పాలకుల తీరు. మరో అయిదు రోజుల్లో పాలకవర్గం గడువు ముగియనుంది. ఈ నేపథ్యంలో.. అవకాశం వచ్చిన ప్రతి అంశాన్ని వదలకుండా స్థాయి సంఘం ఆఖరి సమావేశం అజెండాగా చేర్చారని పెద్ద ఎత్తున ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రతి పనికి ఓ రేటు కట్టి.. భారీ స్థాయిలో ముడుపులకు కక్కుర్తి పడి ప్రజాధనాన్ని వృధా చేస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. శుక్రవారం జరిగే స్థాయి సంఘం ఆఖరి సమావేశం లో భారీగా 193 అంశాలను ఆమోదానికి పెట్టారు. ఇందులో అనేక అంశాలు వివాదాస్పదమే నని ఆరోపణలు వినిపిస్తున్నాయి. గతంలో అనేక అభ్యంతరాలు రావడంతో తిరస్కరించిన అంశాలను ఆఖరిగా ఆమోదించి వెళ్ళిపోవాలని స్థాయి సంఘం సభ్యులు చేసిన ప్రయత్నాల్లో భాగంగానే అనేక అంశాలను నేడు జరిగే సమావేశంలో ఆమోదానికి పెట్టారని తెలుస్తుంది.

### టేబుల్ అజెండా రూపంలో మరో 30 మేర అంశాలు..

టేబుల్ అజెండా రూపంలో మరో 30 మేర అంశాలు కూడా పెట్టి ఆగమేఘాల మీద ఆమోదం చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. కారుణ్య నియమకాలు, ఉద్యోగుల పదోన్నతులతో పాటు దుకాణాలు , లీజులు బిల్లుల చెల్లింపులు వంటివి అజెండాలో చోటు కల్పించారు. యోగేంద్ర సందర్భంగా బీచ్ రోడ్ లో పలు కార్యక్రమాల కోసం లక్షలాది రూపాయలు గుత్తేదారులకు బిల్లుల చెల్లించేందుకు భారీగా ముడుపులు తీసుకుని ఆమోదానికి పెట్టారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. యోగా దినోత్సవం సందర్భంగా మరుగుదొడ్ల ఏర్పాట్లు పేరుతో లక్షలాది రూపాయలు కాంట్రాక్టర్లకు దోచి పెట్టేందుకు స్థాయి సంఘం సభ్యులు నేడు జైకొట్టనున్నారు. 3 వేల వీధి కుక్కల కు నిర్వహించిన ఆపరేషన్లకు రూ . 45 లక్షలు ఇవ్వాలని నిర్ణయించారు. అంటే ఒక్కొక్క ఆపరేషన్కు 1500 చొప్పున ప్రతిపాదించారు. గతంలో ఒక్కొక్క ఆపరేషన్ కి రూ.150 నుంచి రూ .170 వరకు చెల్లించేవారు. కానీ ఇప్పుడు భారీగా రూ .1500 కు పెట్టడం వెనుక భారీగా ముడుపులు అందాయని ఆరోపణలు వినిపిస్తున్నాయి. మరికొన్ని పనులకు అడ్డగోలు అనుమతుల కోసం ఈ స్థాయి సంఘంలో పెట్టి ఆమోదానికి జై కొడతారని పలువురు ఆరోపిస్తున్నారు.

## విశాఖపట్నంలో రూ.100 కోట్లతో భారీ అమ్యూజ్‌మెంట్ పార్క్, రిసార్ట్ ప్రాజెక్ట్

విశాఖపట్నం, మార్చి 12 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పర్యాటక రంగాన్ని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లే దిశగా ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ మరో కీలక అడుగు వేసింది. విశాఖపట్నంలో అత్యాధునిక అమ్యూజ్‌మెంట్ పార్క్ , రిసార్ట్ అభివృద్ధి కోసం మెసర్స్ మోడర్న్ మస్తీ ప్రైవేట్ లిమిటెడ్‌తో మంత్రి కందుల దుర్గేష్ నేతృత్వంలో ముంబయిలో జరిగిన ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ అమ్యూజ్‌మెంట్ పార్క్స్ అండ్ ఇండస్ట్రీస్ ఎక్స్‌పో-2026 వేదికగా పర్యాటక శాఖ అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని 'స్వర్ణాంధ్ర పర్యాటక విజన్ 2047'లో భాగంగా, వినోద రంగాన్ని రాష్ట్ర పర్యాటక వృద్ధికి ప్రధాన చిహ్నంగా మలిచే లక్ష్యంతో ఈ ప్రాజెక్టును చేపట్టినట్లు మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. ఈ ప్రాజెక్ట్ కోసం సుమారు రూ. 100 కోట్ల పెట్టుబడి పెట్టనున్నట్లు పేర్కొన్నారు. విశాఖపట్నంలో దాదాపు 50 ఎకరాల విస్తీర్ణంలో ఈ పార్క్ మరియు రిసార్ట్ విస్తరించి ఉండేలా ప్రణాళికలు రచించామన్నారు. ఇందులో 100 గదుల సామర్థ్యం కలిగిన విలాసవంతమైన రిసార్ట్ ఉంటుందని, సుమారు 300 మందికి ప్రత్యక్షంగా ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. "మధ్యప్రదేశ్‌లోని గ్వాలియర్ ప్రధాన కేంద్రంగా 2017లో ప్రారంభమైన మెసర్స్ మోడర్న్ మస్తీ ప్రైవేట్ లిమిటెడ్, వినోద రంగంలో దాదాపు తొమ్మిదేళ్ల అనుభవం కలిగి ఉంది. మోడర్న్ గ్రూప్ ఆధ్వర్యంలో వీరు 'మస్తీ ల్యాండ్' బ్రాండ్‌తో అమ్యూజ్‌మెంట్ పార్కులు, గేమింగ్ జోన్లు, రెస్టారెంట్లు మరియు రిసార్టులను నిర్వహిస్తున్నారు. ఈ సంస్థ నిర్వాహకులకు ఈ రంగంలో 40 ఏళ్లకు పైగా విశేష అనుభవం ఉందని" మంత్రి దుర్గేష్ వివరించారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ విశాఖపట్నం నగరం గ్లోబల్ కోస్టల్ టూరిజం హబ్‌గా వేగంగా ఎదుగుతోందని పేర్కొన్నారు. నగరంలో మెగా అమ్యూజ్‌మెంట్ పార్కులను ఏర్పాటు చేసేందుకు పెట్టుబడిదారులను ఆహ్వానిస్తున్నామని, రాష్ట్రంలో ప్రపంచ స్థాయి వినోద మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. 'కొత్త ఆంధ్రప్రదేశ్ పర్యాటక విధానం 2024--2029' ప్రకారం ఈ ప్రాజెక్టుకు ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ అన్ని అనుమతులను త్వరితగతిన మంజూరు చేయనుందన్నారు. ఈ విధానం కింద 25 శాతం వరకు ఫిక్స్‌డ్ క్యాపిటల్ ఇన్వెస్ట్‌మెంట్ సబ్సిడీ, పారిశ్రామిక టారిఫ్‌ల ప్రకారం విద్యుత్ సరఫరా, 100 శాతం నెట్ ఎస్జీఎస్టీ రీయింబర్స్‌మెంట్ వంటి ప్రయోజనాలను ప్రభుత్వం కల్పిస్తుందని తెలిపారు.

## సీఎం చేతుల మీదుగా 'అరకు కౌని' ప్రారంభం

పాడేరు,మార్చి12,ప్రభాతవార్త:

రాష్ట్రంలో సాంప్రదాయ చిరుధాన్యాల ఆహారాన్ని ప్రధాన జీవనస్రవంతిలోకి తీసుకువస్తూ, గిరిజన వంటకాల విశిష్టతను చాటిచెప్పే దిశగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ఎన్. చంద్రబాబు నాయుడు అమరావతిలో జరిగిన కలెక్టర్ల సదస్సులో 'అరకు కౌని' పేరుతో రాష్ట్రపు మొట్టమొదటి గిరిజన చిరుధాన్యాల మెనూను అధికారికంగా ప్రారంభించారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలోని ఆదివాసీ తెగల నుండి సేకరించిన ప్రామాణికమైన వంటకాలతో ఈ మెనూను రూపొందించారు. కొర్ర పాయసం, రాగి చపాతీ, సామల పులిహోర, కాంట్ల అంబలి, జొన్న వడ మరియు కందుల కూర వంటి వంటకాలు అరకు ప్రాంతపు అటవీ మరియు వ్యవసాయ అనుబంధ ఆహార సంస్కృతిని ప్రతిబింబిస్తాయి. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. గిరిజన ప్రాంతాల అభివృద్ధి, ప్రాంతీయ సమానత్వం పట్ల తమ ప్రభుత్వం అంకితభావంతో ఉందని పునరుద్ఘాటించారు. "మైదాన ప్రాంతాలతో సమానంగా ఏజెన్సీ ప్రాంతాలను అభివృద్ధి చేయడమే మా లక్ష్యం. మన గిరిజన సోదరుల జీవితాల్లో వెలుగులు నింపాలి," అని ఆయన పేర్కొన్నారు. స్వదేశీ ఆహార వ్యవస్థలను గౌరవిస్తూ, పౌష్టికాహారాన్ని ప్రోత్సహించడంలో 'అరకు కౌని' కీలక పాత్ర పోషిస్తుందని ఆయన వివరించారు. గిరిజన అంగన్‌వాడీ కార్యకర్తలు, తిరుపతిలోని ఇండియన్ క్యులిన్ ఇన్‌స్టిట్యూట్ మరియు పర్యాటక శాఖ సహకారంతో అల్లూరి సీతారామరాజు జిల్లా యంత్రాంగం ఈ కార్యక్రమాన్ని చేపట్టింది. గిరిజన సంక్షేమ మరియు స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యా రాణి మాట్లాడుతూ.. గిరిజన మహిళల జీవనోపాధిని మెరుగుపరిచేందుకు 'ట్రైబల్ క్యులిన్ టూరిజం'ను ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని 13 గిరిజన తెగల వంట పద్ధతులు, స్థానిక దినుసులను గుర్తించి 'ఎత్నిక్ ఎక్స్‌పీరియెన్షియల్ టూరిజం'లో భాగంగా దీనిని ప్రవేశపెట్టారు. సేంద్రియ సాగు: ఈ వంటకాల్లో ఉపయోగించే అన్ని దినుసులు రసాయన ఎరువులు, పురుగుమందులు లేని సహజ సిద్ధమైన వాతావరణంలో పండించినవి. శాస్త్రీయ డాక్యుమెంటేషన్: ఇండియన్ క్యులిన్ ఇన్‌స్టిట్యూట్ సహకారంతో ఈ వంటకాల పోషక విలువలు, క్యాలరీ సూచీలు మరియు ఆరోగ్య ప్రయోజనాలను పర్యాటక శాఖ డాక్యుమెంట్ చేసింది. అరకు చలి ఉత్సవం – 2026 ఈ ఉత్సవంలో భాగంగా గిరిజన మహిళలు, వంట నిపుణులు రూపొందించిన "సూపర్ ఫుడ్" వంటకాలు పర్యాటకులను విశేషంగా ఆకర్షించాయి. 'అరకు కౌని' పళ్ళెంలో 7 రకాల చిరుధాన్యాలు, 7 రకాల పప్పు దినుసులు, 5 రకాల స్థానిక తృణధాన్యాలు ఉంటాయి. వీటినీ ద్వారా ధృవీకరించబడిన రైతుల నుండి సేకరిస్తారు. హరిత రెస్టారెంట్లలో రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలోని అన్ని హరిత రెస్టారెంట్లలో 'అరకు కౌని'ని అందుబాటులోకి తీసుకువస్తారు. 6వ కలెక్టర్ల సదస్సు: ఆరోగ్యకరమైన జీవనశైలిని మరియు పర్యాటకాన్ని ప్రోత్సహించే లక్ష్యంతో ముఖ్యమంత్రి ఈ ప్రత్యేక కౌంటర్‌ను ప్రారంభించారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న స్టార్ హోటళ్లు, ఇతర ప్రముఖ హోటళ్లలోని చెఫ్‌లకు ఇండియన్ క్యులిన్ ఇన్‌స్టిట్యూట్ ద్వారా ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నారు. తద్వారా గిరిజన చిరుధాన్యాల ఆహారాన్ని 'ప్రీమియం క్యులిన్ ఎక్స్‌పీరియెన్స్'గా మార్చాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ వినూత్న కార్యక్రమం గిరిజన విజ్ఞానాన్ని గౌరవించడమే కాకుండా, ప్రజారోగ్యం, స్థిరమైన జీవనోపాధి మరియు చిరుధాన్యాల ఆధారిత పర్యాటక రంగంలో ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే అగ్రగామిగా నిలపనుంది.

## విశాఖ ఉక్కుకు 'గ్యాస్' గండం!

**-పది రోజుల్లో ఉత్పత్తి నిలిచిపోయే ప్రమాదం-పశ్చిమాసియా యుద్ధ ప్రభావంతో అడుగంటిన**

**ఎల్‌పీజీ నిల్వలు -గృహ అవసరాలకే తొలి ప్రాధాన్యం.. దిక్కుతోచని స్థితిలో కర్మాగారం**

గాజువాక,మార్చి 12,ప్రభాతవార్త

ముడిసరుకు కొరతతో ఇప్పటికే కునారిల్లుతున్న విశాఖ ఉక్కు కర్మాగారాన్ని ఇప్పుడు 'గ్యాస్' కష్టాలు చుట్టుముట్టాయి. పశ్చిమాసియాలో ముదురుతున్న యుద్ధ మేఘాల ప్రభావం నేరుగా ప్లాంట్ ఉత్పత్తిపై పడింది. ఎల్‌పీజీ సరఫరాలో తీవ్ర అంతరాయం ఏర్పడటంతో మరో పది రోజుల్లో ఉక్కు ఉత్పత్తి పూర్తిగా స్తంభించిపోయే ప్రమాదం ఉందని కార్మిక వర్గాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి.

### సంకటంలో 'ఫినిష్డ్ స్టీల్'

ఉక్కు తయారీ ప్రక్రియలో 'బ్లూమ్స్' కటింగ్‌కు ఎల్‌పీజీ అత్యంత కీలకం. ప్లాంట్‌లో రోజుకు సుమారు 4 వేల బ్లూమ్స్‌ను కట్ చేయాల్సి ఉంటుంది. ఈ ప్రక్రియ సజావుగా సాగితేనే కాస్టింగ్ విభాగం ముందుకు కదులుతుంది. ప్రస్తుతం ప్లాంట్‌లో రోజువారీ అవసరాలకు 13 టన్నుల ఎల్‌పీజీ వినియోగిస్తున్నారు. ప్లాంట్ నిల్వ సామర్థ్యం 325 టన్నులు ఉన్నప్పటికీ, ప్రస్తుతం ఉన్న నిల్వలు మరో పది రోజులకు మించి రావని తెలుస్తోంది. ఐవోసీ నుంచి అందాల్సిన సరఫరా నిలిచిపోవడమే దీనికి ప్రధాన కారణం.

### గృహాలకే మొగ్గు.. పరిశ్రమలకు కోత..

అంతర్జాతీయంగా చమురు సరఫరా దెబ్బతినడంతో కేంద్ర పెట్రోలియం శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. అందుబాటులో ఉన్న గ్యాస్‌ను గృహ అవసరాలకు, ఎరువుల కర్మాగారాలకు, పవర్ ప్లాంట్లకు మాత్రమే ప్రాధాన్యత క్రమంలో సరఫరా చేయాలని ఆదేశించింది. దీంతో విశాఖ ఉక్కు వంటి భారీ పరిశ్రమలకు గ్యాస్ కోత తప్పడం లేదు. నాన్-డొమెస్టిక్ గ్యాస్ సరఫరాను నిలిపివేయడంతో ఫినిష్డ్ స్టీల్ బయటకు వచ్చే మార్గం మూసుకుపోయేలా కనిపిస్తోంది.

### ఆందోళనలో కార్మికులు...

బొగ్గు, ఇనుప ఖనిజం లేక ఇప్పటికే రెండు బ్లాస్ట్ ఫర్నేస్లు మూతపడ్డాయి. ఇప్పుడు గ్యాస్ కూడా లేకపోతే మిగిలిన ఒక్క ఫర్నేస్ పరిస్థితి ఏమిటన్నది ప్రశ్నార్థకంగా మారింది. "కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించి ప్రత్యేక నిధులు విడుదల చేయాలి. గ్యాస్ సరఫరాను పునరుద్ధరించి ప్లాంట్‌ను కాపాడాలి" అని కార్మిక నాయకులు డిమాండ్ చేస్తున్నారు. అటు పశ్చిమాసియా ఉద్రిక్తతలు తగ్గకపోతే, మున్ముందు గృహ వినియోగదారులపైనా ఈ ప్రభావం పడే అవకాశం ఉందని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

## వార్డులలో మౌలిక వసతుల కల్పనే కూటమి ప్రభుత్వ లక్ష్యం

**- విశాఖ నగర మేయర్ పీలా శ్రీనివాసరావు**

విశాఖపట్నం, మార్చి 12,ప్రభాతవార్త



నగర పరిధిలో అన్ని వార్డులలో ప్రజలకు అవసరమయ్యే మౌలిక వసతులు కల్పనే కూటమి ప్రభుత్వ లక్ష్యమని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు పేర్కొన్నారు. గురువారం ఆయన ఉత్తర నియోజకవర్గం పరిధిలోని 25, 26 వార్డులలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శాసనసభ్యులు పి. విష్ణు కుమార్ రాజు, వార్డు కార్పొరేటర్లు సారిపల్లి గోవింద, ముక్కా శ్రావణి లతో కలిసి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమం, మౌలిక వసతుల కల్పన, నగర అభివృద్ధి దిశగా పనిచేస్తుందని తెలిపారు. ఉత్తర నియోజకవర్గం అభివృద్ధికి శాసనసభ్యులు, వార్డ్ కార్పొరేటర్లు నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. 25వ వార్డులో సుమారు రూ.109.26 లక్షల వ్యయంతో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని, అందులో భాగంగా సామాజిక భవనం ప్రారంభోత్సవం చేసామని అలాగే పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేశామన్నారు. 26వ వార్డు రామకృష్ణ నగర్ లో సుమారు రూ. 78.45 లక్షల వ్యయంతో వి .ఆర్ .సి .సి గెడ్డవాలు, కాలువలు పనులకు శంకుస్థాపన చేసామన్నారు. అనంతరం ఉత్తర నియోజకవర్గం శాసనసభ్యులు మాట్లాడుతూ విశాఖ అభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని, ప్రజలకు అవసరమయ్యే సంక్షేమ పథకాలు, మౌలిక వసతులు కల్పనకు నిరంతరం కృషి చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. 25, 26 వార్డులలో పలు అభివృద్ధి పనులు చేపట్టి ప్రారంభించామని, మరికొన్ని అభివృద్ధి పనులు కొరకు శంకుస్థాపన చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో

## విధేయతకు పట్టం...గాజువాక 'జెయింట్ కిల్లర్'కు కీలక బాధ్యత!

7వ పేజీ తరువాయి ..

"కరుడుగట్టిన వైసీపీ వాది"గా ముద్ర వేసుకున్నారు. ఆయన నిబద్ధతను గుర్తించే పార్టీ అధినేత ఈ కీలక బాధ్యతను అప్పగించినట్లు తెలుస్తోంది.

### చారిత్రాత్మక విజయం.... గాజువాక గడ్డపై పవన్‌ను ఢీకొట్టి..

2019 అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రం మొత్తం చూపు గాజువాక వైపు నిలిచింది. అక్కడ జనసేన అధినేత, సినీ నటుడు పవన్ కళ్యాణ్ స్వయంగా బరిలో నిలవగా, వైకాపా తరపున తిప్పల నాగిరెడ్డి ఢీకొన్నారు. అద్భుతమైన ప్రజాబలంతో దాదాపు 10 వేల ఓట్లకు పైగా మెజారిటీతో పవన్ కళ్యాణ్‌ను ఓడించి, "రియల్ హీరో"గా నిలిచారు. ఈ విజయం ఆయన రాజకీయ జీవితంలోనే కాకుండా, రాష్ట్ర రాజకీయాల్లోనూ ఒక మైలురాయిగా నిలిచిపోయింది.

### పార్టీలకు అతీతంగా ప్రజా సేవ....

ఎమ్మెల్యేగా ఉన్న ఐదేళ్ల కాలంలో తిప్పల నాగిరెడ్డి నియోజకవర్గ అభివృద్ధికి పెద్దపీట వేశారు. పార్టీలతో సంబంధం లేకుండా సామాన్య ప్రజలకు అండగా నిలవడం ఆయన ప్రత్యేకత. నిరుపేదలకు, ఆపదలో ఉన్నవారికి తన వంతుగా ఆర్థిక సాయం అందిస్తూ ఎందరో కుటుంబాల్లో వెలుగులు నింపారు. "పిలిస్తే పలికే వ్యక్తి"గా, ఏ సమయంలోనైనా తన వద్దకు వచ్చే బాధితులకు "నేనున్నాను" అనే భరోసానిచ్చి నియోజకవర్గ ప్రజల మనసుల్లో సుస్థిర స్థానాన్ని సంపాదించుకున్నారు.

### సమస్యలు పరిస్కారంలో తనకు తానే సాటి.....

సమస్య పరిస్కారం కోసం తన గడప నెక్కిన ప్రతీ వ్యక్తికి న్యాయం చేస్తూ అండగా నిలవడంతో పాటు, నియోజకవర్గంలోని అనేక సమస్యలకు పరిస్కారం చూపారు. ప్రధానంగా గంగవరం పోర్ట్ బాధితుల సమస్య, నిర్వాసితుల ఆర్ కార్డు సమస్య, ప్రత్యేక శ్రద్ధ తో ప్రత్యేక జీ ఓ లను తీసుకొచ్చి సుధీర్ఘ కాలంగా నెరవేరని హౌస్ కమిటీ సమస్యకు చెక్ పెట్టి గాజువాక ప్రజల కళ్ళల్లోఆనందం నింపాడు.

### అభివృద్ధి మంత్రం....

గాజువాక ప్రాంతంలో మౌలిక సదుపాయాల కల్పన, సంక్షేమ పథకాల అమలులో ఆయన తనదైన ముద్ర వేశారు. విద్య వైద్య రంగాలలో మెరుగైన చొరవ చూపి ప్రజలకు చేరువయ్యారు. ముఖ్యంగా కొండ ప్రాంత ప్రజలకు అండగా నిలిచి అభివృద్ధికి బాటలు వేశారు. వైకాపా ప్రభుత్వ పథకాలను ప్రజల వద్దకు చేర్చి అవ్వ తాతల, నిరుపేదలకు,వికలాంగులకు,వితంతువులకు కళ్ళల్లో ఆనందం నింపారు.

### హర్షాతిరేకాలు.....అభినందనల వెల్లువ...

మాజీ ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి పీఏసీ మెంబర్‌గా పదవి దక్కడంపై గాజువాక నియోజకవర్గంలో పండుగ వాతావరణం నెలకొంది. టీఎన్ఆర్ యువసేన ఆధ్వర్యంలో కార్యకర్తలు భారీ ఎత్తున సంబరాలు జరుపుకుంటున్నారు. పార్టీ శ్రేణులు, అభిమానులు ఆయన నివాసానికి తరలివచ్చి శుభాకాంక్షలు తెలుపుతున్నారు. నిబద్ధత గల నాయకుడికి సముచిత స్థానం కల్పించినందుకు జగన్మోహన్ రెడ్డి గారికి కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

## మహిళల సమస్యల పరిష్కారానికి జడ్పీలో నేడు జన్ సున్వాయి

**మహిళా కమిషన్ చైర్‌పర్సన్ రాయపాటి శైలజ ఆధ్వర్యంలో ఫిర్యాదుల విచారణ**

**-విశాఖపట్టణం, అనకాపల్లి, విజయనగరం జిల్లాల మహిళలకు అవకాశం**

విశాఖపట్నం, మార్చి12,ప్రభాతవార్త:

ల్లమహిళలకు సంబంధించిన ఫిర్యాదులను నేరుగా స్వీకరించి పరిష్కరించేందుకు ఆంధ్రప్రదేశ్ మహిళా కమిషన్ ఆధ్వర్యంలో "మహిళా జన్ సున్వాయి" (పబ్లిక్ హియరింగ్) కార్యక్రమం విశాఖపట్నంలోని జిల్లా పరిషత్ మీటింగ్ హాలులో శుక్రవారం నిర్వహించనున్నట్లు ఐసీడీఎస్ పీడీ కె.వి. రామలక్ష్మి తెలిపారు. ఆంధ్రప్రదేశ్ మహిళా కమిషన్, జాతీయ మహిళా కమిషన్ సమన్వయంతో రాష్ట్రవ్యాప్తంగా మహిళలకు సంబంధించిన ఫిర్యాదులను పరిష్కరించే ఉద్దేశంతో మార్చి 9 నుంచి 13 వరకు మహిళా జన్ సున్వాయి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. దానిలో భాగంగా విశాఖపట్నం, అనకాపల్లి, విజయనగరం జిల్లాలకు చెందిన మహిళల కోసం ఈ జన్ సున్వాయి కార్యక్రమాన్ని జడ్పీ కార్యాలయ సమావేశ మందిరంలో ఉదయం 10.00 నుంచి సాయంత్రం 4.00 గంటల వరకు నిర్వహించనున్నట్లు వివరించారు. ఏపీ మహిళా కమిషన్ చైర్‌పర్సన్ రాయపాటి శైలజ, కమిషన్ సభ్యులు హాజరై మహిళల నుంచి వచ్చిన పెండింగ్ ఫిర్యాదులు, అలాగే వాక్-ఇన్ ఫిర్యాదులను స్వీకరించి విచారణ చేపడతారన్నారు. మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రకటన ద్వారా ఆమె కోరారు.

వార్త VAARTHA CLASSIFIEDS

CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, KADALI SATYAVENI W/O KADALI LAKSHMANA RAO previously called KADALI SATYAVANI R/O 4-84, SUNDAR NAGAR, GAIGOLUPADU, KAKINADA, now changed my name from KADALI SATYAVANI to KADALI SATYAVENI. Henceforth I will be called as KADALI SATYAVENI for all purposes.

(Ro.No.46794)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

బ్యాంక్ ఆఫ్ బరోడా Bank of Baroda

బ్యాంక్ ఆఫ్ బరోడా

NAD కొత్త రోడ్ బ్రాంచ్

డోర్ నెం.58-1-348, బుచ్చిరాజుపాలెం మెయిన్ రోడ్డు, NAD జంక్షన్, విశాఖపట్నం-530009, ఆం.ప్ర. ఫోన్ : 0891-2549168, 2549169, ఇ-మెయిల్ : nadvis@bankofbaroda.com

(Appendix-IV) స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 8(1) ప్రకారం

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 ప్రకారము బ్యాంక్ ఆఫ్ బరోడా, NAD కొత్త రోడ్డు బ్రాంచ్ యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని సెక్షన్ 13(12)కు అనుబంధమైన రూల్ 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో ఋణగ్రహీత : శ్రీ కంద రమేష్ నాయుడు వారు తేది.09.01.2026 నాటికి చెల్లించవలసిన బకాయి రూ.28,60,457/- (అక్షరాల ఇరవై ఎనిమిది లక్షల అరవై వేల నాలుగు వందల యాభై ఏడు రూపాయలు మాత్రమే) ప్లస్ వర్తించని వడ్డీ రూ.16,812.35/- (అక్షరాల పదహారు వేల ఎనిమిది వందల పన్నెండు రూపాయల ముప్పై ఐదు పైసలు మాత్రమే) ప్లస్ వసూలుకాని వడ్డీ రూ.59,289/- (అక్షరాల యాభై తొమ్మిది వేల రెండు వందల ఎనభై తొమ్మిది రూపాయలు మాత్రమే) ప్లస్ చక్ర వడ్డీ రూ.672/- (అక్షరాల ఆరు వందల డెభ్బై రెండు రూపాయలు మాత్రమే) మరియు తేది.10.01.2026 నుండి వడ్డీ, చట్టపరమైన, ఇతర ఛార్జీలతో కలిపి మొత్తమును సదరు నోటీసు తేదీ నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా కోరుతూ తేది.09.01.2026 న డిమాండ్ నోటీసును జారీచేసినారు.

ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారు సదరు బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టంలోని సెక్షన్ 13(4) కు అనుబంధమైన సదరు చట్టం నందలి రూల్ 8 ప్రకారం దిగువ వివరించిన ఆస్తిని తేది.11.03.2026 న స్వాధీనత తీసుకోవడమైనదని ఋణగ్రహీత,హామీదారు, తనఖాదారు & యావన్మంది ప్రజానీకమునకు ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

ప్రత్యేకముగా ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారు మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించునది ఏమనగా ఈ ఆస్తి విషయమై ఎవ్వరూ ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఒకవేళ లావాదేవీలు జరిపిన అవి బ్యాంక్ ఆఫ్ బరోడా వారికి చెల్లించవలిసిన బకాయి మొత్తం తేది.09.01.2026 నాటికి చెల్లించవలసిన బకాయి రూ.28,60,457/- (అక్షరాల ఇరవై ఎనిమిది లక్షల అరవై వేల నాలుగు వందల యాభై ఏడు రూపాయలు మాత్రమే) ప్లస్ వర్తించని వడ్డీ రూ.16,812.35/- (అక్షరాల పదహారు వేల ఎనిమిది వందల పన్నెండు రూపాయల ముప్పై ఐదు పైసలు మాత్రమే) ప్లస్ వసూలుకాని వడ్డీ రూ.59,289/- (అక్షరాల యాభై తొమ్మిది వేల రెండు వందల ఎనభై తొమ్మిది రూపాయలు మాత్రమే) ప్లస్ చక్ర వడ్డీ రూ.672/- (అక్షరాల ఆరు వందల డెభ్బై రెండు రూపాయలు మాత్రమే) మరియు తేది.10.01.2026 నుండి వడ్డీ, చట్టపరమైన మరియు ఇతర ఛార్జీలు ఏమైనా ఉన్నచో మొత్తమునకు లోబడివుంటాయి.

ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారు'లు తమ సెక్యూర్డ్ ఆస్తి విమోచనం కొరకు గడువు లభ్యతపై సదరు చట్టంలోని సెక్షన్ 13(8) లోని నిబంధనలు గమనించవలెను.

స్థిరాస్తి వివరములు:

గ్రేటర్ విశాఖపట్నం మునిసిపల్ కార్పొరేషన్ పరిధి, బుచ్చిరాజుపాలెం గ్రామం, నరసింహ నగర్, సర్వే నెం.11/6 నందు మొత్తం విస్తీర్ణం 470.66 చ॥గ॥లులోని అవిభాజ్యమైన మరియు నిర్దిష్టపరచని వాటా 36.16 చ॥గ॥లు స్థలం నందు రామ్ రెసిడెన్సీ యొక్క రెండవ అంతస్తులోని (నార్త్-ఈస్ట్ కార్నర్) ప్లింత్ ఏరియా 920 చ॥అ॥లుతో ఫ్లాట్ నెం.C-4 డోర్ నెం.58-18-3/24 తో కలదు. మొత్తం ఆస్తి హద్దులు: తూర్పు: డి. పెద బాపులు గారికి చెందిన పెట్రోల్ బంక్, దక్షిణం: సర్వే నెం.11/8A నందు భూమి, పడమర: 20 అ॥ల రోడ్డు, ఉత్తరం: 20 అ॥ల రోడ్డు. రెండవ అంతస్తులోని ఫ్లాట్ నెం.C-4 హద్దులు: తూర్పు: డి. పెద బాపులు గారికి చెందిన పెట్రోల్ బంక్ వైపు ఉన్న ఖాళీ స్థలం, దక్షిణం: ఫ్లాట్ నెం.C-3, పడమర: కామన్ కారిడార్ మరియు ఫ్లాట్ నెం.C-1, ఉత్తరం: 20 అ॥ల రోడ్డు వైపు ఉన్న ఖాళీ స్థలం.

తేది : 11.03.2026
ప్రదేశం: విశాఖపట్నం

సం/- అధీకృత అధికారి
బ్యాంక్ ఆఫ్ బరోడా

## పరిసరాల పరిశుభ్రతకు సహకరించాలి : జోనల్ కమిషనర్ రాము

మాధవధార, మార్చి 12, ప్రభాతవార్త



పరిసరాల పరిశుభ్రతకు ఆయా కాలనీల్లో ఉండే నివాసితులు సహకరించాలని విశాఖ నార్త్ జోన్ జోనల్ కమిషనర్ బొడ్డేపల్లి రాము అన్నారు. గౌరవ నార్త్ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు ఆదేశాల ప్రకారం జీవీఎంసీ 45 వార్డు పరిధి తాటిచెట్లపాలెం సంతోషిమాత కాలనీ, చిట్టిబాబు కాలనీల్లో ఆయన గురువారం ఉదయం ఆయా శాఖల అధికారులు, నాయకులతో కలిసి గురువారం ఉదయం ఏడు నుంచి పది గంటల వరకు ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీలోని ఓ బ్లాకులో నివాసాల మధ్య అపరిశుభ్రంగా ఉన్న పరిసరాలను పరిశీలించారు. బాత్రూముల నీరు పోయే గొట్టాల నుంచి టాయిలెట్ వ్యర్థాలను వదలడాన్ని గమనించి అలాంటి వారికి నోటీస్‌లు ఇవ్వాలని చెప్పారు. వేస్ట్ వాటర్ బైటకి రాకుండా ఎక్కడైనా విరిగిన , పగిలిన పైపులు ఉంటే వాటికి మరమ్మతులు చేయాలని చెప్పారు. చెత్త చెదారం, ఇతర వ్యర్థాలు ఇళ్ళ సందుల మధ్యలో వేయకూడదని హితవు పలికారు. సంతోషిమాత కాలనీ పక్కనుంచి ప్రవహిస్తున్న గెడ్డలో మురుగు వెళ్ళడానికి ఇబ్బందులు లేకుండా ఎప్పటికి అప్పుడు పూడికతీత పనులు చేపట్టాలని అన్నారు. ఆయన స్వయంగా గెడ్డ లోకి దిగి ఏ విధంగా సమస్యను పరిష్కరించాలో వార్డు శానిటరీ ఇన్స్పెక్టర్ శ్రీకాంత్, పబ్లిక్ వర్క్స్ అసిస్టెంట్ ఇంజనీర్ ఉమామహేశ్వరరావులకు వివరించారు. టిడ్కో ఇళ్ళ వెనుక ప్రాంతంలో మలవిసర్జన, మురుగు నీటితో దుర్గంధ భరితంగా ఉన్న సందులోకి స్వయంగా స్థానిక నాయకులను తీసుకుని వెళ్లి సమస్యకు కారణం అక్కడున్న కొందరి నివాసితుల నిర్లక్ష్యమని వారికి కళ్లకు కట్టినట్లుగా సమస్యను వివరించారు. జీవీఎంసీ పరంగా తాము ప్రజలకు ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తామని, ఐతే ప్రజలు కూడా సహకరిస్తేనే సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈఈ, డీ ఈ, ఏఈలు, ఏ ఏం హెచ్ ఒ, శానిటరీ ఇన్స్పెక్టర్, సచివాలయ సిబ్బంది, నాయకులు పాల్గొన్నారు.

## తూర్పులో ఘనంగా వైఎస్సార్ ఆవిర్భావ దినోత్సవం

ఆరిలోవ మార్చి 12 ప్రభాతవార్త



తూర్పు నియోజకవర్గం స్థానిక 12వ వార్డులో వైఎస్ఆర్సీపి 16వ ఆవిర్భావ దినోత్సవం వార్డు అధ్యక్షుడు మొల్లి హేమంత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వార్డు కార్పొరేటర్ అక్కరమాని రోహిణి రామన్ హాజరై జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో తూర్పు సమన్వయకర్త మొల్లి అప్పారావు, రాష్ట్ర గ్రీవెన్స్ సెల్ అధ్యక్షులు సత్తి మందా రెడ్డి, రాష్ట్ర ఎస్సీ సెల్ విభాగం అధ్యక్షులు అల్లంపల్లి రాజబాబు, కన్నీటి సుబ్బారెడ్డి, మహిళా అధ్యక్షురాలు సుజాత తదితరులు పాల్గొన్నారు.

### 10వ వార్డులో ...

వార్డు అధ్యక్షులు పతివాడ కనకరాజు ఆధ్వర్యంలో ఆదర్శనగర్, అరుణోదయ స్కూల్ దరిలో పార్టీ 16వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు కార్యకర్తల ఆనందోత్సాహాల మధ్య ఘనంగా జరుపుకుని పార్టీ జండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పార్టీ స్థాపించిన ఈ 15 ఏళ్లలో ఎన్నో ఎత్తుపల్లాలు చూసాం అని, పార్టీ 2014లో బలమైన ప్రతిపక్షం నుండి 2019లో 151 సీట్ల భారీ మెజార్టీతో అధికారం చేపట్టి రాష్ట్ర పాలనలో ఒక నూతన అధ్యాయం లిఖించిన చరిత్ర మన కళ్ళ ముందు ఉందని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో మళ్ళీ పార్టీ అధికారంలోకి రావడం తధ్యమని, ఆంధ్ర రాష్ట్ర ప్రజలు సుఖశాంతులతో జీవిస్తారని తెలిపారు. వైదా నారాయణరావు, రాష్ట్ర మహిళా విభాగం కార్యదర్శి పతివాడ వెంకటలక్ష్మి, పార్టీ యువజన అధ్యక్షులు కంటుపోతు తులసి రామ్, జిల్లా ట్రేడ్ యూనియన్ సెక్రటరీ పత్రి వరదరాజు, జిల్లా బీసీ సెక్రెటరీ కె.ఎస్.చలం, వార్డు జనరల్ సెక్రటరీలు ఒమ్మి శ్రీను పాల్గొన్నారు.

## ఎన్ఏడి పరిధిలో రేపు పవర్ కట్

మాధవధార, మార్చి 12, ప్రభాతవార్త

ఏపీఈపిడిసిఎల్ ఆపరేషన్ డివిజన్ జోన్ 2లో ఎన్ఎస్టిఎల్ సెక్షన్ లో దుర్గపురం ఫీడర్ పరిధిలో విద్యుత్ నిర్వహణ పనుల నిమిత్తం శనివారం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఆపరేషనల్ డివిజన్ జోన్ -2 ఆపరేషన్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి కె నాయుడు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.దీంతో దుర్గ పురం, ఎన్ ఏ డి,మాధవధార, సాకేత పురం, ఎస్ వి కె నగర్ పరిధిలో శనివారం నాడు విద్యుత్ అంతరాయం ఉంటుందన్నారు. విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

## విమ్స్‌లో జీవన్‌ధాన్ ఆధ్వర్యంలో కిడ్నీ దినోత్సవం

### ముఖ్య అతిథులుగా నెఫ్రాలజిస్టు డాక్టర్ రవిరాజు, విమ్స్ డైరెక్టర్ రాంబాబు

ఆరిలోవ, మార్చి12, ప్రభాతవార్త



జీవనశైలి, ఇతర ఆహారపు అలవాట్ల కారణంగా అధికమవుతున్న కిడ్నీ వ్యాధిగ్రస్తులం తా సకాలంలో తగిన జాగ్రత్తలు పాటించాలని, ప్రాథమిక దశలోనే వ్యాధిని గుర్తించాలని ఎన్టీఆర్ హెల్త్ యూనివర్శిటీ మాజీ వీసీ, ప్రముఖ నెఫ్రాలజిస్టు డాక్టర్ టివి రవిరాజు అన్నారు. ప్రపంచ కిడ్నీ దినోత్సవం సందర్భంగా గురువారం విమ్స్ ఆసుపత్రిలో రాష్ట్ర జీవన్‌ధాన్ కో-ఆర్డినేటర్ డా.కె.రాంబాబు పర్యవేక్షణలో నగరంలోని పలు జీవన్‌ధాన్ పథకం అమలు చేస్తున్న ఆసుపత్రుల సీఈవోలు, కో-ఆర్డినేటర్లు, ఇతర వైద్యసిబ్బందితో కలసి ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ నెఫ్రాలజిస్టు డాక్టర్ టివి రవిరాజు మాట్లాడుతూ రోజురోజుకి పెరుగుతున్న కిడ్నీ వ్యాధి, వాటి నివారణ చర్యలపై గ్రామ స్థాయి నుంచి ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు. కిడ్ని ట్రాన్స్‌ఫ్లాంటేషన్ కోసం గతంలో చాలా మంది ఇబ్బందులు పడేవారని, ప్రస్తుతం జీవన్‌ధాన్ పథకం ఏపీలో పక్కగా అమలువుతున్న నేపధ్యంలో కొంత మేర కిడ్నీ రోగులకు సకాలంలో ట్రాన్స్‌ప్లాంటేషన్లు చేస్తున్నా రన్నారు. జీవన్‌ధాన్ పథకాన్ని దేశంలోనే టాప్ -6లో నిలిపిన డాక్టర్ రాంబాబు సేవలను ప్రశంసించారు. ప్రపంచ దేశాల్లో 850 మిలియన్ ప్రజలు ప్రస్తుతం కిడ్నీ సంబంధిత వ్యాధులతో బాధపడుతున్నారని, మన దేశంలో 115 మిలియన్ ప్రజలు బాధితులుగా ఉన్నారన్నారు. ఉద్దానం కిడ్నీ రీసెర్చ్ సెంటర్ ద్వారా రోగులకు సకాలంలో మెరుగైన వైద్యసేవలందిస్తున్నామన్నారు. రాష్ట్ర జీవన్‌ధాన్ కో-ఆర్డినేటర్, విమ్స్ డైరెక్టర్ డాక్టర్ కె.రాంబాబు మాట్లాడుతూ అవయువదానంపై ప్రజలకు అన్ని రకాలుగా అవగాహన కల్పిస్తున్నామ న్నారు. అదే విధంగా ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులను సైతం భాగస్వామ్యం చేస్తూ బ్రెయిన్‌డెడ్ అయిన రోగుల నుంచి అవయువాలను సేకరిస్తూ, కిడ్నీ ట్రాన్స్‌ప్లాంటేషన్లు చేస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా జీవన్‌ధాన్ పథకానికి సంబంధించి కూడా అన్ని రకాల సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందన్నారు. ఆంధ్రా మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కెవిఎస్ఎం సంధ్యాదేవి, కేజీహెచ్ సూపరిండింటెంట్ డాక్టర్ ఐ.వాణి, కిమ్స్ ఆసుపత్రి రీజనల్ హెడ్ నాగేశ్వరరావు,కేర్ ఆసుపత్రి సీఈవో సొదన్ కుమార్, అపోలో ఆసుపత్రి సీఈవో కృష్ణ ప్రసాద్, సివెన్‌హిల్స్ సీఈవో గిరిబాబు, మెడికవర్ ఆసుపత్రి సీఈవో నరేంద్ర బెండితో పాటు పలువురు నెఫ్రాలజిస్టులు, ఇతర జీవన్‌ధాన్ కో-ఆర్డినేటర్లు, ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఐటీ పార్కుల అభివృద్ధికి, మౌలిక వసతుల కల్పనకు మాస్టర్ ప్లాన్

### వీఈఆర్ అభివృద్ధిపై విశాఖలో రాష్ట్ర ఐటీ సెక్రటరీ కాటమనేని భాస్కర్ సమీక్ష

విశాఖపట్నం, మార్చి 12 ప్రభాతవార్త

విశాఖపట్నం ఎకనామిక్ రీజియన్ పరిధిలో ఐటీ పార్కుల అభివృద్ధి కోసం, మౌలిక వసతుల కల్పన కోసం ప్రత్యేక మాస్టర్ ప్లాన్ రూపొందించాలని రాష్ట్ర ఐటీ సెక్రటరీ కాటమనేని భాస్కర్ వివిధ శాఖల అధికారులను, నిప్పన్ కోయి కన్సల్టెన్స్ ఏజెన్సీ ప్రతినిధులను ఆదేశించారు. ఇరు వర్గాలతో విశాఖపట్టణం కలెక్టరేట్ మీటింగు హాలులో గురువారం ఉదయం ప్రత్యేకంగా సమావేశమైన ఆయన ఐటీ రంగ అభివృద్ధిపై చర్చించారు. ఐటీ పార్కులు, డేటా సెంటర్లు, గ్లోబల్ కెపబిలిటీ సెంటర్లు ఏర్పాటులో భాగంగా ఐటీ కంపెనీలను ఆకర్షించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇప్పటికే ఉన్న ఐటీ క్లస్టర్లను మరింత విస్తరించడంతో పాటు కొత్తగా అభివృద్ధి చేసే అవకాశాలను పరిశీలించాలని చెప్పారు. ఐటీ సంస్థలు పెట్టుబడులు పెట్టేలా రోడ్డు కనెక్టివిటీ, కమర్షియల్ స్పేస్, ఎంటర్‌టైన్‌మెంట్, సోషల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వంటి మౌలిక సదుపాయాలను మెరుగుపరచాలన్నారు. అదే విధంగా వీఎంఆర్డీఏ, జీవీఎంసీ, నిప్పన్ కోయి కన్సల్టెన్స్ ఏజెన్సీ ప్రతినిధులు సంయుక్తంగా పనిచేసి ప్రాక్టికల్ రిపోర్ట్ సిద్ధం చేయాలని ఆదేశించారు. ఈ ప్రాజెక్టుల ద్వారా ప్రాంతంలో పెద్దఎత్తున ఉద్యోగ అవకాశాలు కలుగుతాయని పేర్కొన్నారు. అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేసి 60 రోజుల్లో ఐటీ రంగ అభివృద్ధికి సంబంధించిన ప్రత్యేక మాస్టర్ ప్లాన్ సిద్ధం చేయాలని ఆదేశించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ గొబ్బిళ్ల విద్యాధరి, వీఎంఆర్డీఏ కమిషనర్ తేజ్ భరత్, భీమిలి ఆర్డీవో సంగీత్ మాధుర్, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ సింహాచలం, పరిశ్రమల శాఖ జీఎం ఆదిశేషు, జీవీఎంసీ ఏడీసీ వర్మ, ఇతర విభాగాల అధికారులు, వీఈఆర్ పరిధిలోని జిల్లాల జాయింట్ కలెక్టర్లు వర్చ్యువల్ గా పాల్గొన్నారు.

## దేశంలోనే విశాఖకు మొదటి పరిశుభ్ర నగర స్థాయి లక్ష్యంగా కృషి చేయండి

### స్వచ్ఛ సర్వేక్షన్లో అన్ని పారామితులను క్షుణ్ణంగా పరిశీలించి ప్రత్యేక కార్యాచరణ చేపట్టండి : జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్

విశాఖపట్నం మార్చి 12, ప్రభాతవార్త



దేశంలోనే విశాఖకు మొదటి పరిశుభ్ర నగర స్థాయి లక్ష్యంగా కృషి చేయాలని, 2025 - 26స్వచ్ఛ సర్వేక్షన్లో అన్ని పారామితులను క్షుణ్ణంగా పరిశీలించి ప్రత్యేక కార్యాచరణ చేపట్టి విధులు నిర్వహించాలని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ జీవీఎంసీ ఉన్నతాధికారులను, జోనల్ కమిషనర్లను ఆదేశించారు. గురువారం ఆయన విఎంఆర్డిఏ హెరీనా చిల్డ్రన్ థియేటర్లో జీవీఎంసీ అదనపు కమిషనర్ డివి రమణమూర్తి, ఎస్ఎస్ వర్మ, పి. నల్లనయ్య, ప్రధాన ఇంజనీరు సత్యనారాయణ రాజు, సిసిపి ఏ ప్రభాకర్ రావు, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఈ ఎన్ వి నరేష్ కుమార్ ఇతర అధికారులతో కలిసి స్వచ్ఛ సర్వేక్షన్ లో చేపట్టవలసిన పారామితులు, కార్యాచరణ పై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జీవీఎంసీ కమిషనర్ మాట్లాడుతూ స్వచ్ఛ సర్వేక్షణలో జీవీఎంసీకి మొదటి ర్యాంకు లక్ష్య సాధనకు అన్ని విభాగ అధికారులు సంయుక్తంగా పనిచేయాలని ఆదేశించారు. మరి కొద్ది రోజుల్లో స్వచ్ఛ సర్వేక్షన్ బృందం విశాఖ నగరానికి వస్తున్నందున అన్ని స్థాయి అధికారులు వారి విధులు పట్ల విశాఖ నగర స్వచ్ఛతకు అన్ని పారామితులను క్షుణ్ణంగా పరిశీలించి తగిన కార్యాచరణ చేపట్టి విధులు నిర్వహించాలన్నారు. ముఖ్యంగా డోర్ టు డోర్ కలెక్షన్, వ్యర్థాల విభజన, పౌరుల ఫీడ్బ్యాక్ పై అవగాహన కార్యక్రమాలు, ఎన్జీవోలు, సోషల్ ఆర్గనైజేషన్లు, నివాసిత సంక్షేమ సంఘాల సహకారం, సి అండ్ డి వేస్ట్, పింక్ టాయిలెట్స్, ప్రజా మరుగుదొడ్లు, పాఠశాల మరుగుదొడ్లు, గ్రీన్ బెల్ట్ , త్రిబుల్ ఆర్ సెంటర్ ల నిర్వహణపై నిత్య పర్యవేక్షణ, వ్యర్థాల విభజన, బహిరంగ మల,మూత్ర విసర్జన, మొదలైన అంశాలను పరిగణనలోనికి తీసుకొని పై స్థాయి అధికారుల నుండి సచివాలయం కార్యదర్శుల వరకు వారి వారి విధి విధానాలపై దృష్టి కేంద్రీకరించాలన్నారు. స్వచ్ఛ సర్వేక్షన్ లో 12,500 మార్కులు ఉన్నాయని ఎటువంటి తప్పిదం జరిగిన మార్కులు కోల్పోవడంతో పాటు వ్యతిరేక మార్కులు పడతాయని అందుకు ప్రతి అధికారి విధుల్లో అలసత్వం వహించకుండా పనిచేయాలన్నారు. జీవీఎంసీలు అన్ని విభాగాలలో, జోనల్ కార్యాలయాలలో అధికారులు వారి వారి కార్యాలయాలలో గల మరుగుదొడ్లు, పరిసరాలు పరిశుభ్రంగా ఉండే విధంగా నిత్యం పర్యవేక్షించాలని ఆదేశించారు. ఇప్పటివరకు విశాఖ నగరానికి జీవీఎంసీ యంత్రాంగం నిత్యం కృషి చేస్తూ సింగల్ డిజిట్ ర్యాంకులను స్వచ్ఛ సర్వేక్షన్ లో సాధిస్తుందని ఆదిశగా 2025 26 స్వచ్ఛ సర్వేక్షన్ లో కూడా విశాఖ నగరానికి ప్రథమ స్థానమే లక్ష్యంగా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. అనంతరం అధికారులు పారామితులకు అనుగుణంగా విధులు ఏ విధంగా నిర్వహించాలో తెలపాలని కమిషనర్ కోరగా, ప్రతి అధికారి వారి చేయబోయే విధులను క్షుణ్ణంగా వివరించారు. ఈ కార్యక్రమంలో అందరు జోనల్ కమిషనర్లు, సహాయక వైద్యాధికారులు, సానిటరీ సూపర్వైజరు లు, ఇన్స్పెక్టర్ లు,సచివాలయం కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

## నైట్ షెల్టర్ల నిర్వహణలో లోపాలను సరిదిద్దండి

### జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్

విశాఖపట్నం, మార్చి 12, ప్రభాతవార్త



నైట్ షెల్టర్లలో నిరాశ్రయులకు కల్పించే అన్ని వసతులు అందేలా చూడాలని నిర్వాహకులకు, వారికి అందించే సదుపాయాల్లో లోపాలు లేకుండా చూడాలని జోనల్ కమిషనర్ మల్లయ్య నాయుడుకు జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ ఆదేశించారు. గురువారం ఆయన సౌత్ జోన్ పరిధిలోని టిఎస్ఆర్ కాంప్లెక్స్‌లో ఉన్న నైట్ షెల్టర్ జోనల్ కమిషనర్ మల్లయ్య నాయుడుతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జీవీఎంసీ కమిషనర్ మాట్లాడుతూ నైట్ షెల్టర్‌లో ఎంతమంది నిరాశ్రయులు ఆశ్రయం పొందుతున్నారని, వారికి కల్పించే వసతులు, భోజనం, వారికి అందించే సేవలు, దాతల వివరాలు మొదలైన వాటిపై కమిషనర్ ఆరా తీశారు. అనంతరం నైట్ షెల్టర్‌లో ఆశ్రయం పొందుతున్న వారితో మాట్లాడుతూ వసతులు, భోజనం, మౌలిక సదుపాయాలు ఎలా ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. జీవీఎంసీ ప్రతిష్టాత్మకంగా నిరాశ్రయుల కొరకు నైట్ షెల్టర్లను నిర్వహిస్తుందని, వాటి నిర్వహణలో ఎక్కడ లోపాలు లేకుండా చూడాలని, నిరాశ్రయులకు అన్ని వసతులతో పాటు భోజనం, పడక తదితర సేవలను అందించేలా పర్యవేక్షణ జరపాలని జోనల్ కమిషనర్ ఎం మల్లయ్య నాయుడుకు కమిషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వార్డు వెల్ఫేర్, శానిటేషన్ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

ఐటీ పార్కుల అభివృద్ధికి, మౌలిక వసతుల కల్పనకు మాస్టర్ ప్లాన్

-వీఈఆర్ అభివృద్ధిపై విశాఖలో రాష్ట్ర ఐటీ సెక్రటరీ కాటమనేని భాస్కర్ సమీక్ష

విశాఖపట్నం, మార్చి 12, ప్రభాతవార్త :



విశాఖపట్నం ఎకనామిక్ రీజియన్ పరిధిలో ఐటీ పార్కుల అభివృద్ధి కోసం, మౌలిక వసతుల కల్పన కోసం ప్రత్యేక మాస్టర్ ప్లాన్ రూపొందించాలని రాష్ట్ర ఐటీ సెక్రటరీ కాటమనేని భాస్కర్ వివిధ శాఖల అధికారులను, నిప్పన్ కోయి కన్సల్టెన్స్ ఏజెన్సీ ప్రతినిధులను ఆదేశించారు. ఇరు వర్గాలతో విశాఖపట్టణం కలెక్టరేట్ మీటింగు హాలులో గురువారం ఉదయం ప్రత్యేకంగా సమావేశమైన ఆయన ఐటీ రంగ అభివృద్ధిపై చర్చించారు. ఐటీ పార్కులు, డేటా సెంటర్లు, గ్లోబల్ కెపబిలిటీ సెంటర్లు ఏర్పాటులో భాగంగా ఐటీ కంపెనీలను ఆకర్షించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇప్పటికే ఉన్న ఐటీ క్లస్టర్లను మరింత విస్తరించడంతో పాటు కొత్తగా అభివృద్ధి చేసే అవకాశాలను పరిశీలించాలని చెప్పారు. ఐటీ సంస్థలు పెట్టుబడులు పెట్టేలా రోడ్డు కనెక్టివిటీ, కమర్షియల్ స్పేస్, ఎంటర్‌టైన్‌మెంట్, సోషల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వంటి మౌలిక సదుపాయాలను మెరుగుపరచాలన్నారు. అదే విధంగా వీఎంఆర్డీఏ, జీవీఎంసీ, నిప్పన్ కోయి కన్సల్టెన్స్ ఏజెన్సీ ప్రతినిధులు సంయుక్తంగా పనిచేసి ప్రాక్టికల్ రిపోర్ట్ సిద్ధం చేయాలని ఆదేశించారు. ఈ ప్రాజెక్టుల ద్వారా ప్రాంతంలో పెద్దఎత్తున ఉద్యోగ అవకాశాలు కలుగుతాయని పేర్కొన్నారు. అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేసి 60 రోజుల్లో ఐటీ రంగ అభివృద్ధికి సంబంధించిన ప్రత్యేక మాస్టర్ ప్లాన్ సిద్ధం చేయాలని ఆదేశించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ గొబ్బిళ్ల విద్యాధరి, వీఎంఆర్డీఏ కమిషనర్ తేజ్ భరత్, భీమిలి ఆర్డీవో సంగీత్ మాధుర్, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ సింహాచలం, పరిశ్రమల శాఖ జీఎం ఆదిశేషు, జీవీఎంసీ ఏడీసీ వర్మ, ఇతర విభాగాల అధికారులు, వీఈఆర్ పరిధిలోని జిల్లాల జాయింట్ కలెక్టర్లు వర్చ్యువల్‌గా పాల్గొన్నారు.

## గాజువాకలో వైకాపా ఆవిర్భావ దినోత్సవం వేడుకలు

గాజువాక,మార్చి 12,ప్రభాతవార్త



వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 16వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించారు. 75వ వార్డు పెదగంట్యాడ జంక్షన్ వద్ద నియోజకవర్గ ఇంచార్జ్ తిప్పల దేవన రెడ్డి, వార్డు అధ్యక్షులు గొందేశి శ్రీనివాస్ రెడ్డి (బుజ్జి) ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, వైఎస్ఆర్ విగ్రహానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా దేవన్ రెడ్డి మాట్లాడుతూ.. కార్యకర్తలు కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టి, 2029లో జగన్మోహన్ రెడ్డిని మళ్ళీ సీఎంగా చేయడమే లక్ష్యంగా పనిచేయాలన్నారు. అనంతరం, పార్టీ రాష్ట్ర రాజకీయ సలహా కమిటీ సభ్యుడిగా నియమితులైన మాజీ ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డిని నేతలు ఘనంగా సత్కరించారు. మారేడుపూడి పరదేశి, ధర్మాల శ్రీనివాస్ రెడ్డి, గొందేశి పైడ రెడ్డి ముఖ్య నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహిళల పట్ల సానుకూల దృక్పథం ఉండాలి

గాజువాక,మార్చి 12,ప్రభాతవార్త



మహిళల హక్కులు, సమస్యల పట్ల పురుషులు సానుకూలంగా స్పందించాలని ఏయూ వ్యాయామ విద్య సంచాలకులు ఆచార్య ఎన్. విజయ మోహన్ అన్నారు. కలెక్టర్ ఆదేశాల మేరకు ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో గురువారం 'సానుకూల పురుషత్వం'పై సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పురుషులు తమ బలాన్ని మహిళల రక్షణకు ఉపయోగించాలని సూచించారు. ఏయూ డీన్ ఆచార్య ఎస్. హరినాథ్ మాట్లాడుతూ.. మహిళలకు గౌరవం ఇస్తూ సమానత్వాన్ని పాటించాలని పిలుపునిచ్చారు. ఎన్ఎస్ఎస్ జిల్లా నోడల్ అధికారి భాగ్యలక్ష్మి, కోఆర్డినేటర్ డా. డి. సింహాచలం లింగ వివక్షత నిర్మూలనపై ప్రసంగించారు. అనంతరం విద్యార్థులంతా మహిళల హక్కుల రక్షణకు పాటుపడతామని ప్రతిజ్ఞ చేశారు.

## ఘనంగా వైకాపా ఆవిర్భావ వేడుకలు

గాజువాక,మార్చి 12,ప్రభాతవార్త



వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 16వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పశ్చిమ నియోజకవర్గం పారిశ్రామిక ప్రాంతంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా జీవీఎంసీ 58వలో వార్డు కార్పొరేటర్ గులివెందల లావణ్య, వార్డు అధ్యక్షులు గులివిందల కృష్ణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి పశ్చిమ నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే మళ్ళ విజయ ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా ఆయన పార్టీ జెండాను ఆవిష్కరించి, కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా మళ్ళ విజయ ప్రసాద్ మాట్లాడుతూ.. పార్టీ బలోపేతానికి కార్యకర్తలు అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమం లో మాజీ కార్పొరేటర్ పిల్ల కన్నబాబు, 59వ వార్డు అధ్యక్షులు రేవల్ల సత్యనారాయణ, వార్డు పరిశీలకులు పీలా అనంత్, రాష్ట్ర వాణిజ్య విభాగం కార్యదర్శి గొందేసి సత్యనారాయణ రెడ్డి, మహిళా విభాగం నేతలు చుక్క వరలక్ష్మి, తోనంగ రమణి, ప్రచార విభాగం అధ్యక్షుడు వాద్రా సత్తిబాబుతో పాటు జిల్లా ట్రేడ్ యూనియన్ ప్రధాన కార్యదర్శులు షేక్ ఖాన్, నరసింహమూర్తి, నాయకులు పొడుగు రాజు, మనోహర్, బింజి తదితరులు ఈ వేడుకల్లో భాగస్వాములయ్యారు.

## మాజీ ఎమ్మెల్యే "తిప్పల నాగిరెడ్డి"కు అభినందనల వెల్లువ

గాజువాక,మార్చి 12,ప్రభాతవార్త



గాజువాక మాజీ శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డిని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర రాజకీయ సలహా కమిటీ సభ్యుడిగా పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి నియమించారు. పార్టీ 16వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఈ నియామకం జరగడం విశేషం. ఈ మేరకు గురువారం సాయంత్రం 7:30 గంటలకు టి.ఎన్.ఆర్. క్యాంప్ కార్యాలయం వద్ద 75వ వార్డు పార్టీ అధ్యక్షులు గొందేశి శ్రీనివాస్ రెడ్డి (బుజ్జి) ఆధ్వర్యంలో నాగిరెడ్డిని ఘనంగా సత్కరించారు. వైకాపా రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి మారేడుపూడి పరదేశి మాట్లాడుతూ.. పార్టీ స్థాపించిన నాటి నుంచి విశాఖ జిల్లాలో, ముఖ్యంగా గాజువాక నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి నాగిరెడ్డి విశేష కృషి చేశారని కొనియాడారు. 16 ఏళ్లుగా జగన్మోహన్ రెడ్డి అడుగుజాడల్లో నడుస్తూ, పార్టీ పిలుపునిచ్చిన ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ఆయనకు తగిన గుర్తింపు లభించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో అండిబోయిన అప్పారావు, గొందేశి పైడ రెడ్డి, ములకలపల్లి వెంకటేష్, గొందేశి అప్పల రెడ్డి, గేదల మధుసూదన్ రెడ్డి, కాకినాడ పెంటారావు, బస్స అప్పల రెడ్డి, పలివేల మనోజ్ తదితర నేతలంతా పాల్గొని నాగిరెడ్డికి దుశ్శాలువా కప్పి, పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## కణితి గాంధీ బొమ్మ కూడలి వద్ద వైకాపా ఆవిర్భావ వేడుకలు

గాజువాక,మార్చి 12,ప్రభాతవార్త



జీవీఎంసీ 87వ వార్డు పరిధిలోని కణితి గాంధీబొమ్మ జంక్షన్ వద్ద వైకాపా 16వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను వార్డు అధ్యక్షులు బొడ్డ గోవింద్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ముందుగా పార్టీ జెండాను ఆవిష్కరించి, దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పేదలకు, పారిశుద్ధ్య కార్మికులకు దుప్పట్లు, పండ్లు, బ్రెడ్లను పంపిణీ చేసి తమ సేవాభావాన్ని చాటుకున్నారు. నేతలు ఎన్నేటి రమణ, ప్రగడ శ్రీనివాస్, చిత్రాడ వెంకటరమణ, దుగ్గపు దానప్పలు, బొడ్డ సన్యాసిరావు పాల్గొన్నారు.

## ఆపదలో అండగా.. రక్తదానంతో ప్రాణదాతలుగా....

గాజువాక,మార్చి 12,ప్రభాతవార్త




కష్టకాలంలో 'మేము సైతం' అంటూ గాజువాక యువత మానవత్వాన్ని చాటు కుంటున్నారు. వివరాల్లోకి వెళ్తే.. గాజువాక ప్రాంతానికి చెందిన ఒక వ్యక్తి బ్రెయిన్ డెడ్ కావడంతో స్థానిక ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆపరేషన్ నిమిత్తం అత్యవసరంగా రక్తం అవస రం కావడంతో, బాధితుడి కుటుంబ సభ్యులు సామాజిక కార్యకర్త జాగరపు శ్రీనును ఆశ్రయించారు. విషయం తెలుసుకున్న శ్రీను వెంటనే స్పందించి, తన మిత్రబృందంతో కలిసి ఆసుపత్రికి చేరుకుని రక్తదానం చేశారు. శ్రీను మాట్లాడుతూ.. ఆపదలో ఉన్నవారికి రక్తదానం చేయడం ద్వారా ప్రాణదాతలు కావచ్చని, ఇది ఎంతో సంతృప్తినిస్తుందని పేర్కొన్నారు. నేటి యువత సేవా దృక్పథంతో రక్తదానం చేసేందుకు స్వచ్ఛందంగా ముందుకు రావాలని ఆయన పిలుపు నిచ్చారు. యువత చేసిన ఈ కృషిని బాధితుడి కుటుంబ సభ్యులు, ఆసుపత్రి సిబ్బంది అభినందించారు.

## నేటి నుంచి అనంత వేంకటేశ్వర స్వామి దేవాలయం ద్వితీయ వార్షికోత్సవాలు

### రామానుజుల.. అన్నమాచార్య -12 ఆల్వార్ల విగ్రహాలు ఏర్పాటు

విశాఖపట్నం మార్చి 12 ప్రభాతవార్త




శ్రీ అనంత వేంకటేశ్వర స్వామి దేవాలయం ద్వితీయ వార్షికోత్సవా లు గురువారం నుంచి ఈనెల 14 తేదీ వరకు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ ధర్మకర్తలు చిల్లా శ్రీనివాస్ రెడ్డి ,పి విఆర్ సురేష్ లు తెలియజేశారు.గురువారం హోటల్ మేఘాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వీరు మాట్లాడుతూ విజయనగరం జిల్లా గంట్యాడ మండలం, ఎగువ కొండపర్తి ప్రాంతంలో సముద్ర మట్టానికి 3333 అడుగులు ఎత్తున అనంతగిరి వైకుంఠ శిఖరంపై నిర్మించిన శ్రీ అనంత వేంకటేశ్వర స్వామి దేవాలయం నిర్మాణ వ్యవస్థాపక ధర్మకర్తలుగా కర్రి సముద్రారెడ్డి (సాగర్), శ్రీవిద్య దంపతులు వ్యవహరిస్తున్నారని తెలిపారు. ఆగమ శిల్ప శాస్త్ర నిపుణులు చామర్తి బాలభాస్కరన్ స్థపతి 2022 ఏప్రిల్ 7న చామర్తి శ్రీధరాచార్య స్వామి ఆధ్వర్యంలో నిర్మాణ శంకుస్థాపన జరిగిందన్నారు.కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వరుని దర్శన అనుభూతిని ఇచ్చేలా, తాటిపూడి జలాశయం పక్కన అనంతగిరి శిఖరంపై నిర్మాణమవుతున్న పుణ్యక్షేత్రం విశాఖ,అరకు మార్గంలో కాశీపట్నం నుంచి 36 మలుపులు, 18 కి.మీ ఘాట్ రోడ్ తిరుమల మార్గాన్ని గుర్తు చేసే విధంగా ఉంటుందన్నారు. దేవాలయానికి వచ్చే భక్తుల కోసం సదుపాయాలు కల్పించడానికి అర్చక నిలయం, ధర్మసత్రం, భోజనశాల, కేశఖండనశాల, ప్రసాదశాల, గోశాల, కళ్యాణమండపం, వీఐపీ కాటేజ్, గార్డెన్, పార్కింగ్ నిర్మాణాలు జరుగుతున్నాయని తెలిపారు. దేవాలయ రెండవ వార్షికోత్సవాలు ఈ గురువారం నుంచి ఈనెల 14 శనివారం వరకు జరుగుతాయన్నారు. ఈ కార్యక్రమాలకు రాష్ట్ర మంత్రులు ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఉన్నత అధికారులు హాజరవుతారన్నారు. ఈనెల 14న ఉదయం 9:06 గంటలకు ఉత్తరాషాఢ నక్షత్రయుత మేష లగ్నంలో ప్రధాన రాజగోపుర ప్రతిష్ట, పన్నిద్రాళ్వార్ రామానుజ విగ్రహ ఆవిష్కరణ జరుగుతుందన్నారు. గురువారం ఉదయం దేవాలయంలో వెంకటేశ్వర స్వామికి విష్వక్సేన పూజ, పుణ్యాహవాచనం, యాగశాల ప్రవేశం, అఖండ దీపస్థాపన, హోమాలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. సాయంత్రం 5:45 కు అంకురార్పణ, జలాధివాసం, పవళింపుసేవ దైవిక పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు.13 శుక్రవారం ఉదయం 6 కు 108 లీటర్ల పాలతో విశేష క్షీరాభిషేకం, వాస్తు పూజ, ధాన్యాధివాసం నిర్వహించడం జరుగుతుందన్నారు. సాయంత్రం 5:45 మండలారాధనలు, బలిహరణం పూజలు నిర్వహిస్తామన్నారు. 14న ఉదయం 6 గంటలకు గర్తన్యాసం, శాంతిహోమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఉదయం 9 గంటల ఆరు నిమిషాలకు రాజగోపుర కలశ యంత్ర ప్రతిష్ట, విగ్రహావిష్కరణ, పూర్ణాహుతి, చక్రస్నానం, ద్వారప్రవేశం. సాయంత్రం ఐదు గంటలకు వెంకటేశ్వర స్వామి శాంతి కళ్యాణం, ప్రముఖులకు సత్కారములు నిర్వహిస్తామన్నారు. వేదిక నాయకత్వంలో చామర్తి సత్య శ్రీధరాచార్య, శ్రీ దామర్తి శ్రీనివాసాచార్య ఆచార్యత్వం సారథ్యంలో 16 మంది వైష్ణవ వేదపండితులు పాంచరాత్రాగమ శాస్త్రప్రకారం త్రయాహ్నిక దీక్షతో పూజలు నిర్వహిస్తారని తెలిపారు.. ఆలయ కమిటీ సభ్యులు ధవలేశు కుమార్.. ప్రముఖ ఆర్టిస్ట్ వ్యాకరణం భరద్వాజ్. సింహాచలం దేవస్థానం ధర్మకర్తల మండలి మాజీ సభ్యులు ప్రత్యేక ఆహ్వానితులు జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు సమన్వయకర్తగా వ్యవహరించారు ఈ సమావేశంలో ఆలయ కమిటీ సభ్యులు ఆలయ కమిటీ సభ్యులు వెంకటరమణ సురేష్,వెంకట్ రాజుభరద్వాజ్, ధవలేష్ కుమార్ పాల్గొన్నారు.

ong-10_ong-10.qxd 3/12/2026 11:30 PM Page 1






## ఘనంగా పార్టీ జెండా ఆవిష్కరణ.!

**(అడ్డరోడ్డు, ప్రభాతవార్త)**



వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 16వ వసంతంలోకి అడుగుపెట్టిన శుభతరుణంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వర్యులు జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పాయకరావుపేట నియోజకవర్గం,నక్కపల్లి మండల, సారిపల్లివానిపాలెం వద్ద మండల పార్టీ అధ్యక్షులు జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి సీరం నరసింహమూర్తి నాయకత్వంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని గురువారం ఉదయం ఘనంగా నిర్వహించారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వర్ధిల్లాలి.. జగన్మోహన్ రెడ్డి నాయకత్వం వర్ధిల్లాలి.. 2029 ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి మా లక్ష్యం అంటూ అధ్యక్షతన నినాదాలు చేశారు. నక్కపల్లి మండలంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ స్థానిక ఎన్నికల్లో అధిక స్థానాలు సాధించేందుకు అవకాశాలు ఉన్నాయని దానికి నిదర్శనం రాష్ట్ర ప్రభుత్వంపై ప్రజలకున్న అప నమ్మకమే కారణమని నరసింహమూర్తి అన్నారు. ఆ విధంగా ఎన్నికల్లో ప్రతి ఒక్కరు పని చేసేందుకు ఇప్పుడు నుంచి గ్రామాల్లో దృష్టి పెట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో పార్టీ నాయకులు బచ్చల రాజు ,గొర్ల నరసింహమూర్తి ,గొర్ల బాబురావు, మెరుగు కొర్లయ్య, ఎలమంచిలి తాతబాబు, పళ్ళ చిన్నబ్బాయి, ఎరుపల్లి నగేష్, ఎరుపల్లి ముసలయ్య, వీయ్యపు శ్రీను ,ప్రకాష్, గొర్ల నాగప్పలరాజు, లక్కపాటు పలువురు పార్టీ నాయకులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువకులు పాల్గొన్నారు.

## జనసేన సభ్యత్వ నమోదు వేగవంతం చేయాలి: ఎమ్మెల్యే

**(రాంబిల్లి మార్చి 12 ప్రభాతవార్త)**



రాంబిల్లి మండలం వెంకటాపురం గ్రామంలో గల జనసేన పార్టీ నియోజకవర్గ కేంద్ర కార్యాలయంలో పార్టీ కార్యకర్తలతో ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ సమావేశమయ్యారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ సభ్యత్వాలు వేగవంతం చేయాలని అన్నారు, పార్టీ భావజాలాన్ని అర్థం చేసుకొని పార్టీ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని కోరారు, మన నాయకుడు కొణిదల పవన్ కళ్యాణ్ 150 మందితో పార్టీని ప్రారంభించారని మొదటి విడత క్రియాశీలక సభ్యత్వం 2021 లో ప్రారంభించినప్పుడు 90 వేల మంది నీ నమోదు చేశాం అని అన్నారు, ఎన్నికల ముందు 6 లక్షల సభ్యత్వాలు చేర్పించి ఎన్నికల తర్వాత 12.98 లక్షల సభ్యత్వాలు సాధించామని చెప్పారు, చిన్న చిన్న వ్యాపారాలు చేసుకునే వారు, కూలి పనులు చేసేవారు, చదువుకున్నవారు ఎంతోమంది ఈ సభ్యత్వ నమోదు ప్రక్రియలో భాగస్వాములు అయ్యారన్నారు, ఈనెల 14వ తేదీన జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నియోజకవర్గంలో గల నాలుగు మండలాలకి సంబంధించినటువంటి ప్రతి గ్రామంలోని పార్టీ జెండా ఎగరవేయాలని అలాగే పార్టీ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు, ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పప్పల నూకన్న దొర, మాజీ జెడ్పిటిసి జనపరెడ్డి శ్రీనివాస్, బైలపూడి శ్రీరాందాసు, మునగపాక పార్టీ ప్రెసిడెంట్ పరశురాం, రాంబిల్లి మహిళా అధ్యక్షురాలు భాను, జిల్లా కార్యదర్శి మోటూరు శ్రీ వేణి మరియు జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ నూకాలమ్మ తల్లి గరగల ఊరేగింపు ప్రారంభం

**గొలుగొండ మార్చి 12, ప్రభాతవార్త**



లింగంపేట శ్రీ శ్రీ శ్రీ నూకాలమ్మ అమ్మవారి కొత్త అమావాస్య పండుగ జాతర మహోత్సవం గరగలు ఊరేగింపు చైర్మన్ కొడమంచిలి వరలక్ష్మి కొండలరావు దంపతులు ఆధ్వర్యంలో ప్రారంభించారు. కొత్త అమావాస్యకు ముందు తొమ్మిది రోజులు పాటు ఈ కార్యక్రమం గ్రామాల్లో ఉంటుంది. లింగంపేట శ్రీ నూకాలమ్మ తల్లి ఆలయం వద్ద గురువారం గరగలు తీసి ఊరేగింపుగా గ్రామాలు బయలుదేరాయి. లింగంపేట, కొత్త మల్లంపేట, చిన్నయ్యపాలెం, గొలుగొండ మీదుగా గరగల ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కూటమి నాయకులు అనకాపల్లి జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు అడిగర్ల అప్పలనాయుడు, జనసేన పార్టీ నాయకులు సలాదుల ప్రసాద్, తెలుగుదేశం పార్టీ నాయకులు మర్సా రమణ, మాజీ సర్పంచ్ పరవాడ అప్పలనాయుడు, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## టెన్త్‌లో ఉత్తమ ఫలితాలు సాధించండి ఎమ్మెల్యే కే ఎస్ ఎన్ ఎస్ రాజు

**చోడవరం, మార్చి 12, ప్రభాతవార్త**



రమణ పదవ తరగతి పరీక్షల్లో విద్యార్థులు. అందరూ ఉత్తమ ఫలితాలు సాధించే విధంగా పరీక్షలకు సిద్ధం కావాలని స్థానిక ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ ఎస్ రాజు హితవు పలికారు. గురువారం చోడవరం గర్ల్స్ హైస్కూల్లో పదో తరగతి విద్యార్థులకు క్షత్రియ సంఘం జిల్లా అధ్యక్షుడు పృద్వి సహకారంతో ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ రాజు చేతుల మీదుగా పరీక్షల మెటీరియర్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధిస్తూ తల్లిదండ్రులకు పాఠశాలకు గ్రామానికి మంచి పేరు తేవాలని ఉన్నత లక్ష్యాలు అలవర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గర్ల్స్ హై స్కూల్ చైర్మన్ గుమ్మాల సత్య సత్తిబాబు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వైఎస్ ఆర్ సి పి ఆవిర్భావ దినోత్సవం

**గొలుగొండ మార్చి, 12, ప్రభాతవార్త**



వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం మండలంలో ఘనంగా నిర్వహించారు. మేజర్ పంచాయితీ ఏ ఎల్ పురం తోపాటు సిహెచ్ నాగపురం పంచాయతీలో వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ 16వ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమం గ్రామ సర్పంచ్ లు అనకాపల్లి జిల్లా మహిళా అధ్యక్షురాలు శ్రీమతి లోచల సుజాత, ఎలమంచిలి రఘురాం ఆధ్వర్యంలో నిర్వహించారు. గ్రామ పార్టీ అధ్యక్షులు చిటికెల వివేకానంద నాయుడు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మరియు మండల వైయస్సార్సీపి ఉపాధ్యక్షుడు చింతల బుల్లి ప్రసాద్, వార్డు మెంబర్ మండల బీసీ సెల్ ఉపాధ్యక్షుడు సుర్ల జగదీష్ నాయుడు, సోషల్ మీడియా అధ్యక్షుడు వనిమరెడ్డి అయ్యప్ప స్వామి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు రాజేష్,విద్యార్థి విభాగం అధ్యక్షుడు చింతల.మనోజ్ మండల ఎస్సీ సెల్ కార్యదర్శి కర్రి ప్రకాష్ రావు, గ్రామ వైయస్సార్సీపి ప్రధాన కార్యదర్శిలు కాళ్ల.లక్ష్మణ్. కాళ్ల సత్తిబాబు, కోలంకి.కొండ బాబు మండల సోషల్ మీడియా కమిటీ సభ్యులు కిరణ్,గ్రామ వైసిపి కార్యకర్త వీర గణేష్ మొదలగు వైయస్సార్సీపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## పిల్లలూ..విజయీభవ..!

**పెదబోదుగల్లం హైస్కూల్లో విద్యార్థుల చేతికి హాల్ టికెట్లు..**

**(నక్కపల్లి, ప్రభాతవార్త)**





ఇప్పటివరకూ వందరోజుల కార్యాచరణ ప్రణాళికలు అమలు, పదవతరగతి పరీక్షలకు సన్నద్ధమవుతున్న నేపథ్యంలో గురువారం మండలంలో పెదబోదుగల్లం హైస్కూల్‌లో గ్రామ సర్పంచ్ ఫాతివ ఋన్నీషా బేగం చేతులమీదుగా హాల్ టికెట్లు అందజేశారు. హెచ్.ఎమ్. ఎస్.జయశ్రీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె పాల్గొని విద్యార్థులందరికీ ఆమె ఆర్థిక సహకారంతో ఆమె చేతులమీదుగా పరీక్షా కిట్ లను అందజేశారు.అనంతరం. పరీక్షా సమయంలో పాటించవలసిన నిబంధనలను తెలియజేశారు. విద్యార్థులందరూ ఆత్మస్థైర్యంతో పరీక్షలు రాయాలన్నారు.ఈ ఏడాది పాఠశాలలో మంచి ఉత్తీర్ణతా శాతాన్ని పిల్లలందరూ అందించాలన్నారు పరీక్షలు పూర్తయ్యేదాకా సాత్వికాహారాన్ని మాత్రమే తీసుకోవాలన్నారు.టీవీలు బంద్ చేయాలని,మొబైల్స్ కు దూరంగా ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎన్.వీ.ఎస్.ఆచార్యులు,పాల్గుణరావు, కుమారి, పద్మావతి.నాగేశ్వరరావు,శ్రీదేవి, రమేష్ బాబు పాల్గొన్నారు.

## నేడు హోం మంత్రి అనిత ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు

**(నక్కపల్లి, ప్రభాతవార్త)**



పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని పాయకరావుపేట నియోజకవర్గంలో రేపు సాయంత్రం జరగబోయే ఇఫ్తార్ విందు కార్యక్రమానికి ఏర్పాట్లు జోరుగా సాగుతున్నాయి. రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత ఆధ్వర్యంలో నక్కపల్లి మండలంలో మంత్రి నివాసం వద్ద ఈ ఇఫ్తార్ విందు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి పాయకరావుపేట నియోజకవర్గానికి చెందిన ముస్లిం సోదరులు సుమారు వెయ్యి మంది హాజరుకానున్నారు. రంజాన్ మాసం పవిత్రతను దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక ప్రార్థనలు అనంతరం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయనున్నారు. ఇఫ్తార్ విందు కార్యక్రమానికి హోం మంత్రి అనిత స్వయంగా హాజరుకానున్నారు. ఈ నేపథ్యంలో గురువారం పాయకరావుపేట నియోజకవర్గానికి చెందిన ముఖ్య నాయకులు నక్కపల్లిలోని మంత్రి నివాసం వద్ద ఏర్పాట్లను పరిశీలించారు.

## ఎం వి ఆర్ తీర్థయాత్ర బస్సుల పునఃప్రారంభోత్సవం

**- జండా ఊపి బస్సులను ప్రారంభించిన ఎం వి ఆర్ సతీమణి సూర్య కుమారి**

**- కొప్పాక గ్రామ భక్తులతో బయలుదేరిన బస్సులు భక్తుల కోసం ప్రత్యేక సౌకర్యాల ఏర్పాటు**

**- ఆధ్యాత్మిక ఉత్సాహంతో ప్రారంభమైన తీర్థయాత్ర**

**అనకాపల్లి: మార్చి12:( ప్రభాత వార్త)**






ప్రజా సేవలో ఎప్పుడూ ముందుండే ఎంవిఆర్ భక్తుల సౌకర్యార్థం తీర్థయాత్ర బస్సులను మరలా పునఃప్రారంభించారు.ఈ మేరకు గురువారం స్థానిక నర్సింగరావుపేటలో గల ఎం.వి. ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ప్రధాన కార్యాలయం ముందు, వివిధ పవిత్ర క్షేత్రాలకు వెళ్లే భక్తులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆధ్యాత్మిక యాత్రలు చేయాలనే ఉద్దేశంతో పాత వాటితో పాటు కొత్త బస్సులను అందుబాటులోకి తీసుకొచ్చారు. ఎం.వి.ఆర్ సతీమణి ముత్యాల సూర్య కుమారి తనయుడు రాజేష్ బాబు జెండా ఊపి గురువారం బస్సులను ప్రారంభించారు., మండలంలోని కొప్పాక గ్రామానికి చెందిన భక్తులతో ఘనంగా బయలుదేరాయి. భక్తులు వివిధ పవిత్రక్షేత్రాలను దర్శించుకునేలా అన్ని సౌకర్యాలతో ఈ యాత్రను ఏర్పాటు చేసినట్లు చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు తెలిపారు.ఈ సందర్భంగా కొప్పాక గ్రామస్థులు మాట్లాడుతూ, భక్తుల ఆధ్యాత్మిక అభిలాషలను నెరవేర్చే విధంగా తీర్థయాత్ర ఏర్పాట్లు చేయడం పట్ల ఎం.వి.ఆర్ కు కృతజ్ఞతలు తెలిపారు. భక్తులకు ప్రత్యేక సౌకర్యాలు: తీర్థయాత్రకు వెళ్లే భక్తుల కోసం ప్రయాణ సమయంలో టిఫిన్, స్నాక్స్, భోజనం తాగునీటి వంటి ఏర్పాట్లు కూడా చేసినట్లు వారు తెలిపారు. భక్తులు సౌకర్యంగా, సంతోషంగా యాత్ర పూర్తి చేసుకునేలా అన్ని విధాలా ఏర్పాట్లు చేయడం ప్రత్యేకంగా నిలిచిందనే చెప్పవచ్చు. ఎంవిఆర్ సేవలను కొనియాడిన భక్తులు:: తీర్థయాత్ర బస్సులు మరలా ప్రారంభం కావడం పట్ల భక్తులు హర్షం వ్యక్తం చేస్తూ ఎంవిఆర్ చేపడుతున్న సేవా కార్యక్రమాలను కొనియాడారు. ప్రజల కోసం ఎల్లప్పుడూ ముందుండే నాయకుడిగా ఆయన సేవలు అభినందనీయం అని పలువురు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎం వి ఆర్ చారిటబుల్ ట్రస్ట్ అనకాపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ గైపూరి రాజు తో పాటు గాలి శ్రీను,, ఎం వి ఆర్ యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల అభివృద్ధికి ముందుకొచ్చిన జాతీయ ఉత్తమ సర్పంచ్ అవార్డు గ్రహీత"వరహాలు "

**(నక్కపల్లి రూరల్, ప్రభాతవార్త)**



మండలం లోని న్యాయం పూడి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో పి ఫోర్ కార్యక్రమంలో భాగంగా మార్గదర్శిగా నిలిచిన సర్పంచ్ రెడ్డి వరహాల బాబు అభివృద్ధికి చేయూతను అందించారు. ఈ సందర్భంగా టిడిపి పాయకరావుపేట నియోజకవర్గం కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ నాయకత్వంలో రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత సారధ్యంలో పాఠశాలకు ఐరన్ స్టోరేజ్ అల్మిరా తో పాటు విద్యుత్ సౌకర్యానికి సంబంధించిన అన్ని వసతులు ఏర్పాటు చేశారు. పాఠశాల అభివృద్ధి విద్యార్థుల సౌకర్యాలను మెరుగుపరచే ఉద్దేశ్యముతో ఈ కార్యక్రమం నిర్వహించేందుకు ముందుకు వచ్చిన రెడ్డి వరహాలను వెంకటేష్ తో పాటు పాఠశాల విద్యార్థులు తల్లిదండ్రులు అభినందించారు. ఈ సందర్భంగా నియోజక సమన్వయ కర్త కొప్పిశెట్టి వెంకటేష్, నక్కపల్లి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గింజల లక్ష్మణరావు మాట్లాడుతూ ఈ స్టోరేజ్ అల్మిరా ద్వారా పాఠశాలలో పుస్తకాలు, విద్యాసామగ్రి, రికార్డులు ఇతర అవసరమైన వస్తువులను సురక్షితంగా భద్రపరచుకునే అవకాశం కలుగుతుందని తెలిపారు. దీని వల్ల పాఠశాలలో సామగ్రి సక్రమంగా నిర్వహించబడటంతో పాటు విద్యార్థులకు అవసరమైన వస్తువులు సులభంగా అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యంగ్ ప్రొఫెషనల్ మోరం పూడి జయరాం, ప్రధానోపాధ్యాయులు బి. లావణ్య, టీచర్ జి. ప్రవీణ్, అంగన్వాడీ టీచర్ సుజాత, టీమ్ సభ్యుడు పెదపోలు మణికంత పాల్గొన్న ఈ కార్యక్రమంలో ముందుగా పాఠశాల అభివృద్ధికి సహకరించిన మార్గదర్శి సర్పంచ్ రెడ్డి వరహాల బాబు లను గ్రామ ప్రజలు పాఠశాల సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు. పి ఫోర్ కార్యక్రమం ద్వారా గ్రామాల్లో విద్య, ఆరోగ్యం, మౌలిక వసతుల అభివృద్ధికి అనేక కార్యక్రమాలు కొనసాగుతున్నాయని యంగ్ ప్రొఫెషనల్ మోరంపూడి జయరాం తెలిపారు.

## వైసిపి జిల్లా అధ్యక్షులు బొడ్డేడకు ఘన సత్కారం

**అనకాపల్లి రూరల్ మార్చి 12 : (ప్రభాత వార్త)**



వైసిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు గురువారం స్థానిక రింగ్ రోడ్డు పార్టీ కార్యాలయంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా వైసీపీ జిల్లా అధ్యక్షులుగా నియమితులైన బొడ్డేడ ప్రసాద్ ను పార్టీ నాయకులు, కార్యకర్తలు గజమాలు, సాలువలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## నేడు అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ నిధులు విడుదల

**- జిల్లాలో 2,42,536 మంది రైతులకు వర్తింపు**

**- జిల్లా వ్యాప్తంగా రూ.134.27 కోట్లు రైతుల ఖాతాల్లో జమ**

**- జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్**



**అనకాపల్లి మార్చి 12 (ప్రభాతవార్త) :** అన్నదాత సుఖీభవ పిఎం కిసాన్ పథకం కింద జిల్లావ్యాప్తంగా రూ.134.27 కోట్ల నిధులు 2,42,536 మంది రైతుల ఖాతాల్లో నేడు జమ కానున్నట్లు జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ గురువారం ప్రకటనలో తెలిపారు. అనకాపల్లి నియోజకవర్గంలోని 22,202 లబ్ధిదారులకు రూ.12.30 కోట్లు, చోడవరం నియోజకవర్గంలోని 51,269 లబ్ధిదారులకు రూ. 28.38 కోట్లు, వడ్డది మాడుగుల నియోజకవర్గంలోని 45,604 లబ్ధిదారులకు రూ.25,25 కోట్లు, నర్సీపట్నం నియోజకవర్గంలోని 35,147 లబ్ధిదారులకు రూ. 19.69 కోట్లు, పాయకరావుపేట నియోజకవర్గంలోని 39,302 లబ్ధిదారులకు రూ. 21.67 కోట్లు, పెందుర్తి నియోజకవర్గంలోని 15,364 లబ్ధిదారులకు రూ.8.54 కోట్లు, యలమంచిలి నియోజకవర్గంలోని 33, 648 లబ్ధిదారులకు రూ. 18.45 కోట్లు వెరసి జిల్లాలో మొత్తం 2,42,536 లబ్ధిదారులకు రూ. 134.27 కోట్లు 3వ విడత అన్నదాత సుఖీభవ, 22వ విడత కిసాన్ నిధులు విడుదల కానున్నట్లు జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ ప్రకటన లో తెలిపారు.

## నూకాంబిక అమ్మ వారిని దర్శించుకున్న వైసిపి నేతలు

**అనకాపల్లి మార్చి 12; (ప్రభాతవార్త)**



ఉత్తరాంధ్ర ఇలవేల్పు రాష్ట్ర పండగగా గుర్తింపు పొందిన అనకాపల్లి గవరపాలెం లో వెలసిన శ్రీ నూకాంబిక అమ్మవారి దేవస్థానంలో గురువారం 2023 లో వైసీపీ ప్రభుత్వం హయాం లో అప్పటి ముఖ్యమంత్రి వై. యస్. జగన్మోహన్ రెడ్డి సహకారం తో, మాజీ మంత్రి గుడివాడ అమరనాథ్ ఆధ్వర్యంలో నూకాంబిక అమ్మవారి ఆలయ పునర్నిర్మానానికి శ్రీకారం చుట్టారు. తన హయాం లో అప్పటి ఆలయ చైర్మన్ కొణతాల మురళీకృష్ణ పాలకవర్గ సభ్యుల పర్యవేక్షణ లో 60 శాతం పనులు పూర్తిచేసుకోగా ఈ మధ్యకాలం లో నిర్మాణం పూర్తి చేసుకొని ప్రారంబింపబడిన శ్రీ నూకాంబిక పునరనిర్మాణ ఆలయాన్ని సందర్శించి అనంతరం అమ్మవారిని దర్శించుకున్నారు. మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్. వారితో పాటు మాజీ ఎంపీ బీశెట్టి వెంకట సత్యవతి, జిల్లా వైసీపీ అధ్యక్షులు బొడ్డేడ ప్రసాద్, పార్లమెంట్ పరిశీలకులు శోభ హైమావతి, అనకాపల్లి నియోజకవర్గ వైసిపి ఇంచార్జ్ మలసాల భరత్ కుమార్, వైసీపీ నాయకులు మందపాటి జానకిరామరాజు,జాజుల రమేష్, కె ఎం నాయుడు, బొడ్డేడ శివ, కోరుకొండ రాఘవ, ఎంపీపీ గొర్లి సూరిబాబు, గొల్లవిల్లి శ్రీను,మలసాల కిషోర్,పెద్దిశెట్టి గోవింద ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు. వారికి ప్రస్తుత ఆలయ చైర్మన్ పీలా నాగ శ్రీను, మాజీ దేవస్థానం చైర్మన్ కొణతాల మురళీకృష్ణ ధర్మకర్తలు ఘన స్వాగతం పలికారు.పూజా కార్యక్రమాలు నిర్వహించి అమ్మవారికి హారతులు పట్టారు. అనంతరం ఆలయ మర్యాదలతో ఘనంగా సత్కరించి ప్రసాదం అందజేశారు. ఈ సందర్భం గా గుడివాడ అమరనాథ్ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం హయం లో గుడి నిర్మాణం ప్రారంభించబడి నేటి ప్రభుత్వ హయాంలో పూర్తి అయ్యి నేడు భక్తులకు అందుబాటులోకి రావడం సంతోషకరం అని.. 10 కోట్ల రూపాయల నిధులతో నేడు విశాలంగా నిర్మాణం కావడం చాలా ఆనందం అని అన్నారు. నూకాలమ్మ వారి ఆశీస్సులు అందరిపై వుండాలని అన్నారు.ఈ కార్యక్రమంలలో ఆలయ సహా కమిషనర్ యాళ్ళశ్రీధర్ ఆలయ ధర్మకర్తలు సూరే సతీష్, దాడి రవికుమార్ పొలిమేర స్వాతి ఆనంద్, మారిశెట్టి శంకర్రావు, కాండ్రేగుల రాజారావు , మజ్జి జానకి శ్రీనివాసరావు, కొడుకుల శ్రీకాంత్, వద్దాది మంగ, కోనేటి సూర్యలక్ష్మి పైడిరాజు, యర్రవరపు సంతోషి కుమారినాగేష్, మాజీ ధర్మకర్తల పాల్గొన్నారు.

## మున్సిపాలిటీకి ప్రత్యేక అధికారి..

**- 17వ తేదీతో ముగియనున్న ప్రజాప్రతినిధుల పాలన..**

**ఎలమంచిలి మార్చ్ 12 ప్రభాతవార్త:**



మున్సిపాలిటీ పాలకవర్గం గడువు మరో వారంలో ముగియనుండడంతో ప్రభుత్వం ప్రత్యేక అధికారులను నియామకం చేపట్టింది. ఎలమంచిలి మున్సిపాలిటీకి ప్రత్యేక అధికారిగా అడ్డరోడ్డు ఆర్డిఓ నియమించింది. ఈ నెల 17 తో పాలకవర్గం పదవీకాలం ముగియనుండడంతో 18వ తారీకు నుండి ప్రత్యేక అధికారుల పాలనలో మున్సిపాలిటీ మొదలవుతుందని అధికార వర్గాలు తెలిపాయి.

నేడు కౌన్సిల్ ఆఖరి సమావేశం...

మున్సిపల్ కౌన్సిలర్ల పదవీకాలం ఈనెల 17తో ముగియనుండడం తో శుక్రవారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో కౌన్సిల్ సాధారణ సమావేశం నిర్వహించడానికి మున్సిపల్ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. మున్సిపల్ కౌన్సిల్ సభ్యుల ఆఖరి సమావేశం కావడంతో ఈ సమావేశానికి మున్సిపల్ కౌన్సిలర్లు అందరూ విధిగా హాజరయ్యే పరిస్థితి నెలకొంది. ఈ నెల 17 తర్వాత ఈ కౌన్సిల్ సభ్యులందరూ మాజీ కౌన్సిల్ సభ్యులుగా మారడంతో నేడు జరగబోయే సమావేశం అత్యంత ప్రాధాన్యత సంతరించుకుంది. ఐదు సంవత్సరాల్లో కౌన్సిల్ సభ్యులు తమ వార్డు పరిధిలో కౌన్సిలర్లు గా తమ బాధ్యతలు నిర్వహించారు. ఈ కౌన్సిల్ సమావేశాన్ని మున్సిపల్ చైర్ పర్సన్ పిల్లా రమాకుమారి అధ్యక్షతన నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ రాజు తెలిపారు.

## వైయస్సార్ సిపి పార్టీకి కార్యకర్తలే వెన్నుముక...

**- ధర్మశ్రీ, బోదుపు గోవింద్... ఘనంగా వైఎస్ఆర్సిపి 16వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు..**

**ఎలమంచిలి, మార్చ్ 12, ప్రభాతవార్త:**



పట్టణంలోని వైసీపీ కార్యాలయంలో ఘనంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 16వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ, స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ బోదుపు గోవింద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను ఎగురువేసి అనంతరం కేక్ కట్ చేసి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కరణం ధర్మశ్రీ మాట్లాడుతూ వైయస్సార్ పార్టీ పాలనలో ఆంధ్ర రాష్ట్రంలో ప్రజా సంక్షేమ పాలన జరిగిందని అన్నారు. పార్టీ ఆవిర్భవించి 15 సంవత్సరాలు పూర్తి చేసుకుని 16వ సంవత్సరంలో అడుగుపెట్టిన స్వతంత్రంగా కార్యకర్తలలో నూతన ఉత్సాహం కనిపిస్తుందని అన్నారు. 2029లో వైయస్సార్ పార్టీ విజయం సాధించి ప్రజలకు సంక్షేమ పాలు అందించేందుకు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కృషి చేస్తున్నారన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ, పార్టీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ బోదుపు గోవింద్ మాట్లాడుతూ కార్యకర్తలే పార్టీకి వెన్నుముకని ప్రజల కోసం ప్రజల మధ్య ఆవిర్భవించిన పార్టీయే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. పోరాటాల మధ్య పుట్టి ప్రజల ఆశీర్వాదాల తో ఎదిగిన ప్రజా పార్టీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ గుప్త, మాజీ ఎంపీ బోద్దపు ఎర్రయ్య దొర, ఎంపీపీలు కోన సంధ్య బుజ్జి, జడ్పీటీసీలు సేనాపతి సంధ్యారాం, లాలం రాము, ధూళి నాగరాజు, నార్మల్ కుమార్, మండల పార్టీ అధ్యక్షులు కొల్లి త్రినాథ్, కిషోర్ బాబు, దేశం శెట్టి శంకర్రావు, ఆడారి గణపతి అచ్చయ్య నాయుడు, కౌన్సిలర్లు, ఎంపీటీసీలు, సర్పంచులు ,నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.



## గవర కార్పొరేషన్ డైరెక్టర్ జన్మదిన వేడుకలు

**చోడవరం,మార్చి 12, ప్రభాతవార్త**



రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ బొడ్డేడ నాగ గంగాధర్ జన్మదిన వేడుకలు గురువారం చోడవరం పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా చోడవరం నియోజవర్గ శాసనసభ్యులు రాజు కె ఎస్ ఎన్ రాజు చేతుల మీదగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.భవిష్యత్ లో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొని గంగాధర్ కి శుభాకాంక్షలు తెలిపారు.




# ఏకీకృత భూ సమీకరణకు ప్రాధాన్యతనివ్వండి

**- జిల్లా కలెక్టర్ల సమావేశంలో ముఖ్యమంత్రి ఆదేశం**



**పాడేరు,మార్చి12, ప్రభాతవార్త:**

రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధి, పర్యాటక రంగాల విస్తరణకు వీలుగా ప్రభుత్వ భూములను ఏకీకృతం చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. గురువారం జరిగిన రెండవ రోజు జిల్లా కలెక్టర్ల సదస్సులో భాగంగా అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఎ ఎస్ దినేష్ కుమార్ అడిగిన పలు అంశాలపై ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారు. అల్లూరి జిల్లా అనంతగిరి పరిధిలో దాదాపు 496 ఎకరాల ప్రభుత్వ భూమి అందుబాటులో ఉన్నప్పటికీ, అది అక్కడక్కడా విసిరివేసినట్లుగా ఉందని కలెక్టర్ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన సిఎం, ఇప్పటికే అమల్లో ఉన్న ల్యాండ్ ఎక్స్ఛేంజ్ పాలసీని (భూ మార్పిడి విధానం)ను ఉపయోగించుకోవాలని సూచించారు. ప్రైవేట్ వ్యక్తుల భూములకు బదులుగా వేరే చోట భూమిని కేటాయించి, ఒకే చోట పెద్ద మొత్తంలో భూమిని సమీకరించడం ద్వారా పరిశ్రమలకు లేదా పర్యాటక ప్రాజెక్టులకు కేటాయించడం సులభమవుతుందని ఆయన పేర్కొన్నారు.

**చింతపల్లిలో కుంకుమపువ్వు సాగుకు శ్రీకారం**

గత సమీక్షా సమావేశంలో ముఖ్యమంత్రి ఇచ్చిన సూచనల మేరకు, చింతపల్లి ప్రాంతంలో కుంకుమ పువ్వు సాగుకు అవసరమైన చర్యలు తీసుకున్నట్లు కలెక్టర్ వివరించారు. కుంకుమపువ్వు పరిశ్రమ కోసం 30 ఎకరాల భూమిని గుర్తించడం జరిగింది. ఇందులో 10 ఎకరాలు ప్లాంట్ ఏర్పాటుకు, 20 ఎకరాలు విత్తనాల తయారీకి వినియోగించనున్నారు. ఈ నెలాఖరులా ఈ ప్రాజెక్టు పనులు క్షేత్రస్థాయిలో ప్రారంభమవుతాయని కలెక్టర్ స్పష్టం చేశారు. కుంకుమపువ్వువంటి వినూత్న పంటలను, పరిశ్రమలను ప్రోత్సహించడం ద్వారా స్థానిక గిరిజన ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు పెరుగుతాయని, ఇలాంటి ప్రాజెక్టులను సత్వరమే పట్టాలెక్కించాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు.

## బోర్వెల్‌ను తక్షణమే మరమ్మతులు చేపట్టాలి: పి చిన్నస్వామి

**డుంబ్రిగూడ: మార్చి: 12:( ప్రభాతవార్త):**



మండల కేంద్రంలో ని గల బో రు మూడు సంవత్సరాలుగా మరమ్మతులకు చేరిన అధికారులు దృష్టి సారించకపోవడంతో స్థానిక ప్రజలకు తాగునీటి సమస్య తలెత్తిందని కాంగ్రెస్ పార్టీ పిసిసి డెలిగేట్ మెంబర్ పి. చిన్నస్వామి చెప్పారు. గురువారం ఆయన మండల కేంద్రంలో సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి సమీపించడంతో గిరిజన ప్రాంతంలో తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. బోర్ వెల్, పైపులైన్లు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అలాగే అన్ని గ్రామాలలో ట్యాంకర్ల ద్వారా తాగునీరు సౌకర్యం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రజలకు ప్రాథమిక అవసరమైన త్రాగునీటి సమస్యను ప్రభుత్వం పరిష్కారం పరిష్కార మార్గానికి చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకుడు టి.అభిషేక్ పాల్గొన్నారు.

## 103 జన్మదిన వేడుకలు జరుపుకున్న ఉక్కుమనిషి జర్సింగి

**పాడేరు,మార్చి12, ప్రభాతవార్త:**





ప్రస్తుత కాలంలో ఎన్ని ఏళ్లు బ్రతుకుతామో ఎవరికీ తెలియదు..ఈ కాలంలో వంద ఏళ్ళు బ్రతకడమంటే పూర్వజన్మ సుకృతంగా చెప్పవచ్చు. అయితే అల్లూరి జిల్లా ఏజెన్సీ పెదబయలు మండలం మారుమూల గుంజివాడ గిరిజన గ్రామంకి చెందిన జరిసింగి బాలం నాయుడు ఏకంగా 103వ జన్మదిన వేడుకలను మంగళవారం జరుపుకున్నారు. 1923 సంవత్సరం మార్చి 10వ తేదీన గుంజివాడలో జన్మించారు. ఇప్పటికీ ఆయన తన పని తాను చేసుకుంటూ పొలం పనులు చేస్తూ జీవితాన్ని కొనసాగిస్తున్నారు. 60 ఏళ్ల వృద్ధుడిగా కనిపిస్తున్నారు. ఏజెన్సీ ప్రాంతంలో అత్యంత మారుమూల గ్రామం అయిన గుంజువాడ గ్రామానికి రహదారి లేదు వర్షాకాలంలో ఆ గ్రామానికి నడుముకి డిప్పలు కట్టుకొని వెళ్లాల్సిన పరిస్థితి అలాంటి కష్టమైన పరిస్థితులు ఉన్న ఆ గ్రామంలో వందేళ్లకు పైబడి బ్రతుకుతూ 1962 నుండి సర్పంచ్ గా చేసి 1987 లో పెదబయలు ఎంపీపీగా చేసి అనంతరం కాంగ్రెస్ పార్టీ తరపున పాడేరు ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓడిపోయారు. జెర్సింగి బలం నాయుడు కాంగ్రెస్ పార్టీ పాడేరు అభ్యర్థిగా పోటీ చేస్తున్న సమయంలో బాలంనాయుడు గెలుపు కోసం ఎన్నికల ప్రచారానికి అప్పటి పీ సి సి అధ్యక్షులు,మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి పాడేరు వచ్చి నాలం నాయుడును ఎన్నికల్లో గెలిపించాలని పాడేరు బహిరంగ సభలో ప్రచారం కూడా చేసారు.బాలం నాయుడు తమ గ్రామ సమస్యపై అనేకమార్లు పోరాటాలు చేశారు.. అప్పట్లో ఓవైపు మావోయిస్టులు విడిది కోసం తమ గ్రామాల్లో ఉండగా మరోవైపు పోలీస్ బలగాలు కూంబింగ్ చేసే పరిస్థితుల్లో సైతం అక్కడి జీవితం గడిపిన 103 ఏళ్ల జర్సింగి బాలం నాయుడు ఇప్పటికీ ఉక్కు మనిషిలా ఉన్నారు..

## ఘనంగా వైయస్సార్‌సిపి 16వ ఆవిర్భావ దినోత్సవం

**డుంబ్రిగుడ: మార్చి :12:(ప్రభాతవార్త)**



మండలంలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భా వదినోత్స వ కార్యక్రమని మండల పార్టీ అధ్యక్షుడు పి. పరశురామ్ ఆధ్వ ర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. 16వసంతాలు పూర్తి చేసుకున్నా సందర్భంగా కేక్కు కట్ చేసి తీపిని పంచుకుంటే శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈకార్యక్రమంలో వైస్ ఎంపీపీ శెట్టి. ఆనంద్రావు, సర్పంచ్లు నాగేశ్వరారవు, సుబ్బారావు, నాయకులు బాకా సింహాచలం, పాంగి నరసింగరావు, రాంప్రసాద్, మురళీ మోహన్, వినోద్, మండల కార్యదర్శులు మఠం శంకర్, హెచ్చి రామునాయుడు, దశమి తదితరులు పాల్గొన్నారు.

## ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పర్యటన ఏర్పాట్లు పరిశీలన

**పాడేరు,మర్చి12, ప్రభాతవార్త:**



అల్లూరి జిల్లా పాడేరు మండలం ఓనూరు, నందిగరువు గ్రామాల్లో ఈనెల 14 వ తేదీన పర్యటించిన నున్న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను సంయుక్తంగా పాల్గోని పరిశీలించిన పాడేరు ఐటీడీఏ ఇన్చార్జ్ ప్రాజెక్టు అధికారి ఏం. వెంకటేశ్వరావు,పాడేరు డీఎస్పీ అభిషేక్ ,ఇంచార్జి ఆర్డీఓ లోకేశ్వరరావు, ఉప ముఖ్యమంత్రి పర్సనల్ సెక్రెటరీ మధు,పోలీస్ మరియు ఇతర జిల్లా అధికారులు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ పాడేరు నియోజకవర్గంలోని పర్యటించనున్న నేపథ్యంలో, పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లను పాడేరు ఆర్డీఓ మరియు పోలీస్ ఉన్నతాధికారులు గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అక్కడ భద్రతా ఏర్పాట్లు, ఉప ముఖ్యమంత్రి పర్యటించే మార్గాలు, సభా ప్రాంగణం మరియు హెలిప్యాడ్ వద్ద కట్టుదిట్టమైన భద్రత కల్పించాలని పోలీస్ అధికారులతో కలసి ఉండంగా పరిశీలించిన ఇంచార్జ్ ప్రాజెక్టు అధికారి,ఇంచార్జి ఆర్డీఓ సూచించారు. ఈ పర్యటనలో భాగంగా ప్రోటోకాల్ అమలు, పర్యటనలో ఎటువంటి ప్రోటోకాల్ ఉల్లంఘనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలని సమంత అధికారులకు తెలిపారు. మౌలిక సదుపాయాలు సభా ప్రాంగణంలో తాగునీరు, విద్యుత్ సరఫరా మరియు ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక దృష్టి సారించినట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ఆర్డీఓ లోకేశ్వరరావు, మాట్లాడుతూ, "ఉప ముఖ్యమంత్రి పర్యటనను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్నామని ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా అన్ని శాఖల అధికారులతో కలిసి ఏర్పాట్లు పూర్తి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో విశాఖపట్నం సీఈఓ జిల్లా పరిషత్, ఆర్ అండ్ బి, రెవిన్యూ, పంచాయతి రాజ్,మెడికల్ అండ్ హెల్త్,విద్యుత్, పిడి డిఆర్డిఏ, పిడి డ్వామా,పోలీస్ అధికారులు స్థానిక సీఐ, ఎస్ఐ, సిబ్బంది పాల్గొన్నారు.

## ముంచంగిపుట్టు ఏరియా ఆసుపత్రి తనిఖీ చేసిన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఎస్టి కమిషన్ మెంబర్ కిల్లో సాయిరామ్

**ముంచంగిపుట్టు మార్చి 12 (ప్రభాతవార్త):**

అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండల కేంద్రంలో గల ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి ని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఎస్టి కమిషన్ మెంబర్ ..కిల్లో సాయిరామ్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగుల కు సరిగ్గా చికిత్స సక్రమంగా అందుతుందో లేదో అడిగి తెలుసుకొన్నారు,అందుతున్న ఆహార సదుపాయాలు, అడిగి తెలుసుకొన్నారు. వైద్యుల తో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి ఏరియా ఆసుపత్రిలో ఉన్నా ముఖ్యమైన సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో ఉన్నా ప్రధాన మైన ముఖ్యమైన సమస్యలను ఆసుపత్రి వైద్య సిబ్బంది వైద్యులు ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. ఈ విషయంపై స్పందించిన ఆయన సమస్యలను ప్రభుత్వం దృష్టికి అదేవిధంగా అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్యల పరి చర్యలు చేపడతామని ఆయన హామీ ఇచ్చారు.

## జగన్ అబద్ధాలను ప్రజలు నమ్మరు

**- రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్**

**పాడేరు,మార్చి12, ప్రభాతవార్త:**



అసెంబ్లీలో ప్రజా సమస్యలపై చర్చకు రాకుండా దాగుడు మూతల ఆట ఆడిన వైసీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఇప్పుడు సొంత మీడియా ముందు స్క్రిప్ట్ చదివి ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ విమర్శించారు. గవర్నర్ ప్రసంగం వరకే అసెంబ్లీలో ఉండి బయటకు వెళ్లడం ద్వారా ప్రజలను మోసం చేశారని ఆయన అన్నారు. కాగ్ నివేదికలో జగన్ ప్రభుత్వం చేసిన భారీ అప్పులు బయటపడినా వాటిని వక్రీకరించి అబద్ధాలు చెబుతున్నారని చైర్మన్ శ్రావణ్ ఆరోపించారు. గత ప్రభుత్వంతో పోలిస్తే కూటమి ప్రభుత్వం సంక్షేమ పథకాలపై దాదాపు 45 శాతం ఎక్కువ ఖర్చు చేస్తోందన్నారు. జగన్ పాలనలో రాష్ట్ర అప్పులు రూ.9.74 లక్షల కోట్లకు చేరాయని, వేల కోట్ల పెండింగ్ బిల్లులు వదిలి వెళ్లిన ఆయన ఇప్పుడు రాష్ట్ర ఖజానా గురించి మాట్లాడటం సిగ్గుచేటని శ్రావణ్ కుమార్ విమర్శించారు.ఈ సందర్భంగా పాడేరు కేంద్రంలోని తన క్యాంపు కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బాకూరు సర్పంచ్ వెంకటరమణ రాజు, దారేలా సర్పంచ్ పాండు రంగ స్వామి, శోభకోట సర్పంచ్ శశిభూషణ్ నాయుడు, రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శులు సుబ్బారావు, మాజీ క్లస్టర్ ఇంచార్జి నిర్మల, టీడీపీ నాయకులు భూషణరావు, అచ్చిబాబు, కామేష్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## జగన్మోహన్ రెడ్డి మళ్ళీ సీఎం కావడం ఆంధ్రప్రదేశ్‌కు అవసరం

**- వైఎస్ఆర్సిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మీ**

**పాడేరు,మార్చి12, ప్రభాతవార్త:**



ప్రజలను మోసగించి అధికారంలోకి వచ్చిన కూటమి నుంచి ప్రజలకు విముక్తి లభించి సంక్షేమ పాలనను అందించేందుకు జగన్మోహన్ రెడ్డి మళ్ళీ ముఖ్యమంత్రి కావల్సిన అవసరం ఆంధ్రప్రదేశ్ ఉందని పాడేరు మాజీ శాసనసభ్యులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మీ అన్నారు. పాడేరులోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ముందుగా భాగ్యలక్ష్మీ క్యాంపు కార్యాలయంలో ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వైయస్ రాజశేఖర్ రెడ్డి గారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం పార్టీ జిల్లా అధ్యక్షులు, పాడేరు ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వర రాజు ఆధ్వర్యంలో ఆయన క్యాంపు కార్యాలయంలో జరిగిన వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా భాగ్యలక్ష్మి మాట్లాడుతూ ఎన్నో పోరాటాల నడుమ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భవించిందని చెప్పారు. తండ్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆశయ సాధన కోసం ఆయన వేసిన తొలి అడుగుకే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అడ్డంకుల సృష్టించినా వాటన్నిటినీ అధిగమించి మరీ ప్రజల మనసును జగన్మోహన్ రెడ్డి గెలుచుకోగలిగారన్నారు. వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆంధ్రప్రదేశ్ పాలనలో సరికొత్త ఆవిష్కరణలు చేపట్టిందన్నారు. ప్రజల వద్దకు పాలన తీసుకురాగలిగిందన్నారు. పార్టీ నాయకుల కోసం కాకుండా తొలిసారిగా ఆంధ్రప్రదేశ్ లో ప్రజల కోసం పాలన సాగించిన వ్యక్తి జగన్మోహన్ రెడ్డి అన్నారు. జగన్మోహన్ రెడ్డి కి మించి సంక్షేమ పాలన అందిస్తామని బూటకపు హామీలు ఇచ్చి మోసగించే అధికారంలోకి వచ్చిన కూటమి పాలన పట్ల ప్రజలు ఏ విధంగా విసుకు చెందిపోయారో వివరించారు. మళ్లీ ఆంధ్రప్రదేశ్ కు ప్రజల మెచ్చిన సంక్షేమ పాలన అందాలంటే జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆమె పేర్కొన్నారు. మోసపోయిన ప్రజలంతా జగన్మోహన్ రెడ్డి ని సీఎం గా చేసేందుకు సంసిద్ధంగా ఉన్నారని చెప్పారు.

## ఈ నెల14న వైద్యాధికారుల అసోసియేషన్ ఎన్నికలు

**పాడేరు,మార్చి12, ప్రభాతవార్త:**

అల్లూరి సీతారామరాజు జిల్లా పరిధిలోని ఆంధ్ర ప్రదేశ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులఅసోసియేషన్ అల్లూరి జిల్లా కార్యవర్గం (జనరల్ బాడీ) ఏర్పాటుకు సంబంధించి ఎన్నికలు నిర్వహించనున్నామని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డా. డి కృష్ణమూర్తి నాయక్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ ఎన్నికలు ఈ నెల 14వ తేదీ (శనివారం) ననిర్వహించనున్నామన్నారు. జిల్లా అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి, ఖజానాదారు, ఉపాధ్యక్షులు - 3 పదవులు సంయుక్త కార్యదర్శులు - 3 పదవులు సంఘటనా కార్యదర్శి ప్రచార కార్యదర్శి కార్యనిర్వాహక సభ్యులు - 5 పదవులు పైన పేర్కొన్న ఎన్నికల నిర్వహణ నిమిత్తం డా. ఎం. కిరణ్ కుమార్, జిల్లా ప్రోగ్రాం మానిటరింగ్ అధికారి అల్లూరి జిల్లా ఎన్నికల అధికారిగా నియమించేశామన్నా కావున, పాడేరు డివిజన్ పరిధిలోని 35 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు అందరూ ఈ నెల 14 వ తేదీన పాడేరులో జరగనున్న ఎన్నికల ప్రక్రియలో పాల్గొని ఎన్నికలను విజయవంతం చేయాలని డా.నాయక్ కోరారు.ఎన్నికల సమావేశం నిర్వహించు స్థలం మరియు సమయం త్వరలో ఎన్నికల అధికారిచే తెలియజేయనున్నామని ఈ ఎన్నికలు సజావుగా, పారదర్శకంగా నిర్వహించుటకు అన్ని పి.హెచ్.సి ల వైద్యాధికారులు సహకరించాలని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ ద్వార విజ్ఞప్తి చేస్తున్నామన్నారు..

## ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం ఆధ్వర్యంలో ఘనంగా వైసిపి 16వ ఆవిర్భావ దినోత్సవం

**అరకు రూరల్, మార్చి 12, ప్రభాతవార్త:**



వైయస్సార్సీపి 16వ ఆవిర్భావ దినోత్సవం అరకులోయలో గురువారం అరకు ఎమ్మెల్యే రేగం మత్స్య లింగం ఆధ్వర్యం లో ఘనంగా జరిగింది. దీనిలో భాగంగా స్థానిక వైయస్సార్ విగ్రహానికి ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం వైసిపి శ్రేణులతో కలిసి పూలమాలలు వేసి, ఘన నివాళులర్పించారు. అనంతరం కేక్‌కట్ చేశారు. అక్కడ నుండి అరకు ఏరియా ఆసుపత్రి కి చేరుకుని రోగులను పరామర్శించి పాలు, రొట్టెలు, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైసిపి పార్టీ ఆవిర్భవించి 15 ఏళ్ల అయిందన్నారు. దేశ రాజకీయాల్లో వైయస్సార్సీపి మార్పు స్పష్టంగా కనిపించిందని ఎమ్మెల్యే చెప్పారు. విలువలకు విశ్వసనీయత కు వైసిపి అర్థం చెప్పిందన్నారు. వైసిపి అధికారంలో ఉన్నప్పుడు చేసిన మంచి పనులను ప్రజలు గుర్తుంచుకుంటున్నారని ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం అన్నారు. కార్యకర్తలు మరింత కష్టపడి పని చేయాలని పిలుపునిచ్చారు. రాబోయే ఎన్నికలలో పార్టీ విజయానికి గ్రామ స్థాయి నుంచి నియోజకవర్గ స్థాయి వరకు ప్రతి పార్టీ అభిమాని, కార్యకర్త, నాయకుడూ, సైనికుడిలా పని చేయాలని అన్నారు. రాబోయే పంచాయతీ ఎన్నికల్లో గ్రామస్థాయిలో పార్టీకి అఖండ విజయాన్ని చేకూర్చేలా కార్యకర్తలు నడుం బిగించాలని పిలుపునిచ్చారు . తమ అధినాయకుడు వైయస్ జగన్మోహన్ రెడ్డికి ప్రజల అండదండలు పుష్కలంగా ఉన్నాయని పేర్కొన్నారు. కాగా నియోజకవర్గ పార్టీ నాయకుడు కడలి శివ ఆధ్వర్యంలో వైఎస్ఆర్ విగ్రహం వద్ద ప్రజలు, పర్యాటకులకై ఏర్పాటు చేసిన మజ్జిగ, మంచినీటి కేంద్రాన్ని ఎమ్మెల్యే రేగం మత్స్య లింగం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రేగం చాణిక్య, వైసీపీ సీనియర్ నాయకులు పాంగి చిన్నారావు, కమ్మిడి అశోక్, కిల్లో రామన్న, దురియా ఆనంద్, తడబారికి సురేష్, శెట్టి అప్పాలు,

## ఘనంగా వైఎస్ఆర్సిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**- వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన శాసన సభ్యులు అల్లూరి జిల్లా పార్టీ అధ్యక్షులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు**

**పాడేరు,మార్చి12, ప్రభాతవార్త:**





వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ స్థాపించి 15 వసంతాలు పూర్తిచేసుకుని 16.వ వసంతాలకు అడుగుపెట్టిన సందర్భంగా పాడేరు శాసన సభ్యులు వైఎస్ఆర్సిపి అల్లూరి జిల్లా అధ్యక్షులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు ఆధ్వర్యంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి పాడేరు జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరించి పాడేరు పాత బస్టాండ్ వద్ద వైయస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి, నాయకులు తో కలిసి కేక్ కటింగ్ చేసి, సంబరాలు జరుపుకున్నారు, అనంతరం జిల్లా ప్రాంతీయ హాస్పిటల్ లో రోగులకు బ్రెడ్లు పాలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ఉద్దేశించి శాసన సభ్యులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు మాట్లాడుతూ రాజన్న ఆశయ సాధనలో, ప్రతి పక్ష పార్టీలు ఎన్ని ఇబ్బందులు పెట్టిన ఎన్ని అడ్డంకులు ఎదురైనా వెనకడుగు వేయకుండా జగన్మోహన్ రెడ్డి ఎజెండాతో ప్రజలు నమ్మిన పార్టీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అని ఎమ్మెల్యే అన్నారు, గత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ఆశయ సాధనకై జగన్మోహన్ రెడ్డి ఐదేళ్ల పాలనలో రాష్ట్ర ప్రజలకు వైద్యం, విద్య పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకొని అనేక సంక్షేమ పథకాలు రాష్ట్ర అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి పెద్దపీట వేసిన ఘనత జగన్మోహన్ రెడ్డి అని అన్నారు, ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యురాలు ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షురాలు శ్రీమతి కొట్టగుల్లి భాగ్యలక్ష్మి, మండల పార్టీ అధ్యక్షులు సీధరి రాంబాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి సీధరి మంగ్లన్న దొర, జిల్లా అధికార ప్రతినిధి కూడా సురేష్ కుమార్,జిల్లా మహిళా అధ్యక్షురాలు కురుస పార్వతమ్మ, వైస్ ఎంపీపీ కుంతురు కనకాలమ్మ, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు కిల్లో ఊర్వశి రాణి, నియోజకవర్గ ఎస్టీ సెల్ అధ్యక్షులు శరభ సూర్యనారాయణ, గ్రీవెన్స్ సెల్ జిల్లా అధ్యక్షులు గంగరాజు, వాలంటరీ విభాగం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కొమ్ము సురేష్, వాలంటీర్ విభాగం జిల్లా అధ్యక్షుడు కొమ్మ రాంబాబు, మాజీ ఏ ఎం సి చైర్మన్ లకే రామ సత్యవతి, మండల యువజన అధ్యక్షుడు అధ్యక్షులు గుల్లెల లింగమూర్తి, ఎంపీటీసీలు గిడ్డి విజయలక్ష్మి, చిప్పడ మీనా, తుపూరు ఎర్రయ్యమ్మ, సర్పంచులు వనుగు బసవన్న దొర, గొల్లూరి నీలకంఠం, మాజీ సర్పంచ్ పాంగి నాగరాజు, సీనియర్ నాయకులు మోద బాబురావు, ముదిలి సత్యనారాయణ, తుపూరు రంగరాజు, వంతాల నరేష్, పలాసి రామారావు, బెదర బంగా రాజు, వైస్ సర్పంచ్ మినుముల వెంకటరావు, దుద్దు లక్మోజీ, నర్సింగరావు,రాజారావు, వివిధ అనుబంధ విభాగాల నాయకులు సీనియర్ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## భూమి వివాదంపై ఎంఎల్‌సీసీ సమావేశం

**గూడెం కొత్తవీధి, మార్చి12 (ప్రభాతవార్త):**



గూడెం కొత్తవీధి మండలం దేవరపల్లి గ్రామానికి సంబంధించిన భూమి వివాదంపై గురువారం తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ హెచ్. అన్నాజీ రావు ఆధ్వర్యంలో మండల స్థాయి కోఆర్డినేషన్ కమిటీ (ఎంఎల్‌సీసీ) సమావేశం నిర్వహించారు. కిల్లో దానుర్జయ్, కొర్ర భగీరధి, కిల్లో దనేష్ మధ్య ఉన్న భూమి వివాదంపై ఇరుపక్షాల వాదనలు అధికారులు వినిపించారు. సమావేశానికి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సుధాకర్, ఎంపీడీఓ బిహెచ్‌వి రమణబాబు హాజరయ్యారు. గ్రామ సర్పంచ్ బుజ్జిబాబు, మొట్టడం రాజుబాబు తదితర గ్రామ పెద్దలు కూడా పాల్గొన్నారు. చర్చల అనంతరం వివాదాస్పద భూమిపై అధికారిక సర్వే నిర్వహించాలని అధికారులు నిర్ణయించారు. సర్వే నివేదిక ఆధారంగా కేసును వచ్చే వారం మళ్లీ విచారణకు పెట్టనున్నట్లు తెలిపారు. గ్రామ పెద్దలు సమస్యను శాంతియుతంగా పరిష్కరించాలని అధికారులను కోరారు. అధికారులు చట్టపరంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## పెదవలసలో ఘనంగా వైఎస్సార్‌సీపీ ఆవిర్భావ దినోత్సవం

**గూడెం కొత్తవీధి,మార్చి 12 (ప్రభాతవార్త)**



వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ 15వ వసంతాలు పూర్తి చేసుకుని 16వ సంవత్సరంలోకి అడుగుపెట్టిన సందర్భంగా గూడెం కొత్తవీధి మండలం పెదవలస గ్రామ పంచాయతీ పరిధిలో గురువారం వేడుకలు నిర్వహించారు.వై.ఎస్ జగన్ మోహన్ రెడ్డి నాయకత్వంలో పార్టీ ప్రజల కోసం పోరాటం కొనసాగిస్తోందని నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పాడేరు ఎమ్మెల్యే మత్స్యరస విశ్వేశ్వర రాజు ఆదేశాల మేరకు కార్యక్రమాలు చేపట్టారు.పెదవలస గ్రామంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయం వద్ద ఉదయం పార్టీ జెండాను ఆవిష్కరించి కేక్ కట్ చేశారు. కార్యక్రమానికి మండల అధ్యక్షుడు కంకిపాటి గిరిప్రసాద్, పాడేరు నియోజకవర్గ యువజన విభాగ అధ్యక్షుడు లమ్మసింగి రమేష్ ఆధ్వర్యం వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా క్రిస్టియన్ మైనారిటీ విభాగ అధ్యక్షుడు వసుపరి తిమోతి, మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు కంకిపాటి నారాయణ, దేశెట్టి రాంబాబు, కంకిపాటి శ్రీరాములు, రాట కన్నబాబు, కంకిపాటి బాలరాజు, గబులంగి బుజ్జిదొర, కంకిపాటి శరభన్నపడాల్, కంకిపాటి శంకర్‌రావు, వంతల ఆనంద్, గబులంగి బుజ్జిబాబు తదితరులు పాల్గొన్నారు. మహిళలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## లాసేరులో ఉచిత వైద్య శిబిరం

**డుంబ్రిగుడ: మార్చి: 12:( ప్రభాతవార్త):**



మండలం లోని తూటంగి పంచాయతీ లాసేరు గ్రామంలో ఆదివాసీ గిరిజన సంఘం. పీపుల్స్ హెల్త్ సొసైటీ సౌజన్యం ఉచిత మెడికల్ క్యాంప్ నిర్వహించారు. ఆయుష్ ఆయుర్వేద డాక్టర్ ఎం. విజయ భాస్కర్. రోగులకు వైద్య సేవలు అందించారు. ఈ సందర్భంగా గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు. టి.సూర్యనారాయ ణమాట్లాడుతూ సుదూర ప్రాంతం మారుమూల గ్రామాల లో గిరిజనులకుమెరుగైన వైద్య సేవలు అందించాల నే ఉద్దేశంతో ఉచితాంగా మెడికల్ క్యాంప్ నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎం పి హెచ్ సి ఓ సన్యాసిరావు, హెచ్ వి టి. పద్మ. హెచ్ ఓ రోషిణి. హెల్త్ అసిస్టెంట్లు లోవరాజు.సంజీవరావు. స్వామి గిరిజన సంఘం నాయకులు. వి.అచ్యుత రావు. వి.బోనీశ్వరవు. కె.సత్తిబాబు.గోపి. గిరిజనులు తదితరులు పాల్గొన్నారు.

## చోడవరంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**చోడవరం, మార్చి 12, (ప్రభాతవార్త):**



చోడవరంలో గురువారం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 16వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించుకున్నారు. సందర్భంగా కొత్తూరు జంక్షన్ లో వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పార్టీ పతాకాన్ని ఆవిష్కరించి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ పాలనలో చేసిన అభివృద్ధిని కొనియాడారు. కార్యక్రమంలో స్టేట్ సెక్రెటరీ ఏడువాక సత్య రావు, స్టేట్ యువజన విభాగ నాయకుడు పుల్లేటి వెంకటేష్, స్టేట్ ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ వ్యాచలపు ప్రకాష్, స్టేట్ సోషల్ మీడియా సెక్రెటరీ పందిరి శ్రీను, ఎంపీపీ గాడి కౌసులమ్మ, నియోజకవర్గ మహిళ నాయకురాలు బొగ్గు శ్యామల, మాజీ మండల ప్రెసిడెంట్ డివిఆర్, చోడవరం వైఎస్ఆర్సిపి పట్టణ అధ్యక్షులు దేవరపల్లి వెంకట సత్యనారాయణ( సత్య), జిల్లా నాయకులు ఒరుగంటి నెహ్రూ , మాజీ మండల అధ్యక్షుడు బొడ్డేటి సూర్యనారాయణ, మండల నాయకులు మొల్లు సోమునాయుడు, చోడవరం వైశ్య విభాగ అధ్యక్షుడు ఉప్పల బాబు, చోడవరం పట్టణ వైఎస్ఆర్సిపి యువజన నాయకుడు గూనూరు రాజు, చోడవరం లీగల్ సెల్ విభాగ అధ్యక్షుడు బొగ్గు చందు, మండల వైస్ ప్రెసిడెంట్ సిహెచ్ బాబూరావు, ఎస్ పేట వార్డ్ మెంబర్ కోటి, గుమ్మడి శ్రీను, బొంతు రామకృష్ణ, ఆర్మీ సతీష్, కందర్ప శంకర్, ఒరుగంటి గణేష్, వార్డ్ మెంబర్ చిటికెల నాగేష్, సంతోష్, గునూరు రామకృష్ణ, క్రాంతి గోవింద్, మండల చోడవరం పట్టణ ముఖ్య నాయకులు కార్యకర్తలు స్టేట్ నామినేట్ పోస్ట్ నాయకులు జిల్లా నామినేటెడ్ పోస్ట్ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఆహారపు అలవాట్లు ఆరోగ్యంపై అవగాహన సదస్సు

**(ఎస్. రాయవరం మార్చి 12 ప్రభాత వార్త )**



మండల కేంద్రమైన ఎస్ రాయవరం వెలుగు కార్యాలయంలో గురువారం రోజువారి తినే ఆహారంపై అలవాట్లు అలాగే ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమం మండలం మహిళా సమాఖ్య అధ్యక్షులు గ్లోరి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఆకు కూరలు తినవలసిన ఆవశ్యకత వంట చేసే పద్ధతులు. న్యూట్రి గార్డెన్ కిచెన్ గార్డెన్ తినకపోతే వచ్చే నష్టం విత్తన సేకరణ వాడకం పెరటి కోళ్ల మాంసాహారం గూర్చి పరిసరాల శుభ్రత చిరుధాన్యాల ప్రాముఖ్యత మొదలగు అంశాలపై పలు సూచనలు సలహాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం కె. శివ ప్రసాదు.సిసి లు. ఎఫ్ పి ఓ లు. సీసీలు విఓఏ లు.ఆశా కార్య కర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాలు నియంత్రణకు ప్రత్యేక తనిఖీలు

**- పట్టణంలో పలుచోట్ల విస్తృత సోదాలు**

**అనకాపల్లి మార్చి 12 (ప్రభాత వార్త)**



మాదకద్రవ్యాలు నియంత్రణకు పోలీసులు ప్రత్యేక చర్యలు తీసుకుంటూ గురువారం పట్టణంలోని పలు ప్రాంతాల్లో డిఎస్పి ఎం శ్రావణి ఆధ్వర్యంలో పట్టణ పోలీసులు విస్తృతంగా సోదాలు నిర్వహించారు. ఆపరేషన్ వజ్ర ప్రహార్ లో భాగంగా పట్టణ ,రూరల్ , ట్రాఫిక్ సంబంధించి సిఐలు, ఎస్సైలు, ఈగల్ టీం స్పెషల్ పార్టీ 115 సిబ్బందితో ఎస్ డి పి ఓ అనకాపల్లి వారి ఆధ్వర్యంలో స్థానిక ఏఎంసి కాలనీ, చేపల బజార్, విజయరామరాజుపేట తదితర ప్రాంతాల్లో విస్తృతంగా తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా డి.ఎస్.పి శ్రావణి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మాదకద్రవ్యాల నియంత్రణకు చేపట్టిన ప్రత్యేక కార్యక్రమం ఆపరేషన్ వజ్రప్రహార్ లో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా మాదకద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణా సంబంధిత నేరాలను అరికట్టడమే లక్ష్యంగా ఈ ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గృహ సముదాయాలు , పాడుబడిన ఇల్లు, ఇతర ప్రదేశాలలో విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. గతంలో గంజాయి కేసులలో ప్రమేయం ఉన్నటువంటి ముద్దాయిల ఇంటిల్లో పోలీసులు సోదాలు నిర్వహించారు. ఈ కార్డన్ సెర్చ్ ఆపరేషన్‌లో భాగంగా మొత్తం 14 మంది పోలీసు అధికారులు 90 మంది సిబ్బంది పాల్గొని కాలనీ లో ఇల్లులను, వ్యక్తులను తనిఖీచేశారు, వాహనాలను తనిఖీ చేసి రికార్డ్స్ లేని 9 మోటార్ సైకిళ్ళు ను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులు ప్రజలకు మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే ఆరోగ్య, సామాజిక చట్టపరమైన దుష్పరిణామాల గురించి అవగాహన కల్పించారు. గంజాయి ఇతర మాదకద్రవ్యాల వినియోగం యువత భవిష్యత్తును నాశనం చేస్తుందని, కుటుంబ వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతుందని వివరించారు.

## గ్రామీణ ఉపాధి హామీ పథకం పరిరక్షణ యాత్రను విజయవంతం చేయండి

**( ఎస్ రాయవరం మార్చి 12 ప్రభాతవార్త )**



మండలంలోని అడ్డు రోడ్డు గ్రామంలో గురువారం కాంగ్రెస్ సీనియర్ నాయకులు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పరిరక్షణ యాత్ర విజయవంతం చేయాలని ఈనెల 14వ తేదీన ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైయస్ .షర్మిల ఉపాధి హామీ పరిరక్షణ యాత్ర లో భాగంగా పాయకరావుపేట నియోజకవర్గం పాల్గొంటారని నక్కపల్లి మండలం కాగిత గ్రామం వద్ద ఉపాధి హామీ పథకం కూలీలతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహిస్తారని సీనియర్ కాంగ్రెస్ నాయకులు తెలియజేశారు. నియోజకవర్గంలో కార్యకర్తలు అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొని యాత్రను విజయవంతం చేయాలన్నారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కన్వీనర్ మారుతి నారాయణ చక్రవర్తి, జిల్లా కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షుడు గుమ్మెళ్ల గోవిందరావు.జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఎన్ వి ఎస్ సత్యనారాయణ సీనియర్ కాంగ్రెస్ నాయకులు మారుతి. కేఎం శేఖర్ పాల్గొన్నారు.

## అట్టహాసంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 16వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు..

## స్థానిక సంస్థల ఎన్నికలే కీలకం ..కార్యకర్తలకు "వీసం" పిలుపు.!

**(నక్కపల్లి, ప్రభాతవార్త)**





వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 16వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వీసం రామకృష్ణ నాయకత్వంలో గురువారం అట్టహాసంగా స్థానిక పార్టీ కార్యాలయం వద్ద నిర్వహించారు. ముందుగా దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించి అనంతరం పార్టీ జెండాను రామకృష్ణ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ మేరకు పార్టీ 16 వసంతాల కేకును కట్ చేశారు రామకృష్ణ మాట్లాడుతూ ఈ సంవత్సరంలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధిక స్థానాల్లో గెలుపొందాలని అందుకు ప్రతి ఒక్క కార్యకర్త ఇప్పటినుంచే ప్రణాళికల ప్రకారం ముందడుగు వేయాలని రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని కోరారు. అదే ఏ జెండా ప్రకారం పని చేస్తే 2029 ఎన్నికల్లో ఏ ఆశతో ఎదురుచూస్తున్నామో ఆశ ప్రకారం మన అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మళ్ళీ ముఖ్యమంత్రిగా రెండోసారి పీఠంలో కూర్చొని పెట్టడం అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా నియోజకవర్గ మండల పార్టీ నాయకులు జడ్పిటిసి గోసల కాసులమ్మ, మండల పరిషత్ అదనపు ఉపాధ్యక్షులు వెలగా ఈశ్వరరావు లతోపాటు అయినంపూడి మణి రాజు, పొడగట్ల పాపారావు, వీసం రాజు, తల్లా భార్గవ్, గొర్ల గోవిందు, మన బాల తాతారావు, కొప్పిశెట్టి హరిబాబు, కాకర వెంకట్రావు ,కోల్నాటి బుజ్జి, ముద్ద శ్రీను ,గంటా తిరుపతిరావు, పోతంశెట్టి బాబ్జి ,పిక్కి పైడితల్లి, రాజయ్యపేట సూరిబాబు, ఎలమంచిలి చందు, దేవరపు వెంకట సత్తయ్య, అల్లాడ కొండబాబు లతోపాటు పలువురు పార్టీ నాయకులు ఉన్నారు.

## రోడ్డు మధ్యలో దుక్కలు ఆవులు రవాణాకు తీవ్ర అంతరాయం

**(అచ్యుతాపురం మార్చి 12 ప్రభాతవార్త)**



అచ్యుతాపురం మండలం దిబ్బపాలెం గ్రామంలో చెక్కదుక్కలు పేరబెట్టడంతో పాటు ఆవులు రోడ్డు మధ్యలో గడ్డి వేసి ఉంచడం వలన రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతుంది, చెట్లు నరికి వాటి దుంగలను రోడ్డుకి అంచున కాకుండా నేరుగా రహదారి మధ్య భాగంలో పోగు చేసి ఉంచారు దీంతో ద్విచక్ర వాహనాలు ఆటోలు మరియు ఇతర వాహనాలు వెళ్లడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు, రోడ్డు చిన్నగా ఉండడంతోపాటు చెక్కదుక్కలు పెద్ద మొత్తంలో పేరబెట్టడం వలన వాహనదారులు జాగ్రత్తగా వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది, దీనికి తోడు రోడ్డుపై గడ్డి వేసి ఆవులను కట్టి ఉంచారు, దీనివలన మరింత క్లిష్టంగా రవాణా సాగుతుంది, చిన్నపిల్లలు వృద్ధులు మరియు పాదచారులు రోడ్డుపై నడవడానికి భయపడుతున్నారు, ఈ పరిస్థితి వల్ల ప్రమాదాలు జరిగే అవకాశాలు కూడా ఉన్నాయి, ముఖ్యంగా రాత్రి సమయంలో వెలుతురు తక్కువగా ఉండటంతో చెక్క దుక్కలు కనిపించక వాహనాలు ప్రమాదాలు గురయ్యే అవకాశం ఉంది, ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని గ్రామస్తులు సంబంధిత అధికారులును కోరుతున్నారు. తద్వారా రవాణా సౌకర్యం మెరుగుపడుతుందని వారు తెలిపారు, అధికారులు స్పందించి త్వరితగతిన చర్యలు తీసుకుంటే గ్రామ ప్రజలకు వాహనదారులకు ఉపశమనం లభిస్తుందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## ఇంటి పన్నులు ఈ నెల 15 కి శతశాతం వసూలు చేయాలి

**ఎస్ రాయవరం మార్చి 12 ప్రభాత వార్త**



మండలంలో ఇంటి పన్నులు వసూలు ప్రక్రియపై భాగంగా గురువారం డిప్యూటీ ఎంపిడిఓ బంగారు సత్యనారాయణ ఆధ్వర్యంలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ఎస్ రాయవరం. రామయ్య పట్నం.తిమ్మాపురం. ధర్మవరం ఎస్. రాయవరం గ్రామ పంచాయతీలలో జరుగుతున్న ఇంటి పన్నులు వసూలు ప్రక్రియలో పాల్గొన్న డిప్యూటీ ఎంపిడిఓ శత శాతం ఇంటి పన్నులు సకాలంలో వసూలు చేయాలని ఆయన పేర్కొన్నారు. ఇంటి పన్నులు ఎక్కవ పెండింగ్ ఉన్న పెద గుమ్ము లూరు.తిమ్మాపురం.. ఎస్. రాయవరం. వాకపాడు.. పెద ఉప్పలం.గుడివాడ గ్రామ పంచాయతీలలో సంబంధిత పంచాయతీ కార్యదర్శిలు ప్రత్యేక దృష్టి సారించాలని అయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శులు శ్రీనివాసరావు. ప్రసాదు. సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా వైసిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకల

**అనకాపల్లి మార్చి 12 :(ప్రభాత వార్త)**



వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 15 వసంతాలు పూర్తి చేసుకొని 16వ వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి పార్టీ అధినేత.వై.యస్. జగన్మోహన్ రెడ్డి ఆదేశాలు మేరకు అనకాపల్లి జిల్లా పార్టీ కార్యాలయంలో అనకాపల్లి నియోజకవర్గం సమన్వయకర్త .మలసాల భరత్ కుమార్ ఆధ్వర్యంలో ఆవిర్భావ దినోత్సవం వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. ముందుగా డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి కి విగ్రహానికి పూలమాల వేసి అనంతరం కేక్ కటింగ్ చేసి, పార్టీ జెండాను ఆవిష్కరించారు. ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి, రీజనల్ కోఆర్డినేటర్,చోడవరం నియోజకవర్గం సమన్వయక ర్త.గుడివాడ అమర్నాథ్ ,పార్టీ జిల్లా అధ్యక్షులు బొడ్డేడ ప్రసాద్, మాజీ శాసనసభ్యులు అదీప్ రాజ్, అనకాపల్లి పార్లమెంట్ నియోజకవర్గ పరిశీలకులు శోభ హైమావతి, మాజీ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ బి వి సత్యవతి, వైసిపి రాష్ట్ర కార్యదర్శి దంతులూరి దిలీప్ కుమార్. జిల్లా ప్రధాన కార్యదర్శి రుత్తుల యర్రపాత్రుడు, జిల్లా మహిళా విభాగ అధ్యక్షురాలు లోచన సుజాత, పార్టీ రాష్ట్ర కార్యదర్శి గండి రవికుమార్ పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో ఏడు నియోజకవర్గాల మండలం పార్టీ అధ్యక్షులు,కార్పొరేటర్లు, ఎంపీపీలు, జెడ్పీటీసీలు, వివిధ గ్రామాల సర్పంచులు,ఎంపీటీసీలు,వివిధ హోదాలో ఉన్న అనుబంధ విభాగాల అధ్యక్షులు,మహిళ విభాగ అధ్యక్షులు,పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మస్థైర్యంతో పరీక్షలు రాయండి:

## డి.ఈ.వో. అప్పారావునాయుడు

**(నక్కపల్లి రూరల్, ప్రభాతవార్త)**



విద్యార్థులందరూ ఆత్మస్థైర్యంతో చదివిన అంశాలను అర్థమయ్యేలా పరీక్షలు వ్రాయాలని జిల్లా విద్యాశాఖ అధికారి జి. అప్పారావు నాయుడు తెలిపారు. గురువారం దేవవరం ఉన్నత పాఠశాలను ఆయన ఆకస్మికంగా సందర్శించారు. వంద రోజుల ప్రణాళిక అమలవుతున్న తీరు పరిశీలించారు వారు చెప్పిన సమాధానాలతో ఆయన సంతృప్తి చెందారు. రైజింగ్ స్టార్స్ తో ఆయన ప్రత్యక్షంగా మాట్లాడి వారికి ధైర్యాన్ని అందజేశారు. చదివిన అంశాలను స్పష్టంగా అర్థమయ్యేలా రాస్తే మంచి మార్కులు సాధించడానికి అవకాశం ఉందన్నారు పరీక్షలు పూర్తయ్యే వరకు టీవీలు బంద్ చేయాలని, ఎవరూ కూడా సెల్ ఫోన్లు జోలికి పోవద్దని, ఆయన అన్నారు. పరీక్షల పూర్తయ్యే వరకు జంక్ ఫుడ్స్ కి దూరంగా ఉండాలని ఆహార నియమాలను పాటించాలని, ఆయన అన్నారు. ప్రిపరేటరీ పరీక్షలు గ్రాండ్ టెస్ట్ పరీక్షలలో వచ్చిన మార్కులను ఆయన పరిశీలించారు విద్యార్థుల యొక్క ప్రగతిని చూసి ఆయన అభినందించారు. ఈయన వెంట హై స్కూల్ హెచ్ఎం వేమగిరి నూకరాజు ఉపాధ్యాయులు ప్రభావతి, లచ్చ బాబు, నాగా చారి తదితరులు ఉన్నారు.

## ఘనంగా వైయస్సార్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**(ఎస్.రాయవరం మార్చి 12 (ప్రభాత వార్త)**



మండలంలో పెట్టి గొల్లపల్లి గ్రామంలో గురువారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 16వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్య క్రమంలో పాయకరావుపేట నియోజకవర్గ సమన్వయ కర్త మాజీ ఎమ్మెల్యే కంబాల జోగులు పాల్గొ న్నారు. వైయస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాల వేసి పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మధు వర్మ. మాజీజెడ్పీటీసీలెంద్ర. సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ సర్వేక్షన్ లో మొదటి ర్యాంకు సాధించాలి

**అనకాపల్లి మార్చ్ 12 (ప్రభాత వార్త)**



అనకాపల్లి జోన్ లో ఉన్న 80, 81 వార్డులలో స్వచ్ఛ్ సర్వేక్షన్ 2025 2026 లో జి వి యం సి దేశం లో మొదటి రాంక్ సాధించే లక్ష్యంగా పని చేయాలని జీవీఎంసీ జోనల్ కమిషనర్ అన్నారు. గురువారం ఆయన పబ్లిక్ హెల్త్ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జోనల్ కమిషనర్ మాట్లాడుతూ మొదటి రాంక్ సాధించుటకు తీసుకోవలసిన చర్యలు వివరించారు. ఈ సమావేశం లో ప్రతి గృహంలో ప్రజలు ప్రతి రోజు చెత్తను తడి చెత్త, పొడి చెత్త, హానికర చెత్త, ఈ చెత్త గా వెరూ చేసి మా సిబ్బందికి అందించాలని కోరారు. అంతే కాకుండా పరిసరాల పరిశుభ్రతగా ఉంచుకోవాలని కోరారు. ఈ సమావేశంలో అనకాపల్లి జోన్ అసిస్టెంట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ డీ లక్ష్మి తులసి, డిప్యూటీ ఎగజిక్కుటివే ఇంజనీర్ వేణు గోపాల, ఏపీ డి సంతోష్‌కుమార్, సానిటరీ సూపెర్వైజర్ రవి, ఇన్స్పెక్టర్ లు పాల్గొన్నారు.

## సంక్షేమం పేరు చెబితే జగనే గుర్తొస్తారు

**- వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో జడ్పీ చైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్ర**

**ముంచంగిపుట్టు మార్చి 12 (ప్రభాతవార్త):**



సంక్షేమం పేరు చెబితే వైయస్ జగన్మోహన్ రెడ్డి గారే ప్రతి ఒక్కరికీ గుర్తొస్తారని ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్తు చైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్ర అన్నారు. పేదల పక్షాన నిలిచి పాలనలో సరికొత్త విప్లవాన్ని తీసుకొచ్చి సరికొత్త వ్యవస్థలను నిర్మించి సంక్షేమాన్ని అందించిన జగన్మోహన్ రెడ్డి చరిత్రలో నిలిచిపోయారన్నారు. ఆయన ప్రవేశ పెట్టిన పథకాలను పేరు మార్చు చేసి అమలు చేయాలే తప్ప రద్దు చేసే దమ్ము ఎవరికైనా ఉందా? అని ప్రశ్నించారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 16వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ముంచంగిపుట్టు మండల కేంద్రంలో ముంచంగి పుట్టు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షులు పాంగి పద్మారావు ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ముందుగా వైఎస్సార్ కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి, మండల నాయకులతో కలసి కేక్ కట్ చేసి వైఎస్ఆర్సిపి కుటుంబ సభ్యులకు తినిపించి ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సుభద్ర మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను రద్దు చేసే ధైర్యం భవిష్యత్తులో ఏ నాయకుడు చేయలేన్నారు. అందుకే ఆయన అమ్మ ఒడి పథకాన్ని తీసుకొస్తే దానికి చంద్రబాబు తల్లికి వందనం పేరు పెట్టారని రైతు భరోసా తెస్తే అన్నదాత సుఖీభవ అన్నారని ఇలా ప్రతి పథకం జగన్మోహన్ రెడ్డి తీసుకొచ్చిందే తప్ప చంద్రబాబు నాయుడు పేరు చెబితే ఒక్క పథకం కూడా గుర్తుకురాదన్నారు. ప్రతి సచివాలయం కేంద్రానికి అనుబంధంగా హెల్త్ సెంటర్ ని ఏర్పాటు చేసింది జగన్మోహన్ రెడ్డి అన్నారు. తన లాంటి ఓ సాదాసీదా ఆదివాసి మహిళను కూడా అత్యున్నత స్థానంలో నిలిపిన నాయకుడు జగన్మోహన్ రెడ్డి అన్నారు. బాధితురాలు వచ్చి ఫిర్యాదు చేస్తే తనపైనే రివర్స్ కంప్లైంట్ చేయించి వేధిస్తున్నారే తప్ప అన్యాయం జరిగిన వారికి న్యాయం చేయడంలో ప్రభుత్వం పూర్తిగా పక్షపాత ధోరణి వహిస్తుందన్నారు. లడ్డూ పేరుతో కులాలు, మతాల మధ్య చిచ్చు పెట్టొద్దని మానవత్వం వైపు నిలబడాలని ఆమె కోరారు. బడుగు బలహీన వర్గాల వారి ఆవేదన ఆంధ్రప్రదేశ్ లో అరణ్య రోధన గా మార్చేశారన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పాంగి పద్మారావు, వైయస్సార్సీపి సీనియర్ నాయకులు వైసిపి యువజన విభాగం జిల్లా నేత జెవివిఎన్ మూర్తి, వైసిపి జే సి ఎస్ జిల్లా కోఆర్డినేటర్ అరబీరు జగబంధు,ఎంపీపీ సీతమ్మ, వైస్ ఎంపీపీ భాగ్యవతి, ఎంపీటీసీలు, సర్పంచులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, పాల్గొన్నారు.

## లే దీక్షా శిబిరాన్ని సందర్శించిన జిల్లా చైర్పర్సన్ జల్లిపల్లి సుభద్ర

**పాడేరు,మార్చి12, ప్రభాతవార్త:**



పాడేరు ఐటిడిఎ కార్యాలయం ఎదుటచేపడుతున్న 4వ రోజు దీక్ష శిబిరాన్నీ ఉమ్మడి జిల్లా పరిషత్ జెడ్పీ చైర్ పర్సన్ సుభద్ర గురువారం సందర్శించి దీక్షలకు చైర్పర్సన్ సుభద్ర మద్దతు తెలియజేశారు. జరిగిన అన్యాయం గురించి తెలుసుకుని నేరుగా చింతపల్లి పోలీస్ స్టేషన్ సిఐ కి ఫోన్ చేసి చేసి మాట్లాడారు. అక్కడ సమస్యను వివరించకుండా ..అడిగిన దానికి సమాధానం చెప్పకుండా దాటవేడినట్టు దీక్ష చేపడుతున్న బాధితులు పేర్కొంటున్నారు. మీకు అన్యాయం చేయడానికి చూస్తున్నారని మీకు న్యాయం చేయడానికి అధికారులతో మాట్లాడతానని ధర్మంగా ఉండాలని జిల్లా చైర్పర్సన్ సుభద్ర హామీ ఇచ్చినట్టు బాధితులు పేర్కొన్నారు.

## గల్లంతయిన గిరిజనుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

**- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జీసీసీ చైర్మన్ మాజీ మంత్రి కిడారి శ్రవణ్ కుమార్**

**ముంచంగిపుట్టు మార్చి 12 (ప్రభాతవార్త):**



అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలం సుజనకోట పంచాయతీ కుమ్మరి పుట్టు గ్రామస్తుడు,వంతల గోపినాథ్ (72) రెండు రోజుల క్రితం, మత్స్యగెడ్డలో స్నానానికి వెళ్లి ప్రమాదవసత్తు కాలుజారి మత్స్యగెడ్డలో గల్లంతయ్యాడు, ఈ విషయం పార్టీ నాయకులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జీసీసీ చైర్మన్ మాజీ మంత్రి కిడారి శ్రవణ్ కుమార్ కు తెలుపగ స్పందించి మృతుని కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని ఎటువంటి సమస్య వచ్చిన తమ దృష్టికి తీసుకురావాలని, భరోసా కల్పించి, ఆర్థిక సహాయం 5,000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సహాయాన్ని టీడీపీ మండల అధ్యక్షురాలు కిల్లో సన్యాసమ్మ పార్టీ నాయకులు కలిసి గురువారం బాధిత కుటుంబ సభ్యులకు అందించారు. ఈ కార్యక్రమం లో కిల్లో సన్యాసమ్మ సంధ్య, స్థానిక సర్పంచ్, సర్పంచుల ఫోరం అధ్యక్షులు వెంగడ రమేష్,మండల కార్యదర్శి కొంతేరి జాగ్రత్రాయ్, మాజీ అరకు పార్లమెంట్ ఆర్గనైజేషన్ సెక్రటరీ పాంగి శాస్త్రి బాబు, మాజీ మండల అధ్యక్షులు కిల్లో బలరాం, అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్ నిలకంఠం పాత్రో, వనబసింగి పంచాయతీ సర్పంచ్ వి. లక్ష్మణ్, జనసేన మండల కార్యదర్శి గొల్లోరి సతీష్,మండల టిఎన్ టి యు కార్యదర్శి గొల్లోరి రఘునాధ్,,క్లస్టర్ ఇంచార్జులు మజ్జి చిన్ని, బి రామారావు, మండల సోషల్ మీడియా కన్వీనర్ చెట్టి నవీన్ కుమార్,వార్డుమెంబర్ బలరాం,యూనిట్ ఇంచార్జ్ కొండసీమ సింహాచలం, టిడిపి మండల ఆర్గనైజేషన్ సెక్రటరీ మండి ప్రభాకర్, టిఎన్ టి యు అధ్యక్షులు పాంగి హరీష్,సమరెడ్డి రాజు తదితరులు పాల్గొన్నారు.

## సిఎం చంద్రబాబు చేతుల మీదుగా అరకు కౌని ప్రారంభం

**అమరావతి, పాడేరు, మార్చి12, ప్రభాతవార్త:**



రాష్ట్రంలో సాంప్రదాయ చిరుధాన్యాల ఆహారాన్ని ప్రధాన జీవనస్రవంతిలోకి తీసుకువస్తూ, గిరిజన వంటకాల విశిష్టతను చాటిచెప్పే దిశగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ఎన్. చంద్రబాబు నాయుడు అమరావతిలో జరిగిన కలెక్టర్ల సదస్సు లో 'అరకు కౌని' పేరుతో రాష్ట్రపు మొట్టమొదటి గిరిజన చిరుధాన్యాల మెనూను అధికారికంగా ప్రారంభించారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలోని ఆదివాసీ తెగల నుండి సేకరించిన ప్రామాణికమైన వంటకాలతో ఈ మెనూను రూపొందించారు. కొర్ర పాయసం, రాగి చపాతీ, సామల పులిహోర, కాంట్ల అంబలి, జొన్న వడ మరియు కందుల కూర వంటి వంటకాలు అరకు ప్రాంతపు అటవీ మరియు వ్యవసాయ అనుబంధ ఆహార సంస్కృతిని ప్రతిబింబిస్తాయి. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. గిరిజన ప్రాంతాల అభివృద్ధి, ప్రాంతీయ సమానత్వం పట్ల తమ ప్రభుత్వం అంకితభావంతో ఉందని పునరుద్ఘాటించారు. "మైదాన ప్రాంతాలతో సమానంగా ఏజెన్సీ ప్రాంతాలను అభివృద్ధి చేయడమే మా లక్ష్యం. మన గిరిజన సోదరుల జీవితాల్లో వెలుగులు నింపాలి," అని ఆయన పేర్కొన్నారు. స్వదేశీ ఆహార వ్యవస్థలను గౌరవిస్తూ, పౌష్టికాహారాన్ని ప్రోత్సహించడంలో 'అరకు కౌని' కీలక పాత్ర పోషిస్తుందని ఆయన వివరించారు. గిరిజన అంగన్‌వాడీ కార్యకర్తలు, తిరుపతిలోని ఇండియన్ క్యులిన్ ఇన్స్టిట్యూట్ మరియు పర్యాటక శాఖ సహకారంతో అల్లూరి సీతారామరాజు జిల్లా యంత్రాంగం ఈ కార్యక్రమాన్ని చేపట్టింది. గిరిజన సంక్షేమ మరియు స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యా రాణి మాట్లాడుతూ.. గిరిజన మహిళల జీవనోపాధిని మెరుగుపరిచేందుకు 'ట్రైబల్ క్యులిన్ టూరిజం'ను ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. 'అరకు కౌని' ప్రధానాంశాలు: .. గిరిజన పర్యాటక ప్రోత్సాహం: తిలీళి జిల్లాలోని 13 గిరిజన తెగల వంట పద్ధతులు, స్థానిక దినుసులను గుర్తించి 'ఎత్నిక్ ఎక్స్‌పీరియెన్షియల్ టూరిజం'లో భాగంగా దీనిని ప్రవేశపెట్టారు. .. సేంద్రియ సాగు: ఈ వంటకాల్లో ఉపయోగించే అన్ని దినుసులు రసాయన ఎరువులు, పురుగుమందులు లేని సహజ సిద్ధమైన వాతావరణంలో పండించినవి. .. శాస్త్రీయ డాక్యుమెంటేషన్: ఇండియన్ క్యులిన్ ఇన్స్టిట్యూట్ సహకారంతో ఈ వంటకాల పోషక విలువలు, క్యాలరీ సూచీలు మరియు ఆరోగ్య ప్రయోజనాలను పర్యాటక శాఖ డాక్యుమెంట్ చేసింది. .. అరకు చలి ఉత్సవం 2026: ఈ ఉత్సవంలో భాగంగా గిరిజన మహిళలు, వంట నిపుణులు రూపొందించిన "సూపర్ ఫుడ్" వంటకాలు పర్యాటకులను విశేషంగా ఆకర్షించాయి. .. వైవిధ్యం: 'అరకు కౌని' పళ్ళెంలో 7 రకాల చిరుధాన్యాలు, 7 రకాల పప్పు దినుసులు మరియు 5 రకాల స్థానిక తృణధాన్యాలు ఉంటాయి. వీటినీ ద్వారా ధృవీకరించబడిన రైతుల నుండి సేకరిస్తారు. .. హరిత రెస్టారెంట్లలో లభ్యత: రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలోని అన్ని హరిత రెస్టారెంట్లలో 'అరకు కౌని'ని అందుబాటులోకి తీసుకువస్తారు. .. 6వ కలెక్టర్ల సదస్సు: ఆరోగ్యకరమైన జీవనశైలిని మరియు పర్యాటకాన్ని ప్రోత్సహించే లక్ష్యంతో ముఖ్యమంత్రి ఈ ప్రత్యేక కౌంటర్‌ను ప్రారంభించారు. భవిష్యత్ ప్రణాళిక: రాష్ట్రవ్యాప్తంగా ఉన్న స్టార్ హోటళ్లు, ఇతర ప్రముఖ హోటళ్లలోని చెఫ్‌లకు ఇండియన్ క్యులిన్ ఇన్స్టిట్యూట్ ద్వారా ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నారు. తద్వారా గిరిజన చిరుధాన్యాల ఆహారాన్ని 'ప్రీమియం క్యులిన్ ఎక్స్‌పీరియెన్స్'గా మార్చాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ వినూత్న కార్యక్రమం గిరిజన విజ్ఞానాన్ని గౌరవించడమే కాకుండా, ప్రజారోగ్యం, స్థిరమైన జీవనోపాధి మరియు చిరుధాన్యాల ఆధారిత పర్యాటక రంగంలో ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే అగ్రగామిగా నిలపనుంది.

# ఘనంగా వైఎస్ఆర్ సీపీ ఆవిర్భావ దినోత్సవం



మెరకముడిదాం, మార్చి 12, ప్రభాతవార్త

మండలంలో మెరకముడిదాం బస్టాండ్ ఆవరణలో పార్టీ అధ్యక్షులు కోట్ల విశ్వేశ్వరరావు ఆధ్వర్యంలో వైయస్సార్సీపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2011 మార్చి 12న పార్టీ ఆవిర్భవించడం జరిగిందని, 15 సంవత్సరములు పూర్తి చేసుకొని 16వ వసంతంలోనికి అడుగుపెడుతున్న సందర్భంగా ఈ వేడుకలు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. పాలకపక్షం మరియు ప్రతిపక్షంలో ఉన్న ఎప్పుడూ ప్రజల పక్షానే ఉంటూ, ప్రజలకు చేదోడు వాదోడుగా ఉంటున్నామని అన్నారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న కాలం లో అభివృద్ధి సంక్షేమానికి పెద్ద పీట వేయడం జరిగిందన్నారు. గత రెండేళ్ల చంద్రబాబు పాలనలో వైఎస్ఆర్సిపి కార్యకర్తల పైన దాడులు, అక్రమ కేసులు బనాయించడం తప్ప పాలన అటకెక్కించారని అన్నారు. అనంతరం బస్టాండ్ ఆవరణలో ఉన్న వైఎస్ ఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం నాయకులు, కార్యకర్తలతో జండా ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష ప్రతినిధి తాడ్డి వేణుగోపాలరావు, మాజీ డిసిఎంఎస్ చైర్మన్ సిరివూరి రమణ రాజు, వైస్ ఎంపీపీ తలచట్ల హరిబాబు ,బూర్లె నరేష్ కుమార్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కొచ్చర్లపాటి శివరామకృష్ణ ప్రసాద్ (రాము )కర్రోతు నాగేశ్వరరావు, పల్లి కృష్ణమూర్తి నాయుడు, గరుగుబిల్లి ఎంపీటీసీ చందక చిరంజీవి నాయుడు స్వాములింగాపురం ఎంపీటీసీ సీతారామరాజు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి రేగిడి లక్ష్మణరావు, సర్పంచులు అట్టాడ దేవా, సారికి తమ్మి నాయుడు, బెహరా రామలింగేశ్వర రావు( రమేష్), కొమ్ము శంకర్రావు, మండల సత్యనారాయణ,లెంక భాస్కరరావు,లెంక త్రినాథ, గెద్ద అప్పలనాయుడు రేగిడి రామకృష్ణ, బోనెల గోపి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో ఆరోగ్య సమస్యలు గుర్తించడంలో ఆశలే కీలకం

## - వైద్యాధికారి డాక్టర్ ఎన్.ఎం.కె. తిరుమలప్రసాద్ - గ్రామాల్లో ఆరోగ్య సమస్యలను సత్వరమే గుర్తించాలి వ్యాధులు ప్రబలితే సమాచారం అందించాలి... డాక్టర్ తిరుమల ప్రసాద్

గరుగుబిల్లి, మార్చి 12, ప్రభాతవార్త



క్షేత్ర స్థాయిలో ప్రజల ఆరోగ్య సమస్యలు సత్వరమే గుర్తించడంలో ఆశ కార్యకర్తలే కీలకమని మండల కేంద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఎన్ఎంకె తిరుమలప్రసాద్ అన్నారు. మండల కేంద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం ఆశడే సమావేశంలో పాల్గొన్న డాక్టర్ తిరుమలప్రసాద్ మాట్లాడారు. ఈ సందర్భంగా ఆరోగ్య కార్యక్రమాలపై సమీక్ష చేసిన అనంతరం ఆశ కార్యకర్తలకు పలు సూచనలు, సలహాలను అందజేశారు. గ్రామాల్లో ఆరోగ్య సమస్యలను సత్వరమే గుర్తించి సమాచారమును చేర వేయడంలో ఆశ కార్యకర్తలు కీలకంగా వ్యవహరించాలన్నారు. అక్కడ గుర్తించిన ఆరోగ్య సమస్యలకు అనుగుణంగా ఆపరిధిలో ఉన్న క్షేత్రస్థాయి సిబ్బంది వెంటనే తగు కార్యాచరణ చేపట్టాలన్నారు. తద్వారా వ్యాధులు ప్రబలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవచ్చన్నారు. ముఖ్యంగా గర్భిణీలు,బాలింతలు, నవజాత శిశువులు, దీర్ఘకాలిక రోగులపై ప్రత్యేక శ్రద్ధ చూపించాలని, హైరిస్క్ ఆరోగ్య సమస్యలు గుర్తించిన వెంటనే ఉన్నత స్థాయి సిబ్బం దికి తెలియజేసి వారి ఆరోగ్య పర్య వేక్షణ కొనసాగించాలన్నారు. రక్త హీనత నివారణపై ఎక్కువ దృష్టి పెట్టాలన్నారు. గ్రామాల్లో ఎప్పటి కప్పుడు ఆరోగ్య సర్వేలు చేపట్టి వ్యాదులు ప్రబలకుండా చూడాల న్నారు. ఆశడే సమావేశం అనంతరం డాక్టర్ ఎన్ఎం కె. తిరుమలప్రసాద్ ఆధ్వర్యంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిసరాలను ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బందితోపాటు ఆశ వర్కర్లు పరిశుభ్రం చేశారు. ప్రస్తుత వేసవికాలంలో వడదెబ్బకు గురికాకుండా ఉండేలా వైద్య సిబ్బంది ప్రజలకు అవసరమైన సూచనలు సలహాలను అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది ఎన్.జగదీశ్వరి, చింతాడ ఉదయకుమారి, వైద్య సిబ్బంది, అంగన్వాడి కార్యకర్తలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# "వైస్సార్సీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు"- మండల అధ్యక్షులు చొక్కాపు లక్షమన రావు

రామభద్రపురం,మార్చి 12, ప్రభాతవార్త

రామభద్రపురం మండలం పార్టీ కార్యాలయం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 16వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో చొక్కాపు లక్ష్మణరావు ఎంపిపి అప్పికొండ సరస్వతి ,జడ్పీటీసీ, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల యువజన అధ్యక్షులు పత్తిగుల్ల ఎకనాథ్, నాయకులు కార్యకర్తలు అభిమానులు వేడుకలో పాల్గొన్నారు.

# వైకాపా పాలనలోనే రాష్ట్రం స్వర్ణయుగం

## వైఎస్సార్ సీపీ ఆవిర్భావ సభలో బెల్లాన, పేడాడ,కొయ్యాన, బొత్స స్పష్టీకరణ



గరివిడి మార్చి,12 ప్రభాత వార్త

వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలన లో రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండే వారని,రాష్ట్రం స్వర్ణ యుగం లా ఉండేదని వైకాపా నాయకులు స్పష్టం చేశారు. విద్య, వైద్యం, వ్యవసాయం తదితర అన్ని రంగాల్లో ను రాష్ట్రం అగ్రగామిగా నిలిచిందని మాజీ ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, విశాఖపట్నం జిల్లా వైకాపా మహిళా విభాగం అధ్యక్షురాలు, చీపురుపల్లి నియోజకవర్గ వైకాపా పరిశీలకులు పేడాడ రమణ కుమారి, వైకాపా రాష్ట్ర మహిళా విభాగపు కార్యదర్శి కొయ్యాన శ్రీవాణి,వైకాపా యువ నేత డాక్టర్ బొత్స అనూష అన్నారు. గరివిడి లో వైఎస్సార్ సీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. గరివిడి లో గల వైఎస్ రాజ శేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ప్రధాన రహదారి పై ర్యాలీ గా వచ్చిన నాయకులు, కార్యకర్తలు జై జగన్ అంటూ నినాదాలు చేశారు. అనంతరం శాసనమండలి విపక్ష నేత బొత్స సత్యనారాయణ క్యాంపు కార్యాలయ ప్రాంగణంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి పాలన లో జరిగిన అభివృద్ధి సంక్షేమం అంశాలను వివరించారు. 17 మెడికల్ కళాశాల లు ఏర్పాటు, హోర్బర్ లు ఏర్పాటు, జెట్టీలు నెల కొల్పడం ,కిడ్నీ ఆసుపత్రి ఏర్పాటు తోపాటు ఫీజు రీ యింబర్స్ మెంట్ వంటి అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలు నెలకొల్పి రాష్ట్ర ప్రజల మన్ననలను పొందిన ఏకైక పార్టీ వైకాపా అన్నారు. రెండేళ్ళ కూటమి పాలనపై ప్రజల్లో వ్యతిరేకత వ్యక్తమవుతోందన్నారు.చంద్రబాబు నాయుడు హామీలు గాలికి వదిలేసి,రాజ్యసభ ద్వారా కేంద్రానికి వెళ్ళేపనిలో ఉన్నారన్నారు. కూటమి పాలన పై ప్రజల్లో రెండేళ్లకే తిరుగుబాటు మొదలైందన్నారు. తిరుమల పరువు తీసిన బి ఆర్ నాయుడు ని చంద్రబాబు ఇంకా పదవి లో కొనసాగించడం దారుణమన్నారు. మతాలుకులాలు ప్రస్తావన తో కూటమి నాయకులు రాజకీయాలు చేయడం హేయమైన చర్యగా వారు అభివర్ణించారు. రాష్ట్రంలో జరుగుతున్న దారుణాలను పట్టించుకోని హోంమంత్రి వంగలపూడి ఆటపాటలతో ముందుకు సాగుతున్నారని వారు ఎద్దేవాచేశారు.క్షేత్ర స్థాయిలో పార్టీ బలోపేతం చేసేందుకు కార్యకర్తలు నడుం బిగించాలని వారు కోరారు. కార్యకర్త లకు పెద్ద పీట జగనన్న వేస్తారని బెల్లాన,పేడాడ, కొయ్యాన, అనూష అన్నారు విశాఖపట్నం లో మంత్రి గా బొత్స సత్యనారాయణ, చీపురుపల్లి లో ఎమ్మెల్యేగా బొత్స అనూష ను గెలిపించుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని పేడాడ రమణ కుమారి కార్యకర్తలు హర్షధ్వానాలు మధ్య పేర్కొన్నారు. సమావేశం ఆద్యంతం జగన్మోహన్ రెడ్డి, బొత్స సత్యనారాయణ లకు కార్యకర్తలు జేజే లు పలికారు. వైకాపా కి సానుకూల నినాదాలు తోసమావేశం మార్మోగింది. తొలుత కేకు కట్ చేసిఆనందాన్ని పంచుకున్నారు. సమావేశంలో గరివిడి, చీపురుపల్లి, గుర్ల మండ లాల వైకాపా నాయకులు మీసాల విశ్వేశ్వర రావు, ఇప్పిలి అనంత్ ,వలిరెడ్డి శ్రీనివాసులు నాయుడు, మీసాల వరహాల నాయుడు, శీర అప్పలనాయుడు, ఎం వి ఎస్ ఎన్ రాజు,కొనిసి కృష్ణం నాయుడు,పొట్నూరు సన్యాసి నాయుడు,పి.కుమార్, వలిరెడ్డి లక్ష్మణరావు, బెల్లాన వంశీకృష్ణ,బూడి శ్రీరాములు, కరిమజ్జి శ్రీను ప్రభృతులు పాల్గొని ప్రసంగించారు. పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# పక్కా గృహాల నిర్మాణాలను పూర్తిచేసేలా చూడండి

## ప్రత్యేక అధికారి లక్ష్మీనారాయణ



వేపాడ ,మార్చి 12, ప్రభాతవార్త

గ్రామాల్లో లబ్ధిదారులు పక్కా గృహాల నిర్మాణాలను వీలైనంత త్వరలో పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని సచివాలయ సిబ్బందిని మండల ప్రత్యేక అధికారి లక్ష్మీ నారాయణ ఆదేశించారు.గురువారం ఆయన వేపాడ సచివాలయాన్ని సందర్శించి సిబ్బంది హాజరు, రికార్డులను పరిశీలించి తగు సూచనలు సలహాలు అందించారు. సర్వేలన్నీ సకాలంలో పూర్తి చేయాలని, సిబ్బంది ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీనువాసురావు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# గ్యాస్ సిలిండర్లకు కొరత లేదు : తహసీల్దార్ శ్రీకాంత్

నెల్లిమర్ల మార్చి 12 ప్రభాతవార్త



నగర పంచాయతీలో యున్న శ్రీ గాయత్రి హెచ్పి గ్యాస్ ఏజెన్సీ ను తహసీల్దార్ కె. శ్రీకాంత్ గురువారం సందర్శించి, ఆకస్మిక తనిఖీ చేపట్టారు. అలాగే గ్యాస్ గోడౌన్ను కూడా తనిఖీ చేశారు. అయనతో పాటు సివిల్ సప్లయిస్ డిప్యూటీ తహసీల్దార్ శంకర రావు, వీర్వో పాల్గొన్నారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ శ్రీ గాయత్రి గ్యాస్ ఏజెన్సీ పరిధిలో సరిపడా నిల్వలు యున్నందున ఈ ఏజెన్సీ పరిధిలో సర్వీస్ పొందుచున్న గ్యాస్ వినియోగదారులు ఆందోళన చెందవల్సిన అవసరం లేదని, బుకింగ్ ప్రకారం గ్యాస్ డెలివరీ జరుగు తుందని , ప్రస్తుత పరిస్థితులు దృష్ట్యా గృహ అవసరములు, సంక్షేమ హాస్టల్స్, ఆసుపత్రులు ప్రాధాన్యత పిదప వ్యాపార అవసరములకు గ్యాస్ డెలివరీ జరుగు తుందని తహసీల్దార్ శ్రీకాంత్ స్పష్టం చేశారు.

# హెచ్‌పివి వ్యాక్సిన్ ద్వారా క్యాన్సర్ నుండి విముక్తి



బలిజిపేట మార్చి 12 ప్రభాతవార్త

హెచ్‌పి వి వ్యాక్సిన్ తీసుకోవడం వలన మహిళలలో వచ్చే గర్భాశయ ముఖద్వారా క్యాన్సర్ నుండి విముక్తి పొందవచ్చని గళావిల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని రేవతి తెలిపారు. స్థానిక ఆరోగ్య కేంద్రం లో గురువారం 14 ఏళ్ళు దాటి 15 సంవత్సరాలు లోపు వయసు కలిగిన బాలికలకు హెచ్‌పివి వ్యాక్సిన్ వేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు అత్యధిక శాతం గర్భాశయ ముఖద్వారా క్యాన్సర్ కు గురవుతున్నారని ఆమె తెలిపారు. ఈ వ్యాధి నుండి విముక్తి పొందేందుకు కేంద్ర ప్రభుత్వం ఉచితంగా టీకాలను అందజేస్తుంద న్నారు. ఈ టీకా వేసుకోవడం వలన ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ ఉండవని అర్హత కలిగిన బాలికలు తప్పక టీకా వేసుకోవాలన్నారు. క్షేత్రస్థాయిలో ఆరోగ్య సిబ్బంది అర్హత కలిగిన బాలికలను గుర్తించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి పంపించడం జరుగుతుందన్నారు. వ్యాక్సిన్ కోసం వచ్చిన బాలికలతో కుటుంబ సభ్యులు రావాలన్నారు. వారి అంగీకారంతో వ్యాక్సిన్ వేయడం జరుగుతుందని వ్యాక్సిన్ తీసుకున్న తర్వాత గంటకాలం ఆరోగ్య కేంద్రంలో వారిని అబ్జర్వేషన్‌లో ఉంచడం జరుగుతుం దన్నారు. విడతల వారీగా అర్హత కలిగిన అందరికీ వ్యాక్సిన్ వేయడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ రిషి కుమార్, ఈవో నరసింహులు, హెచ్ ఎస్ వెంకటరమణ, హెచ్‌వి చిన్నతల్లి, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# వైకాపా పాలనలో రాష్ట్రం అభివృద్ధి జరిగింది

దత్తిరాజేరు మార్చి 12 ప్రభాతవార్త



వైకాపా పాలనలోనే రాష్ట్రం సంక్షేమశీ అభివృద్ధి జరిగిందని ప్రతి పేదవాడుకీ సంక్షేమ ఫలాలు అందించిన నాయకుడు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అని ఎంపీపీ సింహాద్రి అప్పల నాయుడు అన్నారు గురువారం రాజుల రామచంద్ర పురం గ్రామంలో దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద పార్టీ అధ్యక్షుడు రాపాక కృష్ణార్జున ఆధ్వర్యంలో వైకాపా నాయకులు 16వ వైఎస్ఆర్సిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు జోహార్ వైయస్సార్ జై జగన్ అంటూ నినాదాలు చేశారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైకాపా పాలనలో జగన్మోహన్ రెడ్డి రాష్ట్రాన్ని అభివృద్ధి చేసి కులమతాలు తేడా లేకుండా అన్ని వర్గాల వారికి సంక్షేమ పథకాలు అందించారని మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేశారని దేశంలో సంక్షేమ పథకాలలో నెంబర్ వన్ రాష్ట్రంగా తయారు చేశారని ఏ ముఖ్యమంత్రి తీసుకురాని పథకాలు జగన్మోహన్ రెడ్డి పాలనలో తీసుకువచ్చారని పాలక పక్షం మరియు ప్రతిపక్షంలో ఉన్న ఎప్పుడూ ప్రజల పక్షాన ఉంటూ ప్రజలకు చేదోడువాదడిగా ఉంటున్నారని గత రెండేళ్లు చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రాన్ని అప్పులు రాష్ట్రంగా తయారు చేశారని ఎన్నికల్లో ఇచ్చిన హామీని ఒకటి నెరవేర్చలేదని ప్రజలు కూటమి ప్రభుత్వానికి చీ కొడుతున్నారని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యురాలు రౌతు రాజేశ్వరి వైసిపి నాయకులు మహదేవ్ ఫణీంద్ర మండల శ్రీను సర్పంచులు ఎంపీటీసీలు నాయకులు కార్యకర్తలు వానలు అభిమానులు పాల్గొన్నారు.

# మొండెంఖల్ లో కార్డన్ అండ్ సర్చ్ ఆపరేషన్



కురుపాం, మార్చి12 ప్రభాతవార్త

కురుపాం మండలం మొండెంఖల్లులో ఆపరేషన్ "వజ్రప్రహార్"లో భాగంగా "కార్డన్ అండ్ సర్చ్"ని ఎల్విన్ పేట సర్కిల్ ఇన్స్పెక్టర్ బి.హరి ఆధ్వర్యంలో నిర్వహించారు. గురువారం మొండెంఖల్లు గ్రామంలో ఉన్నా ఎస్సీ వీధి, చర్చి వీధిలలో ఈ కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్రంలో మాదకద్రవ్యాల నియంత్రణకు చేపట్టిన ప్రత్యేక కార్యక్రమం "ఆపరేషన్ వజ్రప్రహార్ అని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా మాదకద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణా, సంబంధిత నేరాలను అరికట్టడమే లక్ష్యంగా ఈ ప్రత్యేక తనిఖీలు చేపట్టమన్నారు.ఈ కార్డన్ అండ్ సర్చ్ ఆపరేషన్ను సంబంధిత ఎల్విన్‌పేట సర్కిల్ పోలీసు లు ముఖ్యంగా మాదకద్రవ్యాల వినియోగం జరుగుతున్నట్లు అనుమానం ఉన్న ప్రాంతాలు, అద్దె ఇళ్లు, విద్యార్థుల హాస్టళ్లు, ఖాళీ భవనాలు, బస్ స్టాండ్లు, ఇతర అనుమానాస్పద ప్రదేశాలలో సోదాలు నిర్వహించారు. ఈ ఆపరేషన్‌లో మొత్తం 320 మంది వ్యక్తులను 62 వాహనాలను తనిఖీ చేశారు. వాటిలో సరైన పత్రాలు లేని 07 వాహనాలను గుర్తించి సీజ్ చేశారు.రౌడీ షీటర్లు, సస్పెక్ట్ షీట్లు ఉన్న వ్యక్తులను స్పాట్ కు పిలిపించి కౌన్సెలింగ్ నిర్వహించి సత్ప్రవర్తనతో మెలగాలని సూచించారు. అలాగే పోలీసు అధికారులు ప్రజలకు మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే ఆరోగ్య, సామాజిక చట్టపరమైన దుష్పరిణామాల గురించి అవగాహన కల్పించారు. గంజాయి,ఇతర మాదకద్రవ్యాల వినియోగం యువత భవిష్యత్తును నాశనం చేస్తుందని,కుటుంబశీ పై తీవ్ర ప్రభావం చూపుతుందని వివరించారు.ప్రజలు తమ పరిసర ప్రాంతాల్లో గంజాయి లేదా ఇతర మాదకద్రవ్యాలకు సంబంధించిన సమాచారం ఉంటే వెంటనే ఏపీ ఈగలు టోల్ ఫ్రీ నెంబర్ 1972 కు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు. సమాచారం ఇచ్చే వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని హామీ ఇచ్చారు.అదేవిధంగా ఈ కార్యక్రమంలో భాగంగా పోలీసు అధికారులు, సిబ్బంది ప్రజలతో కలిసి "ఆపరేషన్ వజ్రప్రహార్ ప్రతిజ్ఞ" నిర్వహించి మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాడాలని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ బి హరి తో పాటు నీలకంతాపురం ఎల్విన్ పేట కురుపాం ఎస్సైలు నీలకంఠ రావు, షణ్ముఖరావు ,పి నారాయణ రావు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# విడతల వారీగా హెచ్‌పివి వ్యాక్సిన్

మక్కువ మార్చి 12 ప్రభాతవార్త:



మక్కువ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో హెచ్ పి వి వ్యాక్సిన్ ప్రారంభోత్సవం వైద్యాధికారులు చేపట్టారు. ప్రతి 14 సంవత్సరాల నుండి మరియు 15 సంవత్సరాలు లోపు గల బాలికలకు గర్భాశయ ముఖ క్యాన్సర్ నుంచి ముందు జాగ్రత్తగా రక్షణ కోసం ఈ వ్యాక్సిన్ ఎంతగానో ఉపయోగపడుతుంది అని వైద్యాధికారులు ఎల్ శివాజీ నాయుడు, సాయి తేజ్ లు అన్నారు. విడతల వారీగా ప్రతి బాలికకు వ్యాక్సిన్లు వేస్తామని తెలిపారు.ప్రతి బాలిక ప్రభుత్వం కనిపించిన ఈ అవకాశాన్ని సద్వినియోగంచేసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సరోజినీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

# బస్సు, లారీ ఢీకొని ఒక మహిళ మృతి, 14 మందికి గాయాలు



రామభద్రపురం, మార్చి 12 ప్రభాతవార్త

రామభద్రపురం మండలం మేజర్ పంచాయతీ, పొట్ట రామ పెట్రోల్ బంక్ వద్ద లారీ, ఆర్టీసీ బస్సు ఎదురుదురు గుద్దు కోవడంతో 14 మందికి గాయాలు, ఒక మహిళా మృతి చెందింది నిన్న11-3-2026 జరిగిన బస్సు లారీ ఢీ కొన్న ఘటనలో పోలీస్ వారు అందించిన వివరాలు ప్రకారం బొబ్బిలి నుండి సాలూరు వెళ్తున్న ఆర్టీసీ బస్సును లారీ ఢీకొనగా క్షతగాత్రులను బాడంగి హాస్పిటల్ నుండి విజయనగరం తరలించిరి అక్కడ మెరుగైన సేవలు అందుకుంటుండగా అజ్జాడా గౌరమ్మ వైఫ్ ఆఫ్ అప్పలస్వామి (64) బార్లీ గ్రామం బలిజిపేట మండలం ఈమె సాలూరులో ఒక పెదకర్మ కార్యానికి వెళు తుండగా ఈ ఘటన జరిగింది ఈమెకు ముగ్గురు ఆడపిల్లలు కలరు గౌరమ్మ తెల్లవారు జామున 3:30మృతి చెందినట్లు పోలీస్ వారు తెలియచేసారు సంఘటన స్థలంలో రూరల్ సిఐ ఎస్. శ్రీనివాస్ రావు, ఎస్ ఐ వెల మల ప్రసాద్‌రావు అతి భాద్యత త్తి ట్రాఫిక్ నియంత్రించి అంతరాయము తొలిగించిరి, చనిపోయిన గౌరమ్మను భర్త కుటుంబనకు అప్పగించిరి కేసు నమోదు ఎస్ఐ వెలమల ప్రసాద్‌రావు చేసి ధర్యాప్తు చేస్తున్నారు.

# ఘనంగా బంగారమ్మ తల్లి పూజలు- భారీ అన్న సమారాధన

పాచిపెంట మార్చి 12 ప్రభాతవార్త.



మండల కేంద్రమైన పాచిపెంట ఆర్టీసీ కాంప్లెక్స్ ఆవరణలో వెలసిన బంగారమ్మ తల్లి ఆలయంలో పూజలు గురువారం ఉదయం ఘనంగా నిర్వహించారు. ప్రతి ఏడాది మార్చి నెలలో ఉగాది దగ్గరలో ప్రతి సంవత్సరం బంగారం తల్లి పండుగను నిర్వాహకులు నిర్వహించడం ఆనవాయితీగా, ఈ ఏడాది కూడా ఆలయ కమిటీ నిర్వాహకులు బంగారమ్మ తల్లి పూజలు నిర్వహించి భారీ అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్న సమారాధన కార్యక్రమానికి భక్తులు వచ్చి బంగారమ్మ తల్లి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. అన్న ప్రసాద కార్యక్రమానికి వచ్చిన భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఆలయ కమిటీ నిర్వాహకులు అన్ని ఏర్పాటు చేశారు. అన్నదాన కార్యక్రమానికి వచ్చిన భక్తులు సంతోషం వ్యక్తం చేశారు.

# లిడైట్ కళాశాలలో ముగిసిన టీచ్ టూల్ శిక్షణ కార్యక్రమం

నెల్లిమర్ల మార్చి 12 ప్రభాతవార్త

ఇక్కడి వేణుగోపాలపురం ప్రభుత్వ డైట్ కళాశాలలో ఫిబ్రవరి 28 నుంచి గురువారం వరకు గత 13 రోజులు పాటు రెండు దశల్లో జరిగిన టీచ్ టూల్ శిక్షణ కార్యక్రమం ముగిసింది. ఈ కార్యక్రమంలో డైట్ కళాశాల ఇన్చార్జ్ ప్రిన్సిపాల్ దత్తి అప్పలనాయుడు మాట్లాడుతూ ఎస్సిఇఆర్ టి డైరెక్టర్ ఆదేశాల మేరకు డైట్ అధ్యాపకులు పాఠశాలల సందర్శన సమయంలో పరిశీలించాల్సిన అంశాల గురించి శిక్షణ ఉద్దేశ్యం అన్నారు. టీచ్ టూల్ రిసోర్స్ పర్సన్స్ రమేష్ బాబు, పద్మజ మాట్లాడుతూ తరగతి గది పరిసరాలు, సమదృష్టితో బోధన విధానం, విద్యార్థుల సానుకూల ప్రవర్తన, అవగాహన, విశ్లేషణాత్మక ఆలోచన, సహచర విద్యార్థుల పరస్పర నైపుణ్య మార్పిడి, అంశాల వారి ప్రతిస్పందన దృష్టిలో ఉంచుకుని ప్రధానంగా పాఠశాలల సందర్శన సమయంలో పరిశీలించాలని ఐ ఎఫ్ ప్యానల్ లో ఉదాహరణ సహిత వీడియోలతో శిక్షణలో వివరించారు. ఈ శిక్షణలో డైట్ ఫ్యాకల్టీ అందరూ పాల్గొని లోతుగా అధ్యయనం చేసినందుకు , అందరూ ఉత్తీర్ణులైనందుకు అభినందించారు. కార్యక్రమంలో స్టాఫ్ సెక్రటరీ వాక చిన్నశీనాయుడు. ఫ్యాకల్టీ ప్రతినిధులు రమేష్ , మురళి, సూరిబాబు, శ్రీనివాసరావు ,అన్నారావు. అప్పారావు. లక్ష్మణరావు, సత్యారావు,, రజిత , సౌమ్య, సూర్యకళ ,శర్మ ,సోమయాజులు, శశి భూషణ్, గోపాలకృష్ణ, ఉమా మహేష్ పాల్గొన్నారు.

విజయనగరం పార్వతీపురం మన్యం వార్త 25

# వైసీపీ పాలనలో అభివృద్ధి సంక్షేమానికి పెద్దపీట : టౌన్ ప్రెసిడెంట్



సాలూరు ఫిబ్రవరి 12 ప్రభాతవార్త

మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు అలాగే అభివృద్ధి కార్యక్రమాలు ఆయన పాలనలో అందించారని వైసీపీ టౌన్ ప్రెసిడెంట్ అప్పలనాయుడు స్పష్టం చేశారు.గురువారం ఆయన ఆధ్వర్యంలో వైయస్ కాంగ్రెస్ పార్టీ 16వ ఆవిర్భావ దినోత్సవం పార్టీ శ్రేణులు వైభవంగా నిర్వహించారు. ముందుగా అక్కడ ఉన్న దివంగత వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూల దండలు వేసి అంజలి ఘటించారు. అనంతరం కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టి ఆనందం వ్యక్తం చేసారు.అనంతరం అప్పల నాయుడు మాట్లాడుతు అభివృద్ధి సంక్షేవారికి పెద్దపీట వేసిన వైఎస్ జగన్‌ను ముఖ్యమంత్రిగా చూడాలని ప్రజలు కోరుకుంటున్నారని క్లారిటీ ఇచ్చారు.పార్టీ లీడర్స్ గిరి రఘు, పిరిడి రామకృష్ణ, రమణ, మండల నాయకులు దండి.శ్రీను,ప్రమీల,చిన్న,సాంబ తదితరులు పాల్గొన్నారు.

# హెచ్‌పివి వ్యాక్సిన్ విద్యార్థిలు వినియోగించుకోవాలి

దత్తిరాజేరు మార్చి 12 ప్రభాతవార్త



గర్భాశయ క్యాన్సర్ నుండి విముక్తి పొందాలంటే హెచ్ పి వి వ్యాక్సిన్ వేసుకోవాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యులు డాక్టర్ రఘు తెలిపారు స్థానిక ఆరోగ్య కేంద్రంలో గురువారం 14 ఏళ్లు దాటి 15 సంవత్సరాలలోపు వయసు కలిగిన బాలికలకు హెచ్పీవీ వ్యాక్సిన్ వేయడం జరిగిందన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు అత్యధికంగా గర్భాశయ ముఖద్వారా క్యాన్సర్ కు గురవుతున్నారని శ్రీ వ్యాధి నుండి విముక్తి పొందేందుకు కేంద్ర ప్రభుత్వం టీకాను ఉచితంగా అందజేస్తుందన్నారు ఈ టీకా వేసుకోవడం వల్ల ఎలాంటి సైడ్ ఎఫెక్ట్ ఉండదని అర్హత కలిగిన బాలికలు అందరూ తప్పక టీకా వేసుకోవాలన్నారు క్షేత్రస్థాయిలో ఆరోగ్య సిబ్బంది అర్హత కలిగిన బాలికలను గుర్తించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి పంపించాలన్నారు వ్యాక్సిన్ కోసం వచ్చిన బాలికలతో కుటుంబ సభ్యులు రావాలన్నారు వారి అంగీకారంతో వ్యాక్సిన్ వేయడం జరుగుతుందని వ్యాక్సిన్ తీసుకున్న తర్వాత గంటకాలం ఆరోగ్య కేంద్ర అబ్జర్వేషన్‌లో ఉంచడం జరుగుతుంది అన్నారు విడతల వారీగా అర్హత కలిగిన వారందరికీ వ్యాక్సిన్ వేయడం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# గ్యాస్ వినియోగదారులకు ఆందోళన వద్దు : జాయింట్ కలెక్టర్ సి.యశ్వంత్



పార్వతీపురం, మార్చి 12, ప్రభాతవార్త

జిల్లాలోని గ్యాస్ వినియోగదారులు ఎటువంటి ఆందోళనకు గురికావద్దని, జిల్లాలో గ్యాస్ కొరత లేదని జిల్లా జాయింట్ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి అన్నారు. గురువారం ఆయన జిల్లాలోని పలు గ్యాస్ ఏజెన్సీలను ఆకస్మికంగా తనిఖీ చేసి, నిల్వలు మరియు పంపిణీ తీరును పరిశీలించారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని గ్యాస్ ఏజెన్సీలను జేసీ, సబ్ కలెక్టర్లు, తహశీల్దార్లు గ్యాస్ నిల్వలు, పంపిణీ తీరును పరిశీలించినట్లు చెప్పారు. జిల్లాలో వంట గ్యాస్ సరఫరా సాధారణంగానే ఉందని, ప్రజలు ఎటువంటి ఆందోళనకు గురికావద్దని అన్నారు. గ్యాస్ నిల్వలు సమృద్ధిగా ఉన్నాయని, జిల్లాలోని 15 గ్యాస్ ఏజెన్సీల ద్వారా సుమారు 1.20 లక్షల మంది వినియోగదారు లకు గ్యాస్ అందు తోందని వివరించారు. ప్రస్తుతం గోడౌన్లలో 9,000 పైచిలుకు సిలిండర్ల నిల్వలు ఉన్నాయని, విశాఖపట్నం లోని బాట్లింగ్ ప్లాంట్ల నుండి ప్రతిరోజూ జిల్లాకు గ్యాస్ సిలిండర్లు సరఫరా అవుతున్నాయి అని అన్నారు. రోజువారీగా 3 నుండి 4 వేల బుకింగ్లు సజావుగా జరుగుతున్నాయని, అయితే యుద్ధ వాతావరణం వలన గ్యాస్ కొరత ఉండవచ్చనే అపోహతో దాదాపు 80 శాతం బుకింగ్స్ పెరిగినట్లు గమనించామని అన్నారు. గ్యాస్ కొరత ఏర్పడుతుందనే అసత్య ప్రచారాలను నమ్మవద్దని, వినియోగదారుల అవసరాలకు తగిన విధంగా ఎల్పీజీ గ్యాస్ నిల్వలు ఉన్నట్లు చెప్పారు. గ్యాస్ దొరకదనే అపనమ్మకంతో ఖంగారు పడి సిలిండర్ ఖాళీ కాకుండానే ముందస్తుగా బుక్ చేస్తున్నారని, ఖాళీ సిలిండర్ ఇస్తేనే కొత్తది సరఫరా చేయడం జరుగుతుందని జేసీ తేల్చి చెప్పారు. గ్యాస్ సరఫరాలో ఫిర్యాదుల కొరకు జిల్లా పౌర సరఫరాల కార్యాలయంలో కంట్రోల్ రూమ్ నంబర్ 70130 60665కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని అన్నారు. ప్రజలు వదంతులను నమ్మి ఆందోళన చెందవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ ఆకస్మిక పర్యటనలో జిల్లా సరఫరాల అధికారి బి.అశోక్ కుమార్, గ్యాస్ ఏజెన్సీల డిస్ట్రిబ్యూటర్లు, పౌర సరఫరాల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వంట గ్యాస్ కు కొరత లేదు

## వినియోగదారులు ఆందోళన చెందవద్దు: తహసిల్దార్ రవి

పాచిపెంట ఫిబ్రవరి 12 ప్రభాత వార్త



ఇటీవల సోషల్ మీడియాలో వంట గ్యాస్ పై వస్తున్న వార్తలు నుఎవరు నమ్మవద్దని గ్యాస్ ఏజెన్సీల వద్ద గోడౌన్‌లో వంట గ్యాస్ పూర్తిస్థాయిలో నిల్వలు ఉన్నాయని తహల్దార్ డిరవి తెలిపారు. మండల కేంద్రమైన పాచిపెంట తహసిల్దార్ కార్యాలయంలో గురువారం సాయంత్రం విలేకరులు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇరాన్ లో జరుగుతున్న యుద్ధం వలన ఎల్పిజి గ్యాస్ కొరత ఉంటుందని సోషల్ మీడియాలో వస్తున్న వార్తలు అపోహాలు నమ్మ వద్దని ఆయన అన్నారు. మండల కేంద్రమైన పాచిపెంటలో ఇండియన్ ఎల్పిజి వంట గ్యాస్ గోడౌన్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. మండలంలో వినియోగదారులందరికి వంట గ్యాస్ ను ఆన్లైన్లో బుక్ చేసిన వారందరికీ అందుబాటులో వంట గ్యాస్ ఉందని ఎవరు ఆందోళన చెందవద్దని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై డిటి హేమలత సివిల్ సప్లై గోడౌన్ డిటి చంద్రశేఖర్ పాల్గొన్నారు.

# కార్మికుల ఆరోగ్యరీత్య పాటించవలసిన రూల్స్ : లేబర్ ఆఫ్ఫీసర్



సాలూరు ఫిబ్రవరి 12 ప్రభాతవార్త

జిల్లా కలెక్టర్ అలాగే మేజిస్ట్రేట్ వారి ఆదేశాల మేరకు ఎండల తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో బహిరంగ ప్రదేశాలలో పనిచేసే కార్మికుల ఆరోగ్యం ఇంకా భద్రతను కాపాడుటకు జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలని సహాయ కార్మిక అధికారి గంట సంతోష్ కమార్ (లేబర్ ఆఫీసర్) స్పష్టం చేసారు.గురువారం ఆయన విలేకరుల కు తెలియజేసిన వివరాల ప్రకారం బహిరంగ ప్రదేశాల్లో పనులు చేస్తున్న కార్మికులు ఎండ తీవ్రత ఉండడంతో పని సమయాన్ని మార్చడానికి చర్యలు తీసుకున్నా మన్నారు.అలాగే నిర్మాణ స్థలాల్లో పనిచేసే వర్కర్స్ కు ఎమర్జెన్సీ ఐస్ ప్యాక్స్ ఇంకా హీట్ ఇల్నెస్ నివారణ సామగ్రి అందుబాటులో ఉంచాలని తెలిపారు. అంతే కాకుండా పని ప్రదేశంలో కార్మికులకు నీడ షెల్టర్లు,చల్లని త్రాగునీరు,ఓఆర్ఎస్ ప్యాకెట్లు అలాగే అవసరమైన అత్యవసర మందులు అందుబాటులో ఉంచేటట్లు తగిన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.ఈ విధమైన సూచనలను ఖచ్చితంగా అమలు చేసి కార్మికుల ఆరోగ్యం,భద్రతను పరిరక్షించ గలరని లేబర్ ఆఫీసర్ క్లారిటీ ఇచ్చారు.

# ప్రజల పక్షాన వైసిపి వైసిపి కార్మిక విభాగం నాయకుడు లక్ష్మణరావు

నెల్లిమర్ల, మార్చి12, ప్రభాతవార్త



వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రజల పక్షాన అండగా నిలుస్తుందని ఆ పార్టీ కార్మిక విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి ధవళ లక్ష్మణరావు అన్నారు. వైసిపి పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం వైఎస్ఆర్సిపి కార్మిక విభాగం ఆధ్వర్యంలో కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మణరావు మాట్లాడుతూ కార్మిక వర్గం ప్రయోజనాల పరిరక్షణ కోసం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కట్టుబడి పనిచేస్తుందని పేర్కొన్నారు. కార్మికుల సంక్షేమం, హక్కుల పరిరక్షణ కోసం మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నాయకత్వం రాష్ట్రానికి ఎంతో అవసరమని అన్నారు.ప్రస్తుత కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న లేబర్ కోడ్ విధానాలు కార్మికులకు గుదిబండగా మారాయని విమర్శించారు. గత రెండేళ్ల కూటమి పాలనలో ఆంధ్రప్రదేశ్ ప్రజలకు అప్పులు మాత్రమే మిగిలాయని, అభివృద్ధి కనిపించడం లేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో నెల్లిమర్ల నియోజకవర్గ లీగల్ సెల్ అధ్యక్షులు నడిపేన సత్యనారాయణ, వైఎస్ఆర్సిపి నాయకులు గుడివాడ గణపతి, నడుపూరు వెంకటరమణ, సూరి నాయుడు, రెడ్డి రాంబాబు, పి. ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా పరీక్షలు రాసి మంచి ఫలితాలు సాధించాలి
### ఎస్ ఎస్ ఆర్ చారిటబుల్ ట్రస్టు అధినేత డాక్టర్ సూర శ్రీనివాసరావు



ఎచ్చెర్ల, మార్చి 12 ప్రభాతవార్త

ఈ నెల 15 నుంచి పరీక్షలకు హాజరు కానున్న పదోతరగతి విద్యార్థులు ఎటువంటి ఒత్తిడికి గురికాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాసి మంచి ఫలితాలు సాధించాలని ఎస్ ఎస్ ఆర్ చారిటబుల్ ట్రస్టు అధినేత డాక్టర్ సూర శ్రీనివాసరావు ఆకాంక్షించారు. ఎచ్చెర్ల నియోజకవర్గంలోని ఎచ్చెర్ల, లావేరు, రణస్థలం మండలాల్లోని పలు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు పరీక్ష సామగ్రిని గురువారం పంపిణీ చేశారు. ఏడాది పాటు చదివిన అంశాలే కాబట్టి అన్ని ప్రతిరోజూ అన్ని సబ్జెక్టులకు సంబంధించిన పాఠాలను చదువుకుంటూ వెళ్లటం ఉత్తమమని చెప్పారు. పిల్లలు ఎవ్వరూ ఒత్తిడికి గురికావొద్దని ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తే మంచి మార్కులతో విజయం సాధించటం సులభమవుతుందని పేర్కొన్నారు. ప్రతీ ఏడాది సుమారు 10వేల మంది విద్యార్థులకు పరీక్షల అట్టలు, పెన్నులు, కంపర్స్ బాక్స్ వంటివి అందజేయడం జరుగుతోందన్నారు. అందులో భాగంగానే ఈ ఏడాది కూడా గురువారం నుంచి పంపిణీ ప్రారంభించామని తెలిపారు. 1000 మందికి పైగా విద్యార్థులకు పరీక్ష సామాగ్రి అందజేశామని తెలిపారు. విద్యార్థులు పట్టుదలతో పరీక్ష రాసి తాము చదువుకున్న పాఠశాలకు, తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని సూర శ్రీనివాసరావు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. పరీక్ష సామగ్రి అందజేసిన డాక్టర్ సూర శ్రీనివాసరావుకు విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.

## వైఎస్ఆర్ పార్టీ కార్యాలయంలో 16వ వైఎస్ఆర్ పార్టీ ఆవిర్భావ వేడుకలు

రాజాం, మార్చి 12 ప్రభాతవార్త



రాజాం నియోజకవర్గంలో వైయస్సార్ పార్టీ కార్యాలయంలో 16వ ఆవిర్భావ వేడుకలు నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తలే రాజేష్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. అలాగే ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విజయనగరం జడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావుతో పాటు మాజీ ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్ హాజరయ్యారు. ముందుగా వైయస్సార్ పార్టీ కార్యాలయ ఆవరణలో వైయస్సార్ పార్టీ పతాకాన్ని ఎగర వేశారు. అనంతరం వైయస్సార్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా విజయనగరం జిల్లా జెడ్పీ చైర్‌పర్సన్ మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) మాట్లాడుతూ వైఎస్ఆర్ మరణం తర్వాత ఏర్పడిన ప్రత్యేక పరిస్థితుల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భవించిందని తెలిపారు. వైఎస్ఆర్ ఆశయాలు కొనసాగించాలన్న ఆకాంక్షతో పేద,బడుగు,బలహీన వర్గాలకు మేలు చేయాలన్న సంకల్పంతో వైసీపీ అడుగులు వేసిందని తెలిపారు. 3648 కిలోమీటర్ల సుదీర్ఘ పాద యాత్ర చేసి జనంతో మమేకమై వారి కష్టాలు తెలుసుకున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారం లోకి రాగానే ఐదేళ్లలో ప్రజారంజక పాలన అందించారని తెలిపారు. ఈ రోజు ప్రతిపక్షంలో ఉన్నా కూటమి నాయకులు ప్రజలకు ఇచ్చిన హామీల అమలు కోసం పోరాడుతున్నామని స్పష్టం చేశారు. ఉమ్మడి విజయనగరం జిల్లా వంటి ప్రాంతంలో ప్రజాప్రతినిధుల అవినీతి పెరిగిపోయిందన్నారు. ఎవరి ఆస్తులు ఎప్పుడు లాక్కుంటారోనన్న భయం ప్రజల్లో ఉందన్నారు. అధికార పార్టీ చేస్తున్న అరాచకాలు, దౌర్జన్యాలపై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పోరాటం చేస్తుందని తెలిపారు. నాయకులు, కార్యకర్తలు ఎవరూ భయపడొద్దని, సోషల్ మీడియా కార్యకర్తలు భయపడవలసిన పని లేదని, వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలో ముందుకెళ్దామన్నారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ పార్టీ నాయకులు, పాలవలస శ్రీనివాసరావు, జడ్పీటీసీలు, ఎంపీపీ, ఎంపీటీసీలు, సర్పంచులు, అభిమానులు పాల్గొన్నారు.

## అభ్యాస ప్రగతిని నిరంతరం పరిశీలిస్తూ రికార్డులు నిర్వహించాలి
### ఐటిడిఏ ఉప విద్యాశాఖ అధికారి నారాయుడు వెల్లడి



సీతంపేట, మార్చి 12 ప్రభాతవార్త

సవర గొయిది జిపిఎస్ టి.డబ్ల్యూ పాఠశాలలో రెండో తరగతి విద్యార్థులు తరగతి స్థాయికి తక్కువగా ఉన్నందున ప్రత్యేక తరగతులు నిర్వహించి ప్రాథమిక పఠన లేఖన నైపుణ్యాలు పెంపొందించాలని ఐటిడిఏ ఉప విద్యాశాఖ అధికారి పాలక నారాయుడు స్పష్టం చేశారు. గురువారం సవర గొయిది జిపిఎస్ టి.డబ్ల్యూ పాఠశాలను ఆయన పరిశీలించారు. విద్యార్థులకు చతుర్విధ ప్రక్రియలు కూడిక, తీసివేత, గుణకం, భాగాహారం సులభమైన ఉదాహరణలతో బోధించాలన్నారు. విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత గోర్లు, జుత్తు, యూనిఫాం, చేతులు కడుక్కోవడంపై ప్రత్యేకంగా దృష్టి పెట్టాలన్నారు. విద్యార్థుల హాజరు అభ్యాస ప్రగతిని నిరంతరం పరిశీలిస్తూ రికార్డులు నిర్వహించాలని, విద్యార్థులు పాఠాలు స్పష్టంగా అర్థం చేసుకునేలా ప్రశ్నలు అడిగి, వారితో పరస్పర చర్చ జరపాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం వి.సునీత పాల్గొన్నారు.

## గ్రేడ్2 విఆర్వోలకు పదోన్నతులు

శ్రీకాకుళం, మార్చి 12 ప్రభాతవార్త

శ్రీకాకుళం జిల్లాలో రెవెన్యూ శాఖలో పని చేస్తున్న 24 మంది గ్రేడ్ 2 వీఆర్వోలకు గురువారం ఉదయం కలెక్టరేట్‌లో కౌన్సెలింగ్ నిర్వహించి గ్రేడ్ 1 వీఆర్వోలుగా పదోన్నతులు ఇచ్చినందుకు జిల్లా కలెక్టరు, జాయింట్ కలెక్టర్, జిల్లా రెవెన్యూ అధికారి మరియు కలెక్టరేట్ అడ్మినిస్ట్రేటివ్ అధికారికి, వారి సిబ్బందికి ఆంధ్రప్రదేశ్ గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం తరుపున జిల్లా అధ్యక్షులు డి.రాజేష్ కుమార్ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఇందుకు సహకరించిన ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ సర్వీసుల సంఘం వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సహాధ్యక్షులు అప్పలనాయుడు, సెక్రటరీ బి.రాంజీ, ట్రెజరర్ జి.డిల్లేశ్వరరావు మరియు కార్యవర్గం సభ్యులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

పాతపట్నం, మార్చి 12 ప్రభాతవార్త:

లైన్ నిర్వహణ మరియు సబ్ స్టేషన్ మరమ్మత్తుల కారణంగా శుక్రవారం పాతపట్నం మండల పరిధిలోని పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగనుందని టెక్కలి విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఈ.నరసింహకుమార్ ఒక ప్రకటన విడుదల చేశారు. ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు పాతపట్నం టౌన్ పరిధిలో లైన్ నిర్వహణ మరియు 33/11 కెవి గంగువాడ సబ్‌స్టేషన్ మరమ్మత్తు పనుల్లో భాగంగా పాతపట్నం టౌన్, గంగువాడ, లోగిడి, గురండి, సింగుపురం, బగదల, కొయ్యకొండ, పెద్దమల్లిపురం, బద్దుమర్రి, లాభర మరియు మరికొన్ని అనుబంధ గ్రామాలకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగనుందని పేర్కొన్నారు. పనులు పూర్తయిన వెంటనే విద్యుత్ సరఫరాను పునరుద్ధరిస్తామని ఆయన తెలిపారు. ప్రజలందరూ సహకరించాలని కోరారు.

## అభివృద్ధి లక్ష్యంగా స్వర్ణాంధ్ర : ఎమ్మెల్యే, పియుసి కమిటీ చైర్మన్ కూన



ఆమదాలవలస, మార్చి 12 (ప్రభాతవార్త)

ఆమదాలవలస నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా స్వర్ణాంధ్ర 2047 కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు ఎమ్మెల్యే, పియుసి కమిటీ చైర్మన్ కూన రవికుమార్ తెలిపారు. ఆమదాలవలస పట్టణంలో ఇండస్ట్రియల్ ఏరియాలో కాన్సిట్యూయెన్సీ విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ గురువారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ స్వర్ణాంధ్ర 2047 లక్ష్యంతో ఆమదాలవలస నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను రూపొందించేందుకు ఈ విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ కీలకంగా పనిచేయనుందని చెప్పారు. ప్రజల అవసరాలు, అభివృద్ధి పనులు, మౌలిక వసతుల మెరుగుదల వంటి అంశాలపై దృష్టి సారించి నియోజకవర్గ అభివృద్ధికి స్పష్టమైన దిశానిర్దేశం ఇవ్వడం ఈ యూనిట్ ప్రధాన లక్ష్యంగా ఉంటుందని తెలిపారు. ఈ క్యాంపు కార్యాలయంలో ప్రజలకు నిరంతరం సేవలో అందుబాటులో ఉంటాయని అన్నారు. ప్రజల యొక్క సమస్యలను నేరుగా వచ్చి పరిష్కరించుకోవచ్చని తెలిపారు. ప్రజలకు అందుబాటులో కార్యాలయంలో సిబ్బంది అందుబాటులో ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా టిడిపి పార్టీ అధ్యక్షుడు మొదలవలస రమేష్, అనెపు రామకృష్ణ, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ తమ్మినేని గీత, మాజీ వైస్ చైర్‌పర్సన్ కూన వెంకట రాజ్యలక్ష్మి, రాష్ట్ర కళింగ కార్పోరేషన్ డైరెక్టర్ తమ్మినేని చంద్రశేఖర్, నారాయణపురం ప్రాజెక్ట్ చైర్మన్ సనపల డిల్లేశ్వరరావు, టిడిపి పట్టణ అధ్యక్షులు సంపదరావు మురళి, పిఎసిఎస్ అధ్యక్షురాలు సిమ్మ మాధవి, నూకరాజు, కూన ఆంజనేయులు, టిడిపి నాయకులు అన్నెపు భాస్కరరావు, ఎండ అప్పలనాయుడు, గురుగుబెల్లి మోహనరావు, రెడ్డి గౌరీ, రెడ్డి రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ అంతరాయం

ఇచ్ఛాపురం, మార్చి 12 ప్రభాతవార్త

స్థానిక ఎలక్ట్రికల్ సబ్‌స్టేషన్ పరిధిలో శుక్రవారం విద్యుత్ అంతరాయం ఉంటుందని పలాస ఈఈ జి. యజ్ఞేశ్వరరావు చెప్పారు. ఇచ్ఛాపురం టౌన్, రూరల్ పరిధిలో బెల్లుపడ, కండ్రవీధి, స్వేచ్ఛా వతి అమ్మ వారి గుడి ఏరియా, ఏఎస్‌పేట, పురుషోత్తపురం, కేదారిపురం, లొద్దపుట్టి, మశాఖపురం, జగన్నాథపురంలలో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని చెప్పారు.

## హరిశ్చంద్రపురం రైల్ నిలయంలో గుణుపూర్ ట్రైన్ హాల్ట్



కోటబొమ్మాళి, మార్చి 12 ప్రభాతవార్త:

మండలం జాతీయ రహదారికి అనుకూలంగా ఉన్న హరిశ్చంద్రపురం రైలు నిలయంలో గుణుపూర్ విశాఖ ప్యాసింజర్ రైలు కల్పిస్తూ రైల్వే శాఖ ఉత్తర్వులు జారీ చేయడం చాలా సంతోషంగా ఉందని హరిశ్చంద్రపురం మాజీ సర్పంచ్ పూజారి శైలజ తెలిపారు. ఈ సందర్భంగా కేంద్ర పౌర విమానయ శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడుకు రైల్వే శాఖ మంత్రికి ఈ ప్రాంత ప్రజలు రుణపడి ఉంటారని ఆమె వివరించారు.

## కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడుకి ధన్యవాదాలు తెలిపిన ఎమ్మెల్యే ఎంజీఆర్



పాతపట్నం, మార్చి 12 ప్రభాతవార్త:

రౌర్కెలా నుంచి గుణుపూర్ మధ్య ప్రతిరోజూ నడిచే రాజ్యారాణి ఎక్స్‌ప్రెస్ రైలుకు పాతపట్నం రైల్వేస్టేషన్లో హాల్ట్ కల్పించేందుకు కృషి చేసిన కేంద్ర పౌర విమానయాన శాఖా మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడుకు పాతపట్నం నియోజకవర్గ ప్రజల తరుపున ఎమ్మెల్యే మామిడి గోవిందరావు (ఎంజీఆర్) హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ప్రజల ప్రయాణ అవసరాలను దృష్టిలో ఉంచుకుని నియోజకవర్గ ప్రజల ప్రయాణ సౌకర్యాన్ని మెరుగుపర్చేందుకు కేంద్ర స్థాయిలో రామ్మోహన్ నాయుడు చొరవ తీసుకున్నారని, ప్రజల దీర్ఘకాలిక అవసరాన్ని గుర్తించి 18117/18 రాజ్యారాణి ఎక్స్‌ప్రెస్ రైలును పాతపట్నంలో ఆగేలా చేయడం చాలా ఉపయోగకరమన్నారు. ఈ రైలు హాల్ట్ వల్ల జిల్లాలోని అంతర్గత ప్రాంతాల ప్రజలకు రవాణా సౌకర్యం మరింత మెరుగుపడటంతో పాటు ప్రధాన నగరాలకు విద్య, వైద్యం, ఉపాధి మరియు వ్యాపార అవసరాల కోసం ప్రయాణం ఎంతో సులభం కానుందని ఆయన పేర్కొన్నారు.

## బాల్యవివాహాల నివారణే ప్రభుత్వ ధ్యేయం

వీరఘట్టం, మార్చి12 ప్రభాతవార్త



బాల్య వివాహాల నివారణే ప్రభుత్వ ధ్యేయమని జిల్లా బాలల సంరక్షణ విభాగం లీగల్ కం ప్రొబేషన్ ఆఫీసర్ పి.శ్రీధర్ వెల్లడించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గురువారం వీరఘట్టం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో గర్ల్స్ స్కూల్, కేజీబీవీ స్కూల్ లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ బాల్య వివాహాలు వలన కలుగు నష్టాలు, నివారణ, పోక్సో యాక్ట్ (మంచి స్పర్శ, చెడు స్పర్శ), టీనేజ్ గర్భం వలన కలిగే నష్టాలపై వివరించారు. పోలీస్ సేవలు, మహిళలపై జరిగే వేధింపులు, వన్ స్టాప్ సెంటర్ సేవలు, మిషన్ వాత్సల్య సేవలపై తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీస్ స్టేషన్ సబ్ ఇన్‌స్పెక్టర్ షణ్ముఖరావు మాట్లాడుతూ బాల్య వివాహాలు వలన అనర్థాలు, సెక్షన్ 9, 10 ప్రకారంగా రెండు సంవత్సరాలు జైలు శిక్ష, లక్ష రూపాయలు జరిమానా ఉంటుందని తెలియజేశారు. పోక్సో చట్టం ప్రకారంగా ఎవరైనా లైంగిక దాడులు చేస్తే వారికి 20 సంవత్సరాలు జైలు శిక్ష ఉంటుందని, వేధింపులు చేస్తే ఏడు సంవత్సరాల నుంచి పది సంవత్సరాలు జైలు శిక్ష ఉంటుందని పేర్కొన్నారు. 100, చైల్డ్ లైన్ నెంబర్ గూర్చి చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో కేజీబీవీ ప్రిన్సిపల్ ఉషారాణి, గర్ల్స్ హైస్కూలు ప్రధానోపాధ్యాయులు, శక్తి టీమ్స్ ఏఎస్ఐ ఝాన్సీ భాయ్, రేగులపాడు పంచాయతీ సెక్రెటరీ. వై.మధు, మహిళ సంరక్షణ కార్యదర్శి స్వాతి, జిల్లా బాలల సంరక్షణ విభాగం పిఓ. ఎంఎ నాయుడు, కౌన్సిలర్ జి.తవిటి నాయుడు, ఓఆర్డబ్ల్యు రావాడ హరి కృష్ణ, పోలీస్ శాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖ, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఈ రెండు స్కూళ్లలో సుమారు 420 మంది విద్యార్థులతో బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు.

## గార పోలమ్మ ఆలయ ధ్వజస్తంభం ప్రతిష్ట



ఇచ్ఛాపురం, మార్చి 12 ప్రభాతవార్త

మండపల్లి గ్రామ దేవత గార పోలమ్మ అమ్మవారి ఆలయంలో ధ్వజస్తంభం ప్రతిష్ట వైభవంగా జరిగింది. ప్రముఖ వ్యాపార వేత్త పాతిర్ల ప్రతాప్ రెడ్డి వనిత దంపతులు ఆధ్వర్యంలో ధ్వజ స్తంభం నిర్మాణం చేపట్టారు. విశేష పూజలు అభిషేకాలు హోమాలు ఘనంగా నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం జరిగింది. ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బెందాళం అశోక్ పూజల్లో పాల్గొన్నారు.

## మార్చి 27, 28, 29 తేదీలలో జిల్లా స్థాయి రెవెన్యూ క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు
### జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్



శ్రీకాకుళం, మార్చి 12 ప్రభాతవార్త

ఎ.పి రెవెన్యూ సర్వీసుల సంఘం, శ్రీకాకుళం జిల్లా శాఖ వారి ఆధ్వర్యంలో జిల్లా స్థాయి రెవెన్యూ క్రీడలు మరియు సాంస్కృతిక కార్యక్రమాలు 2026ను ఈ నెల 27, 28, 29 తేదీల్లో నిర్వహించనున్నట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ గురువారం తెలిపారు. మూడు రోజులపాటు స్థానిక కోడి రామమూర్తి స్టేడియంలో నిర్వహిస్తామన్నారు. ఈ క్రీడా పోటీలు జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ నాయకత్వంలో నిర్వహించబడతాయన్నారు. జిల్లాలో పని చేస్తున్న రెవెన్యూ ఉద్యోగులు తమ తమ రెవెన్యూ డివిజన్ల తరఫున పాల్గొనవలసిందిగా తెలిపారు. ఈ క్రీడా ఉత్సవంలో కలెక్టరేట్, టెక్కలి, శ్రీకాకుళం, పలాస అనే నాలుగు యూనిట్లు పాల్గొని టీమ్ ఈవెంట్లలో పోటీ పడనున్నాయన్నారు. పై టీం ఈవెంట్లతో పాటుగా పురుషులకు, స్త్రీలకు వేర్వేరుగా వివిధ ఆటల పోటీలు నిర్వహించడం జరుగుతోందన్నారు. కేరమ్స్, చెస్, షటిల్, మ్యుజికల్ చైర్, స్కిప్పింగ్, షార్ట్ పుట్, వాకింగ్, రన్నింగ్, మొదలగునవి నిర్వహిస్తామన్నారు. రెవెన్యూ శాఖలో పనిచేస్తున్న అధికారులు, ఉద్యోగులు ఆఫీస్ సబార్డినేట్ నుండి డిప్యూటీ కలెక్టర్, వి.ఆర్.ఎలు, వి.ఆర్.ఓలు, గ్రామ సర్వేయర్లు కూడా పాల్గొంటారన్నారు. రెవెన్యూ ఉద్యోగుల మధ్య ఐక్యత, క్రీడాస్ఫూర్తి పెంపొందించేందుకు ఈ క్రీడా పోటీలు నిర్వహించబడుతున్నాయన్నారు. జిల్లా రెవెన్యూ శాఖకు చెందిన అధికారులు, ఉద్యోగులు పెద్ద సంఖ్యలో హాజరై ఈ క్రీడా కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఎ.పి రెవెన్యూ సర్వీసుల సంఘం, శ్రీకాకుళం జిల్లా శాఖ విజ్ఞప్తి చేసింది. టీమ్ ఈవెంట్లకు సంబంధించిన మ్యాచ్లకు ఈ దినము సంయుక్త కలెక్టర్ ఆధ్వర్యంలో డ్రా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ఎ.పి రెవెన్యూ సర్వీసుల సంఘం, శ్రీకాకుళం జిల్లా కార్యదర్శి, బి.వి.వి.ఎన్.రాజు, కోశాధికారి మురళీధర్ నాయక్, కలెక్టరేట్ ఎ.ఓ. జి.ఎ.సూర్యనారాయణ, సోనికిరణ్, కామేశ్వరరెడ్డి, నయోమి, మధుప్రియ, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ సూర్యనారాయణ స్వామి ఆలయం ప్రతిష్టమహోత్సవం



సంతబొమ్మాళి, మార్చి 12 ప్రభాతవార్త

సంతబొమ్మాళి గ్రామంలో నూతనంగా నిర్మాణమైన శ్రీ సూర్యనారాయణ స్వామి దేవాలయం ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం గురువారం అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. మూడు రోజులు పాటు జరిగిన ఈ జాతర మహోత్సవం చివరి రోజున కన్నులు పండుగగా జరిగింది. వేద పండితులు సుసరాపు చంద్రశేఖర్ శర్మ నేతృత్వంలో ఉదయం 9.14 గంటలకు శ్రీ సూర్యనారాయణ స్వామి, ధ్వజ స్తంభ ప్రతిష్ట మహోత్సవంను నిర్వహించారు. పరమ పూజ్యులు దత్త పీఠధిపతులు ఆంధ్ర ధార్మిక సామాజిక పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు"శ్రీ సాయి దత్త నాగనంద సరస్వతి స్వామీజీ"చేతులు మీదుగా నిర్వహించారు.



అనంతరం శ్రీ సూర్యనారాయణ స్వామి ఉత్సవమూర్తులకు కళ్యాణంను వేద పండితులు కన్నుల పండుగ జరిపించారు. నాగనంద సరస్వతి స్వామీజీ మాట్లాడుతూ సాక్షాత్ భగవంతుడే పుట్టి నడుచుకుంటూ వచ్చి పునీతం చేసిన పుణ్య భారత దేశం మనది. అటువంటి భారత దేశంలోప్రస్తుతం సనాతన ధర్మం వైపు ప్రతి ఒక్కరూ నిలబడాలని పిలుపు నిచ్చారు. అతి తక్కువ కాలంలో ఎంతో దృఢ సంకల్పం ఉంటే తప్పు ఇంత భారీ కార్యక్రమం చేయడం సాధ్యం కాదని దీనికి స్వామి వారి అనుగ్రహం కూడా ఉందన్నారు. జాతర ముగింపు రోజున ఆలయ కమిటీ సభ్యులు భారీ అన్నసమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ జాతర లో చివరి రోజున మందస వాస్తవ్యులు బాడసూరన్న బృందం ఆధ్వర్యంలో నిర్వహించిన జాలరి నాటకం బాగా ఆకట్టుకుంది. ఈ సందర్భంగా వేదపండితులను ఆలయ కమిటీ సభ్యులు సత్కరించారు. ఈ జాతర సందర్భంగా రాత్రి వేళ సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ ప్రతిష్ట మహోత్సవం కార్యక్రమంలో గ్రామ పెద్దలు, కమిటీ సభ్యులు, యువకులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నేడు మున్సిపల్ ఆశీల్ల వేలం పాట

ఇచ్ఛాపురం, మార్చి 12 ప్రభాతవార్త:

మున్సిపల్ కౌన్సిల్ హాల్‌లో వీధి గుత్త, బజారు గుత్త ఆశీళ్ల వసూలుకు వేలం పాటలు శుక్రవారం నిర్వహిస్తున్నట్లు కమిషనర్ రమేష్ తెలిపారు. వాస్తవానికి 20కి వాయిదా వేయగా రంజాన్ సెలవు దినం కావడంతో పాటు కౌన్సిల్ పాలక వర్గం గడువు 17తో ముగుస్తుంది. దీంతో వేలం పాటలను ముందుకు కుదించారు.

## వ్యవసాయ శాఖా కార్యాలయంలో అభివృద్ధి పనులకు శ్రీకారం

పాతపట్నం, మార్చి 12 ప్రభాతవార్త:

ఎమ్మెల్యే మామిడి గోవిందరావు చొరవతో పాతపట్నం మండల వ్యవసాయ శాఖ కార్యాలయ రూపురేఖలు మారనున్నాయి. కార్యాలయ ఆవరణలో నూతనంగా నిర్మించనున్న సీసీ రోడ్డు మరియు కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులను గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా టీడీపీ పట్టణ అధ్యక్షుడు సైలాడ సతీష్ మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రతి ప్రభుత్వ కార్యాలయం సుందరంగా, సౌకర్యవంతంగా ఉండాలన్నదే ఎమ్మెల్యే గోవిందరావు ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. రైతులు నిత్యం వచ్చే వ్యవసాయ కార్యాలయాన్ని అన్ని హంగులతో తీర్చిదిద్దుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కె.సింహాచలం, పంచాయతీ ఈవో వి.రామచంద్రరావు, రాష్ట్ర కళింగ కోమటి కార్పొరేషన్ డైరెక్టర్ శాసనపురి మధుబాబు, శాసనపురి వెంకటరమణ, దాసరి వెంకటరమణ, బుల్లిబాబు, బబుర్ స్వామి కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీకాకుళం వార్త



## ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరించాలి



వీరఘట్టం, మార్చి 12 ప్రభాతవార

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరించాలని కోరుతూ రెండో రోజు గురువారం మండలంలోని పలు గ్రామాలలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో భారీగా ప్రచారాన్ని నిర్వహించారు. 13వ తేదీన కలెక్టర్ ఆఫీస్‌లో జరిగే ధర్నాలో పాల్గొవాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు. సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు వి.ఇందిర, మండల కన్వీనర్ ఎన్.సింహాచలం మాట్లాడుతూ ఈ చట్టాన్ని పునరుద్ధరించి పటిష్టంగా అమలు చేయాలని కేంద్రం తీసుకొచ్చిన విబిజి రాంజీ చట్టం రద్దు చేయాలని కోరారు. వామపక్షాల మద్దతుతో యూపీఏ గవర్నమెంట్ మన్మోహన్ సింగ్ ప్రధానమంత్రి కాలంలోఉపాధి చట్టం 2006 సంవత్సరంలో వచ్చి 20 సంవత్సరాలు అవుతుందన్నారు. ఈ కాలంలో గ్రామీణ ప్రజలకు ఉపాధి అవకాశాలు కలిగేయని అలాగే ఆదాయాలు మెరుగుపడి గ్రామాల్లో అభివృద్ధి చెందాయని వారు గుర్తు చేశారు. యాంత్రీకరణ వల్ల వ్యవసాయ పనులు సరిగా లేకపోయిన, వ్యవసాయం గిట్టుబాటు కాకపోయిన వలసలు పోకుండా గ్రామాల్లో నివాసం ఉంటున్నారన్నారు. ఈ చట్టాన్ని మరింత పటిష్టంగా అమలు చేసి పెరిగిన ధరలకు అనుగుణంగా 600 రూపాయలు కూలి నిర్ణయించి ఒక కుటుంబానికి రెండు వందల రోజులు పని కల్పించి ప్రజలకు మెరుగైన జీవితం అందించవలసింది పోయి కొత్త చట్టం రూపంలో అనేక నిబంధనలు విధించి ఉపాధి కూలీలు ఇసుకపోయి ఈ పని మాకొద్దు అనే చెప్పే విధంగా నిబంధనలు కఠిన తరం చేస్తున్నారన్నారు. పాత చట్టాన్ని కొనసాగించాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేస్తూ ఈనెల 13వ తేదీన కలెక్టర్ ఆఫీస్ వద్ద జరిగే ధర్నాలో పాల్గొని చట్టాన్ని రక్షించుకోవాలని ఉపాధి కూలీలకు, ప్రజలకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో వై ప్రసాద్, కె కృష్ణ, ఎస్ నాగేష్, కె బలరాం, కే చిన్నమనాయుడు పెద్ద ఎత్తున ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

## రాజగోపాలరావు చేసిన సేవలు మరుపురానివి



కోటబొమ్మాళి, మార్చి 12 (ప్రభాతవార్త):

దివంగత నేత స్వర్గీయ బొడ్డేపల్లి రాజగోపాలరావు శ్రీకాకుళం జిల్లాకు చేసిన సేవలు ఎప్పటికి మరుపురానివని టెక్కలి నియోజకవర్గ వైకాపా ఇన్‌చార్జ్ పేరాడ తిలక్, స్థానిక మండల పరిషత్ అధ్యక్షుడు రోణంకి ఉమామల్లేశ్వరరావు, వైఎస్సార్‌సీపీ మండల పార్టీ అధ్యక్షుడు సంపతిరావు హేమసుందరరాజులు అన్నారు. గురువారం రాజగోపాలరావు జయంతి సందర్భంగా స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఎదురుగా ఉన్న రాజగోపాలరావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ వ్యవసాయకంగా, పారిశ్రామికంగా అభివృద్ధి చెందేందుకు బొడ్డేపల్లి ఎంతో కృషి చేసారని, వంశధార ప్రాజెక్టుకు అప్పటి ముఖ్యమంత్రి సంజీవయ్య చేత శంకుస్థాపన చేసి జిల్లా రైతులకు సాగునీరు అందించారన్నారు. రాజగోపాలరావు విగ్రహం చుట్టు సుమారు రూ.60వేలుతో పిన్సింగ్ ఏర్పాటు చేసిన డాక్టర్ కవిటి గోపాలక్రిష్ణకు తిలక్‌తో పాటు కళింగ పెద్దలు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు పేడాడ వెంకటరావు, మెట్ట సింహాచలం, నూక సత్యరాజు, దుబ్బ వెంకటరావు, దుక్క రామక్రిష్ణ, జనార్ధన్‌రెడ్డి, తలగాన గణపతి, హనుమంతు గోవింద్, గుంట సోమేశ్వరరావు, వాసు, సనపల పవన్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు. అలాగే హరిశ్చంద్రపురం జంక్షన్‌లో ఉన్న బొడ్డేపల్లి రాజగోపాలరావు విగ్రహానికి ఎత్తురాళ్ళపాడు సర్పంచ్ తలగాన గణపతిరావు, హరిశ్చంద్రపురం ఎంపీటీసీ బగాది మాధవి దివాకర్, ఉప్పాడ పూర్ణారావులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే శ్రీజగన్నాథపురం జంక్షన్ వద్ద రాజగోపాలరావు విగ్రహానికి సర్పంచ్ నూక సత్యరాజు, గ్రామస్థులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## హెచ్ పి వి వ్యాక్షన్ 14, 15 సంవత్సరాల బాలికలు వినియోగించుకోవాలి



సీతంపేట, మార్చి 12 ప్రభాతవార్త

హెచ్ పి వి వ్యాక్షన్ 14, 15 సంవత్సరాల బాలికలు వినియోగించుకోవాలిని డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ విజయపార్వతి స్పష్టం చేశారు. గురువారం దోనుబాయి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గిరిజన విద్యార్థులకు వ్యాక్షన్ వేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ ఇతర జననేంద్రియ క్యాన్సర్లు నివారించి ఒక ముఖ్యమైన టీకా అని 9 నుంచి 45 ఏళ్ల మధ్య మహిళలు టీనేజ్ అమ్మాయిలకు ముఖ్యంగా 14 నుంచి 15 ఏళ్ల వయసు వారికి చాలా ప్రభావితంగా పని చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ధోని భాయ్ పీహెచ్ సీ డాక్టర్ శివశంకర్ కేజీబీవీ ప్రిన్సిపల్ సిహెచ్ మాధవి. పీహెచ్ ఎన్.దమయంతి సిహెచ్ఓ ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వైఎస్సార్‌సీపీ 16వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



కొత్తూరు, మార్చి 12 ప్రభాతవార్త :

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ 16వ వసంతంలోకి అడుగుపెట్టిన శుభ సందర్భాన్ని పురస్కరించుకుని కొత్తూరు మండల కేంద్రంలో ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మిన్నంటాయి. మండల పార్టీ అధ్యక్షులు గండివలస ఆనందరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. తొలుత స్వర్గీయ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సవర సావిత్రమ్మ, జడ్పీటీసీ కామక భాగ్యవతి, పీఏసీఎస్ మాజీ అధ్యక్షులు చింతాడ సూర్యనారాయణ, జిల్లా ఎస్సీ సెల్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గడబండి పోలయ్య, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు అగతముడి నాగేశ్వరరావు మరియు ఎంపీటీసీ వనుము లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు. పార్టీ అభ్యున్నతికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఈ సందర్భంగా నాయకులు పిలుపునిచ్చారు. వీరితో పాటు సర్పంచులు యర్లంకి ధర్మారావు, నాస బాలకృష్ణ, పెద్దకోట సాదుబాబు, టి.తులసి, సర్పంచ్ ప్రతినిధులు అగతముడి రంజిత్, నాగేంద్ర, మాజీ సర్పంచ్ దూళి అప్పన్న, క్రిస్టియన్ సెల్ ప్రతినిధి తమ్మి నాయుడు, గార రాజుల నాయుడు, సవర రమేష్, ప్రధాన కార్యదర్శి బొమ్మాలి నగేష్, పాపారావు, రాడా రాజు, దుప్పల వాసు తదితర ముఖ్య నేతలు, కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని ఘనంగా విజయవంతం చేశారు.

## పైరసీ పట్ల జాగ్రత్తలు పాటించండి

సీతంపేట, మార్చి 12 ప్రభాతవార్త:



పైరసీతో మీ డేటా చోరీ అయ్యే అవకాశాలు ఉన్నాయని వీటిపై జాగ్రత్తలు పాటించాలని సీతంపేట ఎస్ఐ వై.అమ్మన్నారావు స్పష్టం చేశారు. గురువారం నిర్వహించే అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రహదారి ప్రమాదాలు జరగకుండా ప్రతి ఒక్కరు నిబంధనలు పాటించాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపవద్దని హెల్మెట్ తప్పనిసరిగా వినియోగించాలన్నారు.

## రాజాం అర్బన్ బిజెపి పార్టీ నూతన అధ్యక్షుడిగా పులపా ప్రసాద్

రాజాం, మార్చి 12 ప్రభాతవార్త



భారతీయ జనతా పార్టీ రాజాం పట్టణ అర్బన్ నూతన అధ్యక్షులుగా పులపా ప్రసాద్‌ని నియమించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విజయనగరం జిల్లా అధ్యక్షులు ఉప్పలపాటి రాజేష్ వర్మ, అలాగే ఏపీఐడిసి డైరెక్టర్ కోటగిరి నారాయణరావు, జిల్లా జనరల్ సెక్రటరీ వేమకోటి గిరిబాబు, రాష్ట్ర కార్యదర్శి రెడ్డి పావని పాల్గొని నియామక పత్రం అందజేశారు.

13-03pg10exQ.qxd:13-03pg10exQ.qxd 1/1/02 6:57 AM Page 1






# ప్రపంచకప్ బెర్త్ దిశగా భారత్

* సెమీస్ పోరులో ఇటలీతో సవాల్
* గ్రూప్ స్టేజ్‌లో అజేయంగా భారత్
* ఉరుగ్వే, వేల్స్‌పై అద్భుత విజయాలు

**తొలి సెమీఫైనల్ : ఇంగ్లాండ్ X స్కాట్లాండ్ (సాయంత్రం 5.15 గంటలకు)**

**రెండో సెమీఫైనల్ : భారత్ X ఇటలీ (రాత్రి 7.30 గంటలకు)**

**పూల్-ఎ పాయింట్ల పట్టిక**

| జట్టు | మ్యా | గె | డ్రా | ఓ | పా |
|---|---|---|---|---|---|
| ఇంగ్లాండ్ | 3 | 3 | 0 | 0 | 9 |
| ఇటలీ | 3 | 1 | 1 | 1 | 4 |
| కొరియా | 3 | 1 | 1 | 1 | 4 |
| ఆస్ట్రియా | 3 | 0 | 0 | 3 | 0 |

**పూల్-బి పాయింట్ల పట్టిక**

| జట్టు | మ్యా | గె | డ్రా | ఓ | పా |
|---|---|---|---|---|---|
| భారత్ | 3 | 2 | 1 | 1 | 7 |
| స్కాట్లాండ్ | 3 | 2 | 1 | 0 | 7 |
| ఉరుగ్వే | 3 | 1 | 0 | 2 | 3 |
| వేల్స్ | 3 | 0 | 0 | 3 | 0 |

**హైదరాబాద్, మార్చి 12 (వార్త క్రీడా ప్రతినిధి):** భారత్ మహిళల హాకీ జట్టు చరిత్ర సృష్టించేందుకు సిద్ధమైంది. గచ్చిబౌలీ జీఎంసీ బాలయోగి స్టేడియంలో జరుగుతున్న మహిళా హాకీ ప్రపంచకప్ క్వాలిఫైయింగ్ టోర్నీలో జోరు మీదుంది. ఈ రోజు జరిగే సెమీఫైనల్లో ఇటలీతో భారత్ అమ్మాయిల జట్టు తలపడనుంది. ఈ మ్యాచ్‌లో నెగ్గితే ప్రపంచకప్‌కు అర్హత సాధిస్తుంది.ఓడినా మరో అవకాశం భారత్‌కు ఉంటుంది. మూడో స్థానం మ్యాచ్‌లో గెలుపొందినా ప్రపంచకప్ ఆడే అవకాశం దక్కుతుంది.

సెమీఫైనల్లో ఇటలీని కంగుతినిపించేందుకు భారత్ సిద్ధమైంది. ఇటలీపై భారత్ పైచేయిగా ఉంది. ఇరు జట్లు 2012 నుంచి ఏడుసార్లు తలపడగా, అయిదింటిలో భారత్ నెగ్గింది. ఒక మ్యాచ్ డ్రా కాగా, ఇటలీ ఒక్క మ్యాచ్‌లోనే గెలుపొందింది. సొంతగడ్డపై ఆడుతున్న భారత్‌కు ఇది సైకలాజికల్ గా పైచేయి సాధించే అంశం. సలీమా టెటె సారథ్యంలోని భారత జట్టు మునుపటి ఫామ్‌ను చాటుతోంది. భారత్ ఫార్వర్డ్ సమన్వయంతో దూసుకుపోతూ గోల్స్ అందిస్తోంది. రక్షణ పంక్తి కూడా దుర్భేద్యంగా ఉంది. ఇటలీపై నెగ్గి ఫైనల్ చేరడంపై భారత్ మహిళా జట్టు దృష్టి సారించింది.

సొంతగడ్డపై జరుగుతున్న ఈ టోర్నీలో ఓటమి లేకుండా పూల్-బిలో భారత్ అగ్రస్థానంలో నిలిచింది. మొదటి మ్యాచ్‌లో ఉరుగ్వేపై నెగ్గి భారత అమ్మాయిలు.. రెండో మ్యాచ్‌ను స్కాట్లాండ్‌తో 2-2తో డ్రాగా ముగించింది. ఇక మూడో మ్యాచ్‌లో సలీమా టెటె టీమ్ 4-1 గోల్స్ తేడాతో వేల్స్‌ను చిత్తుచిత్తు చేసింది. భారత్ తరపున నవీన్‌నీత్ కౌర్ ఏకంగా మూడు గోల్‌నస చేసి హ్యాట్రిక్ నమోదు చేసింది. మరో గోల్‌ను సాక్షి రాణా అందించింది. ఈ గెలుపుతో భారత జట్టు ఏడు పాయింట్లతో పూల్-బి టాపర్‌గా నిలిచింది. భారత్‌తో పాటు స్కాట్లాండ్ కూడా ఏడు పాయింట్లతో సంయుక్తంగా అగ్రస్థానంలో నిలిచి సెమీఫైనల్‌కు చేరుకుంది. అయితే మెరుగైన గోల్స్ సగటు ఆధారంగా భారత్‌కు టాప్ ర్యాంక్ దక్కగా... స్కాట్లాండ్ జట్టుకు పూల్-బిలో రెండో స్థానం లభించింది.

**పూల్-ఎ నుంచి సెమీఫైనల్లో ఇంగ్లాండ్, ఇటలీ**

ఇక మరో సెమీఫైనల్లో ఇంగ్లాండ్‌తో స్కాట్లాండ్ తలపడనుంది. పూల్-ఎలో ఇంగ్లాండ్ ఆడిన మూడు మ్యాచ్‌ల్లోనూ గెలుపొంది అజేయంగా నిలిచింది. మొత్తం 9 పాయింట్లతో టాప్ ప్లేస్‌లో ఇంగ్లాండ్ టాప్ ప్లేస్‌లో నిలవగా, ఇటలీ జట్టు ఆడిన మూడు మ్యాచ్‌ల్లో ఒక గెలుపు, ఒక ఓటమి, ఒక డ్రాతో... దక్షిణ కొరియాతో కలిసి నాలుగేసి పాయింట్లతో సమవుజ్జీగా నిలిచింది. అయితే మెరుగైన గోల్స్ సగటుతో ఇంగ్లాండ్ జట్టుతో కలిసి ఇటలీ మహిళా జట్టు సెమీఫైనల్ బెర్త్ సాధించింది.

## జొకోవిచ్ ఇంటిదారి

### డ్రాపర్ చేతిలో అనూహ్య ఓటమి



**కాలిఫోర్నియా:**ఇండియన్ వెల్స్ టెన్నిస్ టోర్నీలో సంచలనం నమోదైంది.డిఫెండింగ్ చాంపియన్ జాక్ డ్రాపర్ 4-6, 6-4, 7-6తో 38 ఏళ్ల సెర్బియా స్టార్ నోవాక్ జొకోవిచ్‌పై సంచలన విక్టరీ నమోదుచేశాడు. 8 ఏళ్ల తర్వాత ఇండియన్ వెల్స్ బరిలోకి దిగిన 5సార్లు ఛాంపియన్ జొకొవిచ్ ఈసారి క్వార్టర్ ఫైనల్ అధిగమించలేక పోయాడు. తొలి సెట్‌ను 6-4తో నెగ్గి జొకోవిచ్ జోరుచూపినా .. తరువాతి సెట్లలో డ్రాపర్ పుంజుకుని గెలుపొంది క్వార్టర్ ఫైనల్ చేరాడు. నాలుగో రౌండ్‌లో అల్కరాజ్ 6-1, 7-6తో వరుస సెట్లలో రూడ్‌పై నెగ్గి ముందంజ వేశాడు. కాగా మెద్వెదేవ్ సెమీఫైనల్లో ప్రవేశించాడు. క్వార్టర్ ఫైనల్లో 6-2, 6-4తో వరుస సెట్లలో అమెరికా ఆటగాడు. మైకెల్సెన్‌పై అలవోకగా గెలుపొందాడు. మహిళల సింగిల్స్‌లో రైబాకినా 6-4, 6-4తో కర్తాల్‌పై, పెగులా 6-3, 7-6తో బెన్సిక్‌పై నెగ్గి క్వార్టర్ ఫైనల్ చేరారు.



## సెమీస్‌లో బాంబ్రీ జోడీ

**కాలిఫోర్నియా:** భారత డబుల్స్ టెన్నిస్ స్టార్ యూకీ బాంబ్రీ ఏటీపీ మాస్టర్స్ 1000లో తొలిసారి సెమీఫైనల్లో ప్రవేశించాడు. ఆండ్రీ గొరాన్సన్‌తో కలిసి ఇండియన్ వెల్స్ టోర్నీలో బరిలోకి దిగిన యూకీబాంబ్రీ జోరు చూపుతున్నారు. యూకీ జోడీ క్వార్టర్ ఫైనల్లో 6-3, 7-6తో ఆస్ట్రియా-ఇటలీ జోడీ అలెగ్జాండర్ ఎర్లర్, ఆండ్రియా వవస్సోరీపై వరుస సెట్లలో అలవోకగా గెలుపొందారు. గంటా 30 నిమిషాలు సాగిన క్వార్టర్ ఫైనల్ పోరులో యూకీ జోడీ తొలి సర్వ్ నుంచి ఆధిక్యం చాటింది. అయితే రెండో సెట్ లో వీరికి ఆస్ట్రియా-ఇటలీ జోడీ నుంచి అనూహ్య పోటీ ఎదురైంది. ఇరువూరు పోటాపోటీగా పాయింట్లు సాధించడంతో టై బ్రేకర్‌కు సాగింది. టై బ్రేకర్‌లోయూకీ జోడీ 7-2తో ముగించి సెమీఫైనల్లోకి దూసుకెళ్లింది.

## స్విస్ ఓపెన్‌లో కిరణ్ జార్జ్ సంచలనం

### మూడో సీడ్‌పై విక్టరీ

### కిడాంబికి నిరాశ



**బాసెల్:** స్విస్ బిడబ్ల్యూఎఫ్ 300 బ్యాడింటన్ టోర్నీలో భారత షట్లర్ కిరణ్ జార్జ్ సంచలనం నమోదుచేశాడు. అన్ సీడెడ్‌గా బరిలోకి దిగిన కిరణ్ జార్జ్ తొలి రౌండ్‌లో 23-21, 21-19తో మూడో సీడ్ లోహ్ కీన్ య్యూను ఓడించాడు. ప్రస్తుతం 42వ ర్యాంకులో ఉన్న కిరణ్ జార్జ్ తొలి సెట్ నుంచి జోరు చూపాడు. టైబ్రేకర్ లో 23-21తో నెగ్గిన కిరణ్... రెండో సెట్‌లోనూ ఆధిక్యం చాటాడు. 21-19తో గెలుపొంది కిరణ్ ముందంజ వేశాడు.కిరణ్ జార్జ్ రెండో రౌండ్‌లో హాంకాంగ్ షట్లర్ జాసన్ గునావన్‌తో తలపడతాడు.



కాగా భారీ అంచనాలతో స్విస్ ఓపెన్ బరిలో దిగిన కిడాంబి శ్రీలంకకు తొలి రౌండ్‌లోనే చుక్కెదురైంది. మాజీ ప్రపంచ నెంబర్ వన్ కిడాంబిని హాంకాంగ్ ప్లేయర్ గునావన్ కంగుతినిపించాడు. తొలి సెట్ 21-15తో నెగ్గి చక్కని శుభారంభం చేసిన కిదాంబి ఆ తర్వాతి సెట్లలో కొనసాగించలేకపోయాడు. రెండో సెట్‌ను 12-21తో చేజార్చుకున్న కిడాంబి... కీలకమైన మూడో సెట్‌లో మరింత సులువుగా ఓడాడు. మరో భారత షట్లర్ ప్రణయ్ కూడా ఇంటిదారి పట్టాడు. గాయంతో తొలి రౌండ్‌లోనే ప్రత్యర్థికి వాకోవర్ ఇచ్చాడు.ఆయుష్, ఉన్నతి హుడా కూడా తొలి రౌండ్‌లోనే నిష్క్రమించారు.

## సుమిత్ అంటిల్‌కు జావెలిన్ స్వర్ణం

**న్యూఢిల్లీ:** ప్రపంచ పారా అథ్లెటిక్స్ గ్రాండ్ ప్రిక్స్‌లో భారత్ ఖాతాలో స్వర్ణం చేరింది. డబుల్ పారాలింపిక్ గేమ్స్ స్వర్ణ పతక విజేత జావెలిన్ త్రోయర్ సుమిత్ అంటిల్ టాప్ పోడియంపై నిలిచాడు. జావెలిన్ త్రోలో 69.24 మీటర్లు నమో దుచేసి స్వర్ణం అందుకున్నాడు. పుష్పేంద్ర సింగ్ 56.91 మీటర్లతో రజతం, పూనమ్ రామ్ 49.48 మీటర్లతో కాంస్యం సాధించారు. జావెలిన్ త్రో తన అంచనాలను రెండు మీటర్లు మించిందని అంటిల్ చెప్పాడు. పురుషుల 400మీటర్ల ఈవెంట్‌లో సుబోధ్ భట్ 51.88 సెకన్లలో చేరి స్వర్ణం గెలుచుకున్నాడు.లాంగ్ జంప్‌లో శాలిష్ కుమార్ 5.47 మీటర్ల దూరం దూకి స్వర్ణం అందుకున్నాడు.



## సన్ రైజర్స్ జట్టులో పాక్ క్రికెటర్



**లండన్:** పాకిస్థాన్ క్రికెటర్ అబ్రార్ అహ్మద్‌కు సన్ రైజర్స్ ఏకంగా 2.34 కోట్లు ధర పెట్టింది. ఇది ఐపీఎల్ వేలం అనుకుంటే పొరపాటు. ఇంగ్లాండ్ వేదికగా జరిగే పరిమిత ఓవర్ల క్రికెట్ లీగ్ ది హండ్రెడ్ కోసం. వేలంలో స్పిన్నర్ అబ్రార్ ను 2.34 కోట్ల ధర పెట్టి సన్ రైజర్స్ లీడ్స్ దక్కించుకుంది. ఈ జట్టులో సన్ గ్రూప్‌కు వాటా ఉంది. వేలంలో సన్‌రైజర్స్ సీఈవో కావ్యా మారన్, ప్రధాన కోచ్ డానియల్ వెట్టోరి కూడా పాల్గొన్నారు. సన్‌రైజర్స్ లీడ్స్ జట్టుకు హ్యారీ బ్రూక్ సారథిగా ఉన్నాడు. దీంతో పాకిస్థాన్ ప్లేయర్‌తో భారత్‌కు చెందిన ఫ్రాంచైజీ యాజమాన్యం ఒప్పందం చేసుకోవడం ఇదే మొదటిసారి. కాగా పాకిస్థాన్ క్రికెటర్‌ను తీసుకోవడంపై సన్‌రైజర్స్ ఫ్రాంచైజీపై తీవ్ర స్థాయిలో విమర్శలు వస్తున్నాయి.

# వాణిజ్యం

## బిలియనీర్స్‌లో టాప్‌త్రీ వీరే!



**ముంబయి, మార్చి 12:** భారత్‌లో బిలియనీర్ల సంఖ్య గణనీయంగా పెరుగుతోంది. గతేడాది 205 మంది ఉండగా, ఈ ఏడాది ఆ సంఖ్య 229కి చేరింది. వీరిలో 30 మంది కొత్తగా ఈ క్లబ్‌లో చేరారు. రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముకేశ్ అంబానీ 9,970 కోట్ల డాలర్ల సంపదతో భారత్, ఆసియాలోనే అత్యంత సంపన్న వ్యక్తిగా తన స్థానం నిలుపుకున్నారు. ప్రపంచ ర్యాంకింగ్స్‌లో ఆయన 21వ స్థానంలో నిలిచారు. అదానీ గ్రూప్ చైర్మన్ గౌతమ్ అదానీ 6,380 కోట్ల డాలర్ల నికర ఆస్తితో దేశంలో రెండో స్థానంలో ఉన్నారు.

ఇక మహిళల విషయానికొస్తే ఓపీ జిందాల్ గ్రూప్ చైర్మన్ సావిత్రి జిందాల్ 3,910 కోట్ల డాలర్ల ఆస్తితో దేశంలోనే అత్యంత ధనిక మహిళగా నిలిచారు. ప్రపంచవ్యాప్తంగా టెస్లా అధినేతఎలాన్ మస్క్ తిరుగులేని ఆధిపత్యంతో ఉన్నారు. 83,900 కోట్ల డాలర్ల ఆస్తితో ఆయన వరుసగా రెండో ఏడాది ప్రపంచ నంబర్ వన్ ధనవంతుడిగా నిలిచారు. గూగుల్ వ్యవస్థాపకులు లారీ పేజ్, సెర్గే బ్రిన్ వరుసగా రెండు, మూడు స్థానాల్లో నిలిచారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంపద కూడా 27 శాతం వృద్ధి చెంది 650 కోట్ల డాలర్లకు చేరుకుంది. ఈసారి ఫోర్బ్స్ జాబితాలో తెలుగు వారి హవా స్పష్టంగా కనిపిస్తోంది. మొత్తం 15 మంది తెలుగు బిలియనీర్లు ఈ లిస్టులో చోటు దక్కించుకున్నారు. వీరిలో మెజారిటీ ఫార్మా రంగానికి చెందినవారే. దివీస్‌ల్యాబ్స్ మురళి దివి 1,010 కోట్ల డాలర్లు జిఎంఆర్‌గ్రూప్ జీఎం రావు 390 కోట్ల డాలర్లు అపోలో గ్రూప్ ప్రతాప్ సి రెడ్డి 360 కోట్ల డాలర్లు,

హెటిరోగ్రూప్ బీ పార్థసారధి రెడ 340 కోట్లు బయోలాజికల్ ఈ మహిమ దాట్ల 320 కోట్ల డాలర్లు, అరబిందో పీవీ రాంప్రసాద్ రెడ్డి 300 కోట్ల డాలర్లు,

మైహోమ్ జూపల్లి రామేశ్వర రావు 230 కోట్ల డాలర్లు, మేఘా ఇంజినీరింగ్ కృష్ణారెడ్డి పిచ్చిరెడ్డి వరుసగా 210 కోట్ల డాలర్లు, 200 కోట్ల డాలర్లు సంపదతో ఉన్నారు. ప్రపంచంలో అత్యధిక బిలియనీర్లు ఉన్న దేశాల్లో భారత్ మూడోస్థానంలో ఉంది.

అమెరికాలో 989 మంది, చైనాలె 610 మంది, మొదటి రెండు స్థానాల్లో ఉన్నాయి. భారత బిలియనీర్ల మొత్తం సంపద ఈ ఏడాది లక్ష కోట్ల డాలర్లకు అంటే సుమారు రూ. 92 లక్షల కోట్లు చేరుకోవడం ఒక విశేషం.

## ఆరు నగరాల్లో రియాల్టీ శరవేగంగా వృద్ధి

### గ్రోత్‌ఇంజిన్లు ఈ నగరాలేనని స్క్వేర్‌యార్డ్ సంస్థ వెల్లడి

**ముంబయి, మార్చి 12:** దేశంలోని రెండు, మూడు శ్రేణి నగరాల్లో భూముల ధరలు మరింతగా పెరుగుతాయని ప్రాపర్టీ సంస్థ స్క్వేర్‌యార్డ్స్ ప్రకటించింది. భారీస్థాయిలో మౌలికవనరుల ప్రాజెక్టులు, పారిశ్రామిక విస్తరణ వంటివాటితో భూములకు డిమాండ్ మరింతపెరుగుతుంది. రియాల్టీ నెక్స్ట్ గ్రోత్ ఇంజిన్స్ రెండుమూడు శ్రేణి నగరాల మార్కెట్లలో ఎక్కువ ఫోకస్ ఉంటుందని, భూములధరలు ఈనగరాల్లో 25 నుంచి 100శాతం వరకూ వచ్చే నాలుగేళ్లలోపెరుగుతాయని ప్రకటించింది. కొత్తమౌలికవనరుల కారిడార్లు, ఉపాధి హబ్‌లుగా ఈ నగరాలుంటాయి. భువనేశ్వర్, కటక్, ఈరోడ్; పూరి, వారణాశి, విశాఖపట్టణాల్లో తదుపరిదశ రియల్ ఎస్టేట్ వృద్ధి ఉంటుంది. ప్రభుత్వ మౌలికవనరుల ప్రాజెక్టుల వ్యయం భారీగా ఉండటంవల్లనే వృద్ధి పెరుగుతుందని స్క్వేర్‌యార్డ్ అంచనావేసింది. పారిశ్రామిక కారిడార్లు, లాజిస్టిక్స్ నెట్‌వర్కులు, ఉపాధి హబ్‌లు ఉన్న ప్రాంతాల్లోనే భూములకు డిమాండ్ పెరుగుతుందని అంచనా. మెట్రోకారిడార్లకు 500 మీటర్లనుంచి ఒక కిలోమీటరు పరిధిలోని వాటికి 8 నుంచి 25వాతం ప్రీమియం ఉంటుందని, కారిడార్‌లస్థాయిలో పూర్తయితే 15 నుంచి 40శాతం డిమాండ్‌పెరుగుతుందని అంచనా. ఎయిర్‌పోర్టులు, ఎక్స్‌ప్రెస్ వేస్‌తో ఈ రియాల్టీ మరింత పెరుగుతుందని అంచనా. 30 నుంచి 70శాతంవరకూ పెరుగుదల ఉంటుందని అంచనా. ప్రభుత్వ మూలధన వ్యయం పెంచడం, ఉపాధివ1ద్ధి వంటి వాటితో ఆర్థిక స్థిరత్వం ఉంటుందని, నివాసిత రియాల్టీరంగం రూ.12.2 లక్షలకోట్ల పెట్టుబడులకు ఆస్కారం ఉంటుందని అంచనావేసారు. మధ్యస్థాయి హౌసింగ్ 50 లక్షలనుంచి రూ.కోటి ధరల విభాగంలో కూడా పెరుగుదల గణనీయంగా ఉంటుంది. 200కిపైగా లెగసీ ఇండస్ట్రియల్‌క్లస్టర్స్ వస్తున్నాయి. సెమికండక్టర్ మిషన్ 2.0, ఎలక్ట్రానిక్స్‌లో విస్తరణ, రసాయనాలు, ఆదునిక ఉత్పత్తి విధానాలు పెరుగుతుండటంతో భూములకు డిమాండ్‌మరింత పెరుగుతుందని స్క్వేర్‌యార్ప్ సర్వేలో వెల్లడించింది. పారిశ్రామికరంగం ప్రగతితోనే నివాసిత గృహాలకు కూడా డిమాండ్ పెరుగుతుందని ప్రత్యేకించి ఎలక్ట్రానిక్స్, సెమికండక్టర్ రంగాల్లోనే ఈ వృద్ధి ఉంటుందని అంచనా. ఈ వృద్ధికారణంగా హౌసింగ్‌కు స్థిరమైన డిమాండ్ ఉంటుందని, రెండు,మూడోశ్రేణి నగరాల్లోనే ఈ వృద్ధి భారీగా ఉంటుందని అంచనావేసారు. వీటిలో వాణిజ్య రియల్‌ఎస్టేట్, ఆఫీసులు, లాజిస్టిక్స్ పార్కులు, వేర్‌హౌసింగ్ సౌకర్యాలున్న రంగాలకు మరింత డిమాండ్‌పెరుగుతుంది.



## స్టాక్ మార్కెట్లపై పశ్చిమాసియా ఎఫెక్ట్ - నష్టాల్లో ముగిసిన సెన్సెక్స్, నిఫ్టీ

**ముంబయి, మార్చి 12:** స్టాక్ మార్కెట్లపై పశ్చిమాసియా దేశాల భౌగోళిక ఉద్రిక్తతలు తీవ్ర ప్రతాపం చూపిస్తున్నాయి. ముడిచురుధరలు పెరగడం, ఎఫ్‌పిఐల పెట్టుబడులు విత్‌డ్రా వంటివి మార్కెట్లను వణికిస్తున్నాయి. దేశీ ఈక్విటీసూచీల్లో గ్లోబల్‌ధోరణలు ప్రభావం ఎక్కువ చూపిస్తున్నాయి. బిఎస్‌ఇ సెన్సెక్స్ 829.29 పాయింట్లు క్షీణించి 76,034.42 పాయింట్లవద్దట్రేడింగ్ నిలిపివేస్తే నిఫ్టీ 50 సూచీ కూడా 227.70 పాయింట్లుక్షీణించి 23,639.15 వద్ద ట్రేడింగ్‌ముగించింది. రెండు సెషన్లలో సెన్సెక్స్ 2.77శాతం, నిఫ్టీ 2.56శాతం క్షీణించాయి. మహీంద్ర అండ్ మహీంద్ర 4.39శాతం, ఎల్‌అండ్‌టి 3.28శాతం, ఐసిఐసిఐబ్యాంకు 1.91శాతం నిఫ్టీలో భారీగా నష్టపోయిన జాబితాలోఉన్నాయి. బిఎస్‌ఇ మిడ్‌క్యాప్‌సూచీ 0.24శాతం, బిఎస్‌ఇ స్మాల్‌క్యాప్ సూచీ 0.32శాతం చొప్పున పతనం చెందాయి. మార్కెట్ల ధోరణులు ప్రతికూలంగానే ఉన్నాయి. బిఎస్‌ఇలో 1713 షేర్లుపెరిగితే 2516 షేర్లు క్షీణించాయి. 190 కంపెనీల షేర్లుమాత్రం యధాతథంగా కొనసాగాయి. ఇక భారత్‌రిటైల్‌ద్రవ్యోల్బణం 3.21శాతంకు చేరింది. జనవరికంటే మరికొంతపెరిగింది. ఆహార ద్రవ్యోల్బణం ముఖ్యంగా 3.47శాతంగా ఉంది. విదేశీ కరెన్సీ మార్కెట్‌లో భారత్‌రూపాయి 92.23వద్ద ఊగిసలాడింది. అంతకుముందురోజు 92.01వద్ద ముగిసిన సంగతి తెలిసిందే.ఎంసిఎక్స్‌లో పసిడి ఫ్యూచర్లు ఏప్రిల్ రెండునాటివి 0.10శాతం పెరిగి రూ.1,16,955గా కొనసాగాయి. పదేళ్ల అమెరికా ఐబ్లు 0.38శాతంపెరిగి 4.223శాతంకు చేరాయి. కమోడిటీ మార్కెట్లలో బ్రెంట్‌ముడిచమురు మేనెల సెటిల్‌మెంట్లుకుగాను 4.98 డాలర్లుపెరిగి బ్యారెల్‌కు 96.96డాలర్లుగా నడిచింది. నిఫ్టీలో ఆటోసూచి 319శాతం క్షీణించింది.రెండు సెషన్లలను 6.24శాతం క్షీణించినట్లు తేలింది. వీటిలో టివిఎస్‌మోటార్స్ 5.35, మహీంద్ర 4.39, ఐషర్‌మోటార్స్ 3.92, మారుతిసుజుకి ఇండియా 3.72, అశోక్‌లేలాండ్ 3.61, హీరోమోటోకార్ప్ 3.31, టాటామోటార్స్ ప్యాసింజర్ వెహికల్స్ 3.3శాతం, బజాజ్ ఆటో 1.88శాతం, యునోమిండా 1.54శాతం, బోష్ 1.31శాతం, భారత్‌ఫోర్జ్ 1.23శాతం చొప్పున క్షీణించాయి.

## రిటైల్‌ద్రవ్యోల్బణం 3.21%

### జనవరితోపోలిస్తే ఫిబ్రవరిలో మరింత పెరుగుదల



**ముంబయి, మార్చి 12:** భారత్‌లో ఫిబ్రవరి నెలకుగాను రిటైల్‌ద్రవ్యోల్బణం 3.21శాతంగా నమోదయింది. జనవరి నెల 2.74శాతం తోపోలిస్తే పెరిగింది. కేంద్ర అర్థగణాంకశాఖ మోస్పీ విడుదలచేసిన డేటాను పరిశీలిస్తే అఖిలభారత వినియోగరంగధరలసూచీ రిజర్వుబ్యాంకు ఎగువ అంచనాలకు అనుగుణంగానే ఉందని తెలిపింది. వార్షికపద్ధతిలోచూస్తే సిపిఐ బేస్ ఇయర్ 2024తో చస్తే ఫిబ్రవరి నెలకుగాను 3.21శాంగా ఉంది. ఈసారి పట్టణప్రాంతాలకంటే గ్రామీణ ప్రాంతాల్లో ద్రవ్యోల్బణం ఎక్కువగా నమోదయింది. గ్రామీణ భారతావనిలో రిటైల్‌ద్రవ్యోమల్బణం 3.37శాతంగా ఉంటే పట్టణ ప్రాంతాల్లో 3.02శాతంగా ఫిబ్రవరిలోనమోదయింది. సిపిఐ సూచీ ఫిబ్రవరిలో 104.45 పాయింట్లనుంచి 104.57 పాయింట్లకుపెరిగింది. దీన్నిబట్టిచూస్తే కేటగిరీల వారీగా రానున్న కాలంలో ధరలు పెరుగుతాయని తెలుస్తోంది. ఆహార ద్రవ్యోల్బణం 3.47శాతానికి పెరిగింది. కూరగాయల ధరలు కొన్ని క్షీణించాయి. నెలవారీగాచూస్తే టొమాటో, పచ్చిబఠాణీలు, కాలిఫ్లవర్ ధరలు తగ్గాయి. ఇక వెండి ఆభరణాలు 160.84శాతంపెరిగాయి. బంగారం, వజ్రాలు, ప్లాటినమ్ ఆభరణాలు 48.16శాతం, కోకోనట్ కురిడీ 46.16శాతం, టొమాటో 45.29శాతం, కాలిఫ్లవర్ 43.77శాతంగా పెరిగినట్లు తేలింది. అలాగే కొన్ని ఆహార ఉత్పత్తులు ప్రతికూలంగా ఉన్నాయి. వెల్లుల్లి మైనస్ 31.09శాతం, ఉల్లి మైనస్ 28.20శాతం, ఆలుగడ్డలు మైనస్ 18.46శాతం, కంది మైనస్ 16శాతంగా ఉన్నట్లు మోస్పీ వెల్లడించింది. తెలంగాణలో అత్యధికంగా అంటే 5.02శాతం, రాజస్థాన్‌లో 3.53శాతం, కేరళ 3.50శాతం, ఆంధ్రప్రదేశ్ 3.45శాతం, పశ్చిమబెంగాల్ 3.44శాతంగా రిటైల్‌ద్రవ్యోల్బణం నమోదయింది. దేశవ్యాప్తంగా గ్రామీణప్రాంతాల్లో 1465 మార్కెట్లు, పట్టణప్రాంతాల్లో 1407 మార్కెట్లనుంచి ధరలను విశ్లేషించినట్లు మోస్పీ తెలిపింది.

## గ్లోబల్ డిజిటల్ వర్క్‌ఫోర్స్‌లో భారత్ నం-2

**న్యూఢిల్లీ, మార్చి 12:** గ్లోబల్ డిజిటల్ వర్క్‌ఫోర్స్‌లో భారత్ శరవేగంగా విస్తరిస్తోంది. ప్రపంచవ్యాప్తంగా విదేశీ నియామకాలు జరిపే దేశాల్లో భారత్ మూడో అతిపెద్ద దేశంగా నిలిచింది. ప్రపంచంలోని మొత్తం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ట్రైనర్లలో 7.2 శాతం వాటాతో కీలక శక్తిగా ఎదుగుతోందని సర్వేలు చెపుతున్నాయి.

డీల్ అనే సంస్థ నివేదిక ప్రకారం, ప్రపంచంలో అత్యంత అధిక ప్రతిభా వనరులు కలిగిన దేశాల్లో అమెరికా తర్వాత భారత్ రెండో స్థానంలో ఉంది. ఫిలిప్పీన్స్, కెనడా వంటి దేశాలను భారత్ అధిగమించింది. గ్లోబల్ లేబర్ మార్కెట్‌లో వస్తున్న మార్పులను ఈ నివేదిక హైలైట్ చేసింది. ముఖ్యంగా ఏఐ ట్రైనింగ్ ఒక కొత్త వృత్తిగా ఆవిర్భవించడం, ప్రత్యేక నైపుణ్యాల కోసం స్టార్టప్‌లు అంతర్జాతీయ నియామకాలు చేపట్టడం వంటి అంశాలను ప్రస్తావించింది. భారతీయ నిపుణులకు ప్రపంచవ్యాప్తంగా డిమాండ్ గణనీయంగా పెరుగుతోంది. గత ఏడాదితో పోలిస్తే, అమెరికా నుంచి భారత్‌లో నియామకాలు 24 శాతం, యునైటెడ్ కింగ్‌డమ్ నుంచి 64 శాతం, ఆస్ట్రేలియా నుంచి 61.5 శాతం పెరిగాయి. సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్, టెస్టింగ్, యూజర్ ఇంటర్‌ఫేస్ వంటి ఉద్యోగాలకు బాగా డిమాండ్ ఉంది. ఈ నివేదికలో ఏఐ ట్రైనర్ల వృద్ధి మరో ముఖ్యమైన అంశం. ప్రపంచవ్యాప్తంగా 600కు పైగా సంస్థల్లో సుమారు 70 వేలమంది ఏఐ సిస్టమ్‌లకు శిక్షణ ఇస్తున్నారని తేలింది. గ్లోబల్ మార్కెట్‌లో ఏఐ ట్రైనర్లు గంటకు 15 నుంచి 20 డాలర్లు సంపాదిస్తుండగా, నిపుణులు గంటకు 50 నుంచి 100 డాలర్ల వరకు ఆర్జిస్తున్నారు. భారత్‌లో ఏఐ ట్రైనర్ల సగటు వేతనం గంటకు 12 డాలర్లుగా ఉందని నివేదిక.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.